తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-1-2019 సోమవారం సంపుటి : 24 సంచిక : 359 పేజీలు :16 వెల : 6.50


ఆదివారం మదురైలో ప్రధాని మోదీని ఘనంగా సత్కరించిన తమిళనేతలు

అవినీతిపరులను ఎక్కడున్నా వదలం

అగ్రవర్ణాలకు 10% కోటాతో ఎవరికీ నష్టం రాదు: మదురైలో ప్రధాని మోడీ

మధురై, జనవరి 27: అగ్రవర్ణపేదలకు 10శాతం రిజర్వేషన్ కోటావల్లప్రస్తుతం రిజర్వేషన్ పొందుతున్న ఎస్‌సిఎస్టీబిసి వర్గాల రిజర్వేషన్లకు ఎలాంటి అంతరాయం ఉండదని ప్రధానినరేంద్రమోడీ పేర్కొన్నారు. అవినీతిపరులు దేశంలో ఎక్కడున్నా వారిని వదిలిపెట్టబోమని ఆయన అన్నారు. పదిశాతం కోటాను ఎవరు వ్యతిరేకించినా వారంతా అగ్రవర్ణ పేదలకు వ్యతిరేకంగానే భావించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మదురైలో పర్యటించిన సందర్భంగా ≫2

బిసి కులాలన్నింటికి ప్రత్యేక కార్పొరేషన్లు
టిడిపికి వారే వెన్నుదన్ను
వెనుకబడిన వర్గాల్లో ఐక్యత తీసుకువస్తా
బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఇచ్చి 25% బడ్జెట్ పెట్టాం
నా ప్రభుత్వంలో 8మంది బిసి మంత్రులు ఉన్నారు
రాజమహేంద్రవరం బిసి సదస్సులో సిఎం చంద్రబాబు


ఆదివారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన 'జయహో బీసీ' సదస్సులో సీఎం చంద్రబాబు,మంత్రులు కెఇ, యనమల, కళా, అచ్చెన్నాయుడు తదితరులు

బిసిలకోసం ఏమైనా చేస్తా

రాజమహేంద్రవరం, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి: రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజి మైదానంలో ఆదివారం రాత్రి నిర్వహించిన జయహో బిసి సదస్సులో ముఖ్యమంత్రి బిసిలకు వరాల జల్లు కురిపించారు. బిసిలులేనిదే తెలుగుదేశం పార్టీ లేదని, తెలుగుదేశం పార్టీతో బిసి లకు ప్రత్యేకత ఏర్పడిందని, అంతకు ముందు ఉన్న అన్ని రాజకీయపార్టీలతో బిసి శ్రేణులు తీవ్రంగా నష్టపోయారని వారినిఆదుకుని అన్ని విధాలాపైకి తీసుకువచ్చేందుకు స్వర్గీయ ఎన్‌టి రామారావు ఎంతగానో కృషి చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్,చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈరోజు రాజమహేంద్రరం వేదిక ఒక చారిత్రాత్మకమని ఇంత మంది బిసిలు ఒకే వేదకపైకి వచ్చి తమ ఐక్యతను చాటారన్నారు.

బిసిలంతా తమ ఐక్యతను చాటుకోవడంతో మరింత బలపడతామన్నారు. బిసి కులాలన్నింటికీ ఇక పై ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటుచేసి వారిని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఇప్పటి వరకు ఉన్న బిసి సంఘాలకు చెందిన కొన్ని ఫెడరేషన్లనుకూడా ఇకపై కార్పొరేషన్‌లుగా మారుస్తున్నట్లు సిఎం ప్రకటించారు.వెనుకబడిన వర్గాల్లో ఐక్యతను తీసుకురావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో 50శాతం బిసిలున్నారని, బిసిలకు న్యాయం చేసినపార్టీ ఒక్క తెలుగుదేశమేనన్నారు. మొట్టమొదటిగా 1987లో ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 20శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. దీనితో బిసిల్లో నాయకత్వం ఏర్పడిందన్నారు. 1995లో తాను సిఎం అయ్యాక బిసిలకు 33శాతం రిజర్వేషన్ కల్పించానని సిఎం చం ద్రబాబు గుర్తు చేశారు. నేషనల్‌ప్రంట్ ప్రభుత్వహయాంలో విపి సింగ్ ప్రధానిగా ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్ తెచ్చిన ఘనతకూడామాదేన్నారు. బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖపెట్టి 25శాతం బడ్జెట్ పెట్టామన్నారు. తమ ప్రభుత్వంలో ఇపుడు 8 మంది మంత్రులున్నారని, ఒక డిప్యూటి సిఎం ఇచ్చామని, కాంగ్రెస్ పాలనలో ఎపుడైనా బిసిలకు ఇటువంటి గౌరవం దక్కిందా అని ప్రశ్నించారు. వివిధకార్పొరేషన్లకు చైర్మన్‌లుగాను, డైరెక్టర్‌లుగాను 113మందిలో 91మంది బిసిలేనన్నారు. 11మంది బిసిలు పెడరేషన్‌ల చైర్మన్‌లుగా ఉన్నారన్నారు. అన్నివ్యవస్థలలో బిసిలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు.వైఎస్ రాజశేఖరెడ్డి పాలనలోఒక్క బిసిని కూడా గుర్తించ లేదని, బిసి మంత్రులను జైలుకి పంపారన్నారు. తాను బిసిలకు రూ.41వేలకోట్లు ఖర్చు ≫2



ఉపరితల ఆవర్తనంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త : ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ అకాల వర్షాలు అన్నదాతలను నట్టేట ముంచాయి. ధాన్యం, పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక మోస్తరు నుండి భారీగా వర్షాలు కురుస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడా చెదురుమదురు జల్లులు పడుతున్నాయి. తూర్పు విదర్భ, దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ ఆవర్తనంతో ఉత్తర ఇంటీరియర్ కర్నాటక వరకూ తెంలగాణ మీదుగా ఉపరితల ద్రోణి ఏర్పడింది. దీని ప్రభావంతో ఆదివారం వర్షాలు కురియగా, సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

'జనసేన'తోనే రాజకీయ ప్రక్షాళన


ఆదివారం గుంటూరులో జరిగిన 'జనసేన శంఖారావం' బహిరంగసభలో ప్రసంగిస్తున్న పవన్


జనసేన బహిరంగసభకు అసంఖ్యాకంగా హాజరైన జనసందోహం

ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టొద్దు
వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడాలి
'ప్రత్యేక హోదా'పై చంద్రబాబు గజినీలా ప్రకటనలు
గుంటూరు బహిరంగసభలో పవన్

గుంటూరు అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త : అవినీతిలో కూరుకుపోయిన నేటి రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన జనసేన పార్టీతోనే సాధ్యమవుతుందని ఆపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. ఆదివారం గుంటూరు నగరంలోని ఎల్ఈఎం స్కూల్ ఆవరణలో నిర్వహించిన జనసేన శంఖారావం బహిరంగ సభ విజయవంతమైంది. సభకు జిల్లావ్యాప్తంగా ఉన్న జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. సభలో పవన్‌కళ్యాణ్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో జనసేనకు వస్తోన్న ప్రజాదరణ చూసి టీడీపీ, వైసీపీ నేతల్లో వణుకు పుడుతుందన్నారు. రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోపిడీ చేస్తూ అవినీతి పరులను ప్రోత్సహిస్తోందన్నారు. టీడీపీ పాలనలో విద్య, వైద్య తదితర వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. యువత, రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని విమర్శించారు. గత పాలకుల తప్పిదాల ఫలితాలతో నేడు రాష్ట్రంలో సామాన్యులు బ్రతకలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ధనంకోసం, పదవీకాంక్షతో తాను రాజకీయాల్లోకి రాలేదనీ, నిరాదరణకు గురైన బలహీనవర్గాల వారికి అండగా నిలిచేందుకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి జనసేన పార్టీ స్థాపించినట్లు చెప్పారు. తండ్రి సిఎం అయితే మేము కూడా ముఖ్యమంత్రులం కావాలని జగన్‌మోహన్‌రెడ్డి, లోకేష్‌బాబులు పరితపిస్తు న్నారని దుయ్యబట్టారు. కేవలం డబ్బున్నవారు, కొన్ని వర్గాలవారు మాత్రమే రాజకీయాల్లో పాలనచేస్తున్నారని సామాన్యులు రాజ్యాధికారం చేజిక్కించుకునేపరిస్థితులు రాష్ట్రంలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ధన, కుల రాజకీయాలను ప్రోత్సహిస్తున్న నేతలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి వారసత్వ రాజకీయ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జనసేన పార్టీకి ఒక్క వార్డు కౌన్సిలర్ లేకపోయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసమస్యలపై పోరాడుతూ ప్రభుత్వ తీరును ఎండగడుతున్నామన్నారు. తమను అణగదొక్కేందుకు అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీలు ఎన్ని కుయుక్తులు పన్నినా వాటికి ధీటుగా జవాబిస్తామన్నారు. జనసేన వైసీపీ, బీజేపీ, టీడీపీ, టీఆర్ఎస్ పార్టీలతో జత కట్టిందంటూ ఒక్కోసారి ఒక్కో రకంగా దుష్ప్రచారం చేస్తూ నేతలు ప్రజల్లో గందరగోళం ≫2


దక్షిణ ఫిలిప్పీన్స్‌లోని ఓ చర్చివద్ద ఆదివారం బాంబు పేలిన దృశ్యం

ఫిలిప్పీన్స్‌లో బాంబు పేలుళ్లు

27 మందిపైగా మృతి

మనీలా: ఫిలిప్పీన్స్‌లో ముష్కరులు పెట్రేగిపోయారు. దక్షిణ ఫిలిప్పీన్స్ ప్రాంతంలోని రోమన్ కాథడ్రల్ చర్చి లక్ష్యంగా రెండు బాంబు పేలుళ్లకు పాల్పడ్డారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య 27కి చేరింది. 70మందికి పైగా గాయపడినట్లు సమాచారం. ముస్లిం మిలిటెంట్ల ప్రభావం ఎక్కువగా ఉండే జోలో ప్రాంతంలోని కాథడ్రల్ చర్చికి సమీపంలో మొదటగా బాంబు పేలుడుచోటు చేసుకుంది. అనంతరం చర్చి ఆవరణలో ముష్కరులు మరో పేలుడుకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న భద్రతాబలగాలు ఘటనాస్థలికి చేరుకొని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడి పోయి ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది.


ఆదివారం హైదరాబాద్‌లో వైఎస్సార్సీ అధినేత జగన్‌తో భేటీ అయిన దగ్గుబాటి, ఆయన కుమారుడు హితేష్ తదితరులు

జగన్‌తో దగ్గుబాటి భేటీ

హితేష్ పర్చూరు నుండి పోటీకి వైఎస్సార్సీ గ్రీన్‌సిగ్నల్

పురందేశ్వరి బిజెపిలోనే కొనసాగుతారన్న దగ్గుబాటి

హైదరాబాద్ / ఒంగోలు, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి: కొద్దిరోజులుగా జిల్లా వైఎస్సార్ రాజకీయాలలో సాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. వైఎస్సార్సీలోకి దగ్గుబాటి కుటుంబం వెళుతుందన్న ప్రచారం నిజమైంది. వైఎస్సార్సీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డితో టిడిపి జాతీయ అధ్యక్షులు సిఎం చంద్రబాబు తోడల్లుడు, మాజీ మంత్రి ప్రకాశం జిల్లాకు చెందిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆదివారం భేటీ అయ్యారు. కుమారుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్‌తో కలిసి హైదరాబాద్‌లో లోటస్‌పాండ్‌లో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ఒంగోలు మాజీ ఎంపి వైవీ సుబ్బారెడ్డిలతో కలిసి దగ్గుబాటి వైయస్ జగన్‌ను కలిసారు. వైసీపిలో చేరికపై దగ్గుబాటి వెంటేశ్వరరావుతో పాటు కుమారుడు హితేష్‌చెంచురామ్ తమ సంసిద్ధతను తెలిపారు. జిల్లాలో దగ్గుబాటి కుటుంబానికి ఉన్న పేరు ప్రతిష్టలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోడళ్లుడుగా రాష్ట్ర రాజకీయాలలో వెంకటేశ్వర రావుకు ఉన్న చరిష్మాను ≫2


మూడా! ఐదా?

రాష్ట్రంలో ఎన్నిపార్టీల మధ్య పోటీ!

కోనేటి రంగయ్య / హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు ముగిసిన తర్వాత మంత్రివర్గ విస్తరణపై కంటే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపైనే అధిక చర్చ జరుగుతున్నది. మరో మూడు నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. తెలంగాణలో అసెంబ్లీకి ఎన్నికలుజరిగి తిరిగి టిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి కావడంతో చంద్రబాబు రాజకీయ భవిష్యత్తు ఇక తేలాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఎన్నికలు జరిగినా రెండు రాష్ట్రాల ప్రజల్లో ఆసక్తి పెరుగుతున్నది. పైగా 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో బిజెపి, జనసేనల పొత్తు ఫలించగా ఈ దఫా టిడిపి ఏపార్టీతోనే సయోధ్య కుదుర్చుకోకుండా ఒంటరిగానే బరిలోకి దిగనుంది. రాష్ట్రంలో ప్రధాన పార్టీలుగా ఉన్న టిడిపితోపాటు వైఎస్ఆర్‌సి, జనసేనలతోపాటు బిజెపి, కాంగ్రెస్‌లు,జనసేనతో మిత్రత్వం నెరుపుతున్న వామపక్షాలువచ్చే ఎన్నికల్లో పోటీపడుతున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్, బిజెపిల బలం-బలగంపై వస్తున్న విమర్శల వల్ల కీలక పోటీ టిడిపి, వైఎస్ఆర్‌సి, జనసేన కూటమిల మధ్య ఉంటుందనే ప్రచారం పెరుగుతున్నది. ఈ త్రిముఖ పోటీ పరిస్థితి వల్ల ఓట్ల చీలక పెరిగి ఏ పార్టీకి అధికంగా లాభిస్తుందో వేచి చూడాల్సిందే. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంగా ఇతర అన్ని పార్టీలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నాయి. కాగా వాటిని ఎదుర్కొనేందుకు చంద్రబాబు తన పాలనతోపాటు అమరావతి-పోలవరం ప్రాజెక్టుల ప్రగతిలను ప్రజలకు వివరించి విజయం సాధించాలనే తలంపుతో ఉన్నారు. పాదయాత్ర తర్వాత ఎపిలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వైఎస్ఆర్‌సి అధ్యక్షుడు జగన్ ఈదఫా ఎలాగైనాగెలుపు సాధించి ముఖ్యమంత్రి కావాలనే పట్టుదలతో కదులుతున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో కొత్త ప్రత్యర్థి ఎదువరుతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత అటు తెలంగాణ, ఇటు ఎపిల్లో లేని నూతనస్థితి నేడు కనిపిస్తున్నది. తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో చంద్రబాబు ప్రచారం చేసి తనను ఓడించాడానికి కాంగ్రెస్‌తో పొత్తు పెట్టించారని కెసిఆర్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ మేరకు తన ప్రధాన ప్రత్యర్థి జగన్‌కు అవసరమైన సహాయ సహకారాలను ప్రత్యక్షంగానో పరోక్షంగానో అందించే అవకాశాలుంటాయిని చంద్రబాబు కూడా విశ్వసిస్తున్నారు. తనకు గతంలో కంటే గట్టి పోటీ ఉంటుందని టిడిపి అధ్యక్షుడుకు ఉన్న అవగాహన ≫14



రేపు జరగాల్సిన అయోధ్య కేసు విచారణ వాయిదా

ఈనెల 29న సుప్రీంకోర్టు అయోధ్య రామ జన్మభూమి కేసును మంగళవారం విచారణ చేపట్టాల్సి ఉంది. కేసు విచారణ కోసం ఏర్పాటు చేసిన ఐదుగురు బెంచ్‌లో ఓ జడ్జి అందుబాటులో లేరని సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ వెల్లడించారు. దీంతో విచారణ వాయిదా పడింది. ఈ ధర్మాసనంలో జస్టిస్. ఎస్‌ఏ బోడ్గె కూడాఉన్నారు. ఆయన 29న అందుబాటులో లేకపోవడంతో మంగళవారం విచారణ చేపట్టడం లేదని స్పష్టం చేశారు. ఈమేరకు ఆదివారం ఒక నోటీసు విడుదల చేశారు. - వివరాలు '3'లో

ఆధార్ తుది నిర్ధారణ పత్రం కాదు, సందేహ నివృత్తికే ఆధారం

-అలహాబాద్ హైకోర్టు 2లో



అత్యంత వేగంగా ప్రయాణించే 'ట్రైన్ 18'కు

'వందేభారత్ ఎక్స్‌ప్రెస్'గా నామకరణం

న్యూఢిల్లీ, జనవరి 27: భారత్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన అత్యాధునిక వేగవంతమైన రైలు ట్రైన్18ను ఇకపై వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌గా నామకరణంచేసినట్లురైల్వే మంత్రి పియూష్‌గోయల్ వెల్లడించారు. ఢిల్లీ-వారణాశిలమధ్య గరిష్టంగా 160 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. వారణాశినుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధానిమోడీ ఈరైలును సత్వరమే ప్రారంభించేందుకు సిద్ధంచేస్తున్నారు. 16కోచ్‌లున్న ఈ రైలు కేవలం 18 నెలల్లోనే రూ.97 కోట్లఖర్చుతో నిర్మించారు. చెన్నైలోని ఇంటిగ్రల్‌కోచ్‌ఫ్యాక్టరీ అత్యంత తక్కువ వ్యవధిలోనే నిర్మించింది. 30 ఏళ్లక్రితంనాటి శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌తరహాలోనే మరింత వేగంతో ఈరైలు ప్రయాణిస్తుంది. పూర్తి ఎయిర్‌కండిషనింగ్‌తో నడిచే ఈరైలు కాన్పూర్, అలహాబాద్‌లలో మాత్రమే ఆగుతుంది. వీటిలోరెండు ఎగ్జిక్యూటివ్‌ఛైర్‌కార్లు కూడా ఉన్నాయి. పూర్తిగా భారత్‌లోనే నిర్మించిన ఈ రైలును ఇకపై వందేభారత్‌ఎక్స్‌ప్రెస్‌గా పిలుస్తారు. గణతంత్ర దినోత్సవ కానుకగా భారతీయ రైల్వే దేశప్రజలకు అందిస్తోందని, ప్రధానమంత్రిని ప్రారంభోత్సవంచేయాలని ఇప్పటికే అభ్యర్థించామని గోయల్ వెల్లడించారు.

వదలం

≫ ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఎప్రభుత్వం హెల్త్‌కేర్‌రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, అందుబాటులో ప్రతి ఒక్కరికీ అదునాతన వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అఖిలభారత వైద్యవిజ్ఞానసంస్థ నిర్మాణానికి మోడీ మదురై సమీపంలోని తొప్పూరులో శంకుస్థాపనచేసారు. రిజర్వేషన్లపైమోడీ మాట్లాడుతూ అగ్రవర్ణపేదల రిజర్వేషన్లకారణంగా ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు లేనివిధానంలోనే రిజర్వేషన్లు తెచ్చామన్నారు. కన్యాకుమారినుంచి కాశ్మీర్, గౌహతి నుంచి గుజరాత్‌వరకూ తమ ప్రభుత్వం హెల్త్‌కేర్‌కు అత్యధికప్రాధాన్యతనిస్తున్నదని అన్నారు. మదురైలో నిర్మించే ఎయిమ్స్‌కు రూ.1200 కోట్లు ఖర్చవుతుందని, తమిళనాడు ప్రజలకు ఎంతోమేలు కలుగుతుందని అన్నారు.

వారం - వర్జ్యం

28-1-2019 సోమవారం
శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం,
పుష్యమాసం, కృష్ణపక్షం, కార్తి పూర్వాషాఢ
అష్టమి మ. 2.29
స్వాతి మ. 2.29
వ. రా. 8.16-9.55వ
రా. ఉ. 7.30-9.00
యమ ఉ. 10.30-12.00

వార్తాఫలం

మేషం: మీ నైపుణ్యతకు మంచిరోజుగా పరిగణనలో ఉంటుంది. ధనలాభాలు, ఆరోగ్యం మిశ్రమం.

వృషభం: ఉన్నతమైన గౌరవం. కీర్తి ప్రతిష్టలు సంపాదిస్తారు. సంతోషంగా ఉంటారు.

మిథునం: కుటుంబంలో కళ్యాణ ఘడియల ఆలోచనలు మెండుగానుంటాయి. ఫలించును.

కర్కాటకం: దైవబలం తోడుగా ఉంటుంది. స్థానచలనాలు కలుగుతాయి. వృత్తివనులు చేసేవారు జాగ్రత్తలు పాటించాలి.

సింహం: గురుబలం వల్ల సంపూర్ణ ఆనందం. కష్టములు ఉన్ననూ దైవబలం తోడుగా ఉంటుంది.

కన్య: దైవబలం తోడుగా ఉండి, స్థానచలనాలు. వృత్తివనులవారు జాగ్రత్తలు పాటించాలి.

తుల: విద్యాపాండిత్య పాటవాల ప్రదర్శనల యందు నైపుణ్యత చూపుతారు. ధన ప్రాప్తి.

వృశ్చికం: దైవ బలం తోడుగా ఉండి, స్థానచలనాలు. వృత్తివనులవారు జాగ్రత్తలు పాటించాలి.

ధనస్సు: విశ్రాంతి విషయాలలో శ్రద్ధ తీసుకోవాలి. ఆర్థిక వ్యయాలు తగ్గుటకు ప్రయత్నం.

మకరం: స్థిరాస్తి యందు పరిశీలనలు చేస్తారు. ఉన్నతమైన గౌరవం లభిస్తుంది. సుఖం.

కుంభం: కుటుంబమునందు కళ్యాణ ఘడియల ఆలోచనలు మెండుగానుంటాయి. విశ్రాంతి విషయాలలో శ్రద్ధ తీసుకోవాలి.

మీనం: వ్యాపారపరమైన ధన లాభాన్ని పొందుతారు. క్రయ విక్రయాలు కలిసొస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

దగ్గుబాటి భేటీ

≫ దృష్టిలో ఉంచుకొని వైసీపిలోకి రావాలని వైయస్ జగన్ దగ్గుబాటిని సాదరంగా ఆహ్వానించినట్లు సమాచారం . పర్చూరు నుండి 2009 ఎన్నికల వరకు పోటీ చేసి గెలిచిన దగ్గుబాటి వెంటేశ్వరరావు 2014 రాష్ట్ర విభజన వరకు ఎమ్మెల్యేగా పనిచేశారు. 2014 ఎన్నికలలో పోటీ నుండి తప్పుకున్న దగ్గుబాటి పర్చూరు రాజకీయాలకు కొద్దిగా దూరంగా ఉన్న విషయం తెలిసిందే. 2019 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమ కుమారుడు చెంచరామ్‌ను క్రియాశీల రాజకీయాల్లోకి తీసుకోరావాలనే ఆలోచనలో భాగంగా తన బద్దశత్రువైన టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడుపై రాజకీయంగా పోరాటం చేస్తున్న ప్రతిపక్ష నేత వైయస్ జగన్‌కు చెందిన వైసీపిలో చేరాలని కొంతకాలంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఆ మేరకు ఆదివారం జగన్‌నుకలిసి పార్టీలో చేరికపై జగన్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. పర్చూరు నుండి తన కుమారుడు హితేష్ చెంచురామ్‌కు టిక్కెట్ కేటాయింపుకు వైయస్ జగన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుండగా అమెరికా పౌరసత్వం విషయంలో స్పష్టత తీసుకోవాలని రాజకీయంగా పౌరసత్వ సమస్యలు ఎదుర్కోకుండా చూసుకోవాలని దగ్గుబాటికి జగన్ సూచించినట్లు సమాచారం. మంచి రోజులు చూసుకొని నియోజకవర్గంలోని దగ్గుపాటి కుటుంబ అభిమానులు ,వైసీపి దిగువ శ్రేణి నాయకులతో చర్చించి త్వరలోనే దగ్గుబాటి వెంకటేశ్వరరావు,హితేష్ చెంచురామ్‌లు వైసీపి తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. దగ్గుబాటి వెంకటేశ్వరరావు సతీమణి, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు కుమార్తె బిజెపి నాయకురాలు,మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురందేశ్వరీ రాజకీయ నిర్ణయంపై సందిగ్ధత ఏర్పడింది. భర్త కుమారుడుతో కలిసి వైసీపిలో చేరుతారా లేక బిజెపిలోనే కొనసాగుతారా అన్న విషయంలో స్పష్టత కరువైంది. జగన్‌నుతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన వెంకటేశ్వరరావు తన సతీమణి రాజకీయ భవిష్యత్‌పై స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా దాట వేశారు. పురందేశ్వరీ రాజకీయం ఆమె వ్యక్తిగత విషయమని బిజెపిలో కొనసాగవచ్చునని ఇష్టం లేకపోతే రాజకీయాల నుండి తప్పుకోవచ్చునని ప్రకటించారు. దగ్గుబాటి కుటుంబం వైసీపిలో చేరనుండటంతో జిల్లాలోని తూర్పుప్రాంత రాజకీయాలు మారనున్నాయి. పోటీ చేసిన ప్రతి సారీ ఓటమి ఎరుగని నేతగా ఉన్న వెంకటేశ్వరరావు తమ కుమారుడిని పర్చూరు నుండి పోటీకి దించనుండటంతో జిల్లాతో పాటు రాష్ట్రంలోని వైసీపి ,టిడిపి శ్రేణులలో దగ్గుపాటి కుటుంబ రాజకీయ పునరాగమనం చర్చనీయాంశమైంది.

ఏపార్టీలోకి వెళ్లను : పురందేశ్వరి

హైదరాబాద్,జనవరి 27,ప్రభాతవార్త: త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. దగుబాటి వెంకటేశ్వర్‌రావు,ఆయన కుమారుడు మితేష్ ఇవాలా ఉదయం వైఎస్సార్సీ అధినేత జగన్‌తో భేటీ అయ్యారు.త్వరలో వైకాపాలో చేరుతామని,ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గం నుంచి హితేష్ పోటీ చేస్తారని వెంకటేశ్వర్‌రావు మీడియాకు వెల్లడించారు. దీంతో పురందేశ్వరీ కూడా పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతుంది. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ అల్కాపురీలో జరిగిన ఓప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న పురందేశ్వరీ మీడియాతో మాట్లాడారు. బిజెపి అధిష్టానం ఎక్కడి నుంచి పోటీ చేయమన్నా పోటీ చేస్తానని చెప్పారు. తాను ఏపార్టీలోకి వెళ్లడం లేదని స్పష్టం చేశారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారాన్ని ఆమె ఖండించారు.

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:189 DrawDate on:27/01/19

SINGAM SERIES
1st Prize Rs.50.000/- 154111
2nd Prize Rs.7.000/- 23774
3rd Prize Rs.3.500/-
04547 05133 11202 16331 32190
49086 74780 77850 83271 94029
4th Prize Rs.200/-
0344 1193 1457 1538 5666 6291 8411
9473 9750 9877
5th Prize Rs.100/-
0456 0778 3738 5310 6809 8272 8574
9105 9931 9958
6th Prize Rs.50/-
0027 1089 2572 4463 5949 7626 9235
0165 1125 2720 4669 5956 7639 9450
0178 1167 2776 4686 5975 7707 9522
0491 1386 2836 4911 6005 7801 9633
0500 1529 2873 4923 6155 8124 9678
0566 1553 2966 5027 6294 8380 9711
0589 1613 3292 5114 6350 8579 9712
0594 1676 3371 5197 6411 8752 9833
0625 1760 3460 5279 6766 8860 9840
0680 1888 3487 5293 6854 8879 9907
0724 2173 3551 5424 6874 8957
0735 2253 3791 5475 6912 8958
0793 2340 3913 5679 7120 9021
0858 2478 3955 5886 7353 9101
0985 2540 4243 5918 7401 9211

KUIL SERIES
1st Prize Rs.50.000/- 413252
2nd Prize Rs.7.000/- 24352
3rd Prize Rs.3.500/-
21046 33971 39723 43731 54118
60043 62632 81286 82204 98918
4th Prize Rs.200/-
0104 0389 4353 4496 4606 4825 5351
5352 8208 9307
5th Prize Rs.100/-
0132 0411 2254 2450 2580 4522 4698
4952 5113 8740
6th Prize Rs.50/-
0051 1455 2637 3927 5974 7176 9187
0053 1492 2790 3950 5999 7330 9283
0180 1533 2814 4023 6204 7517 9340
0192 1645 3016 4354 6332 7560 9372
0262 1659 3029 4591 6348 7699 9471
0511 1815 3163 4648 6392 7852 9618
0553 1892 3316 4701 6543 7955 9622
0738 1904 3455 4751 6688 8216 9798
0979 1958 3493 4783 6730 8369 9952
1061 2238 3575 5357 6775 8586 9983
1270 2268 3647 5412 6864 8594
1396 2282 3679 5485 6971 8971
1411 2311 3781 5510 7022 9032
1434 2315 3803 5748 7074 9145
1443 2379 3925 5933 7090 9169

ROSA DEER SILVER SUNDAY
Draw No:189 DrawDate on:27/01/19

ROSA SERIES
1st Prize Rs.50.000/- 999846
2nd Prize Rs.7.000/- 34378
3rd Prize Rs.3.500/-
08483 14446 31049 40117 58140
60731 61547 64585 70837 81332
4th Prize Rs.200/-
1968 2847 3306 3512 3864 4236 5992
6731 7344 9269
5th Prize Rs.100/-
0659 2298 2536 4775 5170 6765 7706
8044 8522 9635
6th Prize Rs.50/-
0079 1545 3384 4576 6370 7351 9230
0202 1824 3441 4583 6456 7384 9240
0227 1836 3483 4655 6497 7916 9401
0253 1848 3554 4708 6589 8207 9589
0512 1874 3887 4755 6761 8324 9599
0673 2022 3911 4906 6804 8351 9679
0763 2077 3963 5024 6930 8406 9688
0847 2354 4136 5463 6952 8430 9717
0885 2502 4172 5596 6988 8443 9915
1115 2587 4267 5658 7063 8632 9977
1215 2602 4309 5722 7177 8821
1298 2938 4312 5879 7199 8910
1399 2982 4323 5972 7225 9185
1409 3059 4397 6074 7237 9216
1491 3364 4483 6302 7308 9228

DEER SERIES
1st Prize Rs.50.000/- 777997
2nd Prize Rs.7.000/- 76696
3rd Prize Rs.3.500/-
14365 16378 25017 28166 41378
44836 66729 71233 84142 88539
4th Prize Rs.200/-
1720 1730 2242 2471 3457 5309 6544
7333 8989 9376
5th Prize Rs.100/-
0681 0694 1327 2901 3169 3622 5616
7722 8840 9641
6th Prize Rs.50/-
0042 1806 3400 4736 6354 7527 9046
0363 1845 3431 4749 6387 7565 9130
0434 1992 3469 4791 6735 7623 9203
0474 2465 3589 4938 6760 7676 9217
0482 2538 3611 5175 6828 7709 9247
0528 2764 3615 5381 6926 7860 9339
0537 2849 3790 5454 6974 8028 9342
0604 2869 3853 5545 7003 8048 9395
1249 2871 3992 5780 7010 8074 9706
1282 2890 4001 5841 7144 8075 9965
1452 2932 4186 5856 7156 8082
1469 3099 4307 5960 7161 8099
1625 3264 4406 6065 7338 8213
1740 3290 4607 6126 7437 8917
1750 3339 4622 6349 7503 8981

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:189 DrawDate on:27/01/19

THANGAM SERIES
1st Prize Rs.50.000/- 879367
2nd Prize Rs.7.000/- 41912
3rd Prize Rs.3.500/-
02336 22979 26660 41200 51736
63530 65701 74145 82889 86473
4th Prize Rs.200/-
0464 0651 2275 5406 5607 7254 7373
8454 8504 8797
5th Prize Rs.100/-
1843 2533 4663 5813 6893 7867 7896
9389 9439 9581
6th Prize Rs.50/-
0033 1208 2958 4530 6369 7901 8944
0048 1379 3284 4597 6418 7913 8994
0136 1582 3468 4895 6421 7938 9017
0189 1694 3501 4957 6697 7990 9174
0195 2111 3555 5052 6720 8105 9296
0295 2164 3696 5311 6837 8425 9373
0357 2231 3703 5339 6846 8440 9543
0365 2240 3995 5403 7037 8485 9630
0494 2342 4169 5492 7154 8493 9694
0562 2427 4306 5687 7210 8550 9779
0597 2488 4311 5872 7243 8552
0734 2649 4337 6139 7529 8564
0987 2661 4376 6272 7579 8601
1007 2675 4381 6278 7611 8832
1093 2758 4444 6297 7703 8854

NALLANERAM SERIES
1st Prize Rs.50.000/- 634607
2nd Prize Rs.7.000/- 27926
3rd Prize Rs.3.500/-
04603 29495 47216 55587 63076
68969 81551 83439 94103 96508
4th Prize Rs.200/-
1821 2346 3406 3523 3814 3973 4053
5035 5147 5963
5th Prize Rs.100/-
0896 0917 3005 3386 4413 4628 6524
7494 8019 9234
6th Prize Rs.50/-
0016 1497 2685 4497 5934 7105 8767
0465 1566 2745 4752 6048 7230 8911
0561 1794 2999 4798 6129 7387 9133
0656 1854 3397 4863 6163 7562 9219
0757 1856 3519 4915 6244 7701 9349
0791 1868 3685 4992 6263 7869 9413
0804 2030 3880 5047 6273 7981 9461
0823 2062 3993 5048 6395 8034 9564
0894 2072 4004 5306 6659 8121 9864
0978 2118 4078 5355 6694 8189 9962
1013 2211 4262 5417 6714 8381
1392 2215 4389 5456 6719 8412
1413 2418 4471 5563 6722 8527
1421 2520 4481 5719 6794 8704
1496 2573 4482 5735 7020 8706

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:189 DrawDate on:27/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50.000/- 364552
2nd Prize Rs.7.000/- 27028
3rd Prize Rs.3.500/-
01882 14190 18740 22066 23748
34044 44526 44800 56301 77667
4th Prize Rs.200/-
0124 0527 1236 1337 2773 7036 7400
8711 8995 9162
5th Prize Rs.100/-
1444 2360 2826 3616 4642 6985 7386
7501 9025 9435
6th Prize Rs.50/-
0014 1621 2913 4175 5115 7543 8569
0026 1637 2972 4177 5237 7553 8642
0036 1998 3023 4278 5429 7575 8764
0052 2013 3030 4384 5565 7838 8798
0066 2018 3160 4390 5814 7870 9172
0193 2236 3171 4426 6059 7878 9366
0400 2261 3231 4533 6286 7888 9528
0849 2319 3585 4700 6561 7915 9576
0882 2398 3766 4727 6905 7940 9614
0933 2517 3799 4790 7130 7949 9871
0964 2530 3815 4816 7336 7974
1068 2539 3827 4910 7364 8112
1166 2654 3833 4954 7392 8178
1190 2760 3999 4955 7436 8184
1536 2857 4115 4995 7439 8367

VISHNU SERIES
1st Prize Rs.50.000/- 784649
2nd Prize Rs.7.000/- 16763
3rd Prize Rs.3.500/-
00907 01547 17792 23571 30354
60878 62982 67518 97013 99190
4th Prize Rs.200/-
0668 1038 1556 3313 3923 6556 6904
7089 8107 9142
5th Prize Rs.100/-
1490 2423 2724 3275 3898 3962 6424
6542 9842 9957
6th Prize Rs.50/-
0017 1309 2594 4632 6170 7945 8751
0287 1484 2677 4839 6239 7996 8937
0303 1573 2748 4883 6253 8069 8991
0310 1757 3362 4959 6289 8070 9063
0408 1793 3559 5050 6342 8220 9459
0639 1835 3593 5054 6406 8283 9482
0661 1851 3722 5161 6632 8353 9575
0665 1875 3749 5244 6815 8371 9597
0846 1932 4022 5383 6977 8410 9634
0861 1981 4094 5423 7178 8437 9812
0974 2237 4157 5843 7383 8450
0993 2339 4189 5895 7407 8492
1060 2355 4230 5924 7440 8673
1140 2527 4234 6037 7678 8717
1192 2529 4527 6150 7859 8723

SWARNALAXMI RUBY SUNDAY
Draw No:189 DrawDate on:27/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50.000/- 243361
2nd Prize Rs.7.000/- 07720
3rd Prize Rs.3.500/-
00146 02910 14598 19198 23338
28232 66433 72087 94866 99711
4th Prize Rs.200/-
0125 1816 2162 2429 4447 5833 6639
7284 8291 9973
5th Prize Rs.100/-
0863 1586 1768 1775 3486 7249 7641
8155 9232 9954
6th Prize Rs.50/-
0010 1232 2822 4850 6247 7829 9265
0135 1244 3027 4851 6384 7963 9300
0281 1400 3057 5123 6449 7986 9330
0338 1513 3067 5124 6462 8131 9335
0423 1526 3157 5203 6818 8343 9548 0929 2304 3438 6075 7456 8736
0443 1655 3176 5219 6903 8358 9657 0934 2455 3514 6106 7500 8818
0506 1693 3184 5332 7194 8413 9738 1087 2498 4146 6174 7650 9008
0555 1704 3194 5546 7198 8467 9818 1217 2509 4300 6198 7681 9120
0572 1936 3233 5745 7279 8677 9897 1225 2737 4747 6224 7704 9215
0886 1969 3412 5765 7397 8712 9943



ఆదివారం రాజమహేంద్రవరంలో జరిగిన 'జయహో బిసి' బహిరంగసభకు హాజరైన జనసందోహం

ఏమైనా చేస్తా

≫ చేశామన్నారు.
బిసి ఫైనాన్స్ కార్పొరేషన్‌కి రూ.1140కోట్లు ఖర్చుచేశామన్నారు. గత ప్రభుత్వం కంటే 30 రెట్లు అధికంగా బిసిలకు బడ్జెట్ కేటాయించామన్నారు. ఆదరణ పథకం 1 కింద రూ.222 కోట్లు ఖర్చుచేశామన్నారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదరణ పథకం 2 కింద రూ.950కోట్లు తో 4లక్షల మందికి పనిముట్టు పంపిణీ చేశామన్నారు. టిటిడిబోర్డు ఛైర్మన్‌గా బిసికి చెందిన సుధాకర్‌యాదవ్‌ని నియమించి బిసిలపట్ల అభిమానాన్ని ఋజువు చేసుకున్నా మన్నారు. ఈ విషయంలో ఎన్నో అవరోధాలువచ్చినా తాను లెక్కచేయలేదని చంద్రబాబు చెప్పారు. జయహో బిసితో ప్రతిపక్ష పార్టీలకు గుండెల్లో రైళ్ల పరిగెడు తున్నాయన్నారు. బిసిలంతా ఒక తాటి మీదకు వస్తే ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతన్నారు. ఫెడరల్ ఫ్రంట్ పేరుతో జగన్ కెసిఆర్‌తో కలవడం ఆత్మహత్యాసదృశ్యమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామని విభజన చట్టంలో ఇచ్చిన హామీ ఒక్కటీ బిజెపి ప్రభుత్వం అమలుజరపలేదన్నారు.ఏపి కి పోలవరం జీవనాడి అని బిసిలంతా నా వెనుక ఉన్నారని బిజెపి, వైకాపాలు గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. ఆధునీకరణతో చేతివృత్తులు దెబ్బతిన్నా యని, చాలామంది బిసిలకు ఎటువంటి ఆస్తులు లేవని వారికోసం ఆదునిక పనిముట్లు అందుబాటులోకి తెచ్చి వారిని ఆదుకోవడంజరుగుతుందన్నారు.
137 కులాలుంటే అందరితో మీటింగులు పెట్టి వారి అవసరాలేంటో తెలుసుకున్నాం.భవిష్యత్‌లో ఏమి చేయాలో అందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కొన్ని కులాల ఫెడరేషన్‌లను కార్పొరేషన్‌లుచేయాలని కోరారని, రజక, నాయీబ్రాహ్మణ, వడ్డెర, సగర,ఉప్పర, కృష్ణబలిజ, పూసల, వాల్మీకబోయ, బట్రాజు,కుమ్మరి, ఈడిగ.శ్రీశయనలకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఇస్తున్నట్లు ప్రకటించారు. విశ్వబ్రాహ్మణ,మేదర కార్పొరేషన్ ఇస్తున్నామన్నారు. ఈ జిల్లాల్లో యాదవులు అధికంగా ఉన్నారని వారికోస ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నామని,కురబలకు కూడా కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు వారు పెంచుకునే గొర్రెలకు ప్రభుత్వమే ఇనూ్స రెన్సు ప్రీమియం చెల్లిస్తుందన్నారు. మత్స్యకార, అగ్నికుల క్షత్రియుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నామని,అగ్నికుల క్షత్రియులను ఎస్‌సిలలో కలిపేందుకు చేర్చిన కమీషన్ త్వరలో రిపోర్టు ఇస్తుందని ఆ తరువాత చర్యలు చేపడతామన్నారు.రాయలసీమలో ఎక్కువగా ఉన్న వన్నెకుల క్షత్రియుల కోసం అవసరమైతే ప్రత్యేక కార్పొరేషన్ పెడతామన్నారు. కొప్పుల వెలమలను తెలంగాణలో బిసిలు నుంచి ఒసిలుగా మార్చారని, తాము కొప్పుల వెలమలకోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నేత,పద్మశాలీల బ్రతుకులు దుర్భరంగా ఉన్నాయని వారికోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.మూడు జిల్లాల్లో అధిక జనాభాగా గల కాళింగులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటుచేస్తున్నామని,గవర్ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు.1989లోనే ఎన్‌టిఆర్ నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ పెట్టారని గతేడాది వారికి రూ.70కోట్లు నిధులు కేటాయించామన్నారు. వాల్మీకులను ఎస్‌టిలలోచేర్చాలని కోరుతూ కేంద్రానికి పంపామన్నారు. డోలు,నాదస్వం వాయించేవారికోసం మ్యూజిక్ పాఠశాలలు పెడతామన్నారు. బిసి సబ్‌ప్లాన్ తెచ్చి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బిసిలకు ఇస్తున్న సబ్సిడీని 30 వేలు నుంచి 50 వేలుకి పెంచుతామన్నారు. అత్యంత వెనుకబడిన బిసిలకు.సంచార జాతులకు 100యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. స్వయం ఉపాధి పథకాలకు వయోపరిమితిని 50నుంచి 60 సంవత్సరాలకు పెంచుతున్నట్లు చెప్పారు. కారు కొనుక్కుంటే 25 శాతంసబ్సిడీ ఇస్తున్నట్లు చెప్పారు.కొన్ని వర్గాలు వేరే వర్గాలలో చేర్చాలన్న వారి కోరిక తీరుస్తామన్నారు. దొమ్మర,పాముల,ఉప్పర తదితర వర్గాల పేర్లను మార్చనున్నట్లు చెప్పారు.సగర,ఉప్పరలు కోరినట్లు భగీరథ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామన్నారు,శాలివాహనల కోరిక మేరకు మొల్లమాంబ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేస్తామన్నారు. బుడబుక్కల దొమ్మరల సంక్షేమానికి జిల్లా స్థాయిలో కమిటీవేస్తామన్నారు. ఈ రోజు ఇచ్చిన హామీల అమలుకి రూ.3వేలకోట్లు కావాలన్నారు. వచ్చేబడ్జెట్‌లో ఈ మొత్తాన్ని పెట్టి వెనకబడిన వర్గాలను ఆదుకుంటామన్నారు. స్వర్ణకారుల షాపులకు వంద యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తామన్నారు.రాబోయే ఎన్నికల్లో 175 అసెంబ్లీ సీట్లలో 150 కన్నా ఎక్కువ రావాలని, 25 పార్లమెంటు స్థానాలు టిడిపి సొంతం కావాలని సిఎం కోరారు. ప్రతీ బిసి ఇంటి పై టిడిపి జండా ఎగురాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాలోకేష్, కళావెంక ట్రావు, కెఇ కృష్ణమూర్తి, కె,అచ్చంనాయుడు,పితాని సత్యనారాయణ,కొల్లు రవీ ంద్ర, దేవినేని ఉమ, జవహర్ ఎంపిలు రామ్మోహననాయుడు, మాగంటి మురళీమోహన్,తోట సీతారామలక్ష్మి, పండుల రవీంద్ర,ఎమ్మెల్యేలు.ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,ఆదిరెడ్డి వాసుల సారథ్యంలో సభ ఏర్పాట్లు జరిగాయి.

ఆధార్ తుది నిర్ధారణ పత్రం కాదు, సందేహ నివృత్తికే ఆధారం -అలహాబాద్ హైకోర్టు

అలహాబాద్, జనవరి 27: సందేహ నివృత్తికే ఆధార్ కార్డు ఒక ఆధారం మాత్రమేనని, అదే తుది నిర్ణయమని నిర్ధారణ పత్రం కాదని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. ఏదైనా సందర్భంలో కార్డుదారుడి ఫోటో, వేలి ముద్రలు, ఐరిస్ స్కాన్‌కు, ఆధార్ నంబర్‌కు మధ్య అనుసంధానం ఉందని ధృవీకరించేందుకు మాత్రమే ఇది పనికి వస్తుందని స్పష్టం చేసింది. ప్రేమ వివాహం చేసుకున్న ఓ జంట తాము మేజర్లమని చెప్పేందుకు ఆధార్ కార్డులో ఉన్న పుట్టినరోజును చూపించింది. ఇద్దరి కార్డుల్లో సంవత్సరాలు వేర్వేరుగా ఉన్నా పుట్టిన తేదీ ఒక్కటే ఉంది. ఇంకా వారు అందజేసిన మరికొన్ని కార్డుల్లోనూ ఇలాగే ఉండటంతో ఇందుకు సంబంధించి యూఐడిఏఐ వివరణ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. దీంతో లక్నోలోని యూఐడిఏఐ ప్రాంతీయ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ జాస్మిన్ కోర్టు ముందు హాజరై వివరణ ఇచ్చారు. ఆధార్ నమోదు సమయంలో ఎవరైనా పుట్టినరోజు చెప్పలేకుంటే సుమారుగా వయసు లెక్కకట్టి ఆపరేటర్లు ఓ సంవత్సరాన్ని నమోదు చేస్తారని వివరణ ఇచ్చారు. పుట్టినతేదీ మాత్రం డిఫాల్ట్‌గా ఆక్యాలెండర్ సంవత్సరం జనవరి ఒకటిగా నమోదవుతుందని చెప్పారు.

రాజకీయ ప్రక్షాళన

≫ సృష్టిస్తున్నారన్నారు. తాము వామపక్ష పార్టీలతోనే పొత్తుపెట్టుకుని 175 నియోజకవర్గాల్లో జనసేన పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పవన్ రహస్య భేటీ నిర్వహించారని పలు ప్రచార సాధనాల ద్వారా రాష్ట్ర ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపుతున్నారని, వాటిని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తాను రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులకు గౌరవమిస్తున్నానే తప్ప అక్కడ వ్యక్తులకు కాదన్నారు. ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని ఇతరుల వద్ద తాకట్టు పెట్టే నీచసంస్కృతి తనది కాదన్నారు. తాను తీసుకునే ఏ రాజకీయ నిర్ణయమైనా ప్రజలకు తెలిపి, వారి ఆమోదం పొందిన తర్వాతే ముందుకు వెళతానని గట్టిగా వక్కానించారు.రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన గత కాంగ్రెస్ ప్రభుత్వం మాదిరిగానే నేటి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని నాలుగు ముక్కలు చేయనుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాజకీయ లబ్దికోసం టీడీపీ, వైసీపీలు ప్రజల్ని కులాలు, ప్రాంతాల వారీగా విభజించి వారిమధ్య గొడవలు సృష్టించి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురాచనలో ఉన్నారన్నారు. జనసైనికులు దెబ్బలు తిన్నా, అపజయాలు చవిచూసినాధృడసంకల్పంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. తనపై, జనసేన పార్టీపై జరుగుతున్న కుట్రలు తనకు తెల్సునని, వాటిని ధీటుగా ఎదుర్కొనే వ్యూహం తనవద్దఉందన్నారు. తాను ఎవరికీ భయపడే రకం కాదనీ, గుంటూరు జిల్లాలో పుట్టిన తనకు పల్నాటి పౌరుషముందని ఆవేశపూరిత ప్రసంగం చేశారు. సమస్యలు వచ్చేకొద్దీ బలపడే వాడ్నే తప్ప వెనుతిరిగే తత్వం తనకు లేదన్నారు. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ప్రత్యేక హోదాకై పోరాడాల్సిన అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీలు ఎందుకు వెనుకంజ వేస్తున్నాయో అర్థంకావడంలేదన్నారు. ప్రత్యేక హోదాపై సీఎం చంద్రబాబునాయుడు స్పష్టత లేకుండా గజినీలా నెలకో ప్రకటన చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ప్రజాసమస్యలు పట్టని ప్రతిపక్షనేత చట్టసభల్లో ప్రజాసమస్యలపై పోరాటం చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రజలకు అత్యవసరమైన విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేసే టీడీపీ, వైసీపీలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే జనసేన పార్టీకి 2019 ఎన్నికల్లో గెలుపునకు ప్రజలు సహకరించాలని కోరారు. సభకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నేతలు మాదాసు గంగాధరం, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్, చింతల పార్థసారధి, మాజీమంత్రి రావెల కిషోర్‌బాబు, ముత్తంశెట్టి కృష్ణారావు, చిల్లపల్లి శ్రీనివాస్, అద్దేపల్లి శ్రీధర్, షేక్ సయ్యద్‌బాబు, నాయబ్‌కమల్, కళ్యాణం శ్రీనివాసరావు, రీజనల్ కోఆర్డినేటర్ బైరా దిలీప్‌చక్రవర్తి, జిల్లా కోఆర్డినేటర్లు మాదా రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో జనసేన పార్లమెంటరీ కమిటీలు

సిహెచ్ వి వి రఘుబాబు / హైదరాబాద్

జనసేన పార్టీలో ప్రక్షాళన మొదలైంది. ఆ పార్టీలో ప్రస్తుతం ఉన్న కమిటీలన్నింటినీ రద్దు చేస్తూ ఆ పార్టీ చీఫ్ పవన్‌కల్యాణ్ చర్యలు చేపట్టారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తుండడంతో తాత్కాలికంగా పార్లమెంటరీ కమిటీలను వేయా లని గట్టి నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం జనసేన పార్టీకి జిల్లాలకు కన్వీనర్లు, జాయింట్ కన్వీనర్లు ఉన్నారు. వీరితో పార్టీ వ్యవహారాలన్నీ ముందుకు సాగడంలేదనే ఉద్దేశ్యంతో పవన్ కల్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే కొన్ని జిల్లాల్లో కన్వీనర్లు, కో కన్వీనర్లు పార్టీ సిద్ధాంతాలు, నియమావళి, మేనిఫేస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ఘోరంగా విఫలం అయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం పదవులకే ప్రాధాన్యతను ఇస్తూ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిసారించ లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ పెట్టి ఐదేళ్ల యినా ఇంత వరకూ జనసేన పార్టీకి జిల్లాల్లో కన్వీనర్లు, కోకన్వీనర్లు తప్ప ఒక్కకమిటీని కూడా వేయ లేదు. పార్టీ నిర్మాణం అనే ప్రస్తావన లేదని వస్తున్న విమర్శలకు పవన్‌కల్యాన్ ఇటీవల స్పందించారు. ప్రజారాజ్యం పార్టీ అను భవాలవల్లే తాను పార్టీ కమిటీలు వేయ లేదన్నారు. ప్రజారాజ్యం పార్టీలో పదవులు పొందిన నేతలు ఇతర పార్టీలకు వెళ్లిపోవడంతో ఆ పొరపాటు జనసేనలో జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పార్టీ వర్గాలే చెబుతున్నాయి. జిల్లాల వారీగా పార్టీ కార్యకర్తలతో సమీక్షలు చేస్తున్న పవన్‌కల్యాణ్ కమిటీల గూర్చి అసలు ప్రస్తావనే తీసుకురావడం లేదని కార్యకర్తలు అంటున్నారు. ఈనేపథ్యంలో కన్వీనర్లు, కో కన్వీనర్లు ఏర్పాటు చేసినా పూర్తి స్థాయిలో జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయ లేదనేది పార్టీ వర్గాల భావన. ప్రధానంగా ఇతర రాజకీయ పార్టీలకు భిన్నంగా జిల్లాల వారీగా కాకుండా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కమిటీలు వేయాలని పవన్‌కల్యాణ్ భావిస్తున్నట్లు తెలియవచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 25 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటన్నింటిలో 25 కమిటీలను వేయాలని దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నారు. ప్రతీ కమిటీలో 25 మందికి స్థానం కల్పించాలని ప్రణాళిక బద్ధంగా ఆలోచన చేస్తున్నారు. ఇందులో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇద్దరు సభ్యులను పార్లమెంట్ కమిటీలో చోటు కల్పించాలని భావిస్తున్నారు. ఈ కమిటీ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని పవన్‌కల్యాణ్ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో జనసేన పార్టీకి పార్లమెంట్ స్థాయి కమిటీల ఎంపిక కీలకంగా మారనుందనే అభిప్రాయం పార్టీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. వాస్తవానికి సంక్రాంతి ముందే పార్లమెంటరీ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని భావిచారు. అయితే ఇందుకు సంబంధించి పూర్తిస్థాయిలో కసరత్తు పూర్తి కానందున వాటిని ప్రకటించ లేకపోయారు. కమిటీల్లో స్థానం కోసం ఆశావహులు అనేక మంది పోటీ పడుతుండడంతో అసంతృప్తి వాదుల బెడద లేకుండా చూడాలనే ఉద్దేశ్యంతో ఈ కమిటీలపై లోతైన కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఇందులో సామాజిక సమీకరణలతోపాటు, మహిళలకు, యవతకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఏర్పాటు జరుగుతున్నాయి. అలాగే సమర్థత, పేరు ప్రతిష్టలు వంటి వాటిని కూడా పరిగణలోకి తీసుకుని, సమీకరణలను చూసుకోవాల్సి ఉందనే ఉద్దేశ్యంతో నియోజకవర్గాల స్థాయి కమిటీల నియామకం విషయంలో ఇప్పటి వరకూ జాప్యం జరుగుతూ వచ్చింది. ఈలెక్కలన్నింటినీ సరిచూసుకుని ఈ నెలాఖరులోగా లేదా ఫిబ్రవరిమొదటివారంలో పార్లమెంటరీ నియోజకవర్గాల స్థాయి కమిటీలను ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా ఈ కమిటీల్లో సభ్యత్వం కీలకంగా మారడంతో ఆశావాహులు కమిటీల్లో స్థానం సంపాదించడం కోసం తమ వంతు ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలియవచ్చింది. పార్లమెంటరీ స్థాయి కమిటీల్లో చోటు దక్కిన వారికే లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. పార్లమెంటరీ కమిటీల్లో సభ్యుల సంఖ్య పాతిక వరకూ ఉండేటట్టు ప్రచారం జరుగుతుండగా, ప్రస్తుత పరిస్థితుల్లో ఒకటి, రెండు నియోజక వర్గాలు మినహా మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ఇద్దేరేసి పేర్లకు తగ్గకుండా ప్రతిపాదించే అవకాశాలు స్పష్టంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఇద్దరిలో ఒకరికి అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరో పక్క పార్లమెంట్ స్థాయి కమిటీలు పూర్తయితే ఇదే తరహాలో అసెంబ్లీ స్థాయి కమిటీలను సైతం వేయాలని పవన్‌కల్యాణ్ ప్లాన్‌ను సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఎన్నికల నాటికి ఈవిధంగా బూత్ స్థాయిలో కమిటీలు వేసుకుని పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేయాలని జనసేన పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ ఆశిస్తున్నారు. అన్ని స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించినందున పొత్తులు లేకపోవడంతో తమ అదృష్టాని నపరీక్షించుకునేందుకు ఆశవహులు క్యూ కడుతున్నారు.

లైంగిక వాంఛ తీర్చలేదని మైనర్ బాలికపై అఘాయిత్యం

- పెట్రోలు పోసి ఆమెకు నిప్పంటించిన వైనం
- 24 గంటలు గడవక ముందే నిందితుడి అరెస్టు

ఆదోని, జనవరి 27, ప్రభాతవార్త: ఓ మానవ మృగం మైనర్ బాలికపై కన్నేసి తన కామకోరిక తీర్చుకునేందుకు శత విధాల ప్రయత్నం చేశాడు. ఈ కీచకుడి వేదింపులు,ఆకతాయి చేష్టలు భరిస్తూనే ఆ మైనర్ బాలిక ప్రతి గడియ భయం భయంతో గడిపింది విషయం అమ్మాయి తల్లిదండ్రులకు తెలియడంతో కుల, గ్రామపెద్దల సమక్షంలో పంచాయతీవేసి మైనర్ బాలికపై అఘాయిత్యానికి విఫల ప్రయత్నం చేసిన సదరు వ్యక్తిని మందలించారు. పెద్దలు మందలించడంతో పైసాచిక ఆనందం దొరకలేదనే దురుద్దేశంతో శనివారం రాత్రి 7గంటల సమయంలో ముక్కుపచ్చలారని బాలికపై దాడి చేసి పెట్రోల్‌పోసి నిప్పంటించి దురాఘాతానికి పాల్పడిన ఘటన మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండల పరిధిలోని బదినేహాల గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనతో గ్రామప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సంచలనంగా మారిన ఈ సంఘటనకు సంబంధించి ముద్దాయిని 24 గంటలు గడువక ముందే పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను డిఎస్పీ వెంకట రాముడు ఆదివారం సాయంత్రం స్థానిక బంగ్లా ఆవరణంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. బదినేహాలు గ్రామానికి చెందిన లేట్ మూలెమణే దస్తగిరి కుమారుడైన మూలెమణే మోహిద్దీన్‌సాబ్ అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికపై కన్నేశాడు. ముద్దాయి ఇంటి వెనుక భాగంలో మైనర్ బాలిక ఇల్లు ఉండడంతో ప్రతిరోజు కిటికీ నుండి ఈ బాలికను చూస్తూ అనేక విధాలుగా వేధింపులకు పాల్పడేవాడు. పదేపదే బాలికవెంట పడుతూ, సైగలు చేస్తూ, కొంటెవేషాలతో అనేకరకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ వేధించేవాడు. బాలిక తల్లిదండ్రులకు మోహిద్దీన్ వేధింపుల వ్యవహారం తెలియడంతో బంధువులతో 5 నెలల క్రితం గ్రామంలోనే పంచాయతీ వేసి వేధింపులు సరికాదని హెచ్చరించారు. అంతేకాక ఇంటికున్న కిటికీని మూసి వేయించారు. ఈ మైనర్ బాలిక తన కామవాంఛను తీర్చలేదని, అంతేకాక విషయం కుటుంబ సభ్యులకుచెప్పి గ్రామంలో తనపరువు తీసి కులపెద్దలతో మందలించి హెచ్చరికలు జారీ చేసిందని ఈ బాలికపై కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా ఈ మైనర్ బాలికను హత మార్చాలనే దురుద్దేశ్యంతో పతకంపన్ని అవకాశం కోసం ఎదురు చూశాడు. శనివారం రాత్రి వంటింట్లో ఈ బాలిక తన తల్లితోపాటు ఉండగా, కాలకృత్యాలు తీర్చుకోవడానికి తల్లిని అడిగి బయటకు వెళ్లింది. అప్పటికే అదును కోసం వేచిచూస్తున్న మోహిద్దీన్ బాటిల్‌లో తీసుకొచ్చిన పెట్రోల్‌ను బాలికపై చల్లి వెంటనే నిప్పుపెట్టాడు. ఈ ఘటనతో నిర్ఘాంతపోయిన బాలిక కేకలువేస్తూ గట్టిగా అరిచింది. తల్లిదండ్రులు, చుట్టుపక్కలవారు ఏం జరిగిందోనని పరుగుపెట్టి బయటకు వచ్చారు. ముద్దాయిని పట్టుకునే ప్రయత్నంచేయగా వెంటనే అక్కడినుండి పారిపోయాడు. పెట్రోల్ మంటలకు తగల బడుతున్న బాలికను రక్షించేందుకు శతవిధాల ప్రయత్నం చేశారు. వెంటనే 104కు సమాచారం అందించి బాధితురాలిని ఆదోని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న డిఎస్పీ వెంకటరాముడు, తాలుక సిఐ మురళీ, కౌతాళం ఎస్ఐ తిమ్మయ్యలు గ్రామానికి చేరుకొని ఘటన పూర్వాపరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మైనర్ బాలిక నుండి ఫస్ట్ ఏజెఎంఎఫ్‌సి జడ్జి మరణవాఙ్మూలం నమోదు చేయడం జరిగింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఎస్‌డిపిఓ వెంకటరాముడు 24 గంటలు గడువక ముందే ముద్దాయి మోహిద్దీన్‌సాబ్‌ను కౌతాళం మండలం ఎరిగేరి గ్రామంలోని బదినేహాలు క్రాస్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకొని ఐపిసి సెక్షన్ 12ఆఫ్ పోక్సో యాక్ట్ సెక్షన్ 3(2)(వి)ఆఫ్ ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్ కింద కేసునమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం బాలికను పోలీసులు సొంత ఖర్చులతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ వెంకటరాముడు, సిఐ మురళి

డ్రోన్ల కొనుగోలుకు భారత్ సన్నాహాలు



న్యూఢిల్లీ, జనవరి 27: భారత రక్షణ బలగాలను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా మరో 15మానవ రహిత యుద్ధ విమానాలు (డ్రోన్)కొనుగోలుకు భారత్ సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ తరహా డ్రోన్‌లో తయారీలో పేరు గాంచిన ఇజ్రాయెల్ నుంచి వీటిని కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. హారోప్ రకానికి చెందిన డ్రోన్‌లను పరిశీలిస్తున్నారు. ఎలక్ట్రో ఆప్టికల్ సెన్సార్‌లతో పనిచేసే ఈతరహా విమానాలు శత్రు స్థావరాలపై దాడికి ఉపయోగకరంగా ఉంటాయి. దాడి చేయడానికి ముందు లక్ష్యం చేసిన పరిసరాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి ఇవి ఎంతో తోడ్పాటును అందిస్తామని రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. హారోప్ డ్రోన్ల కొనుగోలు ప్రతిపాదనలపై వచ్చేవారం జరిగే రక్షణశాఖ ఉన్నతస్థాయి సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. వీటి చేరికతో మానవరహిత యుద్ధ విమానాల విషయంలో భారత్ మరింత బలోపేతమవుతుందని రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే హెరాన్, సెర్చర్ తరహా డ్రోన్‌లను అందిస్తున్న ఇజ్రాయిల్ ఇప్పుడు హారోప్ డ్రోన్‌లను కూడా భారత్‌కు అందించ నుందన్నారు. దీంతోపాటు 'చీతా' ప్రాజెక్టు అమలుపై సైతం చర్చించ నున్నా మన్నారు. ఇప్పటికే ఉన్న డ్రోన్‌లకు మరింత సాంకేతికతను జోడించి భారత ఆయుధ సంపత్తిని బలోపేతం చేయడమే ప్రాజెక్టు చీతా అని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా వాటి నిఘా, దాడి సామర్థ్యాలను పెంచనున్నా మన్నారు. ఇప్పటికే 100 మానవ రహిత యుద్ధ విమానాలు భారత అమ్ములపొదిలో ఉన్నాయి. ప్రాజెక్టు అనంతరం దేశీయంగా డ్రోన్ల తయారీపై సైతం దృష్టి సారిస్తామని వివరించారు. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, పాకిస్తాన్‌లోని పలు లక్ష్యాలను ఛేదించడానికి అమెరికా మానవరహిత యుద్ధ విమానాలను విరివిగా వాడుతోంది. లాడెన్ అంతమొందించడానికి ముందు అతని కదలికలపై నిఘా కోసం అమెరికా డ్రోన్‌లను ఉపయోగించిందని అప్పట్లో వార్తలు వెలువడ్డ విషయం తెలిసిందే.

29న కుంభ్‌వద్ద సిఎం యోగి కేబినెట్ సమావేశం



న్యూఢిల్లీ, జనవరి 27: ముఖ్యమంత్రియోగి ఆదిత్య నాథ్ ప్రభుత్వం ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభ్‌మేళా ప్రాంతంలోనే మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈనెల 29వ తేదీ అంటే మంగళవారం ప్రయాగరాజ్‌లో ఈ మంత్రివర్గ సమావేశం నిర్వహిస్తారు. ముఖ్యమంత్రితో పాటు ఇతర కేబినెట్ మంత్రులందరూ పవిత్ర స్నానం ఆచరించడానికి వస్తున్నందున మొదటి కేబినెట్‌సమావేశం అక్కడే నిర్వహించాలని నిర్ణయించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్, ఇతర మంత్రులు పవిత్రసంగమంలో స్నానాలు ఆచరిస్తారు. కుంభ్‌మేళా ప్రాంతంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రం వద్ద మంత్రివర్గ సమావేశం జరుగుతుందని అదనపు ముఖ్యకార్యదర్శి అవనిశ్ అవస్థి వెల్లడించారు ఈ సమావేశం ఉదయం పదిన్నర గంటలకు జరుగుతుందని ఆయన అన్నారు. ఆదిత్యనాథ్ ఆయన మంత్రివర్గ సభ్యులు మొత్తం అక్షయ్‌వట్, సరస్వతి కూప్‌లను రెండింటినీ సందర్శిస్తారని ఆయన పేర్కొన్నారు.

ఇరాక్‌లో వరుస బాంబు పేలుళ్లు

❖ నలుగురు పోలీసులు మృతి

సమర్రా: ఇరాక్‌లోని అల్ షర్కత్‌లో వరుస పేలుళ్లు సంభవించాయి. వరుస బాంబు పేలుళ్లలో నలుగురు ఇరాక్ పోలీసులు మృతిచెందారు. ఆదివారం ఉదయం అల్ షర్కత్ జిల్లా పోలీస్ చెక్ పోస్ట్ వద్ద ఓ బాంబు పేలింది. ఈ పేలుడులో ఇద్దరు పోలీస్ అధికారులు మృతిచెందగా మరో 8మంది పోలీసులు గాయపడ్డారు. గంట వ్యవధిలోనే రెండోసారి బాంబు పేలింది. ఈఘటనలో మరో ఇద్దరు పోలీసులు చనిపోగా...మరో ముగ్గురికి గాయాలయ్యాయని పట్టణ మేయర్ అలీ దోఢా తెలిపారు. బాగ్దాద్‌కు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న అల్ షర్కత్ 2017వరకు ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ ఆధీనంలో ఉండేది. అయితే ఇరాక్ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంది. అప్పటినుంచి ఐఎస్ ఉగ్రవాదులు విధ్వంసాన్ని సృష్టించడం, అధికారులను కిడ్నాప్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతూనే ఉన్నారు.

30న ఉభయసభల అఖిలపక్ష సమావేశాలు

ఫిబ్రవరి 13వరకూ పార్లమెంటు

న్యూఢిల్లీ, జనవరి 27: బడ్జెట్‌పార్లమెంటు సమావేశాలు ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్న సందర్భంగా రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్య నాయుడు, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌లు అఖిలపక్ష సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 30వ తేదీ లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశాన్ని నిర్ణయించారు. అలాగే రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యానాయుడు ఈనెల 31వ తేదీ సమావేశాల ప్రారంభానికి ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వానికి బడ్జెట్ సమావేశాలే చివరి సమావేశాలని అంచనా.

అయోధ్య కేసు విచారణ వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 27: ఈనెల 29న సుప్రీంకోర్టు అయోధ్య రామ జన్మభూమి కేసును మంగళవారం విచారణ చేపట్టాల్సి ఉంది. కేసు విచారణ కోసం ఏర్పాటు చేసిన ఐదుగురు బెంచ్‌లో ఓ జడ్జి అందుబాటులో లేరని సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ వెల్లడించారు. దీంతో విచారణ వాయిదా పడింది. ఈ ధర్మాసనంలో జస్టిస్. ఎస్ఏ బోడ్డె కూడా ఉన్నారు. ఆయన 29న అందుబాటులో లేకపోవడంతో మంగళవారం విచారణ చేపట్టడం లేదని స్పష్టం చేశారు. ఈమేరకు ఆదివారం ఒక నోటీసు విడుదల చేశారు. చివరిసారిగా జనవరి 18న దీనిపై వాదనలు విన్న సుప్రీం ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన బెంచ్ దీనిపై విచారణ జరుపుతుందని వెల్లడించింది. అయితే ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్‌కు బదులు ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన బెంచ్ ద్వారా దీనిపై విచారణ జరపాలని తర్వాత నిర్ణయించింది. అయోధ్య వివాదంపై దాఖలైన పిటిషన్లను విచారించడానికి సుప్రీంకోర్టులో ఐదుగురు సభ్యుల కొత్త ధర్మాసనం ఏర్పాటయ్యింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ నూతన ధర్మాసనాన్ని ప్రకటించారు. రంజన్ గొగోయ్ నేతృత్వం వహిస్తున్న ఈ బెంచ్‌లో జస్టిస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ అశోక్ భూషన్‌లను తీసుకున్నారు. వీరితోపాటు జస్టిస్ ఎస్ఏ బోడ్డే, జస్టిస్ డివై చంద్రచూడ్‌లు ధర్మాసనంలో సభ్యులుగా ఉన్నారు. కేసు విచారణలో భాగంగా ఈనెల 11న అప్పటి ఐదుగురి సభ్యుల ధర్మాసనంలో సభ్యుడిగా ఉన్న జస్టిస్ యుయులలిత్ ఈ కేసు నుంచి తప్పుకున్నారు. ఈకేసు విచారణ ఈనెల 29 నుంచి ప్రారంభం కావాల్సి ఉంది.ప్రస్తుతం ఎస్ఏ బోడ్డే అందుబాటులో లేని కారణంగా అయోధ్య రామ మందిర కేసు విచారణను వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కాగా, లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అయోధ్య రామమందిరం కేసు విచారణ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, సుప్రీంలో న్యాయవిచారణ ముగిసిన తర్వాతే దీనిపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే విషయాన్ని పరిశీలిస్తామని ప్రధాని మోడీ స్పష్టంచేసిన సంగతి తెలిసిందే.

ఈనెల 18న ఐదుగురు సభ్యులతో ధర్మాసనాన్ని ఏర్పాటు చేసిన సుప్రీం:

అయోధ్యలోని వివాదాస్పద ప్రాంతంలో ఉన్న 2.77 ఎకరాల భూమిని ఈకేసులో కక్షిదారులుగా ఉన్న సున్నీ వక్ఫ్‌బోర్డు, నిర్మోహి అఖారా, రామ్ లల్లా సంస్థలు సమానంగా పంచుకోవాలంటూ 2010లో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 14పిటిషన్లు దాఖలయాయయి. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు అయోధ్య వివాదం విషయంలో వాదనలు వినేందుకు జనవరిలో ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు గత అక్టోబర్ 29న వెల్లడించింది.

అయితే, అయోధ్య కేసులో అత్యవసరణ విచారణ జరపాల్సిన అవసరం ఉందంటూ ఇటీవల పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించగా వారి వాదనలు తోసిపుచ్చిన సంగతి తెలిసిందే. రాజకీయంగా ఎంతో సున్నితమైన అయోధ్య వివాదంపై దాఖలైన పిటిషన్లను విచారించడానికి సుప్రీంకోర్టు ఈనెల 18న ఐదుగురు న్యాయమూర్తులతో నూతన రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది.

ఇంటివాడైన హార్దిక్ పటేల్

❖ స్నేహితురాలితోనే వివాహం



అహ్మదాబాద్, జనవరి 27: పటీదార్ అనామత్ ఆందోళన్ కమిటీ జాతీయ కన్వీనర్ హార్ధిక్ పటేల్ ఓ ఇంటి వాడయ్యాడు. తన చిన్ననాటినుంచి స్నేహితురాలు అయిన కింజాల్ పరీఖ్‌ను వివాహమాడారు గుజరాత్‌లోని సురేంద్రనగర్ జిల్లాలో ఆదివారం అట్టహాసంగా పటేల్ వివాహం జరిగింది. అత్యంత నిరాడంబరంగా సాగిన ఈ వివాహానికి కేవలం 100 మంది అతిథులు మాత్రమే ఉన్నారు. వివాహ వేదిక దిగ్‌సార్ గ్రామంలో ఉంది. హార్ధిక్‌పటేల్ తండ్రి భరత్‌పటేల్ మాట్లాడుతూ హార్ధిక్,కింజాల్ ఇద్దరూ అదే గ్రామానికి చెందినవారని, అహ్మదాబాద్ జిల్లాలోని విరమ్‌గంగ్రామంలోనే పెరిగారని అన్నారు. పటీదార్లకు రిజర్వేషన్లకోసం హార్ధిక్ పోరాడు తున్నప్పటి నుంచే వీరిద్దరి మధ్య పరిచయం మరింతపెరిగిందని ఆయన అన్నారు పటీదార్‌ను దేశద్రోహనేరం కింద 2016లో సూరత్‌లో జైలులో ఉంచినపుడు తరచూ కలుసుకునేవారన్నారు. కింజాల్ ప్రస్తుతం తన లాడిగ్రీ పూర్తి చేస్తోందని అన్నారు. వాస్తవానికి వివాహం ఉమియాధామ్‌వద్ద నిర్వహించాలనుకున్నామని వారి కులదేవత ఉమియా సమక్షంలో నిర్వహించాలని భావించామన్నారు. ఈ దేవాలయం మెహసానాజిల్లాలోని ఉంఝాలో ఉంది. అయితే మెహసానా జిల్లాలోని హార్ధిక్ ప్రవేశించకూడదన్న నిషేధాజ్ఞలున్నాయని, ఆయన బెయిల్‌లో కూడా ఇదే ఉన్నందున వివాహవేదికను మార్చినట్లు వెల్లడించారు.

'నెట్ 'స్పీడులో హైదరాబాద్‌కు రెండో స్థానం

హైదరాబాద్: 2జిలో ఒకప్పుడు ఏదైనా సైట్ ఓపెన్ చేయాలంటే గిరగిరా తిరుగుతూనే ఉండేది. అంటే అంత స్లోగా ఉండేది నెట్‌స్పీడ్. 3జి వచ్చిన తర్వాత కొంచెం స్పీడ్ పెరిగింది. 4జి వచ్చిన తర్వాత దాని స్పీడ్ మరింత పెరిగింది. 4జిలో నెట్ ఎప్పుడూ స్పీడ్‌గా వస్తోందో తెలుసా? తెల్లవారు జాముల 4 గం.లకు. మామూలుగా అయితే పగటిపూట సగటున 6.5 ఎంబిపిఎస్ స్పీడ్‌తో పనిచేసే నెట్ తెల్లవారే సమయంలో 16.8 ఎంబిపిఎస్ స్పీడ్‌తో దూసుకెళ్లిపోతుందట. ఇక రాత్రి 10గం.ల సమయంలోనైతే స్పీడ్ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. నైట్ స్పీడ్ అంత దారుణంగా ఉంటోందట. ఇంటర్నెట్ స్పీడ్ పర్యవేక్షించే ఓపెన్ సిగ్నల్ అనే సంస్థ చేసిన స్టడీలో ఈ విషయం తెలిసింది. దాదాపు 20నగరాల్లో నైట్ స్పీడ్‌ను ఓపెన్ సిగ్నల్ ట్రాక్ చేసింది. రోజులో ఒక్కో గంటలో ఒక్కో రకంగా యూజర్లకు నైట్ స్పీడ్ అనుభవం అవుతోందని తెలిపింది. బాగా బిజీగా ఉన్న సమయంలో డౌన్‌లోడ్ స్పీడ్ 2.8 ఎంబిపిఎస్‌కే పరిమితమవుతోంది. నగరాల వారీగా తీసుకుంటే ముంబైలో రాత్రి స్పీడ్ ఎక్కువట. సగటున 8.1 ఎంబిపిఎస్ స్పీడ్‌తో అక్కడ ఇంటర్నెట్ నడుస్తోందట. ఈ లిస్టులో 4 స్పీడ్‌తో అలహాబాద్ చివరి స్థానంలో ఉంది. జాబితాలో మన హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. మన దగ్గర నైట్ స్పీడ్ సగటున 7.9. నైట్ స్పీడ్ స్థిరంగా ఉన్న జాబితాలో మన హైదరాబాద్ టాప్ ప్లేస్. నెట్ ట్రాఫిక్ ఎక్కువగా లేనప్పుడు స్పీడ్ సగటున 10.3 ఎంబిపిఎస్ తాకుతున్నట్లు ఓపెన్ సిగ్నల్ ట్రాకింగ్‌లో తేలింది. ఈలిస్టులో ఇండోర్ 21.3 ఎంబిపిఎస్ స్పీడ్‌తో ఫస్ట్ ప్లేస్‌లో ఉంది. ఈ సమయంలో 20 సిటీల్లోనూ స్పీడ్ 14 ఎంబిపిఎస్‌కు పైనే ఉంది. జియో వచ్చిన తర్వాత మొబైల్ ఫోన్లలో డేటా వాడకం బాగా పెరిగిపోయిందని దీంతో నెట్‌వర్క్‌లపై ఒత్తిడి బాగా పడుతోందని, దాన్ని తట్టుకోవడం ఆపరేటర్లకు కష్టంగా మారుతోందని స్పష్టం చేసింది. రాత్రి 10గం.లయితే నెట్‌డెడ్ స్లో అయిపోతుందని ఓపెన్ సిగ్నల్ సర్వేలో తేలింది. ఆ సమయంలో యూజర్లు ఎక్కువగా ఆన్లైన్లో ఉంటున్నారని, అందుకే నెట్ స్పీడ్ తక్కువగా ఉంటోందని తెలిపింది. రాత్రిపూట నిద్రపోయే ముందు చాలా మంది యూజర్లు సోషల్ మీడియాతో పాటు వీడియోలు ఎక్కువగా చూస్తుండటం కారణంగా నెట్‌పై భారం పడుతోందని చెప్పింది. తెల్లవారు జామున 4 గం.లప్పుడు నెట్ స్పీడ్ ఉంటోందని తెలిపింది. ఆ సమయంలో యూజర్ల తాకిడి ఎక్కువగా ఉండదు కాబట్టి నెట్వర్క్ భారం తగ్గ నెట్ స్పీడ్‌గా పని చేస్తోందని చెప్పింది. పీక్ టైంలో నెట్ స్పీడ్ 2.5 ఎంబిపిఎస్ నుంచి 5.6మధ్యలో ఉన్నట్లు సర్వేలో తేలింది. రద్దీకి తగినట్టు టెలికాం ఆపరేటర్లు నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెంచితే బాగుంటుందని తెలిపింది ఓపెన్ సిగ్నల్ సర్వే.

బిసిలను వంచించి.. సభలా?

- వచ్చే ఎన్నికలలో చంద్రబాబుకు ఓట్లు రావు, సీట్లు రావు
- వైఎస్సార్సీ రాజమండ్రి పార్లమెంటు కో ఆర్డినేటర్ భరత్

హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ఎన్నికలలో వెనుబడిన వర్గాలకు 119 హామీలను ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని వైఎస్సార్సీ రాజమండ్రి పార్లమెంటు కో ఆర్డినేటర్ మార్గాని భరత్ అన్నారు. ఆదివారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతియేటా రూ. 10 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో మొత్తం రూ.50 వేల కోట్ల బడ్జెట్ నిధులను బిసిలకు కేటాయిస్తామని ప్రకటించారు. 2014లో రూ.2057 కోట్లు, 2015లో రూ. 2730 కోట్లు, 2016లో రూ.4246 కోట్లు, 2017లో రూ.5013 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. మొత్తం రూ. 15 వేల కోట్లులోపు కూడా బడ్జెట్ నిధులను వెచ్చించలేక పోయారన్నారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో బిసిలకు కేటాయించిన నాలుగు పేజీలు నామ మాత్రంగా మిగిలిపోయాయన్నారు. ఎన్నికల హామీలను విస్మరించిన బిసిలను కేవలం ఎన్నికల కోసం చంద్రబాబు వినియోగించి లాభపడ్డారని, అందుకు వారికి క్షమాపణలు చెప్పాలని భరత్ డిమాండ్ చేశారు. వెనుకబడిన వర్గాలకు సబ్సిడీ ఇస్తామన్నారు. మత్స్యకారులను ఆదుకునేందుకు, చేపలు అమ్మకాలకు కోల్డు స్టోరేజీ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని గతంలో ప్రకటించారు. ఈ హామీలు ఏమయ్యాయన్నారు. లంచాలు, అవినీతి, అక్రమాలకు కేంద్ర బిందువైన టిడిపి జన్మభూమి కమిటీ సభ్యుల ఆరాచకాలకు బిసి వర్గాలు తీవ్రంగా నష్టపోయామన్నారు. బిసిలు అభివృద్ధి కాకుండా అణగదొక్కారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి హాయంలో ఎంతో మంది నిరుపేదల విద్యర్థులు ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం వల్ల ప్రయోజనం పొందారన్నారు. ఈ సదుపాయంలో బిసిలు డాక్టర్‌కోర్సు చదివి అనేక మంది విదేశాలలో తమ వృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. ఆయన అకాల మరణంతో ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం ఆగిపోయిందన్నారు. ఏపిలో ఏ గ్రామంలో కూడా వెనుబడిన వర్గాలు సంతోషంగా లేదరాన్నరు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి తదితర కుల వృత్తుల వారు చితికిపోయారు. పాతిక లక్షల ఇళ్లు కటిస్తున్నామని ప్రకటించి అందులో నాలుగు లక్షల ఇల్లకు కూడా బిసిలు నోచుకోలేదన్నారు. ప్రతి నెల కేబినెట్ సమావేశాలు నిర్వహించి చంద్రబాబు పలు కంపెనీలకు భూములను కేటాయిస్తున్నారు. వెనుకబడిన వర్గాలకు భూ కేటాయింపులు ఎన్నో బహిరంగ పచాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి జయహో బిసి కార్యక్రమానికి టిడిపి నేతలు జనాన్ని తరలించారు. ఈ సమావేశానికి స్వచ్ఛందంగా ఎవరూ రాలేదన్నారు. ఏపిలో రెండుకోట్ల మంది బిసిలు ఉండగా ఆదరణ-1, ఆదరణ-2 కార్యక్రమాలవల్ల 50వేల మందికి కూడా లబ్ధిపొందలేదన్నారు. ఈనేపథ్యంలో బిసిలను ఎలా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. వైస్సార్సీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన రెడ్డి ప్రకటించిన నవరత్నాలను కాపీకొట్టడం మినహా చంద్రబాబు చేసింది ఏమీలేదన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపికి ఓట్లు రావు, సీట్లు రావన్నారు.

బ్రెజిల్ ఆనకట్ట కూలిన ఘటనలో 40కి పెరిగిన మృతులు

- బురదలో చిక్కుకున్న 2400 మంది ప్రజలు

బ్రుమాడినో, జనవరి 27: బ్రెజిల్‌లో ఆనకట్టకకూలిన ఘటన లో మృతులసంఖ్య 40కి పెరిగింది. మినాస్ గెరియాస్ రాష్ట్రంలోని బెలో హారిజోంటే నగరం సమీపంలో పరవాఓపెబా నదిపై ఉన్న ఈ ఆనకట్ట శుక్రవారం కొట్టుకుని పోవడంతోసుమారు 2400 మందికిపైగా పరిసర వాసులను అక్కడినుంచి ఆఘమేఘాలపై ఖాళీచేయించారు. ఇక్కడికి సమీపంలో ఇనుపఖనిజం గనని తవ్వుతున్న వలే అనే కంపెనీ ఆధ్వర్యంలోనేఈ ఆనకట్ట పర్యవేక్షణ సాగుతోంది. ఆనకట్ట ప్రమాదం జరిగిన వెంటనే సమీప ప్రాంతాలను బురదముంచెత్తింది. ఆనకట్ట ఉధృతికి దగ్గర్లోని ఓ వంతెనసైతం కుప్పకూలింది ఇళ్లన్నీ బురదదో నిండిపోవడంతో బాధితులను హెలికాప్టర్లసాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ దుర్ఘటనలో ఇప్పటి వరకూ 300 మందికిపైగా గల్లంతయ్యారు. గల్లంతయిన వారిలో ఆ కంపెనీ ఉద్యోగులు సైతం ఉన్నారు. మృతుల సంఖ్య మరింతపెరిగే అవకాశం ఉంది. కొన్నినెలల క్రితమే జర్మనీకి చెందిన టుయోవ్ స్యూడ్ కంపెనీ ఈ ఆనకట్టను తనిఖీచేసి ఎలాంటి లోపాలు లేవని ధృవీకరించింది ఆనకట్ట కూలి పోవడంతో వలే కంపెనీపై బ్రెజిల్ పర్యావరణ శాఖ ముందురోజు రూ.462 కోట్ల భారీ జరిమానా విధించింది. కాగా వరదనీటి బురదమయం కావడంతో సుమారు 2400 మందివరకూ ఈ బురదలో చిక్కు కున్నారు. 2015లో కూడా ఒకపర్యాయం డ్యామ్ కూలి పోవడంవల్ల భారీ సంఖ్యలో మృతి చెందారు. బ్రుమాడినో ప్రమాదం అంతకుమించిన ఘోర ప్రమాదంగా బ్రెజిల్ ప్రభుత్వం ప్రకటించింది. ఇనుప గనులు



ఇక్కడికి 100 కిలోమీటర్ల తూర్పుదూరంలో ఉంటాయి. బిహెచ్‌పి గ్రూప్‌తో సామార్కో మినరాకోఎస్ఎ కంపెనీ జాయింట్‌వెంచర్‌లో ఈ మైనింగ్‌ను నిర్వహిస్తోంది, ఈ డ్యామ్ ధ్వంసం వల్ల మైనింగ్ చెత్త అంతటినీ వరద నీటికి కొట్టుకునిపోయి గ్రామీణప్రాంతాల్లో పడింది. చిన్న గ్రామాన్ని మొత్తం ముంచెత్తింది.

అంతరిక్ష పరిశోధనల్లో భారత్ విజయభేరి!



◆ మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జనవరి 27: అంతరిక్షంలో పరిశోధనలు చేసే స్థాయికి భారత్‌దేశ యువత ఎదిగి అందరికీ గర్వకారణంగా నిలిచిందని, మన దేశానికి చెందిన విద్యార్థులు ఉపగ్రహాలు పంపే స్థాయికి చేరుకున్నారని, అటువంటి యువతను మరింతగా ప్రోత్సహించాలని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. దేశ ప్రజలు గర్వించదగ్గ కలాంశాట్‌ను మన విద్యార్థులే తయారుచేసి ప్రారంభించారని, యువత ఇంతకంటే ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ప్రధాని మోడీ ఆకాంక్షించారు. మన్‌కీబాత్ నెలవారీ రేడియో కార్యక్రమంలో భాగంగా ఆయన దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు. శివకుమార స్వామీజీ సిసలైన బసవేశ్వరస్వామి భక్తుడని, ఆజన్మాంతం ఆయన సమాజంకోసమే బతికారని, వేలాదిమందికి విద్య, వైద్య, ఆర్థిక సమస్యలను తీర్చారన్నారు. 2007లోనే ఆయనను తాను కలిసే అవకాశం వచ్చిందని ఆరోజు ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. స్వామీజీ పవిత్రాత్మకు శాంతిచేకూరాలని ఆకాంక్షించారు. సుభాష్‌చంద్రబోస్ పోరాటయోధులకు హీరోవంటివారని, స్వాతంత్ర్యపోరాటంలో ఆయన కీలకపాత్రపోషించారన్నారు. వివిధ నినాదాలతో యువతలో స్ఫూర్తిరగిలించేవారు. అటువంటి మహనీయుడు మనదేశంలోనే జన్మించడం భారత ప్రజల అదృష్టం అని అన్నారు. మన్‌కీబాత్‌లో ముఖ్యంగా విద్యార్థులు రూపొందించిన కలాంశాట్ అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టిందని అభినందించారు. 2019లోని మొదటి మన్‌కీ బాత్‌ను వినిపించిన ప్రధానమంత్రిమోడీ ఒకేసారి 104 ఉపగ్రహాలను అంతరిక్షంలోనికి పంపించే స్థాయికి భారత్ ఎదిగిందని గుర్తు చేసారు. చంద్రయాన్-2తో అంతర్జాతీయంగా భారత్ ఖ్యాతిపెరుగుతుందని, చంద్రగ్రహంపైకి ప్రయాణంతో భారత పరిశోధనలు మరింత ముందుకు వెళ్లాయన్నారు. ఇటీవలే 46వ పిఎస్‌ఎల్‌విని ప్రయోగించిన ఇస్రో కలామ్‌శాట్‌ను సైతం విజయవంతంగాప్రనయోగించిందని అన్నారు. ఘన,ద్రవ ఇంధనాలను మార్చుకుంటూ నాలుగుదశల్లో నడిచే పిఎస్‌ఎల్‌విని భారత్‌ప్రయోగించిందని అన్నారు.

5 కోట్ల ఆంధ్రుల సెంటిమెంట్ అమరావతి

- ఫిబ్రవరి 3 చరిత్రాత్మకమైనరోజు
- తాత్కాలిక హైకోర్టు భవనాన్ని ప్రారంభించనున్న సిజెఐ
- రాష్ట్ర చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం
- 1400 కోట్లతో హైకోర్టు భవన సముదాయం
- ఎపి సిఎం చంద్రబాబు వెల్లడి

విజయవాడ సిటి, జనవరి 27, ప్రభాతవార్త : సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్‌లో మరో చారిత్రాత్మకరోజు ఆవిష్కృతం కానుంది. ఫిబ్రవరి 3న తాత్కాలిక హైకోర్టు భవనాన్ని ప్రారంభించనున్నారు. ఆ మహత్తర ఘట్టం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. న్యాయ వ్యవస్థ సమగ్ర కార్యకలాపాలకు అమరావతి విశిష్ట కేంద్రంగా మారనుందన్నారు. అందులో భాగంగానే ఐకానిక్ హైకోర్టు కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నట్లు సిఎం తెలిపారు. ఐదు అత్యుత్తమ ప్రపంచ శ్రేణి రాజధానుల్లో ఒకటిగా అమరావతిని నిర్మిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు తిరగరాస్తునా న్నరని, అమరావతి తెలుగు ప్రజలకు గర్వకారణమని, అభివృద్ధికి చిహ్నామని సిఎం స్పష్టం చేశారు. ఆదివారం ఆయన అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫ రెన్సులో మాట్లాడుతూ 62 ఏళ్ళ తర్వాత విజయవాడ గుంటూరు ప్రాంతంలో హైకోర్టు కార్యకలాపాలు ప్రారంభమవ్వడం ద్వారా నవశకం మొదలైంద న్నారు. భారత ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ ఒక బలమైన స్తంభం. కొత్త రాజధానిలో న్యాయ కార్యకలాపాలు ప్రారంభమవ్వడం నాకెంతో సంతోషంగా వుందన్నారు. ఫిబ్రవరి 3న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) రాష్ట్ర తాత్కాలిక హైకోర్టు భవనాన్ని ప్రారంభించ నుండడం మనకు గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దేశంలోనే ఉత్తమ న్యాయస్థానంగా నిలవాలని కోరుకుంటున్నానని సిఎం అన్నారు. హైకోర్టు భవన ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా సిజెఐ జస్టిస్ రంజన్ గొగోయ్, న్యాయమూర్తులు జస్టిస్ ఎన్‌వి రమణ (ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ అకాడమి అధ్యక్షుడుగా పనిచేశారు), జస్టిస్ లావు నాగేశ్వరావు, జస్టిస్ ఆర్ సుభాష్ రెడ్డిలను ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళినప్పుడు స్వయంగా ఆహ్వానించచారు. ప్రారంభోత్స వానికి అవసరమైన ఏర్పాట్లన్నీ త్వరగా పూర్తి చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రపంచంలోనే తొలిసారిగా అమరావతిలో న్యాయనగరాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. న్యాయనగరాన్ని 450 ఎకరాల్లో రెండు దశల్లో నిర్మిస్తామన్నారు. తొలి దశ 2022 కల్లా పూర్తవుతుందని, రెండో దశ 2036కి పూర్తవుతుందన్నారు. అనేక అడ్డంకులు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా అంతర్జాతీయ ప్రమమాణాలతో ప్రజల రాజ ధాని నగరాన్ని నిర్మించాలన్న ధృడసంకల్పంతో ముందు కెళుతున్నామన్నారు. రాజధాని కోసం 33 వేల ఎకరాలిచ్చి ఈ ప్రాంత రైతులు ఇప్పటికే చరిత్ర సృష్టించారన్నారు. ఇలాంటి అద్భుతాన్ని దేశంలో ఎక్కడాచూడలేదన్నారు. రోజూ వేలాది మంది ప్రజలు అమరా వతిని సందర్శిస్తున్నారు. రాజ ధాని ఆర్థికాభివృద్ధి ఫలాలు ప్రతికుటుంబానికి అందాలన్నదే తన ధ్యేయమన్నారు. 55 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మిస్తున్న సచివాల యానికి సంబంధించిన ఐదు టవర్ల పనులు పురోగతిలో వున్నాయని పురపాలక శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు. 8.25లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం, 250 మీటర్ల ఎత్తులో నిర్మించనున్న అసెంబ్లీ భవన నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వివిధ న్యాయ సంబంధిత కార్యకలాపాలకు హైకోర్టుభవన సముదాయం ప్రధాన కేంద్రం గా మారుతుందన్నారు. ఇంధన, ఐఅండ్‌ఐ, ఏపిసిఆర్‌డిఏ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. ఈ కాంప్లెక్స్‌లో జ్యుడిషియల్ భవన సముదాయం, నివాసాలు, ఆర్బిట్రేషన్, ధ్యాన కేంద్రాలు, విద్యాసంస్థలు, ప్రైవేటు న్యాయ సంస్తలుంటాయన్నారు. హైకోర్టు కాంప్లెక్స్‌ను 42 ఎకరాల్లో 12.2 లక్షల చదరపు అడుగుల్లో నిర్మిస్తున్నారనా న్నరు. తొలిదశలో 36 కోర్టు హాళ్ళు నిర్మిస్తునా న్నమని, భవిష్యత్తులో అదనంగా 24 కోర్టు హాళ్ళను నిర్మించేందుకు అవకాశముంటుందన్నారు.

వార్త


దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.

-ఉడ్రోవిల్సన్

అమెరికా ఉత్పత్తులకేనా స్వేచ్ఛా వాణిజ్యం?


మిత్రదేశాల దిగుమతులపై సుంకం విధించడం ద్వారా ఖజానాను పుష్కలంగా డాలర్ నిధులతో నింపుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ గురి ఇపుడు భారత్‌పై పడింది. అమెరికా ఉత్పత్తిచేస్తున్న బైక్‌లపై సుంకం 50శాతం తగ్గించిన తర్వాత ఇపుడు తాజాగా అమెరికా మద్యం ఉత్పత్తులపై సుంకం తగ్గాలని పట్టుబడుతున్నారు. రెండేరెండునిమిషాల్లో అమెరికా సంస్థ హార్లే డేవిడ్‌సన్ బైక్‌కులపై సుంకం 50శాతం తగ్గించిన భారత్ అదే తరహాలో అమెరికా విస్కీపై సుంకాలు తగ్గించాలని హెచ్చరించడం దేశంలో అమెరికా ఉత్పత్తుల దిగుమతులకు స్వేచ్ఛగా జరగాలన్న సంకేతాలు వెలువడుతున్నాయి. సుంకాలు తగ్గించకపోతే భారత్‌నుంచి వచ్చే బైకులు, ఇతర ఆటోమొబైల్ ఉత్పత్తులపై సుంకాలు పెంచుతామని హెచ్చరిచడం, ఆపై తగిన సంప్రదింపులతో ఈ సమస్యను కొలిక్కి తెచ్చుకునేందుకు భారత్ ప్రయత్నించి ప్రతిష్టంభనను సర్దుబాటు చేసుకోగలిగింది. తాజాగా శ్వేతసౌధంలో జరిగిన రెసిప్రోకల్‌ట్రేడ్ చట్టంపై జరిగిన చర్చలో భారత్‌పై ఆంక్షలు ప్రకటించడాన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అంశమే. రెండునిమిషాలు మాట్లాడితే మోటారుసైకిళ్లపై వందశాతం సుంకం 50శాతానికి తగ్గింది. ఇప్పటికీ ఎక్కువే. అయితే ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే మోటారుసైకిళ్లపై 2.4శాతం మాత్రమే విధిస్తున్నాం. మరింతగా తగ్గాల్సిన అవసరం ఉంది. అలాగే దిగుమతి మద్యం ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోంది. అమెరికా విస్కీపై భారత్ 150శాతం సుంకం విధిస్తోందని ఎంతమాత్రం తగదని హెచ్చరిక స్వరంతోనే భారత్‌కు సూచించినట్లుగా కనిపిస్తోంది. ఇతర దేశాలతో ఈ పరస్పర వాణిజ్యమార్పిడి చట్టం కింద విధించే సుంకం వల్ల సంబంధాలేమీ దెబ్బతినవన్న ధీమా కూడా వ్యక్తంచేసారు. ఆర్‌టిఎ ప్రకారం చూస్తే అమెరికాలోని సుంకాలకంటే మిత్రదేశాల్లో అమెరికా ఉత్పత్తులపై సుంకాలు ఎక్కువగా ఉంటే అదే స్థాయిలో దిగుమతి సుంకాలనుసైతం పెంచి ఈ చట్టంద్వారా అమలుకు తేవాలన్నది ట్రంప్ యోచనగా ఉంది. మిత్రదేశాలు, ఇతర అగ్రరాజ్యాలు సైతం అమెరికాపై అదనపు సుంకాలు, పన్నులు విధిస్తున్నాయని, అదే అమెరికాకు వచ్చే ఆదేశాల ఉత్పత్తులపై ఇప్పటికీ తక్కువ సుంకాలే విధిస్తున్నామని, ఈ వివక్ష తారతమ్యాలు ఇకపై ఉండకూడదని, అదేస్థాయిలో సుంకాలను విధించి ప్రత్యామ్నాయ రాబడులతో ఖజానాను భర్తీచేసుకోవాలని ట్రంప్ శ్వేతసౌధం అధికారులకు సూచిస్తున్నారు. అన్ని దేశాలపైనా ఇపుడు అమెరికా ఈ చట్టాన్ని విదేశాలలో ప్రయోగించి తమ దారికి తెచ్చుకునే అస్త్రంగా ఉపయోగిస్తోంది. సుమారు 800 బిలియన్ డాలర్లకుపైబడి వచ్చే ఆదాయాన్ని వదులుకునేందుకు ట్రంప్ ఎంతమాత్రం సుముఖంగా లేరు. అసలే బిజినెస్ మ్యాన్ అయిన ట్రంప్ పన్నురాబడులు తగ్గితే ప్రత్యామ్నాయాల కోసం తక్షణమే నిర్ణయాలు తీసుకుంటారనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇపుడు ఈ రిసిప్రోకల్ ట్యాక్స్ విధింపు ద్వారానే అగ్రరాజ్యాలైన చైనా, మెక్సికో, కెనడా, ఫ్రాన్స్ ఇతర యూరోపియన్ దేశాలనుంచి కూడా సుంకాలను భారీ స్థాయిలోనే రాబడుతున్నారు. ఇటలీ, టర్కీ వంటి దేశాలపైనా ట్రంప్ తన ప్రతాపం చూపిస్తున్నారు. మైత్రీబంధం ఉన్న దేశాలనుంచి ఖజానా లోటును భర్తీ చేసుకునేందుకు ట్రంప్ వ్యూహాలు కొత్త శతృత్వాన్ని పెంచుతున్నాయనే చెప్పాలి. గతమూడేళ్లుగా కొన్ని ఉత్పత్తుల జాబితాను రూపొందించివాటిపై నిర్దిష్టమైన శ్లాబ్‌లద్వారా సుంకాలను వసూలుచేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ప్రపంచ దేశాలకు వెల్లువలా వస్తున్న చైనా ఉత్పత్తులను కట్టడిచేయడం ఒక ఎత్తయితే ఆ ఉత్పత్తుల నుంచి రాబడులను పెంచుకునే లక్ష్యం కూడా కనిపిస్తోంది. ఆసియాలోనే రెండో అతిపెద్ద దేశంగా ఉన్న చైనా అమెరికా భావజాలాన్ని ధీటుగానే ప్రతిఘటించింది. అదేబాటలో ఫ్రాన్స్ కెనడా వంటి దేశాలు కూడా ముందుకు వచ్చాయి. అదేస్థాయిలో సుంకాలను విధిస్తామని సమగ్ర జాబితాలనుసైతం విడుదలచేసాయి. వాణిజ్యపరంగా సన్నిహితంగా ఉన్న దేశాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా దారికి తెచ్చుకోవాలని ఇపుడు ట్రంప్ ఈచట్టాన్ని ప్రయోగించి తాజా వ్యూహం అమలు చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ సుంకాలను విధించడంపై అటు చైనా, ఫ్రాన్స్,కెనడా దేశాలు తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. యూరోపియన్ దేశాల కూటమి సైతం అమెరికా వైఖరిని తీవ్రంగా గర్హించింది. ప్రపంచ దేశాలను తన దారికి తెచ్చుకునేందు కు అమెరికా అనుసరిస్తున్న వ్యూహం ఇపుడు అన్నిదేశా లకు కంటగింపుగానే ఉంది. గడచిన రెండేళ్లుగా అమెరికా ఈ కొత్త చట్టంద్వారా సుమారు వెయ్యికోట్ల డాలర్లకు తగ్గకుండా సుంకాలను వసూలు చేయాలని నిర్ణయించి ముందు చైనా, భారత్, ఫ్రాన్స్, కెనడా, యూరోప్ దేశాలపైనే కన్నేసింది. అలాగే మెక్సికో గోడ నిర్మాణం కోసం ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై 20శాతం సుంకం విధించి నిధులను భర్తీ చేసుకోవాలనుకుంది. తీవ్రస్థాయిలో షట్‌డౌన్ ఎదుర్కొంటూ తాత్కాలిక విరామానికి చేరుకున్న ట్రంప్ ఈ రెసిప్రోకల్ ట్యాక్స్ పరంగా కూడా సర్దుబాటుచర్యలు తీసుకోలేనిపక్షంలో ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధాలు మరింత ముదిరే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే ఆ దేశాలు అమెరికా దిగుమతులపై పెద్ద ఎత్తున సుంకాలను విధిస్తామని ప్రకటించాయి.వాటిలో చైనా,ఫ్రాన్స్‌లు బాహాటంగానే ముందుకురావడాన్ని చూస్తే ట్రంప్ వైఖరిలో మార్పులు రానిపక్షంలో మిత్రదేశాల నుంచి ఈ ఆర్‌టిఎపైనే ఎక్కువ సమస్యలు ఉత్పన్నం అవుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఎన్నికలు కేవలం రాజకీయ కసరత్తు కాదు. సమసమాజ నిర్మాణం కోసం పునరంకితం చేసుకునే ప్రక్రియ.



రామ్‌నాథ్ కోవింద్
రాష్ట్రపతి

భారతదేశం ప్రపంచంలోనే అయిదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్నది.అమెరికా, చైనా, జపాన్, జర్మనీ, యూకె తరువాత ఆరోస్థానంలో ఉంది.



నరేంద్రమోడీ
ప్రధాన మంత్రి

ప్రజావాక్కు



ఛాలెంజ్ ఓటు

మన ఎన్నికల వ్యవస్థలో ఛాలెంజ్ ఓటు గురించి ఎవరికీ తెలియదు. ఓటరు జాబితాలో పేరున్నప్పటికీ పోలింగ్ ఏజెంట్ల ద్వారా సదరు ఓటరు గుర్తించబడనప్పుడు, ఓటరు డిమాండ్ చేస్తే అతనికి చిట్టచివరి బ్యాలెట్ పేపర్‌ను ఇస్తారు. దీనినే ఛాలెంజ్ ఓటు అంటారు. పోలింగ్ స్టేషన్‌కు వచ్చినఓటరును సంతృప్తిపర్చడానికే బ్యాలెట్ పేపర్ ఇస్తున్నారు. అందుకే ఈ వివాదాస్పద ఓటునుకౌంటింగ్‌లోకి తీసుకోరు.ఎన్నికల సంఘం ఛాలెంజ్ ఓటుకు ఐదురూపాయల రుసుంవసూలు చేయమని పోలింగ్ సిబ్బందికి ఆదేశాలిచ్చింది.ఓటు వేయడమంటేనే భారతీయ పౌరులకు సోమరితనం.ఓటుకునోటు తీసు కోవడమే తెలుసుకాని,రుసుము చెల్లించిఓటువేయడం తెలియదు.

- జి.అశోక్,గోదూర్, జగిత్యాలజిల్లా

రైతును ఆదుకునే మార్గం

రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర దక్కనంతకాలం ఎన్ని పథకాలు ప్రకటించినా అవేమీ వారికి సాంత్వన కలిగించవన్న విషయంలో మరో మాటకు తావులేదు. రుణమాఫీలో రైతుబంధువంటి కార్యక్రమాలు తాత్కాలికఉపశమాన్ని మాత్రమే కలిగిస్తాయి. నాణ్యమైన విత్తనాలు సేంద్రీయ సేద్యానికి ప్రోత్సాహం, చౌకధరలకు ఎరువుల పంపిణీ ప్రకృతివైపరీత్యాల అనంతరం సత్వర సాయం గిట్టుబాటు ధలర వంటిఅంశాల గురించి పాలకులు ప్రధానంగా ఆలోచించాలి. మార్కెట్ యార్డుల్లో జరుగుతున్న దళారుల దోపిడీ గురించి ఎవరూ పట్టించుకోరు. పంట చేతికి వచ్చే సమాయానికి ధరల పతనానికి కారణాలు తెలుసుకోరు. రైతును గురి చూసి దెబ్బ కొడుతున్న దారుణాలపై పాలకులు దృష్టి సారించాలి.

-వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

పౌరసమాజంలో చైతన్యం రావాలి

రాజ్యాంగ విలువలను రక్షించే బాధ్యత, తద్వారా ప్రజలను గౌరవించే బాధ్యతలో ముందుస్థానం ప్రభుత్వానిదైతే, ప్రభుత్వాన్ని సరైన దారిలో నడిచేటట్లు చూడడంలో శాసన,న్యాయ, మిగతా ముఖ్య వ్యవస్థలు వాటితో పాటు మీడియా, పౌరసవజం ముఖ్యపాత్ర వహించాలి. ప్రభుత్వాలనేర్పరిచే రాజకీయపార్టీలు ప్రజాబాహుళ్యం తరపున రాజ్యాంగస్ఫూర్తి గీటురాయిగా పనిచేయాలి. అన్ని వ్యవస్థ ముఖ్య అంతిమ లక్ష్యం పౌరుని సంక్షేమం కాపాడడం. పౌరసమాజం చైతన్యంతో వుంటే రాజకీయ పక్షాలు దారిలోకి వస్తాయి. ఆ దిశగా ప్రజానీకాన్ని చైతన్యపరచాలి.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

గొలుసుకట్టు మోసాలు

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో గొలుసుకట్టు మోసాలు విరివిగా జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల వారు, మధ్య తరగతి, దిగువ తరగతి ప్రజలు ఎక్కువ వడ్డీలు ఆశించి ఈ గొలుసుకట్టు పథకాలలో పెట్టుడి పెట్టి దారునంగా మోసపోతున్నారు. ముఖ్యంగా నిరుద్యోగులు తమ ఆశయాలకు కావాల్సిన డబ్బుకోసం ఈపథకాలలో ఇరుక్కొంటున్నారు.తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చునన్న గొలుసుకట్టు వ్యాపారుల వలలో అమాయకులు ఇరుక్కొంటున్నారు. అలాగే బ్యాంకుల నుండి రుణాలు లభించనందుకే గ్రామీణులు తమ అవసరాల కోసం ఎలాంటి అనుమతులు లేకుండా మైక్రోఫైనాన్స్ సంస్థల వివిధ ఆకర్షక పథకాలలో చిక్కుకొని అనంతరం వారి వేధింపులకు గురై నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం పకడ్బందీగా నియంత్రణా వ్యవస్థలను ఏర్పాటు చేసి అక్రమదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

కులం, ధనం

చదువులో ప్రతిభ కనబరిచిన వారికే అడ్మిషన్లు ఇవ్వాలి. బాగా పనిచేసే వారికే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. మంచివారు నిజాయితీపరులకే రాజకీయ పార్టీల వారు అవకాశం కల్పించాలి. కాని ఎక్కడా ఇలా జరగడం లేదు. ప్రతి దానికి కులంతోను, ధనంతోను ముడిపెడుతున్నారు. కాలేజీలో అడ్మిషన్ కోసం వెళితే డొనేషన్ ఎంత కడవాత్ అని అడుగుతారు. ఉద్యోగం కోసం అని వెళ్లితే లంచం ఎంతిస్తావ్ అని అడుగుతారు. డబ్బులున్నవారికే రాజకీయ పార్టీలు స్థానం కల్పిస్తాయి. రాజకీయపార్టీలు కొన్ని కులాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. కులాన్ని బట్టి రిజర్వేషన్ కల్పించడమన్నది ఎప్పటి నుంచో ఉంది. ఈ మధ్య రిజర్వేషన్ల తతంగం ఎన్నికల స్టంట్‌గా మారిపోయింది.

-మిథునం, హైదరాబాద్

మద్యాన్ని నిషేధించాలి

ఎన్నికల సమయంలో ఎన్నికలకు వారం ముందునుంచే ఎన్నికలు ముగిసే దాకా సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధించాలి. ఆ సమయంలో మద్యం దుకాణాలను తెవర వద్దు. చాలామంది అభ్యర్థులు మద్యంమత్తులో ఓటేస్తున్నారు. కొంత మంది లీడర్లు ఓటర్లకు మద్యం తాగించి ఓట్లేయడానికి పంపుతున్నారు. ఆ ఓటర్లు మద్యం మత్తులో తాగించిన వారికే ఓటేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. ప్రజలు కోరి కష్టాలను తెచ్చుకున్నట్లే.

-ఎస్.రాజశేఖర్, నల్గొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

రైతుల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యతనివ్వాలి

రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకునేలా వ్యవసాయాన్ని ఆధునీకరించి రైతు ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టాలి. పట్టణీకరణ, పారిశ్రామికీకరణతో వ్యవసాయం ఏమాత్రం లాభసాటి వ్యాపారం కాకుండా పోయింది. చిన్న కమతాలతో గిట్టుబాటు కాక పెట్టుబడి వ్యయం పెరిగి, నీటి వసతి సరిగా లేక, మార్కెట్లు మందగించి, పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారు. వ్యవసాయం కంటే కేవలం ఆహారోత్పత్తిని పెంచడమే కాకుండా సమాజంలోని ఇతర వర్గాలతో పోల్చుకుంటే వ్యవసా యదారులు కూడా తమ శ్రమకు తగిన విధంగా సాంఘిక జీవనాన్ని మెరుగుపరచుకునేలా చేయడం వ్యవసాయశాఖ విధిగా ఉండాలి.



ఆర్‌విఎం సత్యం

రైతే రాజు అన్నారు. రాజ్యం మీదన్నారు. కార్పొరేట్ కాంట్రాక్టు వ్యవసాయం ముందుకొచ్చి సన్న చిన్నకారు రైతులను తొలగించే చర్యలు చేపడుతున్నారు. భారతీయ సంస్కృతిలో వ్యవసాయం కీలకమైంది. ధాన్యం ఇంటికి వస్తే పండుగ. రైతు ఇంట పంట అడుగుపెడితే ఆ ఊరంతా పండుగే. నమ్ముకున్న వర్షం నట్టేట ముంచింది. పండించిన పంటకు గిట్టుబాటు ధర శూన్యం. రైతన్నకు చేయూతనివ్వండి. రైతన్న జీవితాలలో వెలుగులు నింపండి. బ్యాంకింగ్ రంగంలో పలు సంస్కరణలు తీసుకువచ్చినప్పటికీ, వ్యవసాయం కోసం సంస్థాగత రుణసదుపాయం పొందడంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగాలపై బడ్జెట్‌లో ప్రత్యేకదృష్టి పెట్టడం జరగాలి. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలి. మన రాష్ట్రంలో ఎకరాకు రూ.25 వేల పంట నష్టపరిహారమివ్వాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర,ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి. కౌలు రైతులకు రుణ సౌకర్యం కల్పించాలి. పశుగ్రాసం దాణాను ఉచితంగా యివ్వాలి. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఉత్పాదకతను పెంపొందించడానికి అనేక నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి. ప్రజల ఆదాయ వనరులను పెంచుతూ పన్ను చెల్లింపుదారుల సంఖ్యను పెంచుకోవడం ద్వారా వ్యవసాయ రంగాన్ని కూడా ఇతర పరిశ్రమల మాదిరి తీర్చిదిద్దగల ఔత్సాహితులను ప్రోత్సహించాలి. అందులోకి పెట్టుబడిదారులను ఆహ్వానించి వారికి తగిన పథకాలను ప్రభుత్వం రూపొందించుకోవాల్సి ఉంది. రైతులకు సబ్సిడీపై మెరుగైన విత్తనాలు, ఎరువులు, ఇతర ఇంధన వనరులను సరఫరా చేయడం, భూమి అభివృద్ధి, నీటిపారుదల పనులకు యాంత్రిక సామాగ్రి సమీకరణకు తగిన రుణ సౌకర్యం కల్పించాలి. కనీస గిట్టుబాటు ధర కల్పించి రైతుల వద్ద ధాన్య సేకరణ జరిపి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారాచౌకగా ఆహార ధాన్యాలు సరఫరా చేయడం వంటి కార్యకలాపాలు భారత వ్యవసాయ రంగానికి కీలక సాధనాలుగా ఉపకరించాలి. రైతులు పాతకాల పద్ధతికి స్వస్తి చెప్పి మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల్లోనూ మార్పులు చేయాల్సి ఉంటుంది. రైతులు వరి కంటే ఆరుతడి పంటలు పెట్టుకుంటే మరింతమందికి సాగునీరు అందించవచ్చును. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. లాభసాటి ధర వచ్చే విధానాలను అనుసరించాలి. అందుకు తగ్గ పంటలను ప్రోత్సహించాలి. దేశంలో విచ్చలవిడి రసాయన ఎరువుల వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతినడంతోపాటు సామాజిక ఆర్థిక రంగాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఉత్పత్తి కూడా గణనీయంగా తగ్గుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం పేరిట పెట్టుబడి లేని వ్యవసాయ విధానం అమల్లో ఉంది. ప్రస్తుతం 7 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు విధానం అమల్లో ఉంది. సేంద్రీయ వ్యవసాయ విధానం వల్ల రైతులకు మేలు జరగడమే కాకుండా భూసారాన్ని కాపాడవచ్చును. దేశంలో ప్రస్తుతం 23 లక్షల హెక్టార్లలో సేంద్రీయ వ్యవసాయ విధానం అమలులో ఉంది. రైతులకు స్వల్పకాలిక రుణాలపై వడ్డీ లేని రుణాలను ఇప్పించేందుకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వం పండ్ల తోటలు, వాణిజ్య పంటలవైపు రైతులను మళ్లిస్తే వారిని ఆర్థికంగా బలోపేతం




చేసినవారమవుతాం. ప్రభుత్వం భూసార పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తే ఆ ప్రాంతంలోని వనరులు మెరుగవుతాయి. ప్రకృతిలోని వనరులను సద్వినియోగపరచుకొని రైతులు బాగుపడే విధంగా ఎప్పటికప్పుడు ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేయూతనివ్వాలి. చిరు ధాన్యాలైన ఉలవ, సజ్జ, రాగి, జొన్నతోపాటు పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలి. రైతులకు న్యాయమైన ఆదాయాన్ని అందించడంతోపాటు పరిశ్రమలతో అనుసంధానం చేయాలి. ఉపాధి అవకాశాలు పెంపొందించాలి. రైతు బజార్ల వద్ద కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చేయాలి. రాయలసీమకు భూసార పరిరక్షణకు, భూగర్భజలాల్ని పెంపొందించేందుకు ఎక్కువగా నిధులు కేటాయించాలి. కిసాన్ క్రెడిట్ కార్డు వ్యవస్థ వల్ల చిన్న సన్నకారు రైతులు లబ్ధిపొందే అవకాశం ఉంది. సంప్రదాయ, ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో వస్తున్న మార్పుల వల్ల అధికోత్పత్తి సాధించగలుగుతున్నప్పటికీ రైతులు దుర్భరమైన పేదరికాన్ని ఎదుర్కోవలసివస్తున్నది. జనాభా, ఆదాయాల పెరుగుదలలో వ్యవసాయ ఆధునీకరణకు ప్రధాన సహజ వనరులైన భూమి, నీరుకు కొరత ఏర్పడింది. ఉత్పత్తి పెంపుదలకు ఆధారమైన సాగునేల కరువై దిగుబడుల పెంపుపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా దిగుబడులు పెంచడానికి విస్తృత సాంకేతిక పరిజ్ఞానంపై ఎక్కువగా దృష్టి పెట్టాల్సి వచ్చింది. మన దేశంలో వ్యవసాయంలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు ఉపకరణాలు ఎంతగానో దోహదపడుతున్నాయి. ఉపకరణాలు భారత వ్యవసాయానికి వెన్నెముకగా ఉన్నాయి.రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకునేలా వ్యవసాయాన్ని ఆధునీకరించి రైతు ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టాలి. పట్టణీకరణ, పారిశ్రామికీకరణతో వ్యవసాయం ఏమాత్రం లాభసాటి వ్యాపారం కాకుండా పోయింది. చిన్న కమతాలతో గిట్టుబాటు కాక పెట్టుబడి వ్యయం పెరిగి, నీటి వసతి సరిగా లేక, మార్కెట్లు మందగించి, పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యవసాయం కంటే కేవలం ఆహారోత్పత్తిని పెంచడమే కాకుండా సమాజంలోని ఇతర వర్గాలతో పోల్చుకుంటే వ్యవసాయదారులు కూడా తమ శ్రమకు తగిన విధంగా సాంఘిక జీవనాన్ని మెరుగుపరచుకునేలా చేయడం వ్యవసాయశాఖ విధిగా ఉండాలి. పెరుగుతున్న సాగునీటి వనరుల కొరతను అధిగమించేందుకు నీటి సంరక్షణ, విచక్షణాయుత నీటి వినియోగ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోగలగాలి. ఎరువుల విధానం, సబ్సిడీ విధానాలలో సంస్కరణలు అవసరమయ్యాయి. చెక్‌డ్యామ్‌ల నిర్మాణాల ద్వారా భూగర్భ జలాలను పెంచే ప్రయత్నాలు చేయాలి. వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యకలాపాలువిస్తృతపరచాలి. బిందు తుంపర వంటి సేద్యపు విధానాలు అమలు చేయాలి. తద్వారా భూగర్భజల సాగువిస్తీర్ణం ఆశాజనకంగా పెరుగుతుంది. పురుగుమందులకు సంబంధించిన పర్యావరణ సమస్యలు, ఎక్కువ పురుగు మందులు అవసరం లేని బీటీ కాటన్ వంటి రకాల అభివృద్ధి జరుగుతుంది. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, నాణ్యమైన విత్తనాలను ఉపయోగించడానికి ఆసక్తి చూపడం జరుగుతుంది. నీటివనరుల సంరక్షణ, సద్వినియోగం ఫలితాలనివ్వగలదు. సాంకేతికం, భాగస్వామ్య సాగునీటి యాజమాన్యం, వాటర్‌షెడ్ అభివృద్ధి, నీటి సంరక్షణ, పొదుపు, టెక్నాలజీల (డ్రిప్, స్ప్రింకర్లు) వినియోగం మంచి ఫలితాలను ఇస్తున్నాయి. రైతులు భారతీయ ఆర్థిక వ్యవస్థకు మూలాధారం. వ్యవసాయాభివృద్ధికి, రైతు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం వుంది. గ్రామీణ ప్రజల రాబడి పెరిగే విధంగా ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ●

రాజ్యాంగంలోనే హక్కులు, అమలు అయ్యేదెప్పుడు?

ఎం.కె.కుమార్

పేరుకు ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ ఇక్కడ మానవ హక్కులకు విలువ లేదని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారు. ఇక పౌరహక్కుల గురించి మాట్లాడటం అంటే ఎడారిలో ఒయాసిస్ వెతికినట్టే. మార్కెట్ విలువలు పెరుగుతున్నప్పుడు, ప్రజల్లో పెరుగుతున్న అశాంతిని గుర్తించిన ప్రభుత్వం న్యాయస్థానాన్ని వ్యక్తిగత హక్కుల గురించి మాట్లాడమని ప్రోత్సహించింది. ఈ నేపథ్యంలోనే ఓటును తిరస్కరించే హక్కు, లైంగిక సంపర్కం హక్కు, స్త్రీ లైంగికస్వేచ్ఛ, ట్రాన్స్ జెండర్ హక్కులు లాంటివి న్యాయస్థానాల తీర్పులో ఉటకించబడ్డాయి. పెట్టుబడి వ్యక్తి స్వేచ్ఛకు, హక్కుకు ఇచ్చే విలువ సామాజిక హక్కులకు, ఉద్యమ హక్కులకు ఇవ్వదని తేలిపోయింది. రాజ్యాంగంలో ఉన్న హక్కులను పొందడానికే ప్రజలు పోరాటాలు చేయాల్సి వస్తోంది. ఐరాస లాంటి అంతర్జాతీయ సంస్థలు భారతదేశంలో మానవహక్కులు అడుగంటిపోయాయని ప్రకటిస్తున్నా పాలకులకు చీమ కుట్టినట్టయినా లేదు. అధికారంలోకి ఏ రాజకీయ పార్టీ వచ్చినా హక్కులను ఉల్లంఘించడంలో పోటీపడుతున్నాయి. సైనిక బలగాల ప్రత్యేక అధికారాల చట్టం లాంటి వివక్షపూరిత చట్టాలను పాలకులే తీసుకువచ్చారు. రాజ్యాంగంలో హక్కులు పొందుపరిచినా, పార్లమెంట్‌కు విశేషాధికారాలు ఇవ్వడం వల్ల రాజకీయ పార్టీలు తమ అధికారాన్ని కాపాడుకునేడానికి అనేక ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయి. 1975లో వచ్చిన ఎమర్జెన్సీ పాలకుల నిర్బంధానికి పరాకాష్ఠ, హక్కులను కాపాడటంలో పోలీసులు ముందుండాలి. శాస్త్రీయ పద్ధతుల్లో నేర పరిశోధన చేయాల్సిన పోలీసులు, అనుమానితులు, నేరగాళ్లపై భౌతిక హింసకు పాల్పడుతున్నారు. దీనికి విస్తృతమైన ప్రజా ఆమోదం లభిస్తోంది. కొడితేగాని నేరగాళ్ల మాట వినరని మధ్యతరగతి ప్రజలు పోలీసులు చేసే హింసకు మద్దతిస్తున్నారు. నేషనల్ లా యూనివర్శిటీ మరణశిక్ష పడ్డ 373 మంది ఖైదీల నుండి సమాచారాన్ని సేకరించి, పోలీసులు చేసే హింసపై సమగ్ర నివేదికను తయారు చేసింది. మరణశిక్ష పట్ట ఖైదీల్లో 72 మంది ఏ తప్పుచేయకపోయినా పోలీసుల చిత్రహింసలను ఓర్చుకోలేక నేరం చేసినట్టు అంగీకరించారని నివేదిక తెలిపింది. అలాగే పోలీసు కస్టడీలో జరిగిన మరణాలకు 50 శాతం మేరకే కేసులు నమోదు అయ్యాయని నివేదిక తెలిపింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ సైతం పోలీసులు నిందితులను హింసించడంలో రికార్డులు తిరగరాస్తున్నారని విమర్శించింది. ఎన్‌హెచ్‌ఆర్‌సి నివేదిక కొన్ని కఠోర వాస్తవాలను ప్రజల ముందు ఉంచింది. 2001-10 మధ్య దేశవ్యాప్తంగా జరిగిన కస్టడీ మరణాలు 14,231, 2001-10 మధ్య సగటున రోజుకు జరిగిన కస్టడీ మరణాలు నాలుగు, 2017-18 మధ్య ప్రతిరోజు సగటున జరిగిన కస్టడీ మరణాలు ఐదు, కస్టడీ మరణాల్లో టాప్ ఐదు రాష్ట్రాలు (ఏడాదికి) ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ 374, మహారాష్ట్ర 137, పంజాబ్ 128, మధ్యప్రదేశ్ 113, బీహార్ 109 జరిగాయి. 2000-16 మధ్య పోలీసు కస్టడీలో జరిగిన మరణాలు 1022. వీటిపై దాఖలైన ఎఫ్‌ఐఆర్‌లు 428. దాఖలైన ఛార్జిషీటు 234. ఇది వయోజనులపై జరుగుతున్న పోలీసుల హింస అయితే, పోలీసులతోపాటు, సమాజంలోని నేరప్రవృత్తిగల వాళ్లు చిన్నారులపై అనేక నేరాలకు పాల్పడుతున్నారు. బాల కార్మికులుగా ఉన్న వాళ్లపైనే ఎక్కువ హింస జరుగుతోందని ప్రభుత్వ నివేదికలు తెలియచేస్తున్నాయి. దేశంలో చిన్నారుల జనాభా 25.96 కోట్లు. బాల కార్మికుల జనాభా 1.01 కోట్లు. 2006లో చిన్నారులపై జరిగిన నేరాలు 18,967 కాగా2016 లో చిన్నారులపై జరిగిన నేరాలు 1,06,958. దేశవ్యాప్తంగా 2017-18 మధ్యకాలంలో 1674 మంది పోలీసుల కస్టడీలో మరణించినట్టుగా ఎన్‌హెచ్‌ఆర్‌సి చెపుతోంది. కాని శిక్షపడ్డ పోలీసుల సంఖ్య ఒక శాతానికి మించలేదు. ఇందులో 144 మంది జ్యుడీషియల్ కస్టడిలో ఉండగా మరణించారు. 1530 మంది పోలీసులు కస్టడీలో ఉండగా మరణించారు. ఇదే విషయాన్ని కేంద్ర హోంశాఖ రాజ్యసభలో ప్రకటించింది. కాని కస్టడీ మరణాలను ఆపకుండా ఉండటానికి హోంశాఖ తీసుకుంటున్న చర్యలను మాత్రం ప్రస్తావించలేదు. అంటే పోలీసు స్టేషన్లు మృత్యుకూపాలుగా మారిపోయాయి. భద్రత కోసం పోలీసు స్టేషన్‌కు వెళితే ఇంకా అంతే సంగతులు అనే పరిస్థితి తలెత్తింది. ఆధునిక పోలీసుల భావజాలంలో ఏ మాత్రం మార్పు రావడం లేదు. బలప్రయోగంతోనే, చిత్రహింసలకు గురి చేయడం ద్వారానే అనుమానితుల నుండి విషయాలను రాబట్టాలని వారు భావిస్తున్నారు. 2017-18 మధ్య కాలంలో పోలీసులు 19 బూటకపు ఎన్‌కౌంటర్లు చేశారని ఎన్‌హెచ్‌ఆర్‌సి చెప్పింది. ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువగా 19 జరిగాయి. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో ప్రకారమే ఈ గణాంకాలు. నిజానికి బూటకపు ఎన్‌కౌంటర్లు 80కి పైగా జరిగాయని హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. అసలు ఎన్‌కౌంటర్ అంటేనే బూటకమని చాలా సంఘటనల్లో రుజువైపోయింది. జైళ్లలో ఉన్న ఖైదీలు పశ్చాత్తాపానికి లోబడే విధంగా అక్కడ కార్యకలాపాలు ఉండాలి. దేశంలో 80 శాతం జైళ్లు 14 శాతం ఎక్కువగా ఖైదీలతో నింపబడి ఉంది. దీని వల్ల ఖైదీలపై మానసిక ఒత్తిడి ఎక్కువవుతోంది. అందువల్ల కూడా అసహజమరణాలు సంభవిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న జైళ్లు 1401. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా సత్యమంగళం సబ్‌జైలులో కేవలం 16 మంది ఖైదీలకే సౌకర్యం ఉంది. కాని 200 మంది ఖైదీలు అక్కడ ఉంటున్నారు. సుప్రీంకోర్టు చాలా సందర్భాల్లో ఖైదీలకు ప్రాథమిక హక్కులు వర్తిస్తాయని, ఖైదీలను పశువులుగా చూసే సంస్కృతి భారత్‌లో ఉందని ఘాటుగా వ్యాఖ్యానించింది. జైళ్లలో రద్దీకి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కేంద్రాలకు, రాష్ట్రాలకు తాఖీదులు పంపింది. బాలకార్మిక జనాభా 1.01 కోట్లు. భారతదేశంలో చిన్నారుల సంఖ్య 25.96 కోట్లు. చిన్నారులపై 2006లో జరిగిన నేరాలు 18,067. చిన్నారులపై 2016 జరిగిన నేరాలు 1,06,958. పదేళ్లకాలంలో నేరాల్లో పెరుగుదల శాతం 50 శాతం. 2016లో కనబడకుండాపోయిన పిల్లలు 1,11,159 మంది. హక్కుల ఉల్లంఘన ఇంత తీవ్రంగా జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ●



వార్తల్లోని వ్యక్తి

'ఔను! ఆయనే మళ్లీ రావాలి!'

డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

మరి మూడు నాలుగు నెలలో జనరల్ ఎన్నికలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎవరు? అన్న ప్రశ్న, లేదా చర్చ వినిపిస్తున్నది. నిజానికి, అలాంటి చర్చ జరగవలసిన అవసరం ఆంధ్రప్రదేశ్‌లో లేదు! ప్రస్తుత ముఖ్యమంత్రికి ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాల అనుభవం వుంది. అలాంటి అనుభవం వున్న వారు రాష్ట్రంలో ఎవరైనా మరొకరున్నారా? లేరే! అలాగే ఒకప్పుడు వాజ్‌పేయి ప్రధానిగా వున్నప్పుడు జాతీయస్థాయిలో చక్రం తిప్పిన అనుభవం ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిది. మరి, అలాంటి అనుభవం వున్నవారెవరన్నా వున్నారా? లేరే!

అంతేకాదు- వేర్వేరు సందర్భాలలో అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్, ప్రపంచ కుబేరుడు బిల్‌గేట్స్, బ్రిటిష్ ప్రధాని టోనిబ్లెయిర్ ముఖ్యమంత్రి చంద్రబాబును స్వయంగా సందర్శించి ఆయనతో చర్చలు జరిపారు. మరి, అలాంటి ముఖ్యమంత్రి భారతదేశంలోనే ఎవ్వరూ లేరే! అయినప్పుడు, ఆయనతో ఎవరు సాటి? అంతేకాదు- తలలేని మొండెం వంటి రాష్ట్రాన్ని, లోటు బడ్జెట్టుతో ఏర్పాటు చేసి నడిసముద్రంలో వున్నప్పుడు ఈ ఓటి నౌకను తీరం చేర్చగలిగిన నావికుడు చంద్రబాబునాయుడేనని ఆంధ్రప్రదేశ్ ప్రజలు విశ్వసించి, 2014లో ఆయనకే పట్టం కట్టారు.

మరో మయబ్రహ్మ

తనపై ప్రజలు పెట్టిన నమ్మకాన్ని ఆయన వమ్ము చేయలేదు. దేశదేశాలు తిరిగి, ఆయా దేశాధినేతలతో చర్చించి, నిధులు సేకరించి, రాజధాని, అసెంబ్లీ-కౌన్సిల్ భవనాలు, సెక్రెటేరియట్, మంత్రుల నివాస భవనాలు, తాజాగా హైకోర్టు భవనం నిర్మించిన 'అపర మయబ్రహ్మ' ఆయన. మరి, హైదరాబాద్‌లోని సైబరాబాద్‌ను నిర్మించింది ఆయనే కదా! సమైక్యాంధ్రప్రదేశ్‌కు ఆయన తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రి. అప్పటికి ఆయనే సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిత్వం నిర్వహించిన రాజనీతి దురంధరుడు.

అపర భగీరథుడు

అంతేనా? 150 సంవత్సరాలుగా కేవలం స్వప్నంగానే మిగిలిపోయిన నదుల అనుంధానాన్ని సాధించిన 'ఆంధ్ర భగీరథుడు' ఆయన. పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌కు కొంగుబంగారాలు. ఇంకా రాయలసీమలోని హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టు కల ఏనాటిది? దాన్ని ఆయన సాధించి, చిత్తూరు జిల్లాకు సాగునీరు అందించారు.

సంక్షేమ కార్యక్రమాలు

ఇప్పుడు ఎన్నో బడుగు, సామాన్య వర్గాల సంక్షేమ కార్యక్రమాలను ఆయన చేపట్టారు. పింఛనుదార్లకు రెట్టింపు లబ్ధి చేకూర్చారు. డ్వాక్రా మహిళలకు, కాపు సామాజికవర్గానికి అవిస్మరణీయమైన సంక్షేమం సమకూర్చారు. అలాగే పేదవర్గాల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయ పథకం.ఇంకా ఎన్నో!

ప్రపంచ సంస్థ గౌరవం

ప్రకృతిలో ఆయన ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రభాగాన నిలిపారు. అందువల్లనే, ఆయనను ఆమధ్య ఐక్యరాజ్యసమితి ఆహ్వానించి, ప్రకృతి సేద్యంపై ఆయన ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసింది. ఇది ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి అఖండమైన, అపూర్వమైన గౌరవం, ఘనత.కాగా, ముఖ్యమంత్రిత్వం అంటే ఆషామాషీ కాదు. అందుకు ఎంతో రాజకీయ అనుభవం, పరిపాలనా దక్షత, ఏసమస్య వచ్చినా ఎదుర్కొనగల ధీశక్తి వుండాలి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై 'సవతి తల్లి పక్షపాతాన్ని కాఠిన్యాన్ని చూపిస్తూ, విభజన చట్టంలోని హామీలు, ప్రత్యేక హోదా వాగ్దానాలను పాటించకపోతే కేంద్రంపై ధర్మపోరాటాన్ని జరిపిన ముఖ్యమంత్రి ఎవరైనా వున్నారా?

నా ఏడు దశాబ్దాలపైబడిన జర్నలిస్టు జీవితంలో 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం గారి ధైర్యసాహసాలు, ఎన్.టి.రామారావు ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం పుణికిపుచ్చుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే. రాష్ట్రానికి స్థిరత్వమైనా, అభివృద్ధి అయినా ఆయన వల్లనే సాధ్యం.

ఔను! ఆయనే మళ్లీ రావాలి!. ●



జీవితం అంటే అంతులేని పోరాటం కాదంటారా! నిత్యం ఎదురయ్యే సమస్యలు కొన్నయితే అనవసరంగా తెచ్చిపెట్టుకునే సమస్యలు ఇంకొన్ని. ఏమయినా సజావుగా జీవితం సాగడం లేదన్నది దీనర్థం. అందులోనూ ఇంటి విషయాలకొచ్చేసరికి స్త్రీలందరికి ఎదురయ్యే సమస్యలలో సర్దుకుపోవాలన్నతత్వం లేకపోతే మరింత అసహనం ఆవరిస్తుంది. భర్తలని, ఇంటివాళ్లని మార్చేసి ఉద్ధరిద్దామంటే ఇదేమీ నవల, సినిమా కాదు, జీవితం మరి. అయితే అదే జీవితంలోని మెలోడ్రామాకు మెలోడ్రామాయే విరుగుడు. ఎలాగంటారా చదవండి మరి? 'మేమూ బయటకెళ్లి సంపాదిస్తున్నాం కదా, ఇంటి పనుల్లో కాస్త సాయంచేస్తే ఏం పోతుంది' అని ఏ భర్తనైనా కదిపి చూడండి. కొంతమంది మహానుభావుల్ని మినహాయిస్తే మిగిలిన అందరూ అదేదో తగనిమాట అయినట్టే చూస్తారు. 'నూతన తరం గృహిణి-ఆమె బాధ్యతలు' అనే అంశం మీద వారిదైన 'బాణీ'లో భార్యకి హితబోధ చేసేందుకే ప్రయత్నిస్తారు. ఎన్నో కొత్తరంగాల్లో ప్రవేశించి సరికొత్త జీవనశైలిలోకి జీవితాన్ని ఒంపుకున్న నేటి మహిళకి ఇదో కొత్త బాధ్యత. ఎంత స్పీడైన అమ్మాయిలైనా తమ అర్ధభాగంతో ఇంటిపని కాస్తయినా చేయించాలంటే ఆచరించాల్సిన మార్గాలివి.

మురిపిస్తే ఆనందాల హరివిల్లు మీదే!

'ఇటీవల ఒక భర్త ఇలా చెప్పాడు. నా భార్య ఉద్యోగానికి ఉదయం 8గంటలకే వెళ్లిపోతుంది. నేను పదిగంటలకు వెళ్తాను. ఆమె వంటపని, ఇతర పనులు చేసి, కొన్ని పనులను వదిలేస్తుంది. ఆ పనులను నేను పూర్తి చేస్తాను. వంటిల్లు శుభ్రంగా ఉంచుతాను. స్టౌవ్‌ను నీట్‌గా చేస్తాను. ఇలాంటి చిన్నచిన్న పనులన్నీ చేసి, ఆఫీసుకు వెళ్తాను. ఇంటిపని కేవలం భార్య పనే అనే ఆలోచన నాకెప్పుడూ కలగలేదు' అంటాడు ఆయన. నిజమే కాలం మారింది. భర్తతోపాటు భార్యలు పనిచేస్తున్నారు. పురుషుడికి సమానంగా స్త్రీలు ఉద్యోగం చేస్తున్నారు. ఇక్కడ ఒకరు ఎక్కువ అని కాదు, మరొకరు తక్కువ అని కాదు. సంసార బండికి రెండు చక్రాలు అవసరమే. ఏ చక్రం ఊడిపోయినా, బండి ముందుకు సాగదు. కానీ ఈ భావన అందరి భర్తల్లో ఉండదు. భార్య ఎంత ఉద్యోగస్తురాలైనా ఇంటిపని, వంటపని, పిల్లల పని ఆమె పనే అనుకుంటారు. తాము చేస్తే అది చిన్నతనంగా, పురుషుడి లక్ష్యం కాదని అనుకుంటారు. ఎందుకంటే పురుషులు లోలోపల తాము స్త్రీల కన్నా అధికులం అనుకుంటారు కాబట్టి వారికి స్త్రీలు 'ఈ పనిచేయండి' అని ఆజ్ఞాపిస్తే తిక్కరేగుతుందట. ఒక ఇంట్లో అయితే అసలు వినిపించుకోరు. మరీ పోరుపెడితే బయటకి వెళ్లిపోతారు కానీ వంటింట్లోకి మాత్రం వెళ్లరు. (ఇది బహుశా వివాహిత స్త్రీలందరికీ స్వానుభవం) 'ఎందుకు చేయవు, నీకు మాత్రం బాధ్యతలేదా' అని గట్టిగా అడిగితే మొత్తం సీను రివర్సు కావచ్చు. అలాగని అంతపని చేయమని కాలరు పట్టుకుని బతిమాలే సమయం కూడా ఉండదు కాబట్టి చిన్న తిరకాసు పెట్టవచ్చు. 'ఇంటి పనిచేయడం అంటే నా భార్యకి నేను చేస్తున్న మేలు' అనే భావం కలిగించగలిగితే మాత్రం ఒళ్లు వంచి పనిచేయవచ్చు.

పనిపై చులకభావం వద్దు

చాలామంది భర్తలు వేసే ప్రశ్న ఇది. 'నేను ఆఫీసుకి వెళ్లిన దగ్గర నుంచి నువ్వు చేసేదేముంది. చుట్టుపక్కల ఇళ్లవారితో కబుర్లు చెప్పుకోవటం లేదంటే టీవి పెట్టుకుని చూడటం అంతేకదా' అంటారు. ఇది వినీవినీ విసుగొచ్చిన ఓ భార్య ఒకరోజు ఆయన గారు ఆఫీసుకెళ్లగానే దుప్పటి ముసుగుపెట్టి నిద్రపోయింది. అయ్యగారు ఆఫీస్ నుంచి వచ్చారు. పరాయి ఇంటికి వచ్చానేమోనని బయటకి పరిగెత్తబోయి ఆగి అనుమానంగా చూశాడు. ఇంకేముంది. ఇల్లంతా నేల కొంచెమైనా కనిపించకుండా పిల్లలు గిరాటు వేసిన వస్తువులు, బొమ్మలు, విడిచిన బట్టలు, కూరగాయల తొక్కలు, చెల్లాచెదురుగా దుప్పట్లు, దిండ్లు వగైరాలతో నానా గందరగోళంగా ఉంది. భార్య రూపం కూడా రోజూలా కడిగిన ముత్యంలా కాకుండా ఇల్లులాగే ఉంది. 'ఏమైంది'? అన్నాడు కంగారుగా. 'ఏమీ కాలేదు, ఏమీ చేయలేదు. అందామె తాపీగా' ఉదయం నుంచి భార్య ఏం చేస్తూ ఉంటుందో ఆయనకి అర్థమైంది. తర్వాత ఒక వారంరోజులు ఆమె అస్వస్థతకు గురైంది. మంచం ఏమాత్రం దిగలేని పరిస్థితి ఆమెకు ఎదురైంది. అప్పుడుకానీ ఆ భర్తకు భార్య విలువ, ఆమె చేస్తున్న కష్టం అర్థమైంది. అందుకే- ఏ ఆదివారమో అతను తీరిగ్గా ఇంట్లో ఉన్న సమయంలో మీ ఇద్దరు సిసింద్రీలను అతని మీద వదిలేసి, ఇంట్లో ఉన్న పనులను చేసే పరిస్థితి కల్పించండి. లేని బిజీని మీకు మీరు సృష్టించుకోండి. లేదా మీ భర్తతో పందెం వేయండి. 'రెండు గంటల్లో ఇద్దరు పిల్లల్ని చూసుకుంటూ, ఓ మోపెడు బట్టలు ఇస్త్రీ చేయటం, ఇల్లు సర్దేయటం వంటివి చేయగలరా' అని. అంతే! మీ వారు రెండుచేతులు ఎత్తేసి మీకో నమస్కారం పెట్టేస్తారు.

మెచ్చుకుంటే పనులు ఇట్టే పూర్తయిపోతాయి

పనులు చేయించుకోవడానికి పిల్లలకు తల్లులు లంచాలు ఇవ్వటం ఇళ్లలో మామూలే. అటువంటి లంచం పొగడ్త రూపంలో భర్తకీ ఇవ్వమని డాక్టరుగారు సెలవిస్తున్నారు. 'మీ పనులు, పద్ధతులు నాకు బాగా నచ్చుతాయి. మీరు చాలా సమర్ధవంతులు' ఇలాంటి మాటలతో వారిని మురిపించి పనులు చేయించుకోవచ్చు.

నచ్చేలా చెప్పండి

మగవారికి సాధారణంగా ఇంటిపనులంటే చచ్చేంత చిరాకుగా ఉంటుంది. మేమేంటి ఈ పనులు చేయడమేంటి అనే భావం వారిలో సహజంగానే ఉంటుంది. అయినా వారి నుంచి సహాయం పొందితీరాలి అని మీరు నిశ్చయించుకున్నారు కాబట్టి వారికి పనులు చెప్పే తీరులో చెప్పాలి. మగవారు ఏదైనా పనిని సవాలుగా తీసుకుని చేయ డానికి ఇష్టపడతారు. అలాగే వారు వెనక ఎవరైనా ఉండి సతాయించడాన్ని సహించ లేరు. ఇంటిపనుల్ని ఒక్కొక్కటి వారి వెంటపడి చెప్పే బదులు ఏమేం చేయాలో ఒక్కసారే చెప్పాలట. మళ్లీ మళ్లీ చెప్పే అవసరం లేకుండా అన్నింటినీ ఒకేసారి చెప్పేయాలి. పనులు ఎలా చేస్తున్నారని వారిమీద అజమాయిషీ చేయకుండా వదిలేయాలి.

భర్తలతో పని చేయించడానికి కోల్‌మాన్ మరో చిట్కా కూడా చెబుతున్నారు. మీ నుంచి వారు సరదాలు, సరసాలు ఆశిస్తుంటే ఇంటి పని నుంచి మీకు కొంత విముక్తి కావాలని అడగమంటున్నారు. వాళ్లు ఆశించినట్టుగా వారితో ఎక్కువ సమయం గడపాలంటే వంట, ఇంటి పనుల నుంచి కాస్త విశ్రాంతి ఉండాలని తీయగా చెప్పిచూడమంటున్నారు ఆయన.



సరే వీటిని చేయకపోతే ఏం చేద్దాం

◆ సహాయనిరాకరణని ప్రకటించవచ్చు. దీనివల్ల పిల్లలు ఇబ్బంది పడకుండా చూసుకునే బాధ్యత మీదే.

◆ చిన్న చిన్న ఇబ్బందులకు గురిచేయవచ్చు. కూరల్లో ఉప్పుకారాలు ఎక్కువ వేయడాలు, బట్టలు ఆయన ఆశించినంత శుభ్రంగా ఉంచకపోవటం. అన్నీ అనుకూలంగా అమర్చిపెట్టకపోవటం ఇలాంటివి.

◆ ఆరోగ్యం అసలు సహకరించడంలేదని (నటనే) మంచం ఎక్కేయవచ్చు. మీరు అత్యవసరంగా తనకి దూరంగా ఉండే పరిస్థితులు కల్పించుకోండి. ఉదా. ఎవరికైనా ఆరోగ్యం బాగోలేదని, మీ అవసరం అత్యవసరం అయ్యే పరిస్థితులు కల్పించుకోండి. ఓ వారం పాటు 'అన్ని' బరువు బాధ్యతలు ఆయనపై వేసి తప్పుకోండి. ❐

గర్భిణులలో యూరినరీ ఇన్ఫెక్షన్



కిడ్నీలు, మూత్రనాళాలు, మూత్రశయం, యురెత్రా ఈ నాల్గింటిని యూరినరీ సీస్టమ్ అని అంటారు. ఇన్ఫెక్షన్ వల్ల వీటికి వచ్చే వాపునే యూరినరీ ఇన్ఫెక్షన్ అని అంటారు. ప్రపంచవ్యాప్తంగా 8.1 మిలియన్ ప్రజలు ప్రతి సంవత్సరం యూరినరీ ఇన్ఫెక్షన్స్‌తో బాధపడుతుంటారు. అందులో 40% స్త్రీలు ఎక్కువగా వుంటారు.కారణాలు: ఈ కోలై, క్లెబ్‌సెల్లా, ఎంటరో బాక్టీరియా, ప్రోటియస్, సూడోమొనాస్, ఎంటరో కాకస్, కాండిడా వంటి బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వల్ల ఎక్కువగా ఇన్ఫెక్షన్ వస్తుంది. జీర్ణకోశంలోని బాక్టీరియా వల్లనే వ్యాప్తి చెందుతుంది. సుఖ వ్యాధులు, హెర్పస్, గనేరియి, క్లామిడియా, మైకోప్లాస్మా వంటి వ్యాధులు, కాథటరైజేషన్, కిడ్నీలో రాళ్ళు వంటివి అడ్డు పడడం వల్ల బాక్టీరియల్ అడహాషన్స్, తక్కువ రోగనిరోధక శక్తి కల్గి వుండడం, రీనల్ డామేజ్, వెసైకో యురెటిక్ రిఫ్లెక్స్, అపరిశుభ్రత, అపరిశుభ్ర అలవాట్లు, యురిన్ పోకుండా ఎక్కువ సేపు బిగపట్టడడం, యూరిన్ సరిగా రాకపోవడం వంటి కారణాల వల్ల యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది.

రకాలు: 2 రకాలు. 1)అప్పర్ యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్: కిడ్నీ, యురెటర్స్ ఎఫెక్ట్ అవుతాయి. అరుదుగా యురెటర్స్ ఎఫెక్ట్ అవుతాయి.

2) లోయర్ యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్:- మూత్రాశయం, యురెత్ర ఎక్కువగా ఎఫెక్ట్ అవుతాయి.

వ్యాప్తి: సంయోగం వల్ల, కాంటాక్ట్ వల్ల ఇన్ఫెక్షన్ వ్యాపిస్తుంది. పిల్లల్లో అబ్‌స్ట్రక్టివ్ యూరోపతీ, న్యూరోజెనిక్ బ్లాడర్ వల్ల 30-40% మందిలో ఇన్ఫెక్షన్ వస్తుంది.

వ్యాధి లక్షణాలు:- రోగి వయస్సు, సెక్స్, యూరినరీ సిస్టమ్‌లో ఏ భాగం ఎఫెక్ట్ అయింది, ఇన్ఫెక్షన్ తీవ్రతను బట్టి వుంటుంది.

1). కిడ్నీలు ఎఫెక్ట్ అయితే దాన్ని పైలోనెఫ్రైటిస్ అంటారు. దీనివల్ల సడన్‌గా చలి, వణుకు, తీవ్ర జ్వరం, వికారం, వాంతులు, పొత్తికడుపులో నొప్పి, లాగినట్లుండడం, నడుంనొప్పి, మూత్రం సరిగా రాక ఇబ్బందిగా వుంటుంది. మూత్రంలో రక్తం వస్తుంది.

2) మూత్రాశయం ఎఫెక్ట్ అయితే దాన్ని 'సిస్టయిటిస్' అంటారు. దీని వల్ల పెల్విన్ పెయిన్, పొత్తి కడుపులో గుంజినట్లుండడం, మూత్రవిసర్జన చేయడానికి ముందు, మూత్రం పోసేటప్పుడు, తర్వాత విపరీతమైన బాధ, నొప్పి, అర్జెంట్‌గా మూత్రవిసర్జన చేయాలనిపించడం, మూత్రం కొద్ది కొద్దిగా రావడం, జ్వరం 100-101 ఎఫ్ వుంటుంది.

3) యురెత్రా ఎఫెక్ట్ అయితే దాన్ని యురెత్రైటిస్ అంటారు. దీని వల్ల మూత్రం దుర్వాసనగా, మడ్డిగా రావడం, మూత్రవిసర్జన తర్వాత నొప్పి మూత్రం బొట్లు బోట్లుగా రావడం, మూత్రం సరిగా పోకపోవడం, ఆకలి వుండదు. వళ్ళునొప్పులు, జ్వరం, వికారం, వాంతులు, నీరసం, గజ్జల్లో, పొత్తికడుపు బాధాకరంగా వుంటుంది. స్త్రీలలో యురెత్రా చిన్నదిగా వుండి గుదద్వారంకు దగ్గరగా ఉండడం వల్ల నొప్పితో ఇన్ఫెక్షన్స్ తరుచుగా వస్తుంటాయి. బాలింతలో బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వల్ల, కాథటరైజేషన్ వల్ల, మూత్రాశయం కండరాల పటుత్వం సరిగా లేక వీక్‌గా ఉండడం వల్ల, లిప్సియాటమీ వల్ల, యురైటోవెసైకో స్ఫింక్టర్ వీక్‌గా వుండడం వల్ల మూత్రవిసర్జన చేసేటప్పుడు యూరిన్ రీనల్ పెల్విస్‌లోనికి వెనక్కి పంపబడడం వల్ల, జననేంద్రియ స్రావాలవల్ల బాలింత జ్వరంతో పాటు యూరినరీ ఇన్ఫెక్షన్స్ తరుచు వస్తుంటాయి.

పిల్లల్లో పోషకాహారలోపం, రీనల్ పారన్‌హైమల్ డిసీజెస్, ఇమ్యూనిటీ తక్కువగా వుండడం వల్ల బ్లాడర్ (సిస్టయిటిస్), రీనల్ పారన్‌హైమా (ఫైలోనెఫ్రైటిస్) ఎఫెక్ట్ అవుతుంది. దీని వల్ల తరుచు జ్వరం రావడం, వాంతులు, విరేచనాలు, జాండీస్, బరువు తగ్గడం, నిస్సత్తువ, ఆకలి తగ్గడం, నిద్రపోయేటప్పుడు బట్టల్లో మూత్రవిసర్జన చేయడం జరుగుతుంది.

వృద్దుల్లో ఇన్ఫెక్షన్‌తో పాటు ప్రొస్టేట్ గ్రంధి వాపు కూడా వుంటుంది. ఆకలి వుండదు. తరుచు కొద్ది కొద్దిగా మూత్ర విసర్జన చేయడం, జ్వరం కొద్దిగా వుంటుంది. చెమటలు, హైపోథెర్మియా వుంటుంది. నీరసం, మెంటల్ స్టేట్ మారుతుంది. గర్భిణీల్లో గర్భస్థ పిండం ప్రెషర్ వల్ల, హార్మోన్ల వల్ల యురెత్రా జననేంద్రియ మార్గానికి, గుద ద్వారానికి సమీపంగా వుండడం వల్ల ఇన్ఫెక్షన్ వస్తుంది.

రిస్క్ ఫ్యాక్టర్స్:

- గర్భిణీ స్త్రీలు, వృద్దులు, వెన్నెముకకు దెబ్బలు తగిలిన వారిలో ఇన్ఫెక్షన్ వస్తుంది. స్త్రీలలో ప్రకృతి పరంగా జననేంద్రియ మార్గం సులభంగా ఇన్ఫెక్షన్ చేరడానికి అనువుగా వుంటుంది.
- తరుచుగా లేదా ఎక్కువ మందితో అసహజ సెక్సువల్ ఆక్టివిటీ వల్ల, సుఖవ్యాధుల వల్ల వస్తుంది.
- కొన్ని రకాల గర్భనిరోధక సాధనాలు (డయాఫ్రం, నిరోధ్, వెజైనల్ మాత్రలు) వాడడం వల్ల వస్తుంది.
- మెనోపాజ్ (ముట్లాడిపొయే దశ) లో ఈస్ట్రోజైన్ హార్మోన్ ప్రభావం వల్ల యూరినరీ ట్రాక్ట్‌లో అనేక మార్పులేర్పడి ఇన్ఫెక్షన్స్ రావడినికి దోహదం చేస్తుంది. పిల్లల్లో యూరినరీ ట్రాక్ట్ లోపాలుండడం వల్ల మూత్రం బంధింపబడి, వెనక్కిపోవడం వుంటుంది. యూరిన్ ట్రాక్ట్ బ్లాకేజీ, కిడ్నీ ఏర్పడడం వంటివి దోహదం చేసే అంశాలు. ❐



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

చలాకీగా పనులు



ఎప్పుడూ అదే ఉద్యోగం...అవే లక్ష్యాలూ, కుటుంబ బాధ్యతలూ... అన్న భావన అప్పుడప్పుడూ మీలో కలుగుతోందా? కాస్త విసుగని పిస్తోందా? మన జీవితంలో నిస్సారంగా మారిన కొన్ని రోజువారీ అలవాట్లే ఈ నిరుత్సాహానికి కారణం అంటున్నారు నిపుణులు. కొద్దిగా వాటిలో మార్పు చేసుకుంటే పాత ఉత్సాహం సొంతమవుతుందని చెబుతున్నారు.

పొద్దున్నే లేవాలి: బాగా నిద్రపోయి, వేకువనే లేవడం మన జీవితంలో ఉండే నిరుత్సాహాన్ని చాలావరకు మటుమాయం చేస్తుం దట. మనలో చాలా మందికి శరీరం, మనసూ, వేకువజామునే చురుగ్గా ఉంటుంది. ఆ సమయంలో మామూలు కాలినడక కూడా అద్భుతంగా అనిపిస్తుంది. మీకు ఇష్టమైన 'అభిరుచుల్ని' ఆ సమయంలో చేయడం ఎంతో మంచిది. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ సమయాన్ని ఆఫీసు పనులకు ఉపయోగించవద్దు అంటున్నారు. దినపత్రికలూ, ఆఫీసు ఫైళ్లు మాత్రమే కాదు, మీకిష్టమైన అంశంపై ఆసక్తికరమైన పుస్తకాలన్నీ చదవండి. మనలో చాలామందికి పుస్తకాలు చదవా లని ఉంటుంది. కానీ మన అభిరుచికి తగ్గ పుస్తకాలూ, వాటిలో బాగా రాసినవేవో తెలియదు. ఏదో ఒక పుస్తకం చదవాలనుకుని చిన్నచిన్న నవలలకు పరిమితమవుదాం. పుస్తకాలంటే అవేననే అభిప్రాయానికీ వచ్చేస్తాం. అది మంచిది కాదు. పుస్తకాలకు సంబంధించి చక్కటి పరిచయాలూ, సమీక్షలూ రాసే బ్లాగ్‌లు ఇప్పుడు న్నాయి. వాటిని ఓ వారం రోజుల పాటు చూస్తే, మీకు కావాల్సినవేవో తెలిసిపోతుంది. ❐

ముడుతలు మాయం

◆ రెండు స్పూన్ల చెరకురసంలో, పసుపు కలిపి ముద్దగా చేసి పావుగంట తర్వాత కంటికింద ముడతలు ఉన్న ప్రదేశంలో అప్లయి చేయాలి. 20నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.

◆ కొబ్బరినూనెను స్నానానికి ముందు మొఖం, మెడపై రాసుకుని పావుగంట తర్వాత స్నానం చేయాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే ముఖవర్చస్సు పెరుగుతుంది. ముడతలు తగ్గి ముఖంలో రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుంది.

◆ పైనాపిల్ రసాన్ని ముఖం అంతా పట్టించి ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.



పన్నీర్ కోకోనట్ గ్రేవీ



కావలసినవి: పన్నీర్-200గ్రా, చిక్కని కొబ్బరిపాలు -కప్పు
పలుచని కొబ్బరిపాలు-అరకప్పు, పచ్చిమిర్చి-ఐదు, కారం-ఒకటిన్నర టేబుల్‌స్పూన్, ధనియాలపొడి-ఒక టేబుల్‌స్పూన్
జీలకర్రపొడి-అర టేబుల్‌స్పూన్, గరంమసాలా-ఒక టేబుల్‌స్పూన్
టమాటాలు-5, అల్లంవెల్లులి ముద్ద-ఒక టేబుల్‌స్పూన్
ఆవాలు-అర టేబుల్‌స్పూన్, జీలకర్ర-అర టేబుల్‌స్పూన్
ఉప్పు-రుచికి సరిపడా, పసుపు-ఒక టేబుల్‌స్పూన్

తయారుచేసే విధానం: పాన్‌లో నూనె వేసి కాగాక ఆవాలు జీలకర్ర వేసి వేయించాలి. తరువాత కరివేపాకు, ఉల్లిముక్కలు, అల్లంవెల్లుల్లి ముద్ద, టమాట ముక్కలు వేసి రెండు నిమిషాలు ఉడికించాలి. ఇప్పుడు ఉప్పు, కారం, పసుపు, జీలకర్రపొడి, ధనియాలపొడి, గరంమసాలా వేసి కలపాలి. తరువాత పన్నీర్ ముక్కలు వేసి పది నిమిషాలు ఉడికించాలి. తరువాత చిక్కని కొబ్బరిపాలు పోసి సిమ్‌లో ఉడికించాలి.

గీత ప్రాధాన్యత

విశ్వవాఙ్మయమున భగవద్గీత మహత్తర గ్రంథము. మిగిలిన సాహిత్యమంతయును మానవ నిర్మితము. భగవద్గీత భగవన్నిర్మితము. గీతను బోధించినది అవతారమూర్తి పరమాత్ముడు. విన్నది అధికారమూర్తి మహాత్ముడు. బోధించినవాడు పురుషోత్తముడైతే, వినినవాడు నరోత్తముడు. వీరిరువురి మధ్య ఆవిర్భవించిన అమరవాణియే గీత. నరనారాయణుల తపఃఫలము గీత. ఇరువురి దివ్యసంభాషణమే గీత. వీరిద్దరి అలౌకిక సంవాదమును లోకానికి ప్రసాదించిన మహనీయుడు వ్యాసమునీంద్రుడు. గీతను ఛందోబద్ధము గావించినవాడు. ముువ్వురు మహనీయుల-తపస్సంపన్నుల కృపావిశేషము వలన గీత ఆవిర్భవించి సకల జనులకు నిశ్రేయస్సుకరమై జగతిలో వెలయుచున్నది.

ఎవరిగీత చక్కగానుండునో వారట్టి గీతనాశ్రయించి తరిస్తారు. గీత అనన్య సామాన్య ప్రతిభను శక్తి సామర్థ్యమును, అపారమహిమను పరికించిన వారికి దానిపై పరమపూజ్య భావము. భక్తిశ్రద్ధలు ఉదయిస్తాయి.

సకలవేదముల సారము ఉపనిషత్తులు. ఉపనిషత్తుల సారమే భగవద్గీత. అందుకే గీతలో ప్రతి అధ్యాయం చివరన "సూపనిసత్సు" అని తెలిపారు పరమాత్మ. ఆధ్యాత్మిక వాఙ్మయ మున కీలక స్థానము ఉపనిషత్తులదే. ఇవి వేద వృక్షము ఫలస్వరూపములు. వీటి భాష, భావములు సామాన్యులకు దురవగాహము. అందువలన ఇవి అందుబాటులో లేవు. ఈ సమస్య పరిష్కారమునకు భగవంతుడైన శ్రీకృష్ణ పరమాత్మ జనసామాన్యమునకుపకరించుటకు, ఉపనిషత్తులను గోవులను ముందు పెట్టుకుని, అర్జునుడు అను దూడను నిమిత్తముగా చేసుకుని గోపాలనందనడగు తానే బ్రహ్మజ్ఞానామృతమను ఆ క్షీరమును పిండి ముముక్షువులందరకును పంచిపెట్టినాడు. ఈ భావమునే గీతలో ఒక శ్లోకంలో

శ్లో॥ సర్వోపనిషదోగావో-దోగ్ధా గోపాలనందనః
పార్థోవత్సః సుధీర్భోక్తా-దుగ్ధం గీతామృతం మహత్" అన్నారు. ఈ విషయాన్ని గీతా ప్రాశస్త్యంగా మహాభారతంలో తెలుపబడినది. గీత భారతామృత సర్వస్వం. అమృత మయమైన ఈ సర్వస్వమును విష్ణువు ముఖ కమలము నుండి వెలువడినదిగా తెలిపారు.

స్కాందపురాణంలో ఒక శ్లోకంలో

శ్లో॥ గీతాసారమిదం శాస్త్రం-సర్వశాస్త్ర సునిశ్చితమ్
యత్రస్థితం బ్రహ్మజ్ఞానే-వేదశాస్త్ర సునిశ్చితమ్॥ అని గీతాసారము సమస్త శాస్త్రముల ద్వారా నిశ్చయింపబడిన సిద్ధాంతములు గలిగి బ్రహ్మజ్ఞానము విరాజమానమై యున్నది. సులభసాహిత్యము ద్వారా జనులకందించిన పరమాత్మ, బుద్ధిమంతులెల్లరును గీతాక్షీరమును తాగి సుఖించమన్నారు.

గీతామృతం మహత్ అంటూ లౌకికమగు స్వర్గమునందలి అమృతము కాదనియు, సచ్చిదానంత రసామృతమని తెలిపారు. గీతాజ్ఞానము అనంతము.

- పి.వి.సీతారామమూర్తి

కామన్ ఆడియెన్స్ విమర్శించటం లేదు: వెంకీ



తొలిచిత్రం 'తొలిప్రేమ'తో సూపర్‌హిట్ సాధించిన దర్శకుడు వెంకీఅట్లూరి దర్శకత్వంలో అఖిల్ అక్కినేని హీరోగా, తెరకెక్కిన రొమాంటిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ మజ్ను'.. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈనెల 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా దర్శకుడు వెంకీ అట్లూరితో జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు..

తొలిప్రేమ..తో తొలి హిట్ అందుకున్నారు. మిస్టర్ మజ్నుతో మలిహిట్ కొట్టారు..దీనిపై మీ స్పందన?

చాలా హ్యాపీగా ఉంది.. తొలి ఆట ఖతార్‌లో పడింది.. అక్కడ బావుందని టాక్ రావటంతో రిలాక్స్‌డా అన్పించింది.. ఓకే.. నేను వెళ్లి సినిమా చూడొచ్చు అన్పించింది.. క్లారిటీ వచ్చిన తర్వాత ఆడియెన్స్ కేరింతల మధ్య మెయిన్‌థియేటర్‌లో సినిమా చూశాను.. చాలా బాగా అన్పించింది.

ఈ చిత్రం కథకు ఇన్‌స్పిరేషన్?

ప్రేమనగర్‌లోని నాగేశ్వరరావుగారిలోని ఓ క్యని బేస్ చేసుకుని అఖిల్ క్యారెక్టర్‌ను డిజైన్ చేశాను.

మిస్టర్ మజ్నులో ప్లేబోయ్ క్యారెక్టర్‌ను ఎందుకు డిజైన్ చేశారు?

మజ్ను అంటే చామర్..పొయెట్..ఆయన జీవితం చివరకు విషాదంతో ముగిసింది.. కానీ మన సినిమా విషయానికొస్తే అఖిల్ ప్లే చేసిన విక్కీ క్యారెక్టర్ కూడ చామర్.పాత్రలో చిన్న నాటీని యాడ్ చేయటానికి విషాదంఠ ఉండదు అని చెప్పటానికి టైటిల్ ముందు మిస్టర్ అని ఫిక్స్ చేశాం.

ఈసినిమాపై వచ్చిన విమర్శలను ఎలా తీసుకుంటారు?

నిజం చెప్పాలంటే ఈసినిమాకు కాస్త విమర్శలు వచ్చాయి.. అయితే అవి కామన్ ఆడియెన్స్ నుంచి రాలేదు. కొన్ని రివ్యూల్లో సినిమాను క్రిటిసైజ్ చేశారు.. ఇదే రివ్యూవర్స్ తొలిప్రేమను మెచ్చుకున్నారు. అపుడు బాగానే రియాక్ట్ అయ్యి ఇపుడు కోప్పడకూడదు కదా..సినిమా అంటే కొందరికీ నచ్చొచ్చు. కొందరికి నచ్చకపోవచ్చు. కామన్ ఆడియెన్స్ ఫ్యామిలీ ఎమోషన్స్‌ను , కొండబాబు కామెడీని ఎంజాయ్ చేస్తున్నారు.

మీతో ట్రావెల్ చేసిన వారు సినిమా రిలీజ్ తర్వాత ఏమన్నారు?

నన్ను నమ్మినవాళ్లలో అఖిల్, ప్రసాద్‌గారు.. అలాగే టీంలో తమన్, జార్జి అందరూ సినిమాను నమ్మారు..నాగార్జునగారు ఈసినిమాకు తొలి ఆడియెన్.. ఆయన కథ విన్న తర్వాత మళ్లీ ఎపుడు సినిమా గురించి ఏమీ అనలేదు..సినిమా పూర్తయని తర్వాత ఆయన సినిమా చూపించమని అడిగారు. చూసిన తర్వాత రిలాక్స్‌గా ముందుకెళ్లండి అని అన్నారాయన..ఓ పబ్ సీన్‌ను రీషూట్ చేయమని సలహా ఇచ్చారు.ఆయన సలహా సినిమాకు ఎంతో హెల్ప్ అయ్యింది..

నాగార్జున కోసం కథ ఏమైనా రెడీ చేశారా?

కథలేం రాయలేదు ..కానీ నాగార్జునగారు నటించిన గీతాంజలి, శివ, అన్నమయ్య సినిమాలను బాగా ఇష్టపడతాను.

మజ్ను క్యారెక్టర్‌కి అఖిల్ ఎంతవరకు న్యాయం చేశారని మీరనుకుంటున్నారు?

నేను అనుకున్న దాని కన్నా 50శాతం ఎక్కువే చేశాడని అనుకుంటున్నా.. తనకెప్పుడూ ఇలా చేయాలని నేనెప్పుడూ చెప్పలేదు.. తను సీన్‌లో ఎమోషన్ ఏంటి? అని అడిగి దాని ప్రకారం చేసుకూంటూ వెళ్లిపోయేవాడు.. తన నటన నా ఊహ కంటే ఓ స్టెప్ బాగానే ఉండేది.

నిర్మాతలు ప్రసాద్, బాపితో రెండో సినిమా చేయటం ఎటా అన్పించింది?

బాపినీడుతో నేను రైటర్ కాక ముందు నుంచి పరిచయం ఉంది.. తొలి ప్రేమ నుంచి నాకు ప్రసాద్‌గారితో పరిచయమైంది.. బాపికంటే ప్రసాద్‌గారతో మంచి అనుబంధం ఏర్పడింది.. నిర్మాతలతో మంచి అనుబంధం క్రియేట్ అయ్యింది.

ఎన్టీఆర్‌తో సినిమా ఎప్పుడు ఉంటుంది?

ఆయనతో తప్పకుండా సినిమా చేయాలని నాకూ ఉంది.. అయితే అంత పెద్ద స్ట్రేచర్ ఉన్న నటుడితో సినిమా అంటే అన్నీ ఎలిమెంట్స్ పక్కగా కుదరాలి.. మంచి కథ కుదరాలి.. ఇంకాస్త అనుభవం రావాలి. అన్నీ అమరితే ఆయనతో తప్పకుండా సినిమా చేస్తాను.

తదుపరి ప్రాజెక్టులు?

ప్రస్తుతం మిస్టర్ మజ్ను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళుతున్నాం..కొన్ని థియేటర్లకు వెళ్లి అక్కిడి స్పందన చూడబోతున్నాను.. తర్వాతే నెక్ట్స్ మూవీ గురించి ఆలోచిస్తాను.. ఈ బ్యానర్‌లో సినిమా ఉంటుంది కానీ, ఎప్పుడు ఉంటుందో ఇపుడే చెప్పలేను.. రెండు, మూడు కథలను సిద్ధం చేస్తున్నాను. మైత్రీమూవీస్‌లో ఓ సినిమా కమిట్‌మెంట్ ఉంది.

దర్శకేంద్రుడుచే '4 లెటర్స్' టీజర్



ఓం శ్రీ చక్ర క్రియేషన్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్‌నెం1గా రూపొందుతున్న చిత్రం 4 లెటర్స్ (కుర్రాళ్లకి అర్ధమవుతుందిలే) అనేది ఉప శీర్షిక.. ఈశ్వర్, టువ చక్రవర్తి, అంకిత మహారాణా హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతునానరు. ఈచిత్రాన్ని ఆర్ రఘురాజ్ దర్శకత్వంలో దొమ్మరాజు హేమలత, దొమ్మరాజు ఉదయ్‌కుమార్ నిర్మిస్తున్నారు.. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటోంది.. ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రవాస భారతీయుడైన ఈచిత్ర నిర్మాత ఉదయ్‌కుమార్ నిర్మించిన ఈచిత్రం నేటి యువత మనోభావాలకు అద్దంపట్టేలా ఉందన్నారు.హీరో ఈశ్వర్‌కు ఇది తొలి చిత్రమైనా ఎంతో చక్కగా నటించాడని అన్నారు.. ఇతనికి సినిమా ఇండస్ట్రీలో మంచి భవిష్యత్ ఉండాలని ఆశిస్తున్నానని తెలిపారు. నిర్మాత ఉదయ్‌కుమార్, దర్శకుడు రాఘురాజ్‌లు ఈచిత్రంతో మంచి విజయాన్ని అందుకోవాలని అభిలాషించారు..నిర్మాతలు మాట్లాడుతూ, తమ బ్యానర్‌లో తొలిచిత్రమని, కమర్షియల్ హంగులతో యూత్ సహా అన్ని వర్గాలను ఆకట్టుకునే ఎంటర్‌టైనర్‌గా ఈసినిమాను రూపొందించామని, ఈనెల 30న చిత్రం ఆడియో, ఫిబ్రవరి రెండో వారంలో చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు రఘు రాజ్ మాట్లాడుతూ, ప్రేమ పెళ్లి విషయాల్లో నేటితరం యువత ఆలోచనలు, అభిప్రాయాలు, వాస్తవాలు ఏమిటన్నది విషయాలను వాస్తవానికి దగ్గరగా ఉండేలా చిత్రీకరించటం జరిగిందన్నారు.



నాని 24లో మలయాళ బ్యూటీ

'మనం' ఫేం విక్రమ్‌కుమార దర్శకత్వంలో నాని తన 24వ చిత్రంలో నటించనున్నారు.. ఈచిత్రంలో ఏకంగా ఆరుగురు కథానాయికలు నటించనున్నారు. అందులో ఒక హీరోయిన్‌గా మలయాళ బ్యూటీ సెన్సేషనల్ నటి ప్రియా ప్రకాష్‌వారియర్‌ను తీసుకుంటున్నారట.. అందుకు స్క్రీన్ టెస్ట్ నిర్వహించనున్నారని తెలిసింది.. ఈ టెస్టులో క్లియర్ చేస్తే ప్రియా ప్రకాష్ ఈచిత్రంలో కథానాయకగా నటించే అవకాశం లభించినట్టే నని అంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్న ఈచిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కనున్న ఈచిత్రానికి పిసి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించనున్నారు. ఫిబ్రవరి 19న ఈచిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది.

వరుణ్‌తేజ్ 'వాల్మీకి' ప్రారంభం




మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, హీరోగా 14 రీల్స్ ప్లస్ పతాకంపై పవర్‌ఫుల్ డైరెక్టర్ హరీష్‌శంకర్ దర్శకత్వంలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న భారీ చిత్రం 'వాల్మీకి'.. ఈచిత్రం ఈనెల 27న హైదరాబాద్‌లో రామానాయుడు స్టూడియోలో ప్రారంభమైంది.. వరుణ్‌తేజ్‌పై చిత్రీకరించిన తొలిసన్నివేశానికి నిహారిక కొణిదెల క్లాప్ ఇచ్చారు.. రామ్ బొప్ప కెమెరా స్విచ్చాన్ చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ తొలి



సన్నివేశానికి దర్శకత్వం వహించారు. బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ఈచిత్రానికి సంబంధించిన మిగతా వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు..

ఫైనల్ షెడ్యూల్

కొత్తతరం ఆలోచనలకు దగ్గరగా ఉండే సినిమాలు బాక్సాఫీసు దగ్గర నిలబడతాయని చాలా సినిమాలు నిరూపించాయ..అలాంటి సబ్జెక్టుతో శుక్లా ప్రొడక్షన్ బ్యానర్‌లో మిషాన్ జైన్, హేమలతారెడ్డి హీరో హీరోయిన్లుగా రాబోతున్న చిత్రం టాకీపార్ట్‌ను కంప్లీట్ చేసుకుంది.. పాటలో చిత్రీకరణకు సిద్ధమైంది.. కంటెంట్ బేస్డ్ సినిమాగా ఇండస్ట్రీలో బజ్‌ను క్రియేట్ చేసుకుంది.. ఈసినిమా టైటిల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాత సంజయ్ జాదవ్ తెలిపారు. దర్శకుడు విఎన్ ఫణీంద్ర మాట్లాడుతూ, యూత్ రిలేట్




అయ్యే అంశాలతో సినిమా రూపొందుతోందన్నారు.అలాగే యాక్షన్ ఎపిసోడ్స్ బాగా ఆకట్టుకుంటాయన్నారు. కథకు యూత్ బాగా రిలేట్ అవుతారని, ఇప్పటి వరకు వచ్చిన అవుట్‌పుట్ చాలా సంతృప్తిగా ఉందన్నారు. సినిమా తప్పకుండా విజయం సాధిస్తుం దనే నమ్మకం మా టీంకు ఉందన్నారు.. హీరో హీరోయిన్ల పాత్రలు చాలా బోల్డ్‌గా ఉంటాయన్నారు. రాజా రవీంద్ర ఓ కీలకపాత్రను పోషిస్తున్నారని తెలిపారు. సినిమా ఫిబ్రవరి 4 నుంచి ఫైనల్ షెడ్యూల్ జరుగుతు ందన్నారు.



హైదరాబాద్‌లోని చిరంజీవి ఐ అండ్ బ్లండ్ బ్యాంకులో గణతంత్రవేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ వేడుకలకు చిరంజీవి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.. అనంతరం సుమారు 225 మంది అభిమానులు,. జనసేన కార్యకర్తలు రక్తదానం చేశారు.

గోవిందు..ఫన్నీదొంగ

అతని పేరు గోవిందు..ఫన్నీదొంగ.. అతనికో లక్ష్యం ఉంటుంది.. ఆ లక్ష్యసాధన కోసం ఏం చేశాడన్నది తెలుసుకోవాలంటే 'వజ్ర కవచధర గోవింద' సినిమా చూడాల్సిందే.. అని అంటున్నారు సప్తగిరి.. స్టార్ కమెడియన్ సప్తగిరి ఫన్నీదొంగా నటిస్తున్న ఈచిత్రాన్ని అరుణ్‌పవార్ దర్శకత్వం వహించారు. శివ శివమ్ ఫిలిమ్స్ పతాకంపై నరేంద్ర యెడెల, జీవిఎన్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఫస్టలుక్ పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. వైభవీ జోషీ హీరోయిన్‌గా నటిస్తోంది.. నిర్మాతలు మాట్లాడుతూ, షూటింగ్ 80శాంత పూర్తయిందని, కర్ణాటకలో ఒక గుడిలో మిగిలిన సన్నివేశాలను తెరకెక్కిస్తామన్నారు.. టైటిల్ ప్రకటించగానే మా సినిమాపై ఇండస్ట్రీలోనూ, ప్రేక్షకుల్లోనూ అటెన్షన్ బాగా పెరిగిందన్నారు.



'రాకుమారుడు'లో సావిత్రి

సీనియర్ నటుడు కాంతారావు బయోపిక్ 'రాకుమారుడు.. చిత్రం కోసం నటీ నటుల ఎంపిక చివరి దశలో ఉంది. వినూత్న చిత్రాల దర్శకుడిగా ముద్రపడిన పిసి ఆదిత్య దర్శకత్వంలో రూపొందుతున్న రాకుమారుడు కోసం మహానటి సావిత్రి పాత్రకు గోపాలపురం మండం చెరుకుమిల్లి గ్రామానికి చెందిన మానసని ఎంపిక చేశారు. కాంతారావు నిజ నీవితంలో ఎంతో ప్రాముఖ్యత గల తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ పాత్రలు చిత్రదర్శకుడు ఆదిత్య నటిస్తున్నారు. ఈ చిత్రం కోసం ఇప్పటికే కాంతారావుగా అఖిల్‌సన్ని, ఎన్టీఆర్‌గా గుంటూరుకు చెందిన భాస్కర్, ఎన్నార్‌గా ప్రేమ్‌కుమార్, ఎస్వీ రంగారావుగా కావూరి శ్రీనివాస్, శోభన్‌బాబుగా వెంకటేశ్వర్లు తదితరులను ఎంపిక చేసినట్లు చిత్ర దర్శకుడు పిసి ఆదిత్య వెల్లడించారు. అయిదు పాటలకు సంబంధించిన రికార్డింగ్ పూర్తి చేసుకున్న 'రాకుమారుడు చిత్రంలో కాంతారావు విజయాలు, అలనాటి వైభవం, కష్టాలు, కనీళ్లు ఇలా ఎన్నో నిజ జీవితంలోని సంఘటలను యధాతథంగా చూపించనున్నారు. ఈ చిత్రానికి డి సాయికృష్ణ, ఉదయ్ ముద్గల్, మెలోడే శ్రీనివాస్, ఆండీన్ (చెన్నై) సంగీత దర్శకులుగా పనిచేస్తున్నారు. పిసి ఆదిత్య, మౌనశ్రీ మల్లిక్ గీతాలను అందించారు. కాంతారావుతో పలు సినిమాల్లో విలన్‌గా నటించిన రాజనాల పాత్రకు నటుడిని ఎంపిక చేయాల్సి ఉంది.



శర్వా, సమంత జోడీగా

తొలినుంచి ఫ్యామిలీ ఆడియెన్స్ మెప్పుపొందేలా విజయవంతమైన చిత్రాలు అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్.. ఈఏడాది సంక్రాంతికి ఎఫ్2 ,తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ఇలాంటి ప్రతిష్టాత్మక బ్యానర్‌లో హిట్ చిత్రాల నిర్మాత దిల్‌రాజు నిర్మాణంలో 34వ చిత్రంగా రూపొం దనున్న చిత్రంలో శర్వానంద్, సమంత హీరో హీరోయిన్లుగా నటించనున్నారు. తమిళంలో విజయ్ సేతుపతి, త్రిష నటించి ఘనవిజయం సాధించిన చిత్రం 96కు రీమేక్‌గా ఈచిత్రం తెరకెక్కనుంది.. 96చిత్రాన్ని డైరెక్టు చేసిన సి.ప్రేమకుమార్ తెలుగు రీమేక్‌ను తెరకెక్కించనునానరు.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. మార్చి నుంచి సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుంది..ఈసినిమాలో నటించబోయే నటీనటులు, సాంకేతిక నిపుణులు వివరాలను త్వరలో వెల్లడించనున్నామని యూనిట్ తెలిపింది.





వార్త, విజయవాడ, సోమవారం జనవరి 28 2019

తెలుగు పాటకు 'పద్మం'

సమస్యను సైతం ఎదుర్కోమంటూ పాట ద్వారా ప్రేరేపించగల శక్తి సిరివెన్నెల. మాట సైతం తన వెన్నెల ప్రసరించమని విన్నవించుకునే విన్నపం సిరివెన్నెల. తెలుగు సినిమా పాటకు సంబంధించి సాహిత్యంలో సీతారామశాస్త్రిది ప్రత్యేకమైన ముద్ర. పదాలతో ప్రయోగాలు చేయడం ఆయనకు పెన్నుతో పెట్టిన విద్య.. తెలుగు సినిమా పాటల పూదోటలో విరిసిన ఒకానొక పారిజాతపుష్పం. అక్షరాలనే కిరణాలు, పదాలనే తేజాలను సృష్టించాడు. తన పాటలతో అక్షర సేద్యం చేసే కవి కర్షకుడు. కలంతో తెలుగు తెరపై వచన కవిత్వపు సిరివెన్నెలలు కురిపిస్తూ.. ప్రభోదాత్మక, సందేశాత్మక, ఆత్మికమైన మాటల్ని అలవోకగా పాటల్లో బంధించి.. సాహితీ సిరివెన్నెలలు మనకందించిన అక్షర రేడు. అతని పాట ప్రతినోటా అనేలా ఉంటాయి. అతని రాక తెలుగు సినిమా పాటకు ఏరువాక. చిన్నచిన్న పదాలతో అనితర సాధ్యమైన సాహిత్యం.. ఆయనకే చెల్లింది. తన పాటలతో మనం సమాధానం చెప్పలేని ప్రశ్నలెన్నో వేస్తాడు. శాస్త్రీయ గీతమైనా.. ప్రణయ గీతమైనా.. సందేశాత్మక గీతాలైనా.. ఇలా ఏరకమైన గీతాలైనా ఆయన కలం నుంచి అశువుగా జాలువారుతాయి. 'ఆదిభిక్షువు వాడినేమి కోరేది బూడిదిచ్చే వాడినేమి అడిగేది' అంటూ.. పరమశివుని తత్వాన్ని చాటిన అపర సాహితీ రుషి. అన్యాయాలను చూసీ చూడనట్టుగా వెళుతోన్న సిగ్గులేని సమాజాన్ని నిగ్గదీసి అడిగిన కలం అది. నీ ప్రశ్నలు నువ్వే.. ఎవ్వరూ బదులివ్వరంటూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన కలమూ అదే. బోడి చదువులు వేస్ట్ ఆడి చూడు క్రికెట్టూ అంటూ అభిరుచికి తగ్గట్టుగానే ఎదగాలని ప్రబోధించినా..? ఓటమికి ఒప్పుకోకు, ఓరిమిని వదులుకోకు అంటూనే.. చిలిపివలపు గీతాలెన్నో రాసిన.. ద్వంద్వార్థాలకు పాటల ఏరువాక సాగిస్తోన్న సాహితీ సేద్యగాడు సీతరామశాస్త్రి. తెలుగు సినిమా యవనికపై సాహితీ సిరివెన్నెల కురిపించిన సినీకవి సీతారామశాస్త్రి. తాజాగా కేంద్రం ఆయన్ని పద్మశ్రీతో సత్కరించడం సినీ అభిమానులు, తెలుగు సాహిత్యవేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వారికి పద్మశ్రీ వచ్చిన సందర్బంగా ఆయన గురించి ప్రభాతవార్త అందిస్తున్న సాహితీ కథనం..



సిరివెన్నెల 1955 మే 20న అనకాపల్లిలో జన్మించారు. మొదట టెలిఫోన్ డిపార్ట్‌మెంట్‌లో సాధారణ ఉద్యోగిగా ఉంటూ పద్యాలు గేయాలు రాసేవాడు. ఒకసారి ఆయన రాసిన 'గంగావతరణం' అనే గేయాన్ని చూసిన కళాతపస్వి కె.విశ్వనాథ్.. సీతారామశాస్త్రిని 'సిరివెన్నెల' సినిమాతో వెండితెరకు పరిచయం చేశాడు. ఈవిధంగా తొలిసినిమాలోనే అన్ని పాటలు రాసే అవకాశం దక్కింది. అవన్నీ అత్యంత ప్రజాదరణ పొందడంతో ఒక్కసారిగా పేరు మారుమోగిపోయింది. అప్పటివరకు చెంబోలుగా ఉన్న ఆయన ఇంటి పేరు కాస్త సిరివెన్నెలగా మారింది. ఈ విధంగా తన తొలిసినిమా పేరే ఇంటిపేరుగా మారింది. ఈ సినిమాలో శాస్త్రి రాసిన 'విధాత తలపున ప్రభవించినది.. అంటూ విపంచిగా సిరివెన్నెలలు కురిపించిన ఈ గీతం తెలుగు సినీ ప్రపంచాన్ని అద్భుత సాహిత్యంలో ముంచెత్తింది. తొలి సినిమాతోనే సిరివెన్నెల ఇంటికి శివుని వాహనం 'నంది' అవార్డు రూపంలో రంకెలేస్తూ రావడం విశేషం.

'నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని.. నిప్పుతోనే కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని ' అంటూ తన సాహిత్యంతో 'మారదు లోకం మారదు కాలం' అంటూ సమాజంలో ఉన్న కుళ్లును తన కలంతో కడిగిపారేశాడు. ఈ సినిమాలో కనిపించి వినిపించాడు సీతారామశాస్త్రి. 'అర్ధ శతాబ్దపు అజ్ఞానాన్ని స్వరాజ్య మందామా.. దానికి స్వర్ణోత్సవాలు చేద్దామా..?' అంటూ తన పాటలతో అగ్గి రవ్వలను జేశాడు. రాసే ప్రతి సినిమాకు కొత్తగా సాహిత్యం అందించడంలో ఆయన నిష్ణాతుడు. 'సురాజ్యమవలేని స్వరాజ్య మెందుకని' తన పాటతో ప్రశ్నించాడు. సిందూరం సినిమాలో ఆయన రాసిన ఈ సాహిత్యానికి అభినందించని సినీ ప్రియుడు లేడు. ఈపాటకు సైతం శాస్త్రికి నంది అవార్డు వశం కావడం విశేషం. అలాగే 'ఎవరో ఒకరు ఎప్పుడో అపుడు.. నడవరా ముందుకు అటో ఇటో ఎటో వైపు అంటూ.. మొదటగా ముందడుగు నీవెయ్యి.. నీ వెనుకే సమాజం వస్తుందని చెప్పాడు. రాసిన ప్రతిపాటలో విలువైన పదాన్ని పొదిగి ఆ గీతానికి విలువను ఆపాదించడంలోనూ శాస్త్రి విధానమే వేరు. సమాజాన్ని సంస్కరించే గీతాలే కాదు. అలనాటి కవుల బాణీలే సాహితీ సౌరభాలందించాడు సీతారామశాస్త్రి. శృతిలయలు సినిమాలో 'తెలవారదేమో స్వామి' అంటూ ఆయన రాసిన శాస్త్రీయ గీతాన్ని మొదటగా అన్నమయ్య కృతిగా భావించారు. అంతలా మమేకమై రాసిన అద్భుత కవి. అలనాటి కవుల ప్రబంధాల్లా సాహిత్యం రాయడంలో తనకు సాటిలేదని నిరూపించుకున్నాడు. 'జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది' అంటూ చక్రం సినిమాలో ఆయన రాసిన ఈపాట ఆయనలోని తాత్వికున్ని మనముందు ఆవిష్కరించింది. కవినై.. కవితనై.. భర్తనై.. అన్నీ తానే అంటాడు. అందరు ఉన్న నా జీవితం ఒంటరి అన్నాడు ఈపాటలో.. పాటను అర్థం అయ్యేలా రాయనక్కర్లేదు. అర్థం చేసుకునే కోరిక పుట్టేలా రాసి ప్రేక్షకుడి స్థాయిని పెంచిన కవి శాస్త్రి.

> శాస్త్రీయ గీతమైనా.. ప్రణయ గీతమైనా.. సందేశాత్మక గీతాలైనా.. ఇలా ఏరకమైన గీతాలైనా ఆయన కలం నుంచి అశువుగా జాలువారుతాయి. 'ఆదిభిక్షువు వాడినేమి కోరేది బూడిదిచ్చే వాడినేమి అడిగేది' అంటూ.. పరమశివుని తత్వాన్ని చాటిన అపర సాహితీ రుషి. అన్యాయాలను చూసీ చూడనట్టుగా వెళుతోన్న సిగ్గులేని సమాజాన్ని నిగ్గదీసి అడిగిన కలం అది. నీ ప్రశ్నలు నువ్వే.. ఎవ్వరూ బదులివ్వరంటూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన కలమూ అదే. బోడి చదువులు వేస్ట్ ఆడి చూడు క్రికెట్టూ అంటూ అభిరుచికి తగ్గట్టుగానే ఎదగాలని ప్రబోధించినా..? ఓటమికి ఒప్పుకోకు, ఓరిమిని వదులుకోకు అంటూనే.. చిలిపివలపు గీతాలెన్నో రాసిన.. ద్వంద్వార్థాలకు పాటల ఏరువాక సాగిస్తోన్న సాహితీ సేద్యగాడు సీతరామశాస్త్రి. తెలుగు సినిమా యవనికపై సాహితీ సిరివెన్నెల కురిపించిన సినీకవి సీతారామశాస్త్రి.


'కొంతమంది ఇంటిపేరు కాదుర గాంధీ.. ఊరికొక్క వీధి పేరు కాదురా గాంధీ' అంటూ బాపూజీ అంతరంగాన్ని అద్భుతంగా ఆవిష్కరించాడు. 'ఎంత వరకు ఎంత వరకు' అంటూ గమ్యంలో ఆయన రాసిన గేయంలో.. సమాజంలో ఉన్న గాయాలను కళ్లకు కట్టినట్లు చూపాడు. తెలుగులో దాదాపు అందరు హీరోలకు అద్భుతమైన సాహిత్యాన్ని అందించారు.

వీరు 3వేలకు పైగా పాటలు, 11 రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డులు, 4 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. కళ, కళ యొక్క ముఖ్య ఉద్దేశం రేపటి మీద ఆశ కలిగించడం సిరివెన్నెల పాటల్లో కనిపిస్తుంది. చాలా సులువుగా లోతుగా రాయడం ఆయన సొంతం. ఎన్నో అవార్డులు వరించినా ప్రేక్షకుడి పెదవి మీద కూనిరాగమే పెద్ద అవార్డు అంటారు సిరివెన్నెల. తెలుగు సినిమా సాహిత్యాన్ని మరో మెట్టు పైకెక్కించిన కవిత్వంతో ఆ బాలగోపాలాన్ని అలరించిన ఆయన కలం ఆది బిక్షువు వాడిని ఏమి అడగలేం అంటూనే ఆయన గొప్పదనాన్ని కీర్తించిన విధానానికి వివశులం కాకుండా ఉంటామా... గురు సాక్షాత్ పరబ్రహ్మ.. ఈ మాటను ఎందరు పాటిస్తారో కానీ.. ఆ మాటను పాటీకరిస్తూ.. సిరివెన్నెల రవళించిన అందెలు మాత్రం అవార్డు అందుకున్నాయి. మంగళప్రధాయమైన ఆ అక్షరాలు అవార్డుకోసం ఊపిరి పోసుకోలేదు. కానీ.. ఆ పాటను మాత్రం అంబరమంటిన హృదయంతో ఆయన రాశారని విన్నవారెవరికైనా అర్థమవుతోంది. కమర్షియల్ ఎలిమెంట్స్ పేరుతో దిగజారుడు సాహిత్యాన్ని కురిపిస్తోన్న వెండితెరపై నిజమైన సాహిత్యపు సిరివెన్నెలలను అందిస్తూ కమర్షియల్ కంచెలను దాటుకుని ఆయన కలం సాగిస్తున్న ప్రయాణానికి 2019ఏడాదికిగాను కేంద్రం ఆయన్ని పద్మశ్రీతో గౌరవించడం తెలుగు సాహిత్యానికి దక్కిన గౌరవంగా భావించాలి.

- పోతుగంటి వెంకటరమణ

విప్లవ కవితేజం కాళోజీ..

ప్రజల్లో రాజకీయ సాంఘిక చైతన్యాల కోసం కవిత్వం రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజీ. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచకపాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. హైద్రాబాద్ సంస్థానం విముక్తికి పూర్వమిక్కడ సాహిత్య సాంస్కృతిక చైతన్యాన్ని విడదీయరాని ప్రతీకల వంటి వ్యక్తులలో కాళోజీ అగ్రేసరుడు. కాళోజీని సంస్కర్త అనడం, కవి అనడం, రాజకీయ వాది అనడం ఏదీ



పరిపూర్ణమైన సత్యం కాదు. ఆయన వర్తమానానికి వ్యక్తిరూపం. నడుస్తున్న చరిత్రగా నిటారుగా నిలబడి ఉద్విగ్నంగా హృదయంలో తోచినది అలాగే పలుకుతూ సాగిపోయినాడు. ఇలాంటి పలుకుల్లోంచి ఉపన్యాసాలు వచ్చాయి. కవిత్వం వచ్చింది, కథలు వచ్చాయి. పురాణాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ఎపుడూ మాట్లాడుతూ, మాట్లాడిస్తూ సమాజంలో పిరితనంతోడి నెలకొన్న మౌనాన్ని బద్ధలు చేసిన మహాసాహసికుడు కాళోజీ.

కాళోజీ కవిత్వం కోసం కవిత్వం రాయలేదు. ఏది రాసినా ఆయా సన్నివేశాలకు ప్రతిక్రియగా దూసుకొచ్చిన వాక్కే ఆయన కవిత్వం. ఆనాటి నైజాం రాష్ట్ర ప్రధాని వరంగల్‌లోని పరిస్థితులను మీర్జా ఇస్మాయిల్ విచారించడానికి వచ్చినప్పుడు ఆయనకు రాసిన బహిరంగ లేఖలో ధైర్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఆయన కవితలో అన్యాపదేశంగా రాసినా ఆక్షేపణ గుండెకు తీవ్రంగా శరమై తాకుతుంది. కాళోజీ రచనలు మొత్తంగా ఒక విలక్షణాంశం కనిపిస్తుంది. పార్టీవత్వం, మేతావులూ, ఓట్లకు పుట్టడం మొదలైన ప్రయోగాలు కాళోజీ భాషలోంచి బయటకు వచ్చాయి. ఎమర్జెన్సీ రోజుల్లో కాళోజీ విజృంభించి ఉపన్యసించేవాడు. కాళోజీకి తీవ్రమైన అనుకూల వ్యతిరేక భావాలు ఉండేవి. వాటిని ఆయన ఎప్పుడూ దాచుకోలేదు. ఒకసారి తిట్టినా వెంటనే మరిచిపోయేవారు. ఆయన అంతరంగంలో ఒకగాఢమైన వైరాగ్యం ఉండేది.


తిరుగుబాటు తత్వమే ఆయన 'ఇదీ నా గొడవ'..

ఇక జీవితంలో తిరుగుబాటు తత్వమైతే ఆయనే 'ఇదీ నాగొడవ'లో చెప్పుకున్న సుప్రసిద్ధమైన ఉన్నత పాఠశాల ఘటన దగ్గరనే మొదలయిందనాలి. అప్పుడు వరంగల్ కాలేజీయేట్ హైస్కూల్ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి కాళోజీ. గణపతి ఉత్సవాలకు సెలవు ఇవ్వబోమని యాజమాన్యం, ప్రిన్సిపాల్ నిర్ణయించడం కాళోజీకి అన్యాయం అనిపించింది. మొత్తం విద్యార్థులు 1400అయితే అందులో 1200మంది విశ్వాసాలకు వ్యతిరేకమైన ఈ అన్యాయమైన నిర్ణయాన్ని ఎదిరించాలని కాళోజీ అనుకున్నాడు. అప్పటికప్పుడు, కార్బన్ పేపర్లు కూడా లేని ఆరోజుల్లో, పదకొండు వందలకుపైగా చీటీలు రాసి, విద్యార్థుల చేత క్లాస్ టీచర్లకు ఇప్పించి ఆ అన్యాయాన్ని ధిక్కరించాడు. 'ఇది నాగొడవ'లోనూ, వట్టికోట ఆళ్వారుస్వామితో కలిసి కాళోజీ రాసిన లేఖలలోనూ ఈ తిరుగుబాటు కనబడుతుంది. మొగిలయ్య హత్య తర్వాత వరంగల్‌లో జరిగిన కవిసమ్మేళనంలోనూ, అరెస్టయిన జైలులో ఉండి బైరాన్‌పల్లి హత్యకాండ గురించి విన్న సందర్భంలోనూ కాళోజీ ప్రదర్శించిన తిరుగుబాటుతత్వం, రాసిన కవితలు సుప్రసిద్ధమైనవే. ఎమర్జెన్సీలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్ల గురించి ప్రజల పక్షాన నిజనిర్ధారణ జరపడానికి ఏర్పడిన తార్కుండే కమిటీలో భాగం కావడంలోనూ, జలగం వెంగళరావు మీద ఎన్నికల్లో ప్రతీకాత్మకంగానైనా పోటీకి నిలబడాలని అనుకోవడంలోనూ కనబడే కాళోజీ తిరుగుబాటు తత్వం అందరికీ తెలిసిందే. న్యాయాన్యాయాల గురించి గందరగోళానికి గురయినప్పుడు నిజంగా న్యాయం పక్షం వహించి, అన్యాయాన్ని ఎదిరించే మనుషులు తక్కువమంది ఉండటం కూడా సహజమవుతుంది. అటువంటి అరుదైన తక్కువమంది సహజమైన మనుషులలో, తిరుగుబాటు దారులలో ఒకరు కాళోజీ. తన కవిత్వంతో ఆరుదశాబ్దాల పాటు తిరుగుబాటును కొనసాగిస్తూ నిరంతర పోరాటానికి పూనుకున్నాడు. వీరు 2002 నవంబర్ 13న స్వర్గస్తులైనారు. కాళోజీ జయంతి సెప్టెంబర్ 9ని గతంలో 'తెలంగాణ మాండలిక భాషా దినోత్సవంగా' జరుపుకునేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రజాకవి కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

- రామరాజు శాంతాదేవి

ప్రజాకవి సుద్దాల హనుమంతు

ప్రజా సాహిత్య, కళారూపాలు, గాయక సాంప్రదాయానికి చెరగని చిరునామా సుద్దాల హనుమంతు. పెద్ద చదువులు చదవకపోయినా విద్యలను అవపోసన పట్టినవాడు. జీవిత చరమాంకం వరకు అలుపెరగక సాంస్కృతిక ఉద్యమ రంగానికే అంకితమై ఆదర్శ ప్రాయుడయ్యాడు. 1910లో నల్లగొండ జిల్లా పాలడుగులో గుర్రం బుచ్చిరామయ్య, లక్ష్మీనర్సమ్మలకు జన్మించిన ఆయన తర్వాత సుద్దాల గ్రామంలో స్థిరపడ్డాడు. ఊరు పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న ప్రజాకవి. వీరి ప్రాథమిక విద్య ఉర్దూ మాద్యమంలో జరిగింది. హైదరాబాద్ సమీపంలోని బద్వేల్‌లో కొన్నాళ్లు వ్యవసాయ శాఖలో గుమాస్తాగా పనిచేశాడు. ఆర్యసమాజపు భావజాల ప్రభావంతో ఉద్యోగానికి 1930లో రాజీనామా చేశారు. 1930లో వీరు తొలి రచన చేశారు. 'యథార్థ భజనమాల' వంటి పాటలు రాస్తూ, అక్కడి బద్వేల్‌లోని యువకులతో కలిసి ఆర్య సమాజ భావజాల ప్రభావంతో ఒక మందిరాన్ని కూడా నిర్మించారు. అప్పటి ఆంధ్ర మహాసభ కార్యక్రమాలు, రావి నారాయణ రెడ్డి నాయకత్వం వీరి మీద చెరగని ముద్ర వేసినవి. 1945లో జరిగిన దొడ్డి కొమరయ్య హత్య, విసునూర్ దేశ్‌ముఖ్‌తో చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు వీరి జీవనయానాన్ని మలుపు తిప్పినవి. వీరి పోరాట గీతాల విషయానికొస్తే ప్రప్రథమంగా వీరి రచన శ్రామిక గేయాలతో ప్రారంభమైంది. 1946లో వాగ్గేయకారునిగా వీరికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలను గడించిపెట్టిన పాట 'పల్లెటూరి పిలగాడా-పసులగాచే మొనగాడ'. సుద్దాల హనుమంతు లెక్కకుమిక్కిలిగా పాటల రచన చేస్తూ, సాంస్కృతిక దళాలకు నాయకత్వం వహించారు. అలా వీరి కళా సృజన ప్రారంభమై జీవితాంతం కొనసాగింది. 1947లో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులను నిజాం సర్కారు జారీ చేయడంతో బొంబాయిలో హన్మంతు అజ్ఞాతంలోకి వెళ్లి రెండు సంవత్సరాల పాటు ఉన్నారు. 1950లో నల్లగొండ జిల్లాకు తిరిగి వచ్చి ప్రజా సేవలకు అంకితమై వైద్యవృత్తిలో రాణిస్తూ ప్రజలకు వైద్యసేవలు అందించారు. 1952 సార్వత్రిక ఎన్నికల్లో పిడిఎఫ్‌ను సమర్థిస్తూ, దాని విజయానికి సంపూర్ణంగా సేవలందించారు. రావి నారాయణ రెడ్డి విజయం కోసం ప్రజా శ్రేణులను ఉర్రూతలూగించే తన పాటలతో ప్రచారం చేస్తూ భారీ గెలుపునకు ప్రధాన కారణమయ్యారు. సుద్దాల హన్మంతు రచనలు, ప్రచురణల మాటకొస్తే, ప్రధానంగా పేర్కొనవలసింది 'సుద్దాల హనుమంతు పాటు' ఇది 1983లో వెలువడింది. ఇక రెండోది కూడా పాటల పుస్తకమే. ఆతర్వాత 2010లో మూడో పుస్తకం 'పల్లెటూరి పిలగాడా..', సుద్దాల హనుమంతు శతజయంతి సందర్భంగా వెలువడింది. వీటితో పాటు 'వీర తెలంగాణ' సాంఘిక యక్షగానం ప్రచురితమైంది. నిజానికి సుద్దాల హనుమంతు సాహిత్య విద్యార్థేమి కాదు. నిఘంటువులు, వ్యాకరణం వాటితోనూ కుస్తీపడి ఎరుగరు. ఒక దౌర్జన్యాన్ని, అంతకన్నా మిక్కిలి ఒక అమానవీయ



చేష్టను చూసి ఆవేశంలో, మనస్సు బాగా గాయపడి హృదయమంతా భగ భగ మండినప్పుడు, ఒక అద్భుతమైన వేగాత్మకమైన లయను వెలుగు చూస్తూ వచ్చినవే ఆయన రచనలు. తెలంగాణ జాతి యావత్తుని తన కవితలతో మేల్కొలిపిన మహాకవి సుద్దాల హనుమంతు. ఆయన కవితలో ఆవేశం ఉంటుంది. ఆ అర్థాల్లో ఆలోచన ఉంటుంది. ఆ భావాల్లో సామాజిక స్పృహ ఉంటుంది. సామాజిక స్పృహతో ఆవేశంగా అర్థవంతగా చేసే ఆలోచనే సుద్దాల కవిత. సుద్దాల హనుమంతు పేరు ఒక్క తెలంగాణకే పరిమితం కాలేదు. యావదాంధ్ర దేశం మారుమోగిందంటే అతిశయోక్తి కాదు. పాట ద్వారా ప్రజల్లో ప్రచారమై ప్రజాకవిగా నిలబడ్డాడు. హనుమంతు పాటలో యతిప్రాసలు అచేతనంగా ఉండేవి. పల్లెటూరి పిల్లగాడ, రణభేరి మోగింది తెలుగోడ, వేయ్ వేయ్ దెబ్బ, ప్రజా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, కన్నుల్లో భగా భగా కడుపుల్లో ధడా ధడా, భళిరే తెలంగాణ వహరె తెలంగాణ ఇలా ఎన్నో పాటలు ఆయనకు పేరు తెచ్చాయి. అక్టోబర్ 10 1982 సుద్దాల హనమంతు మృతిచెందారు. దీంతో ఆయన అనితర సాధ్యమైన కళా-సాహిత్య జీవిత రంగానికి శాశ్వతంగా తెరపడినట్లయ్యింది.

- వేణు సంకోజు

రచనలకు ఆహ్వానం

ప్రాచీన, ఆధునిక సాహిత్యరీతులు,
విశ్లేషణలు, పరిశోధనలు,
విమర్శలు,కవితలు,
సాహితీవేత్తల పరిచయాలు,
సమకాలిక అంశాలు,
ఇతర సాహితీ వ్యాసాలు
'సాహితి' శీర్షికకు పంపవచ్చు.
రచనలు క్లుప్తంగా ,
వ్యావహారిక భాషలో ఉండాలి.
చిరునామా:ఎడిటర్,
వార్త దినపత్రిక, 396,
లోయర్ ట్యాంక్‌బండ్
హైదరాబాద్-500080.
ఇ మెయిల్:
features@vaartha.com

సాహిత్య సమాచారం

కథ, కవితల పోటీలు - 2019

నిస్వార్థ ప్రజాసేవకు నిలువెత్తు సాక్ష్యం - దామోదరం సంజీవయ్య (అవిభక్త తెలుగు రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు) స్మారక కథ, కవితల పోటీలకు కథలు, కవితలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఆహ్వానిస్తున్నాము. కథకు: మొదటి, రెండవ, మూడవ నగదు బహుమతులు వరుసగా రూ.3,000, రూ.2000, రూ.1,000. కవితకు: వరుసగా రూ.2,000, రూ. 1,116, రూ,1,000 చేతిరాతలో కథలు 5-7 పేజీలు, కవితలు 30 పంక్తులు మించకూడదు. జిరాక్స్ కాపీలు పంపవద్దు.. ఆఖరు తేదీ: ఫిబ్రవరి 21. పంపవలసిన చిరునామా: డి.ఎస్.సిద్ధార్థ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ. ప్లాట్ నెంబర్ 105, మహాలక్ష్మిటవర్స్, దేవాపురం 5వ లైను, ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం వెనుక, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. 522006.

కవి - కలం



కవుల లాలు కోలాహాలు
ప్రకృతి శోభతో కలహాలు
కవుల కలాలు కోలాటాలు
జగతి సీమంతంతో సయ్యాటలు
కవుల కలాలు కోలాహాలు
కవితా రచనలో మేలు కొలుపులు
కవుల కలాలు కోలాహాలు
వెన్నెల కౌగిట్లో సరాగాలు
కవుల కలాలు కోలాహాలు
ప్రగతి గీత మాధుర్యాలు
కవుల కలాలు కోలాహాలు
జనుల ఓట కీర్తి నినాదాలు
కవుల కలాలు కోలాహాలు
సామాజిక చైతన్య దీపికలు
కవుల కలాలు కోలాహాలు
సమ సమాజ స్ఫూర్తి కాగడాలు
కవుల కలాలు కోలాహాలు
జాతిని జాగృతం చేసే దీపికలు
కవుల కలాలు కోలాహాలు
కల్పనా చాతుర్య రసగుళికలు
కవుల కలాలు కోలాహాలు
విశ్వశాంతిని ప్రతిధ్వనించే పొలికేకలు
కవుల కలాలు కోలాహాలు
వసంతం వాకిట్లో అక్షరమాలలు

- ఎల్.ప్రఫుల్ల చంద్ర

* * * * * * * * * *

ఆనందగీతం



నేటి నిత్యచైతన్యాకృతి
ప్రకృతి ప్రసాదిత బహూకృతి

సూర్యోదయలేభానుకిరణం
పక్షిగణకిలకిలారావం
ప్రకృతిమహాదానందపరవశం

చల్లని పైరగాలుల స్పృశింపు
మనసును తట్టి లేపు
మదికెంతో హాయి నింపు

చీకటి వెంట వెలుగులా
పరస్పర మైత్రిలో
వెలుగు తదుపరి చీకటి
పరస్పర సమ్మేళనం జీవితం

వెలుగు నీడల సమాహారమే
జీవితం

వేకువ వెలుగులీనుమహోదయం
సర్వజన శుభానందమయం
సుఖారోగ్య ప్రదం

- యలమంచిలి శివాజీ

* * * * * * * * * *

భ్రాంతి

కోతి నుండి పుట్టాడు మనిషి
ఈ సంగతి కోతికి తెలియదు
మనిషి నుండి క్రూరమృగం ఆవిర్భవించి
చాలా కాలమయింది
ఈ విషయం మనిషికి తెలియదు
వానరజాతి నేటికీ చెక్కు చెదరక
ఈ నేలపై మనుగడ సాగిస్తూనే ఉంది
కానీ మానవజాతి ఈ భూమి మీద
పూర్తిగా అంతరించిపోయింది
ఈ సమాచారాన్ని ఇంకా ఏ శాస్త్రవేత్త
కనిపెట్టి చెప్పలేదు కనుక
ఇప్పటికీ మనం మనుషులమనే అనుకొంటున్నాం

- చిరమన వెంకట రమణయ్య



బడ్జెట్‌పైనే మార్కెట్ ఇన్వెస్టర్ల గురి

ముంబై, జనవరి 27: ఈ వారం దేశీయస్టాక్ మార్కెట్లకు అత్యంత కీలకంగా నిలవనుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం శుక్రవారం ఫిబ్రవరి 1 మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. 2019 ఏప్రిల్‌లో లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బిజెపి కూటమి ప్రవేశపెడుతున్న బడ్జెట్‌కు ప్రాధాన్యత ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ అందుబాటులో లేకపోవడంతో మోడీ అధ్యక్షతన ఈ సారి బడ్జెట్‌ను పీయూష్ గోయల్ ప్రకటించనున్నారు. దీంతో ఇన్వెస్టర్లు బడ్జెట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. గురువారం 31న జనవరి డెవివేటివ్ సిరీస్ ముగియనుంది. ఎఫ్అండ్ఓ కాంట్రాక్టుల గడువు

ఈ వారం మార్కెట్‌కు ఆర్థికశాఖ ప్రణాళికలే కీలకం

ముగియనుండటంతో ట్రేడర్లు తమ పొజిషన్లను రోలోవర్ చేసుకోనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో మార్కెట్లు హెచ్చుతగ్గులను చవిచూసే అవకాశమున్నదని పేర్కొంటున్నారు. దీనికి తోడు అమెరికా, చైనా మధ్య వాణిజ్య వివాద చర్చలు కూడా సెంటిమెంటును ప్రభావితం చేసే అవకాశమున్నట్లు చెబుతున్నారు. వాణిజ్య చర్యల తర్వాత ఈ నెలాఖరున చైనా ఆర్థిక శాఖ అధికారి అమెరికా సందర్శించనున్నారు. ఇప్పటికే ఫలితాల సీజన్ ప్రారంభం కాగా, ఈ వారం మరికొన్ని కంపెనీలు ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేయనున్నాయి. 28న టాటా పవర్, 29న యాక్సిస్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, మార్టిగేజ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి ఫలితాలు ప్రకటించన్నాయి. ఈ దారిలోనే 30న ద్విచక్ర వాహన దిగ్గజం బజాజ్ ఆటో, ఐసిఐసిఐ, ఐఒసి, ఎన్‌టిపిసి, 31న టెలికం దిగ్గజం భారతీఎయిర్ టెల్,డాబర్ ఇండియా, హీరోమోటోకార్ప్, పవర్ గ్రిడ్, యూపిఎల్, వేదాంతా పనితీరు ప్రవేశపెట్టనున్నాయి. బడ్జెట్ రోజు ఎస్‌బిఐ, డాక్టర్ రెడ్డీస్, బెర్జర్ పెయింట్స్, టైటాన్ కంపెనీ మూడవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేయనున్నాయి. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లలో నెలకొనే పరిస్థితులు, ముడి చమురు ధరలు, డాలరుతో మారకంలో రూపాయి కదలికలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు వంటి పలు ఇతర అంశాలు కూడా మార్కెట్ల ట్రెండ్‌ను ప్రభావితం చేయగలవని నిపుణులు వివరిస్తున్నారు.

బులియన్ ధరలు

	28 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

రోటర్స్ టెక్‌లో రూ. కోటి మేరకు ఎంథిల్ వెంచర్ పెట్టుబడులు

హైదరాబాద్, జనవరి 27: స్పోర్ట్స్ టెక్నాలజీ మీడియా ఎంటర్‌టైనర్ రంగంలో ఇప్పటికే కృషి చేస్తున్న ఢిల్లీలోని రోటర్స్ స్పోర్ట్స్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఇప్పుడు కోటి రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు ఎంథిల్ వెంచర్ అనే సంస్థ ముందుకొచ్చింది. ఈ మొత్తాన్ని రోటర్స్ సంస్థ అటు యూరప్‌లోనూ, ఇటు ఇండియాలోనూ తమ కార్యకలాపాలను విస్తరించేందుకు వినియోగించడంతోపాటు ఇతర అవసరాలకు ఖర్చు చేస్తుంది. రెండు సంవత్సరాలు మించి పనిచేస్తున్న ఈ స్టార్టప్ కంపెనీ స్పోర్ట్స్ రంగంలోనూ, సోషల్ ఇంటరాక్షన్‌లోను పనిచేస్తూ ఎప్పటికప్పుడు క్రీడలకు అవసరమైన డాటాను స్కోర్లను అందచేస్తుంది. దీనికి అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను తయారుచేసుకుంది. ముఖ్యంగా ఎనిమిది రకాల క్రీడల్లో స్కోర్‌ను అందించే ప్రక్రియను ఇప్పటికే అందించింది. అంథిల్ వెంచర్స్ అనే ఈ సంస్థ సిఇఒగా ప్రసాద్ వంగ వ్యవహరిస్తున్నారు. ఇటు ఢిల్లీలోనూ, అటు విదేశాల్లోనూ ఈ సంస్థకు కార్యకలాపాలున్నాయి.

ఏప్రిల్ 1వ తేదీ నుండి
డీలర్ వద్దే వాహనాల రిజిస్ట్రేషన్లు

మార్గదర్శకాలు సిద్ధం

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు ఇక నుండి సంబంధిత డీలర్ల వద్దే చేసుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి రానుంది. దీనికి సంబంధించి రవాణా శాఖ తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇందులోభాగంగా ఇప్పటికే మార్గదర్శకాలను సంబంధిత శాఖ అధికారులు రూపొందించారు. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను డీలర్లకే అప్పగించాలని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో తొలుత రవాణేతర వాహనాల రిజిస్ట్రేషన్లు డీలర్ల దగ్గరే నిర్వహించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ విధానంతో రవాణా శాఖ కార్యాలయాల వద్ద ఏజెంట్ల మోసాలు, అవినీతిని తగ్గించేందుకు అవకాశాలు ఉన్నాయనేది అధికారుల వాదన.


అలాగే రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తప్పుతుంది. దీనికి సంబంధించిన జిఒ 83ను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విధానంలో తొలుత వ్యక్తిగత వాహనాలైన కార్లు, బైకులను విక్రించే డీలర్ల వద్దే రిజిస్ట్రేషన్ చుకునే వీలు కల్పిస్తూ మార్గదర్శకాలు రూపొందించారు. అయితే ఫ్యాన్సీ నెంబర్ కావాలనుకుంటే మాత్రం తప్పనిసరిగా రవాణా శాఖ కార్యాలయాలకు రావాల్సి ఉంటుంది. కాగా వాహన రిజిస్ట్రేషన్లకు నిర్దేశించిన మొత్తం కన్నా ఎక్కువగా వసూలు చేసే డీలర్లకు భారీ జరిమానా విధించడంతోపాటు, డీలర్‌షిప్‌ను కొన్ని నెలల పాటు సస్పెండ్‌చేయనున్నారు. హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లను డీలర్లే అమర్చాల్సి ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. హెచ్ఎస్ఆర్పీ లేకుండా వాహనం బయటకు వస్తే భారీగా జరిమానా విధించనున్నారు. అలాగే నెల రోజుల పాటు రిజిస్ట్రేషన్లు చేయకుండా సదరు వాహన డీలర్‌పై నిషేధం విధించనున్నారు. రెండో దఫా కూడా ఇదే తప్పు చేస్తే మూడు నెలల పాటు డీలర్ రిజిస్ట్రేషన్ లైసెన్సను సస్పెన్షన్‌లో పెట్టడంతోపాటు, 5 లక్షల రూపాయల వరకూ జరిమానా వసూలు చేస్తారు.

ఇదే తప్పు మళ్లీ మళ్లీ చేస్తే రిజిస్ట్రేషన్ లైసెన్సు రద్దు చేసి డీలర్‌పై కేసులు నమోదు చేయనున్నారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే ఎక్కువగా వసూలు చేస్తే సంబంధిత డీలర్లకు 2 లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకూ జరిమానా విధించేలా మార్గదర్శకాలను రూపొందించారు.

కొత్త విధానం అమలుకు ప్రస్తుతం ఉన్న వ్యవస్థను సమూలంగా మార్చాల్సి వస్తోందని రవాణా శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. డీలర్ల వద్ద వాహనాల రిజిస్ట్రేషన్లు చేపట్టేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకోసం దాదాపు 11 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని రవాణా శాఖ అధికారవర్గాలు అంచనా వేశాయి.



1.25 లక్షల శాఖలకు పోస్టల్‌బ్యాంకు విస్తరణ
కేంద్రమంత్రి మనోజ్‌సిన్హా



న్యూఢిల్లీ, జనవరి 27: ఇండియాపోస్ట్ పేమెంట్స్ బ్యాంకు దేశవ్యాప్తంగా 1.25 లక్షల శాఖలకు విస్తరించనున్నట్లు తంతి తపాలా శాఖ మంత్రి మనోజ్ సిన్హా వెల్లడించారు. కార్యకలాపాలు ఇప్పటికే 1.5 లక్షల కేంద్రాలకు విస్తరించాలన్న లక్ష్యం విధించినట్లు వివరించారు. పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలోనే ఇండియాపోస్ట్ పేమెంట్స్ బ్యాంకును ప్రారంభించి ఇప్పటివరకూ బ్యాంకింగ్‌న ఏవలు లేని ప్రాంతాలకు విస్తరించాలని నిర్ణయించారు. సుమారు 1.25 లక్షలపోస్టల్ శాఖలున్న కార్యాలయాల్లో ఈ బ్యాంకు ప్రారంభం అవుతుంది. దేశంలో 1.5 లక్షల శాఖలకు విస్తరిస్తామని వెల్లడించారు. గత ఏడాది సెప్టెంబరు 1వ తేదీ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ బ్యాంకును ప్రారంభించారు. మూడులక్షల పోస్టు మ్యాన్‌లు గ్రామీణ్ డాక్‌సేవక్స్ డిజిటల్ యంత్ర సామగ్రితో ఆర్థికసేవలు అందిస్తారని వెల్లడించారు. పేమెంట్ బ్యాంకు లక్ష రూపాయలవరకూ డిపాజిట్లు స్వీకరిస్తుంది. చెల్లింపులు, బదిలీలు, కొనుగోళ్ల ఇతర బ్యాంకింగ్‌సేవలు ఎటిఎం డెబిట్‌కార్డులు, నెట్‌బ్యాంకింగ్, థర్డ్‌పార్టీ ఫండ్ ట్రాన్స్‌ఫర్ వంటివి అమలుచేస్తుంది. అయితే నేరుగా రుణాలు జారీచేయడంకానీ, క్రెడిట్‌కార్డులు జారీచేయడంకానీ ఉండదు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఇప్పటివరకూ 1.3 లక్షలవరకూ పోస్టల్‌శాఖ కార్యాలయాలున్నాయి. మరిన్ని శాఖలు ప్రారంభించి మొత్తం 1.5 లక్షలకు చేరుస్తామని సిన్హా వెల్లడించారు.

పెరిగిన ఖనిజ ఆదాయం

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో గనులు, ఖనిజాల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో గణనీయమైన వృద్ధి నమోదైంది. ఖనిజాల ద్వారా వచ్చే ఆదాయం ప్రతీ ఏటా పెరుగుతోంది. దీంతో గత ఐదేళ్లలో గనుల శాఖ ఆదాయం రెట్టింపు అయ్యింది. గనులు, ఖనిజాల శాఖ ద్వారా 2018-19 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 4,060.03 కోట్ల రూపాయల మేర ఆదాయం రావాలనే లక్ష్యాన్ని నిర్ధారించింది. ఈనేపథ్యంలో డిసెంబర్ నెల చివరి నాటికి 2,958 కోట్ల రూపాయల



చొప్పున ఆదాయం వచ్చింది. ఇది నిర్దేశిత లక్ష్యం కంటే 51.33 కోట్ల రూపాయలు అధికం కావడం విశేషం. మైనర్ మినరల్స్‌లో 1,015,05 కోట్ల రూపాయల లక్ష్యం కాగా, ఇప్పటికే 949.59 కోట్ల రూపాయలు వచ్చాయి. వాస్తవానికి డిసెంబర్ చివరి నాటికి నిర్దేశిత లక్ష్యం 690.24 కోట్ల రూపాయలుకాగా, అంతకంటే అధికంగా 259 కోట్ల రూపాయల ఆదాయం రావడం పట్ల ఆశాఖ అధికారవర్గాలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఇది నిర్దేశిత లక్ష్యం కంటే 138 శాతం ఎక్కువ. గత సంవత్సరం కంటే 362 కోట్ల రూపాయలు అధికంగా వచ్చిందని గనుల శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. మరోపక్క ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి గనుల శాఖ ఆదాయం పెంపులో మైనర్ మినరల్స్‌ది కీలకపాత్ర అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మేజర్ మినరల్స్ ద్వారా 185 కోట్ల రూపాయల ఆదాయం లక్ష్యంకాగా ఇప్పటికే 168 కోట్ల రూపాయలు వచ్చాయి. సింగరేణి బొగ్గు గనుల ద్వారా 1,553 కోట్ల రూపాయల ఆదాయం లభించింది. ఇసుక ద్వారా 468 కోట్ల రూపాయల మేర ఆదాయం రావాలనే లక్ష్యానికిగాను ఇప్పటి వరకూ 446 కోట్ల రూపాయలు వచ్చాయి. ఇలా అన్ని రకాల గనుల ద్వారా నాలుగు వేల కోట్ల రూపాయల మేర ఆదాయ లక్ష్యాలకు మించి చేరుకుంటామని గనుల శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

ఒక్క నెలలో రూ.6వేల కోట్ల పెట్టుబడులు విత్‌డ్రా

న్యూఢిల్లీ, జనవరి 27: సార్వత్రిక ఎన్నికల్లో పరిస్థితులు ఏవిధంగా ఉంటాయోనన్న మీమాంసతో విదేశీ ఇన్వెస్టర్లు జనవరినెలలో పోర్టుఫోలియో పెట్టుబడులు సుమారు ఆరువేల కోట్లవరకూ వెనక్కి తీసుకున్నారు. వీటికి అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లు కూడా కొంతకారణం అయ్యాయి. నికరంగా 8584 కోట్లు ఈక్విటీ మార్కెట్లకు ఎఫ్‌పిఐ పెట్టుబడులు అందాయి. నవంబరు డిసెంబరునెలల్లో ఈ మొత్తం వచ్చిందని అంచనా. వీటికి అదనంగా విదేశీ ఇన్వెస్టర్లు సుమారు 6వేల కోట్లు వెనక్కితీసుకున్నారు. రాన్ను నెలల్లో కాదా ఇదేపో ఉపస్తున్న అదా. మేజూన్‌నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాజకీయ సమీకరణలను ముందుగానే అంచనావేస్తున్న నిపుణులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నికరంగా 8584 కోట్లు పెట్టుబడులు అందాయి. అదే అక్టోబరునెలలో గత ఏడాది 28,900 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఈమొత్తంగా చూస్తే జనవరి ఒకటవ తేదీనుంచి 25వ తేదీవరకూ ఎఫ్‌పిఐలు 5880 కోట్లు విత్‌డ్రాచేసుకున్నారు. అయితే ఇప్పటివరకూ 163 కోట్లు దేశంలోని డెట్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టారు. అంతర్జాతీయంగా వస్తున్న శిరోభారంతోపాటు దేశీయ రాజకీయ పరిణామాలు కూడా నిధులు వెనక్కిపోవడానికి కారణంగా ఇన్వెస్టర్లు పేర్కొంటున్నారు. వీటికితోడు అమెరికా వడ్డీరేట్లపెంపు కూడా కొంతకారణం అవుతున్నది. రానున్న నెలల్లోకూడా ఎఫ్‌పిఐ పెట్టుబడులు ఇదేధోరణితో ఉంటాయని వెల్లడించారు. అంతేకాకుండ ఆ ముడి చమురు ధరలు, కరెన్సీ మారకం విలువల్లో మార్పులు, వాణిజ్యలోటు వంటివికూడా కొంత పెట్టుబడులరాకపై ప్రభావంచూపిస్తున్నట్లు బజాజ్ క్యాపిటల్ సీనియర్ విపి అలోక్ అగర్‌వాలా పేర్కొన్నారు.



గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	402	Hyderabad
నెక్ రేట్లు	(28 - 1 - 2019)	NECC RATES
(రిటైల్ ధర రూ.4.60	(Retail Price Rs.4.60)	
విజయవాడ	408	Vijayawada
గోదావరి	408	Godavari
విశాఖపట్నం	410	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	423	Chittoor
చెన్నై	430	Chennai
ముంబయి	457	Mumbai
న్యూఢిల్లీ	425	New Delhi
కోల్‌కతా	440	Kolkata
బెంగళూరు	425	Bangalore
నమక్కల్	420	Namakkal

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	83
డ్రెస్డ్	(Dressed)	105
విత్ స్కిన్	(with skin)	152
స్కిన్‌లెస్	(Skinless)	173

చైనా సెంట్రల్ బ్యాంకు 83 బిలియన్ డాలర్ల నిధుల చేకూర్పు
ఆర్థికవ్యవస్థలో నగదు కొరత తీర్చేందుకు ఉద్దీపనలు

షాంఘై, జనవరి 27: చైనా సెంట్రల్‌బ్యాంకు సుమారు 83 బిలియన్ డాలర్ల మూలధనాన్ని దేశ ఆర్థికవ్యవస్థలోనికి చొప్పించింది. నగదు కొరతను అధిగమించేందుకు క్షీణిస్తున్న ఆర్థికవ్యవస్థను ట్రాక్‌లోనికి తెచ్చేందుకు చైనా విధాన నిర్ణేతలు ఉద్దీపన కార్యాచరణను అందిస్తున్నారు. 28 ఏళ్ల కనిష్టానికి ఆర్థికవృద్ధి ప డిపోయింది. అయితే గత ఏడాది చేపట్టిన కొంత కార్యాచరణ ప్రాజెక్టులు ఆర్థికవృద్ధికి తెరతీసింది. పన్నుల్లో కోత విధించడం వల్ల స్వల్పంగాప్రభావం కనిపించింది. ఇటీవలి గణాంకాలు డేటా మరింతగా వృద్ధిని సాధించాలనినిర్ణయించారు. ఆర్థికవ్యవస్థకు ఇపుడు ఊతం అవసరమని సీనియర్ ఆర్థికవేత్త ట్రిన్హ్ ఎన్‌గ్యూయెన్ పేర్కొన్నారు .ఓపెన్ మార్కెట్ కార్యకలాపాలకింద బ్యాంకు ఒక్కరోజులోనే రికార్డుస్థాయిలో మూలధనవనరులను అందించింది. సెంట్రల్ బ్యాంకు, ఆర్థిక మంత్రిత్వశాఖ అనీన కూడా ఇన్వెస్టర్లకు స్పష్టమైన హామీలు చేస్తున్నాయి. అయితే డిసెంబరు వాణిజ్యగణాంకాలు క్షీణించాయి. ఫ్యాక్టరీ కార్యకలాపాలు కూడా మందగించాయి. ప్రపంచంలోని రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాలో ఆర్థికపరిస్థితి సందేహాస్పదంగా ఉంది. పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా మరింతగా నిధులు ఆర్థికవ్యవస్థలోనికి అందుబాటులోనికి తీసుకువచ్చేందుకు కసరత్తులు ప్రారంబించింది. పన్ను చెల్లింపులు జనవరి మధ్యలో గరిష్టంగా ఉన్నాయి. లూనార్ కొత్తసంవత్సర శెలవులు ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ప్రారంభం అవుతాయి. బ్యాంక్ వ్యవస్థ మొత్తంగాచూస్తే నగదు వ్యవస్థ శరవేగంగా క్షీణిస్తున్నట్లు పిబిఒసి వెల్లడించింది.



సాధారణస్థాయికంటే ఈసారి మరింతగా నగదుకొరతను అధిగమించాల్సి ఉంటున్నది. 116 బిలియన్ డారల్లు కొత్త బ్యాంకు రుణపరపతికి కేటాయించాలి. మొదటిదశలో 50 బేసిస్ పాయింట్లు వడ్డీరేట్ల కోతలు మంగళవారంనుంచి అమలుకువస్తాయి. అలాగే ఈనెల 25నే వడ్డీరేట్లను కోతను ఒకసారి అమలుచేసింది. ఇప్పటికే పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా వడ్డీరేట్లనున తగ్గించింది. ప్రస్తుత విధాన నిర్ణయాలుమరికొంత మెరుగుపడతాయని అంచనావేసారు. ఒసిబిసి ఆర్థికవేత్తలు మాట్లాడుతూ పిబిఒసి మరింతగా కార్యాచరణను తీసుకురావాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఇదిలా ఉంటే గృహాల ధరలు డిసెంబరులో ఆశాజనకంగానే ఉన్నాయి. బీజింగ్‌కార్యాచరణకారణంగా గృహనిర్మాణరంగానికి కొంత మద్దతు ఉందని అంచనా. నిర్మాణరంగం క్రమేపీ కోలుకుంటున్నది. శరవేగంగా అనుమతులు జారీచేయడంతో మౌలికవనరుల ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉంది. ఆర్థికవేత్తలు ఇప్పటికే కొంత నిర్దిష్టమైన కార్యాచరణ అవలంభించారు. గత సోమవారం నాటికి చైనా ఆర్థికవ్యవస్థ 2018లో 6.6శాతంగా ఉందని వెల్లడించారు. అంతకుముందు ఏడాది 6.9శాతంనుంచి మరికొంత కోలుకున్నట్లు అంచనా. 28 ఏళ్లలో ఇదే మందగమనంతో రికవరీ అని ఆర్థికవేత్తలు సైతం అంగీకరిస్తున్నారు. మొత్త ంమీద చైనా ఆర్థికవ్యవస్థ కోలుకోవాలంటే సెంట్రల్‌బ్యాంకు మరింతగా ఉద్దీపనలు ప్రకటించాల్సిన అవసరం ఉంది.

ఓస్మోను కొనుగోలు చేస్తున్న బైజు

న్యూఢిల్లీ, జనవరి 27: ఆన్‌లైన్ విద్యారంగపు స్టార్టప్ బైజు అమెరికాలో విద్యారంగంకోసమని ఓస్మో స్టార్టప్‌ను 120 మిలియన్ డాలర్లకు కొనుగోలుచేసింది. గేమ్స్ వృద్ధిచేసే అప్లికేషన్లతో ఉన్న ఓస్మోను కొనుగోలుచేయడం వల్ల భారీ వృద్ధి సాధిస్తామని అంచనావేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎడ్యుకేషన్ స్టార్టప్‌లలో ఒక్కటిగా నిలిచిన బైజు ఈ రంగంలోనిక వెళ్లడం ద్వారా 120 మిలియన్ డాలర్లు వెచ్చించాలని నిర్ణయించింది. 2013లో ఇద్దరు గూగుల్ ఇంజనీర్లు స్థాపించిన ఓస్మో కాలిఫోర్నియా కేంద్రంగా పనిచేస్తోంది. కృత్రిమమేధ ఆధారంగా డిజిటల్ వరల్డ్‌ను శాశిస్తోంది. యాక్సెల్‌ప ఆర్టనర్స్, మ్యాట్టెల్ ఇంక్ సంస్థలు తెరవెనక మద్దతు ఇస్తున్నాయి.

కనీసం ఒక మిలియన్ కుటుంబాలకు ఓసోమ పనిచేస్తోంది. బెంగళూరు కేంద్రంగా ఉన్న బైజు కు రెండుమిలియన్ల క్రీడా చందాదారులున్నారు. ఓస్మో ద్వారా చిన్న పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని బైజు వ్యవస్థాపకులు రవవీరదన్ వెల్లడించారు. ఓస్మో సిఇఒ ప్రమోద్‌శర్మతోపాటు జరోమ్ షాల్లర్ కూడా కంపెనీలో కొనసాగుతారు. బైజుబ్రాండ్ థింక్ అండ్‌లెర్న్ లిమిటెడ్‌సంస్థ 3.6 బిలియన్ డాలర్ల విలువతో ఉంది. నాస్పర్స్ వెంచర్స్, చాన్‌జుకర్‌బెర్గ్ ఇనిషియేటివ్, టెన్సెంట్ హోల్డింగ్స్ సీక్వోయా క్యాపిటల్ ఇన్వెస్టర్లుగా ఉన్నారు. బెంగళూరు కేంద్రంగా ఉన్న ఈకంపెనీలో 30 మిలియన్ల వినియోగదారులున్నారు. 1700 నగరాల్లో బైజు ఉనికి కొనసాగుతోంది. ఈఏడాది రాడులు 250 మిలియన్ డాలర్లు సాధించాలని అంచనావేసింది.



అంచనాలకు మించుతున్న బడ్జెట్ కేటాయింపులు!

న్యూఢిల్లీ, జనవరి 27: ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెడుతున్న చివరిబడ్జెట్‌పై ఇపుడు దేశవ్యాప్తంగా అందరి దృష్టిపడింది. ఎన్నికల బడ్జెట్ కావడంతో సహజంగానే వరాలు కురిపిస్తారన్న అంచనాలుభారీగానే ఉన్నాయి. గత ఏడాది బడ్జెట్‌కు సమాంతరంగా సుమారు 25 లక్షలకోట్లతో ఈ బడ్జెట్ ఉండవచ్చని ఇప్పటికే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ కేన్సర్ చికిత్సకోసం అమెరికాకు వెళ్లడంతో గతంలో అదనపు బాధ్యతలు నిర్వర్తించిన రైల్వే మంత్రి పియూష్‌గోయల్ ఈసారి బడ్జెట్‌ప్రవేశపెడుతున్నారు. పిలుచుకోడానికి ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌గానే ఉన్నప్పటికీ ఆర్థికలోటు పెరిగేటట్లు కనిపిస్తోంది ఎన్నికల వరాలు ఇప్పటికే మోడీప్రకటించారు. వ్యవసాయరంగానికి రూ.12 లక్షలకోట్ల రుణపరపతి, 70వేల కోట్లతో నేరుగా లబ్ధి బదిలీ, సబ్సిడీల స్థానంలో డిబిటి అమలుతోపాటు, ప్రాజెక్టులు, మౌలికవనరుల వ్యయానికి కేటాయింపులు పెంచడం వంటివి చేస్తున్నారు. ఇపుడు వ్యవసాయ రంగంపై ఎక్కువ దృష్టిపెట్టిన అధికారులు కేంద్రం రైతులకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తోంది. మరోవక్క



ఆయుష్మాన్‌భారత్‌కు సైతం నిధుల కేటాయింపు అవసరం అవుతున్నది. ఇప్పటికే బడ్జెట్‌పత్రాల ముద్రణ ప్రారంభించారు. ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి మార్చి 31వ తేదీవరకూ ఆర్థికసంవత్సరం ప్రారంభం అవుతున్నందున మొత్తం రాబడులు, వ్యయాల సంతులనంపైనే చర్చలు సాగుతున్నాయి.

మంత్రిత్వ శాఖలను సంప్రదింపులు జరిపిన తర్వాత కేటాయింపులుసైతం గత ఏడాది కంటే పదిశాతంపెరుగుతాయని అంచనాలువేస్తున్నారు. బడ్జెట్ వచ్చేనెల ఒకటవ తేదీన ఆర్థికసర్వే ప్రవేశపెట్టిన తర్వాత కేంద్ర మంత్రి బడ్జెట్‌రపసంగం, వార్షిక ఆర్థిక నివేదిక, ఆర్థికబిల్లు డిమాండ్ గ్రాంట్లు స్థూల ఆర్థిక వ్యవస్థ విధివిధానాలు కూడా ఆమోదం పొందాల్సి ఉంది. ఆర్థికవేత్తలు, పనున్న నిపుణులు అందరి కళ్లు మొత్తం బడ్జెట్‌పైనే ఉంది. ఆదాయపు పన్ను పరిమితి రూ.5 లక్షలకు పెంచుతారన్న అంచనాలున్నాయి.

గతంలో తాత్కాలిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 17వ తేదీ 2014 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. అప్పటి ఆర్థిక మంత్రి పి.చిదంబరం ప్రవేశపెట్టిన తర్వాత జులై 10వ తేదీ 2014లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను తెచ్చారు. 1999వరకూ కేంద్ర బడ్జెట్ ఐదు గంటలకు ప్రకటించే విధానం అమలులో ఉంది. మాజీ ఆర్థిక మంత్రి యశ్వంత్‌సిన్హా మొత్తం బడ్జెట్‌ప్రవేశపెట్టే విధానాన్నే మార్చివేసారు. 1999 బడ్జెట్‌ను ఉదయం 11 గంటలకు ప్రవేశపెట్టారు. 2016వరకూ రైల్వే బడ్జెట్‌ను సాధారణబడ్జెటఖు కొన్నిరోజుల ముందుప్రకటించేవారు. అయితే 2016లో రైల్వే బడ్జెట్‌ను రద్దుచేసి సాధారణ బడ్జెట్‌తోపాటే ప్రవేశపెట్టింది. సుమారు 92 ఏళ్లపాటు రైల్వే బడ్జెట్‌ప్రత్యేకంగా ప్రవేశపెడుతున్న సాంప్రదాయాన్ని 2016 నుంచి మార్చివేసారు.

మొట్టమొదటి సమగ్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఆద్వర్యంలోనే ప్రవేశపెట్టారు. 2017నుంచి రెండుబడ్జెట్‌లు విలీనంచేసి ఒకే బడ్జెట్‌గా అమలుచేస్తున్నారు. ఈ సారి బడ్జెట్‌ను కూడా రైల్వేతో సహా అన్నింటా విలీనంచేసి ఒకేబడ్జెట్‌గా రూపొందిస్తున్నారు.

నెలవారీ పింఛన్ పరిమితి రూ.10వేలు

కొత్త బడ్జెట్‌కు పిఎఫ్ఆర్‌డిఎ ప్రతిపాదన

న్యూఢిల్లీ, జనవరి 27: పింఛన్ క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ (పిఎప్ఆర్‌డిఎ) నెలవారీ పింఛన్ పరిమితిని పదివేలకు పెంచాలని ప్రతిపాదించింది. కొత్త బడ్జెట్‌లోనే ఈమార్పులు వెల్లడించే అవకాశం ఉంది. అంతేకాఉండా పిఎఫ్ చందాదారులసంఖ్యకూడా అటల్‌పెన్షన్ యోజన కింద 1.5 కోట్లమందికి చేరుతారని అంచనావేసింది.



మార్చినెలాఖరునాటికే ఈ చందాదారులు భారీగా ఉంటారని వెల్లడించింది. గత ఏడాది 97లక్షలకు చేరుకున్న చందాదారులు ఈసారి 1.5 కోట్లకు పెరుగుతారని అంచనావేసుత్నన్నారు ఇప్పటికే 44 లక్షల అటల్‌పెన్షన్‌యోజన చందాదారులు డిసెంబరునాటికిచేరారని, ఈ సంఖ్య 50 లక్షలకుపైబడి పెరుగుతుందని పిఎఫ్ఆర్‌డిఎ సభ్యుడు సప్రతిమ్ బంధోపాధ్యాయ్ వెల్లడించారు. ఎపివైను నాలుగుశాతం జనాభాకు అంటే 40 కోట్లమందికిచేర్చాలని నిర్ణయించినట్లు అంచనా. 18-40 వయసు మధ్యలోనే 40 కోట్లమందినిచేరుస్తామని చెపుతున్నారు. ప్రస్తుతం 3.5శాతంమందికంటే పెంచుతామని బంధోపాధ్యాయ్ వెల్లడించారు. అయితే రానున్న బడ్జెట్‌లో అటల్‌పెన్షన్‌యోజనకు కొన్ని మార్పులుచేర్పులు ఉంటాయని చెపుతున్నారు. పింఛను మొత్తం నెలకు రూ.10వేలకు పెంచుతామని ప్రస్తుతం ఉన్న ఐదువేలనుంచి మరింత పెంచాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఐదు శ్లాబ్‌ల పెన్షన్‌నడుస్తోంది. 1000 నుంచి 5000నెలసరి లభిస్తుంది.

మార్కెట్‌నుంచి వచ్చే పీడ్‌బ్యాక్ ఆధారంగా ఐదువేల రూపాయలు 60 వయసు ఉన్నవారికి 20నుంచి 30 ఏళ్లపాటు చెల్లించాలని నిర్ణయించారు. పిఎప్ఆర్‌డిఎ పరంగాచూస్తే 50 ఏళ్లకు పెంచాలని, ఇపుడున్న పరిమితి 40 నుంచి 50 ఏళ్లకు పెంచాలని గరిష్ట వయసుపరిమితిని నిర్ణయించింది. ఎపివైకు ప్రస్తుతం వయోపరిమితి 18నుంచి 40గా ఉంది. ఈ పరిమితిని 18 నుంచి 50 ఏళ్లకు పెంచాలనినిర్ణయించారు. అపివై పథకం 2015 జూన్ ఒకటవ తేదీనుంచి అమలులోనికి వచ్చింది. ఈ స్కీం కింద చందాదారు కనీస పింఛన్ వెయ్యినుంచి ఐదువేలవరకూ పొందగలుగుతారు. 60ఏళ్లు దాటిన వెంటనే ఈపరిమితి వర్తిస్తుంది. 2017-18లో పిఎప్ఆర్‌డిఎకు ఈ కొత్తపథకంలో 50 లక్షలమంది కొత్త చందాదారులు వచ్చిచేరినట్లు పిఎప్ఆర్‌డిఎ సభ్యుడు వెల్లడించారు.

ఉద్యాన యూనివర్సిటీలో సోలార్ పవర్

వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: ములుగులో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయంలో సోలార్ పవర్ వంటి గ్రీన్ ఇనీషిమేటర్స్‌కు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి అన్నారు. తన కార్యాయలంలో ఉద్యాన విశ్వవిద్యాలయ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగులోని ప్రధాన కార్యాలయం, రాజేంద్రనగర్, మోజర్లలోని ఉద్యాన కళాశాలల్లో రోడ్లు, విద్యార్థుల వసతి గృహాలు, తరగతి గదులు, పరిశోధన ప్రయోగశాలలు, క్షేత్రాల పనులను మార్చి నెలాఖరుకే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ములుగులోని యూనివర్సిటీ ప్రధాన కార్యాలయం, పిజి కళాశాలల్లో ఏర్పాటు చేయడం, ప్రయోగశాలల్లో మౌలిక సదుపాయాలు, పరికరాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేటట్లు చూడాలని సూచించారు. ఇందుకుగాను హర్యానాలోని సోనెపట్‌లో గల నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్‌కు రిజిస్ట్రార్ నేతృత్వంలో పరిశోధనా సంచాలకులు, కంప్ట్రోలర్, ఎస్టేట్ ఆఫీసర్‌లతో కూడిన బృందం సందర్శి అక్కడున్న ప్రయోగశాలలు, పరిశోధనా పరికరాలు, ప్రమాణాలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు.

జాతీయ, అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, సదస్సులు ఏర్పాటు చేసేందుకు వీలుగా యూనివర్సిటీ ఆడిటోరియంను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మార్చి చివరి నాటికి విశ్వవిద్యాలయం విద్యార్థులు రూపొం దించిన ఆర్నమెంటల్ గార్డెన్‌ను సైతం సాధ్యమైనంత త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రధాన కార్యాలయాన్ని రాజేంద్రనగర్ నుండి ములుగుకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

రైతాంగానికి ప్రత్యేక ప్యాకేజీ

● నేటి కేబినెట్‌లో గ్రీన్‌సిగ్నల్?

న్యూఢిల్లీ, జనవరి 27: కేబినెట్‌కుముందు సోమవారం బడ్జెట్‌పరంగా కేబినెట్ సమావేశంలో రైతాంగానికి ప్రత్యేకప్యాకేజిని అమలుచేస్తారని చెపుతున్నారు. బడ్జెట్ ఆమోదం కోసం నిర్వహించే ప్రనత్యేక మంత్రివర్గ సమావేశం ముందు వ్యవసాయరంగ ప్యాకేజి, రుణపరపతి పెంపు వంటి అంశాలను ఆమోదిస్తుందని నిపుణుల అంచనా. ప్రత్యేకించివ్యవసాయ రంగం కోసమే మంత్రివర్గ సమావేశం నిర్వహిస్తున్నారు. సన్నచిన్నికారురైతులకు ఆర్థికసాయంపైనే అజెండాలో కీలకంగా ఉందని అంచనా. వ్యవసాయ మంత్రిత్వశాఖ ఇప్పటికే అనేక ప్రతిపాదనలు కేబినెట్‌ముందుకు తెచ్చింది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక పరిష్కారాలనుసైతం సూచించింది. ఇటీవలికాలంలో పెరిగిన వ్యవసాయరంగ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని చూస్తున్నారు. పంటరుణాలపై వడ్డీని మాఫీచేయడం, అది సకాలంలో చెల్లించినవారికి మాత్రమే అమలుచేయాల్సి ఉంటుంది. అందనంగా దీనివల్ల 15 వేల కోట్ల బడ్జెట్ భారం పెరుగుతుందని కూడా అంచనావేసింది. రైతులకు



పంటలబీమా పై పూర్తిగా ప్రీమియం తొలగించడం, ఆహార పంటలకు ఈ విధానం వర్తింపచేయాలని అంచనావేస్తోంది. అలాగే ప్రస్తుతం దేశంలోని తెలంగాణ, ఒడిశా ప్రభుత్వాలు అమలుచేస్తున్న రైతుబంధును దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కేంద్రం యోచిస్తోంది. ఈ విధానంలోనేరుగా రైతుల ఖాతాల్లోనికే మొత్తం వెళ్లేవిధంగా సూచిస్తోంది. వ్యవసాయ మంత్రి రాధామోహన్‌సింగ్ ఇటీవలే బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి ప్రత్యేక ప్యాకేజి ప్రకటించేందుకు 2019-20 బడ్జెట్‌లో భారీ ప్రతిపాదనలు ఉంటాయన్న సంకేతాలుసైతం ఇచ్చారు. నిపుణుల అంచనాలప్రకారంచూస్తే కొత్తస్కీం అమలుకు ప్రభుత్వానికి వ్యవధి తకక్కువగానే ఉంది. అందువల్ల శరవేగంతో అమలుచేస్తే రాజకీయంగా కూడా కొంత లబ్ధి చేకూరుతుందని అంచనా. ఈసారి బడ్జెట్‌పరంగా కేంద్రం రైతులకు ముందు అత్యధికప్రాధాన్యతనిచ్చింది. ఇటీవలిఐదురాష్ట్రాల ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవాన్ని పరిగణనలోనికి తీసుకున్నది. ఇప్పటికే ప్రతిపక్షాలు ఏర్పడిన ప్రభుత్వాల్లో రైతురుణమాఫీని అమలుచేయడం, వడ్డీలేని పంటరుణాలు అమలుచేస్తామని ప్రకటించడంతో వ్యవసాయరంగంనుంచి ఎన్‌డిఎకు భారీ చుక్కెదురయింది. ఈసారి ఆలోటును పూడ్చుకునేందుకు వ్యవసాయరంగాన్నే అత్యధిక ప్రాధాన్యతారంగంగా ఎంచుకుని బడ్జెట్‌ను రూపొందించింది. దీనికితోడు పంటదిగుబడులు పెరగడంతో గిట్టుబాటుధరలు కూడా మందగించాయి. ఉత్పత్తివ్యయానికి ఒకటిన్నరరెట్లు రాబడి వచ్చేటట్లు చేయడమే తమ లక్ష్యమని ప్రధానమంత్రి ఇప్పటికే చెపుతూ వస్తున్న నేపథ్యంలో తాత్కాలిక బడ్జెట్‌పైనే అందరి దృష్టికేంద్రీకృతం అయింది.

90శాతం మంది ట్రాయ్ కొత్త టారిఫ్‌కు చేరిక

● ఒకటి నుంచే కొత్త కేబుల్ ఛార్జీలు.. వాయిదా లేనేలేదు
● ట్రాయ్ ఛైర్మన్ ఆర్ఎస్ శర్మ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 27: దేశంలో టెలికాం క్రబద్ధీకరణ పర్యవేక్షణ సంస్థ (ట్రాయ్) ప్రవేశపెట్టిన కొత్త కేబుల్‌ధరల విధానంతో వచ్చేనెల ఒకటవ తేదీనాటికి 90శాతం మంది ప్రేక్షకులు తమ తమ ఎంపిక చానళ్లను ఎంచుకోవచ్చని ట్రాయ్ వెల్లడించింది. ఇకపై ఎలాంటి గడువు ఉండదని, వినియోగదారుల నుంచి మాజీస్థాయిలో చందాదారులు వస్తున్నందున ఈపథకం వచ్చేనెల ఒకటవ తేదీనుంచే అమలులోనికి వస్తుందని ట్రాయ్ స్పష్టంచేసింది. అన్ని సేవల కల్పనదారులు (సర్వీస్ ప్రొవైడర్లు) ఇందుకు సంబంధించి అంగీకరించడంతో డిటిహెచ్, కేబుల్ ఆపరేటర్లు కొత్త విధానంలోనికి రావాల్సిందేనని ఛైర్మన్ ఆర్ఎస్‌శర్మ వెల్లడించారు. అంతేకాకుండా ట్రాయ్ కస్టమర్ల అంచనాలను కూడాట్రాకింగ్‌చేస్తున్నదని, పంపిణీ ప్లాట్‌ఫామ్ యజమాని (డిపిఒ), బ్రాడ్‌కాస్టర్ల విధివిధానాలనుసైతం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని అన్నారు. సేవలకల్పనదారులు ఇప్పటికే సంసిద్ధం కావాల్సి ఉందని, వారి నమూనా యత్నాలుసైతం ముగిసాయని శర్మ పేర్కొన్నారు. జనవరి 31వ తేదీనాటికి 90శాతం వినియోగదారులు కొత్తవిధానంలోనికి వస్తారని శర్మ వెల్లడించారు. జనవరి 24వ తేదీనాటికి 40శాతం మంది చందాదారులు వారి వారి ఆప్షన్లను ఇచ్చారని, ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి ఎలాంటి వాయిదాలులేకుండా అమలుచేస్తామని వెల్లడించారు. బ్రాడ్‌కాస్ట్, కేబుల్‌రంగానికిగాను ట్రాయ్ కొత్త ట్యారిఫ్ ఉత్తర్వులు ప్రవేశపెట్టింది. వినియోగదారులు వారికి ఇష్టం వచ్చిన ఛానెళ్లను తీసుకుని వాటికి మాత్రమే చెల్లించే వ్యవస్థను తెచ్చింది. ప్రతిఛానెల్ తమతమ ట్యారిఫ్‌లను స్పష్టంగా ప్రదర్శించాలని ట్రాయ్ సూచించడంతో ఇపుడు ఛానెళ్లు అన్నీ కూడా వాటివాటి ఛార్జిలను ప్రత్యేకించి భారీ వ్యాపార ప్రకటనలతో వినియోగ దారులను ఆకర్షిస్తున్నాయి. సుదూర ప్రాంతాల్లోని ఆపరేటర్లు, చిన్న పట్టణాల్లో ఉన్న ఆపరేటర్లు అమలుచేయడంలేదన్న సమాచారం తెలుస్తోందని ఉపేక్షించబోమని ట్రాయ్‌ఛైర్మన్ హెచ్చరించారు. ప్రతి డిస్ట్రిబ్యూషన్ ప్లాట్‌ఫామ్ యజమాని, బ్రాడ్‌కాస్టర్ విధిగా ట్రాయ్ ఉత్తర్వులు అమలుచేయాలని కోరారు.



కొంప ముంచుతున్న సైబర్ మాయాజాలం

ఆన్‌లైన్ వ్యాపారంలో లాభాలమాట దేవుడెరుగు.. గుల్లవుతున్న మధ్యతరగతి జనం

నందిగామ, జనవరి 27, ప్రభాతవార్త: ఎదుటవారిని తేలికగా బురిడీ కొట్టి సొమ్ముచేసుకోవటం వర్తమానంలో సరికొత్త విద్యగా మారింది. మోసం చేయటానికి ఇప్పుడు బురిడీగాళ్ళు ఇంటర్నెట్‌ను వినియోగించుకుంటున్నారు. జనంలో ఆన్ లైన్‌బిజినెస్‌కు బాగా మోజు పెరగటంతో కన్నింగాళ్ళకు దోపిడీ సునాయాసంగా మారింది. ఇంటర్నెట్ లో పుంఖానుపుంఖాలుగా వచ్చే ప్రకటనలు నమ్మి రాత్రికి,రాత్రి మిలియనీర్లుగా, ఆపై కలిసొస్తే బిలియనీర్లుగా ఎదిగిపోవచ్చునని నమ్మేవాళ్ళకు చేతులు కాలాక గాని విషయం అర్ధంకావటం లేదు. నెట్లు దారుణంగా దుర్వినియోగం అవుతున్నా పట్టించుకునే స్థితిలో ప్రభుత్వమూ లేదు. కనీసం ఈ వ్యవస్థపై కన్నేసిన ఊసు కనిపించటం లేదు. సైబర్ మాయాజాలంలో మధ్యతరగతి జనం కూరుకుపోయి ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇక వివరాల్లోకి వెళితే ఇవాల్టి రోజుల్లో ఆన్‌లైన్ బిజినెస్‌కు క్రేజ్ పెరిగింది.

ఇంట్లో కూర్చొని కంప్యూటర్ మీటలను నొక్కితే నెట్‌లో చేసే వ్యాపారం తమ ఎకౌంట్లలో రూ.వేలకువేలు జమ అవుతాయనే ప్రచారం విస్తృతంగా సాగటంతో అప్పులు చేసి మరీ కంప్యూటర్లు కొని నెట్లు పెట్టుకుంటున్నారు. అంతవరకు బాగానే వుంది. నెట్ ఓపెన్ చేయగానే పలానా వెబ్‌లో పలానా సైట్‌లోకి వెళ్ళే లోపు మోనిటర్‌పై వివిధ ఆర్థిక సంస్థల ప్రచారం ప్రకటనలలో కనవడతాయి. ఇవి చైన్ సిస్టంలో వ్యాపారాన్ని చేయటం, వస్తువులను అమ్మటం, తద్వారా డబ్బులు పొందటం తదితరాలకు సంబంధించనవి. అక్కడ వరకు బాగానే వుంది. పలానా సంస్థకు సంబంధించిన ఈమెయిల్, ఆ సంస్థ ఆన్‌లైన్ ఎకౌంట్ నెంబర్ ఇస్తారు. రాజు అనే యువకుడు ఈ ప్రకటన చూసి కారు చవకలో టీషర్టులు, కెమేరాలు, కళ్ళజోళ్ళు కొనేయాలని ఆ తర్వాత ఆసంస్థ ఏజెంట్ మారి చైన్ సిస్టంలో డబ్బు సంపాదించ వచ్చునని భావించి సదరు సంస్థ ఆన్‌లైన్ ఎకౌంట్‌లో డబ్బు వేస్తే అతగాడికి తిరిగి ఎలాంటి బదులు ఉండదు. ఈ రకంగా కొంతమంది యువకులు ఈ రకంగా కొంత మంది యువకులు ఆన్‌లైన్ ఎకౌంట్‌కు డబ్బులు పంపి చేతులు కాల్చుకున్నారు. ఎకౌంట్ నెంబర్‌ను అనుసరించి సదరు బ్యాంకుల్లోనే విచారణ చేస్తే ప్రకటన ప్రదర్శించిన నెల రోజుల అనంతరం దానిని రద్దు చేసుకున్నట్లు మాత్రం బ్యాంకులు అధికారులు చెపుతున్నారు. వీటికి సంబంధించి ఫిర్యాదు చేయటం విషయంలో అవగాహన లేక పోలీసులను ఆశ్రయించే వారు తక్కువగానే వున్నారు. రకరకాలుగా జనం ఆన్‌లైన్ మాయాజాలంలో నష్టపోతున్నారు. ఈమెయిల్స్‌కు వచ్చే మెయిల్‌లు, సాహిత్యం నెట్ చిత్రాలు తదితరాలన్నింటికి సంబంధించి వినియోగదారుడు దారుణంగా మోసపోతున్నాడు. ఈ మోసాలకు తగినట్లు మెయిల్ అడ్రస్‌లు హైక్ చేసి యూరో లాటరీ తరహాలో సొమ్ములు మిమ్మల్ని వరించినట్లు మెయిల్ పంపించే మోసం చేసే ప్రబుద్ధులు అధికంగానే వున్నారు. ఈ సైబర్ నేరాల నియంత్రణకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుని ఆర్థిక పరంగా మోసపోతున్న వారిని ఆదుకోవాలని పలువురు వాపోతున్నారు. ఈ మధ్య ఇద్దరు పెద్దమనుషులు సామాజికనెట్ వర్కుల్లోని కొందరు మహిళల ఫోటోలు తీసి వారి ఐలవ్‌యూ అనిచాట్‌లో పెట్టటంచేస్తున్నారు. ఈ దగుల్బాజీలు సమాజంలో బాధ్యతాయుతమయిన వ్యక్తులుగా ఉన్న పెళ్ళికాని కుర్రాళ్ళుగా ఉంటున్నారు.

ఐసిఐసిఐ కేసులో మితిమీరి చొరవచూపుతున్న సిబిఐ

ట్విట్టర్‌లో ధ్వజమెత్తిన ఆర్థికమంత్రి జైట్లీ

న్యూఢిల్లీ, జనవరి 27: బ్యాంకింగ్‌రంగంలో అనవసర సాహసచర్యలకు దిగవద్దని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ దర్యాప్తు సంస్థ సిబిఐకి హితవు పలికారు. ఐసిఐసిఐబ్యాంకు ఎండి సిఇఒ చందాకొచ్చర్ వీడియోకాన్‌గ్రూప్‌కు రుణం మంజూరుకేసులో బ్యాంకు ఛైర్మన్ కెవికామత్ మరికొందరిని ప్రశ్నించాలని నిర్ణయించడం, ఎఫ్ఐ ఆర్‌లో వారిపేర్లనుసైతం చేర్చడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆర్థిక నష్టంపైనే దృష్టి కేంద్రీకరించాలేకానీ అనవ సర చర్యలకు పోకూడదని ఆయన సూచించారు. ట్విట్టర్ వేదికగా ఆయన ఆమెరికానుంచే మాట్లా డారు.

భారత్‌లో శిక్షలు పడుతున్న రేట్ తగ్గుతుండటంతోనే ఇదంతా సాధ్యం కావడంలేదని అన్నారు. ఇన్వెస్టిగేటర్లు వృత్తిపరమైన కార్యదక్షతవెనక్కినెట్టేస్తున ఆనరని ఆయన విమర్శించారు. చందాకొచ్చర్‌పైనా, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌పైనా సిబిఐ కేసులు నమోదుచేసిన సంగతి తెలిసిందే.

సిబిఐ తన నివేదికలో ఛైర్మన్ కెవికామాత్ ఐసిఐసిఐబ్యాంకు సిఇఒ సందీప్ బక్షి, గోల్డ్‌మాన్‌శాక్స్ భారత్ ఛైర్మన్ సంజయ్‌ఛటర్జీ, స్టాండర్డ్ ఛార్టర్డ్‌బ్యాంకు సిఇఒ జరీన్ దారువాలా, టాటాక్యాపిటల్ హెడ్ రాజీవ ్సభర్‌వాల్, టాటాక్యాపిటల్‌స ఈనియర్ సలహాదారు హోమి ఖు స్రోఖాన్ వంటివారిని కూడా విచారించాల్సిన అవసరం ఉందని, అత్యధిక విలువలున్న రుణాలను బ్యాంకు మంజూరు చేసినందున ప్రత్యేకించి వీడియోకాన ్గ్రూప్‌నకు ఇచ్చినరుణాలపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించింది.



ప్రాథమికంగా విచారణ సాహసకృత్యాలు, వృత్తిపరమైన విచారణ వంటి వాటిమధ్య చాలా తేడా ఉంటున్నదని దర్యాప్తు సంస్థలు అనవసర చొరవకు దిగుతున్నారని ఆయన ఆరోపించారు. ఐసిఐసిఐకేసులో తాను లక్ష్యాలను చదివానని లక్ష్యాలపై కంటే ఇపుడు అనవసర చొరవచూపించేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఎలాంటి సాక్ష్యాలు, ఆధారాలు లేకుండానే ముందు ప్రముఖులను నమోదుచేయకూడదని ఆయన పేర్కొన్నారు. ఇది ఎంతో బాధాకరం అవుతుందని జైట్లీ సూచించారు.

మోడీ పాలనలో పతనమైన దేశ ఆర్థిక వ్యవస్థ

నోట్ల రద్దు, జిఎస్టీతో పదేళ్లు వెనక్కి
టిపిసిసి కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలతో దేశ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని టీ పీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గత నాలుగున్నరేళ్లుగా మోడీ కారణంగా దేశం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఇక్కడ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో 2004లో దేశం చెల్లించాల్సిన రుణాలు రూ. 54,90,763 కోట్లు ఉండగా, గత 2018 సెప్టెంబర్ నెలాఖరు వరకు ఈ రుణాలు రూ.82,03,253కి చేరుకున్నాయని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 8వ ఎడిషన్ ప్రకారం దేశం చెల్లించాల్సిన మొత్తం రుణాల సంఖ్య 49 శాతానికి చేరుకుందన్నారు. ప్రధానిగా మోడీ దాదాపు ఐదేళ్ల పాలనా కాలంలో రూ. 28,92,171 కోట్ల అప్పులు తీసుకొచ్చారనీ, ఇది బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన రోజు నుంచి చూస్తే సరాసరిగా రూ. 1707 కోట్లుగా ఉందని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి ముందు దేశాన్ని పదేళ్ల పాటు పరిపాలించిన యూపీఏ ప్రభుత్వం ఏనాడూ బంగారాన్ని తాకట్టు పెట్టి అప్పులు చేయలేదని గుర్తు చేశారు. కానీ, నరేంద్ర మోడీ ప్రభుత్వం బంగారాన్ని తాకట్టుపెట్టడం ద్వారా రూ. 9080.53 వేల కోట్లను రుణంగా పొందిందని ఎద్దేవా చేశారు. మోడీ పాలనలో రిజర్వ్ నిధులు, డిపాజిట్ల సంఖ్య కూడా భారీగా పతనమైందని పేర్కొన్నారు. ఈ నిల్వల సంఖ్య 2014 జూన్‌తో పోలిస్తే భారీగా తరిగిపోయాయని చెప్పారు. ఈ గణాంకాలు కుదేలైన దేశ ఆర్థిక వ్యవస్థను కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాయనీ, నోట్ల రద్దు, జీఎస్టీ వంటి అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని విమర్శించారు. కేంద్రంలో యూపీఏ అధికారంలో ఉన్న 2004-2014 వరకు దేశ అభివృద్ధి శాతం 8.1 శాతంగా ఉండగా, 2014-2018 మధ్య కాలంలో అది కేవలం 7.2 శాతంగా నమోదైందని తెలిపారు. యూపీఏ పాలనా కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి వైపు దూసుకెళ్లిందనీ, అందుకు విరుద్ధంగా మోడీ పాలనలో అంతే వేగంగా పతనమైందని వ్యాఖ్యానించారు. దేశం తిరిగి ఆర్థికాభివృద్ధిలో ముందంజలో ఉండాలంటే వచ్చే లోక్‌సభ ఎన్నికలలో దేశ ప్రజలు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏకే పట్టం కట్టాలని గూడూరు నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

గ్రామీ అవార్డులకు సర్వం సిద్ధం



లాస్ ఏంజెల్స్, జనవరి 27 : ఆంగ్ల సంగీత ప్రపంచంలో ప్రతిభకు గుర్తింపుగా ఇచ్చే అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రామీ అవార్డు.ఈ అవార్డులు నేషనల్ అకాడమీ ఆఫ్ రికార్డింగ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ (నరాస్) ద్వారా ఏటా ప్రధానం చేస్తుంది. ఈ అవార్డులను సంగీత పరిశ్రమలో అత్యుత్తమ విజయాలు సాధించిన కళాకారులు, సాంకేతిక నిపుణులకు ఇస్తారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా 61వ వార్షిక గ్రామీ అవార్డులను అందజేయనున్నారు. అమెరికాలోకి లాస్ ఏంజెల్స్‌లోని స్టాప్లెస్ సెంటర్‌లో ఈఏడాది గ్రామీ ఉత్సవానికి వేదిక కానుంది. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఫిబ్రవరి 10న అంగరంగ వైభవంగా జరగనుంది.దీనికోసం సర్వం సిద్ధమైంది. పాప్ లెజెండ్ 15సార్లు గ్రామీ అవార్డు విన్నర్ అలిసియా కీస్ ఈ అవార్డులకు హోస్ట్‌గా పనిచేయనున్నారు.ఈ ఏడాది 84విభాగాల్లో గ్రామీ అవార్డులు ప్రధానం చేయనున్నారు. ఈసంవత్సరం సిబిసి టెలివిజన్ నెట్‌వర్క్ దీన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఈ అవార్డుల కోసం 2017 అక్టోబర్ 1 నుంచి 2018 సెప్టెంబర్ 30 మధ్య కాలంలో రిలీజైన ఉత్తమ ఆల్బమ్‌లకు నామినేషన్లను తీసుకున్నారు. డిసెంబర్ 7, 2018న వచ్చిన నామినేషన్లను ప్రకటించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 10న అవార్డుల ప్రధానోత్సవం జరగనుంది.

ఈ ఏడాది 84 విభాగాల్లో ఇవ్వనున్న అవార్డులు : ఈఏడాది 84 విభాగాల్లో అవార్డులు ప్రధానం చేయనున్నారు. అవి ఇలా ఉన్నాయి. సంవత్సరపు ఉత్తమ రికార్డు, సంవత్సరపు ఉత్తమ పాట,సంవత్సరపు ఉత్తమ ఆల్బమ్, ఉత్తమ నూతన కళాకారిణి, ఉత్తమ ఒపెరా రికార్డింగ్, ఉత్తమ గ్రూప్ ప్రదర్శన, ఉత్తమ పాప్ సోలో ప్రదర్శన, ఉత్తమ హాస్య ఆల్బమ్, ఉత్తమ సాంప్రదాయ పాప్ వోకల్ ఆల్బమ్, ఉత్తమ పాప్ వోకల్ ఆల్బమ్, ఉత్తమ రాక్ పాట ప్రదర్శన, ఉత్తమ రాక్ ఆల్బమ్, ఉత్తమ రాక్ ప్రదర్శన, ఉత్తమ ఆల్టర్నేటివ్ రాక్ ఆల్బమ్, ఉత్తమ మెటల్ ప్రదర్శన, ఉత్తమ ర్యాప్ ప్రదర్శన, ఉత్తమ రాప్ కొలాబ్రేషన్, ఉత్తమ ర్యాప్ పాట, ఉత్తమ ర్యాప్ ఆల్బమ్, ఉత్తమ అర్బన్ కాంటెంపరరీ ఆల్బమ్, ఉత్తమ కంట్రీ సోలో ప్రదర్శన, ఉత్తమ ఆర్అండ్‌బి ఆల్బమ్, ఉత్తమ ఆర్అండ్‌బి ప్రదర్శన, ఉత్తమ ఆర్అండ్‌బి పాట, ఉత్తమ సాంప్రదాయ ఆర్అండ్‌బి ప్రదర్శన, ఉత్తమ కంట్రీ ఆల్బమ్, ఉత్తమ అమెరికన్ రూట్స్ ప్రదర్శన, ఉత్తమ అమెరికన్ రూట్స్ పాట, ఉత్తమ అమెరికన్ ఆల్బమ్, ఉత్తమ నృత్య రికార్డింగ్, ఉత్తమ కంపిలేషన్ సౌండ్‌ట్రాక్ ఫర్ విజువల్ మీడియా, ఉత్తమ స్కోర్ సౌండ్‌ట్రాక్ విజువల్ మీడియా, ఉత్తమ విజువల్ మీడియాకు రాయబడ్డ పాట, పిల్లల ఆల్బమ్, ఉత్తమ నూతన యుగం ఆల్బమ్, ఉత్తమ లాటిన్ పాప్ ఆల్బమ్, ఉత్తమ ప్రపంచ సంగీత ఆల్బమ్, ఉత్తమ ఇంప్రొవైజ్డ్ జాజ్ సోలో, ఉత్తమ నృత్య ఆల్బమ్, ఉత్తమ జానపద ఆల్బమ్, ఉత్తమ న్యూ ఏజ్ ఆల్బమ్, ఉత్తమ సంగీత చిత్రం, ఉత్తమ సంగీత వీడియో, ఉత్తమ బ్లూగ్రాస్ ఆల్బమ్, సంవత్సరపు ఉత్తమ ప్రొడ్యూసర్, బెస్ట్ ఇన్‌స్ట్రుమెంటల్ కంపోజిషన్, బెస్ట్ ఎరేంజ్‌మెంట్, ఇన్‌స్ట్రుమెంటల్ లేదా ఏ కాపెల్లా, ఉత్తమ రికార్డింగ్ ప్యాకేజ్, బెస్ట్ బాక్స్‌డ్ లేదా స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ ప్యాకేజ్, ఉత్తమ ఆల్బమ్ నోట్స్, ఉత్తమ చారిత్రాత్మక ఆల్బమ్, ఉత్తమ ఇంజనీర్డ్ ఆల్బమ్, ఉత్తమ రీమిక్స్‌డ్ రికార్డింగ్, ఉత్తమ సరౌండ్ సౌండ్ ఆల్బమ్, ఉత్తమ ప్రాంతీయ రూట్స్ సంగీత ఆల్బమ్, ఉత్తమ రెగె ఆల్బమ్, ఉత్తమ మ్యూజికల్ థియేటర్ ఆల్బమ్, ఉత్తమ స్పోకెన్ వర్డ్ ఆల్బమ్, ఉత్తమ ఇంప్యూస్డ్ జాజ్ ఆల్బమ్, ఉత్తమ జాజ్ వోకల్ ఆల్బమ్, ఉత్తమ జాజ్ వరిశరాల ఆల్బమ్, ఉత్తమ లార్జ్ జాజ్ ఎన్సెంబుల్ ఆల్బమ్, ఉత్తమ లాటిన్ జాజ్ ఆల్బమ్ తదితర విభాగాల్లో అవార్డులు ప్రధానం చేయనున్నారు.

గ్రామీ అవార్డుల ప్రారంభం : పూర్వం గ్రామ్‌ఫోన్‌లోనే సంగీతం వినేవాళ్లు. అందుకని గ్రామ్‌ఫోన్‌ను సంగీతానికి ప్రతీకగా భావించి...సంగీత ప్రపంచంలో పేరున్న గాయనీ గాయకులకు, సంగీత కళాకారులకు గ్రామీ అవార్డులను ఆరు దశాబ్దాల క్రితం ఇవ్వడం ప్రారంభించారు. ఆంగ్ల సంగీత రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 'ది రికార్డింగ్ అకాడమీ' (నేషనల్ అకాడమీ ఆఫ్ రికార్డింగ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్) ఏటా ఈ అవార్డులను అందజేస్తోంది.గ్రామీ అవార్డుల అసలు పేరు గ్రామ్‌ఫోన్ అవార్డులు. ఈ అవార్డు జ్ఞాపిక కూడా గ్రామ్‌ఫోన్ రూపంలోనే ఉంటుంది. తొలి గ్రామీ అవార్డులను మొదటిసారి 1959, మే 4న కాలిఫోర్నియాలో ఇచ్చారు. మొట్టమొదటి గ్రామీ అవార్డుల ప్రధానోత్సవాలను రెండు వేదికల్లో జరిగింది. ఒకటి కాలిఫోర్నియాలోని బేవర్లీ హిల్టన్ హోటల్, న్యూయార్క్ సిటీలోని పార్క్ షెరాటన్ హోటల్‌లో జరిగింది. తొలి ఏడాది 28 విభాగాల్లో అవార్డులను ప్రధానం చేశారు. అవి క్రమేపి పెరుగుతూ వచ్చాయి. ఒక ఏడాది 100 అవార్డులను కూడా ఇచ్చారు. కాల క్రమేనా కొన్ని విభాగాలను తీసెయ్యడం...కొన్ని విభాగాలను చేర్చడం జరిగింది. ఇప్పటికి గ్రామీ 60ఏళ్లు పూర్తిచేసుకొని 61 ఒడిలోకి అడుగుపెట్టింది.

అంగరంగ వైభవంగా వేడుకలు : సంగీతానికి కేరాఫ్ అడ్రెస్‌గా గ్రామీ అవార్డుల వేడుక ఉంటుంది. సంగీతం అంటే చెవికోసుకునే వారు చూసే వేడుక ఇది. సంగీత ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు కావడంతో ఈ అవార్డుల ప్రధానోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. సంగీతానికి ఆస్కార్ తరహా వేడుక గ్రామీ కాబట్టి సంగీత ప్రియుల కళ్లన్నీ ఈవేడుకపైనే ఉంటాయి.ఈవేడుకల్లో పాప్ సింగర్లు, డ్యాన్సర్లు తమ ప్రదర్శనతో ఆకట్టుకుంటారు. మిలీ సైరస్, లేడీ గాగా, రిహానా వంటి ప్రముఖ పాప్ గాయనీమణులు ప్రపంచ వ్యాప్తంగా వెలుగులోకి తెచ్చింది గ్రామీ వేడుకలే. ఈసందర్భంగా అంతకుముందు ఏడాది విడుదలైన ఉత్తమ పాటలు, గాయనీగాయకులకు, సాంకేతిక నిపుణులకు అవార్డులు అందిస్తారు.



కుంభమేళాలో భక్తుల కోసం తెలుగులో సమాచారం

లక్నో, జనవరి 27 : ప్రయాగ్‌రాజ్ జరుగుతున్న కుంభమేళాకు దేశనలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్తున్న విషయం తెలిసిందే. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కుంభమేళాలకు వచ్చే భక్తులకు సూచనలు ఇస్తూ హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, గుజరాతీ, తమిళ భాషల్లోనూ సూచనలు చేస్తున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల కోసం తెలుగులో సమాచారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దీనికోసం ప్రభుత్వం 100డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేసింది.

ఈశాన్య రాష్ట్రాల్లో రాజకీయ లబ్ధికోసమే పౌరసత్వ సవరణ బిల్లు : రాహుల్

న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రాల్లో రాజకీయ లబ్ధికోసమే భారతీయ జనతా పార్టీ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. పౌరసత్వ సవరణ బిల్లుపై ట్విట్టర్ వేదికగా రాహుల్, అసోంకు చెందిన బిజెపి సీనియర్ నేత హిమాంత విశ్వశర్మ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆప్ఘనిస్తాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం కల్పించేందుకు నిర్దేశించిన బిల్లుపై ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతున్న తరుణంలో వీరి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో నెలకొన్న హింసాత్మక వాతావరణం నన్ను తీవ్రంగా కలచివేస్తోంది. మతం, సంప్రదాయం అనే అంశాలను ఆయుధాలుగా చేసుకుని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ఇలాంటి ద్వేషపూరిత చర్యలకు స్వస్తిపలకాలని రాహుల్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై స్పందించిన హిమాంత విశ్వకర్మ ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కాంగ్రెస్ దశాబ్ధాలుగా అడ్డుపడుతోందని ఆరోపించారు. కొంతమంది నకిలీ నిరసనకారులు అక్కడ అశాంతి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఆందోళనకారులకు ప్రజల మద్ధతు లేదని అభిప్రాయపడ్డారు. ఈశాన్య భారతంలో ఎలాంటి ఆందోళనకర పరిస్థితులు లేవని, శాంతి నెలకొల్పడానికి కట్టుబడి ఉన్నామని ట్విట్టర్ వేదికగా శర్మ తెలిపారు. పాకిస్తాన్, ఆప్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుంచి వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం కల్పించడానికి ఉద్దేశించిన పౌరసత్వ సవరణ బిల్లుకు శీతాకాల సమావేశాల సందర్భంగా లోకసభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే.

పటేల్ ఐక్యతా విగ్రహం సమీపంలో మొసళ్ల పట్టివేత



అహ్మదాబాద్, జనవరి 27: గుజరాత్ రాష్ట్రంలోని కెవాడియా గ్రామ సమీపంలో నెలకొల్పిన సర్దార్ పటేల్ ఐక్యతా విగ్రహాన్ని చూడటానికి పెద్దఎత్తున పర్యాటకులు వస్తుంటారు. అయితే అక్కడి చెరువుల్లో మొసళ్లు తిరుగుతున్నాయని గుర్తించారు. వారికి ముప్పు వాటిల్లకుండా పర్యాటకుల భద్రతను దృష్టిలో పెట్టుకుని గుజరాత్‌లోని ఐక్యతా విగ్రహం' సమీపంలోని చెరువుల్లో మొసళ్లను అధికారులు మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా వీటిని తరలిస్తున్నారు. ఇందుకోసం డైక్3, 4పిలిచే రెండు చెరువుల్లో 20కిపైగా బోన్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. సర్దార్ సరోవర్ డ్యామ్ నుంచి విడుదలైన నీటిని నర్మదా ప్రధాన కెనాల్ చేరే కంటే ముందు కృత్రిమంగా ఈ చెరువుల్లో స్థిరీకరిస్తారు. ఈవిషయమై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఆరాధనా సాహూ మాట్లాడుతూ ఇప్పటివరకు 12మొసళ్లను పట్టుకున్నట్లు వెల్లడించారు. ఎన్ని మొసళ్లను తరలించాలనేది లక్ష్యాలు నిర్ధేశించుకోలేదని, ఇప్పటివరకు 12మొసళ్లను పట్టుకున్నామని, ఆ ప్రాంతంలో మరో 300వరకు మొసళ్లు ఉండొచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. మరో అదికారి ఐద్రిష్ తోపియా మాట్లాడుతూ చెరువుల్లో ఏర్పాటు చేసిన 20 బోన్లలో చేపలను, మాంసాన్ని ఎరగా వేశామని చెప్పారు. త్వరలోనే మిగిలిన మొసళ్లు ఆహారం కోసం వచ్చి అందులో చిక్కుతాయని, అనంతరం వాటిని రెస్క్యూ సెంటర్‌కు తరలిస్తామని చెప్పారు. త్వరలోనే వాటిని సర్దార్ సరోవర్ ప్రధాన జలాశయంలో వాటిని విడుదల చేస్తామన్నారు. ఈ చెరువుల్లో పర్యాటకుల కోసం సీప్లేన్ సర్వీస్‌ను ప్రారంభించేందుకు అందులోని మొసళ్లను తరలిస్తున్నారనే వార్తలపై స్పందించడానికి వారు నిరాకరించారు. జనవరి 23న ఆరాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర సిన్హా మాట్లాడుతూ అహ్మదాబాద్‌లోని సబర్మతి నది నుంచి ఐక్యతా విగ్రహం వరకు సీప్లేన్ సీర్వస్‌ను ప్రారంభించనున్నామని ప్రకటించారు.

వివేకానందునికి, శివకుమార స్వామికి భారతరత్న ఇవ్వాలని డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి 27: భారతరత్నను ప్రజలకు, దేశానికి ఎంతో సేవలు చేసిన స్వామీజీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. స్వామీజీలకు భారతరత్న ప్రకటించరా..? అని ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్రం ప్రకటించిన భారతరత్న పురస్కారాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడు దశాబ్దాల స్వతంత్ర్య భారతావనిలో ఒక్క సన్యాసికి కూడా భారతరత్న అందించలేదు. ఎందుకని..? అని ప్రశించాడు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రముఖ గాయకుడు భూపేన్ హజారికా, సామాజిక కార్యకర్త నానాజీ దేశ్‌ముఖ్‌లకు కేంద్రం భారతరత్న పురస్కారాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన స్పందించాడు. హరిద్వార్‌లో మీడియాతో మాట్లాడారు. మహర్షి దయానంద సరస్వతి, స్వామి వివేకానంద, శివకుమారస్వామి వంటి ప్రముఖులకు కూడా ఈ గౌరవం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవ సన్యాని థెరిస్సాకు ఇచ్చారని గుర్తుచేశారు. వచ్చే ఏడాది అయినా కేంద్రం హిందూ సన్యాసుల పట్ల సానుకూలంగా ఉంటుందని ఆశిస్తున్నామని చెప్పారు. రాజకీయ నాయకుల కంటే, సినిమా తారల కంటే సన్యాసులు దేశానికి తక్కువ చేశారా అని ప్రశ్నించారు. వివేకానంద స్వామి, దయానంద సరస్వతిల సేవలు...నాయకులు, సినిమా తారల కంటే తక్కువా అని ప్రశ్నించారు.

శివకుమారస్వామికి భారత రత్న ఇవ్వాలి : మరోవైపు, ఇటీవలే శివైక్యం పొందిన సిద్ధగంగ మఠాధిపతి శివకుమారస్వామికి భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నేతలు, జెడిఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. శివకుమార్ స్వామికి భారతరత్న పురస్కారం ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కర్ణాటక ఉపముఖ్యమంత్రి పరమేశ్వర, మంత్రి డికె శివకుమార్‌లతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి, జెడిఎస్ నేత కుమారస్వామి కూడా డిమాండ్ చేశారు. శివకుమార్ స్వామి లక్షలాది మంది చిన్నారుల్లో నవ్వులు విరబూసేలా చేశారని, ఆయనను నడిచే దేవుడిగా కోట్లాదిమంది పూజిస్తారని ముఖ్యమంత్రి కుమారస్వామి అన్నారు. అతను కులాలకు, మతాలకు, దేశాలకు అతీతంగా లక్షలాది మందికి విద్యను, ఆహారాన్ని అందించేందుకు కృషిచేశారని చెప్పారు. తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శివకుమారస్వామికి కర్ణాటక రత్న ఇచ్చామని చెప్పారు. ఆ తర్వాత స్వామీజీకి భారత రత్న ఇవ్వాలని తాము కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశామని తెలిపారు. శివకుమార్ స్వామి సేవలు దేశానికి, రాష్ట్రానికి, ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. అలాంటి



వారికి భారతరత్న ఇవ్వాలన్నారు. స్వామీజీ శివైక్యం చెంది, భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ అతని సేవాతత్రృత, విద్య తదితర వాటి పట్ల ఆయన కృషి మన మదిలో ఆయనను ఎప్పటికీ ఉండేలా చేస్తుందని చెప్పారు.

ఐసిఐసిఐ కేసు దర్యాప్తు అధికారి బదిలీ అంతర్గత విచారణకు ఆదేశించిన సిబిఐ

న్యూఢిల్లీ, జనవరి 27 : ఐసిఐసిఐబ్యాంకు సిఇఒ ఎండి చందాకొచ్చర్ మరికొందరిపై వీడియోకాన్‌గ్రూప్‌రుణమంజూరుకు సంబంధించిన కేసు దర్యాప్తుచేసినఅధికారిని హటాత్తుగా బదిలీచేసారు. మిశ్రా అనే అధికారిని ఢిల్లీలోని బ్యాంకింగ్ సెక్యూరిటీస్ మోసాలు విభాగంనుంచి రాంచీలో ఉన్న ఏజెన్సీ ఆర్థికనేరాల విభాగానికి బదిలీచేసారు. ఈకేసులో ఆయన సమాచారం లీక్‌చేయవచ్చున్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేఆకుండా సుధాంశుధర్‌మిశ్రా అనే ఎస్‌పిస్థాయి అధికారి ఐసిఐసిఐబ్యాంకు రుణం మోసం కేసును దర్యాప్తుచేయడంలో విపరీతమైన జాప్యంచేసారని సిబి భావిస్తోంది. అంతేకాకుండా ఆయన దర్యాప్తుపాత్రపైనా ఇపుడు మరో దర్యాప్తును చేపట్టింది. జనవరి 22వ తేదీ ఐసిఐసిఐబ్యాంకు వ్యవహారాలపై ఎఫ్ఐఆర్ నమోదుచేసిన తర్వాత వెంటనే ఆయన్ను ఆర్థికనేరాలవిభాగం రాంచీకి బదిలీచేయడం కేసు దర్యాప్తు నిజాయితీని శంకించేవిధంగా ఉందని విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం సిబిఐ చేపట్టే సోదాలపై ఆయన సమాచారం లీక్‌చేయవచ్చున్న అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. అందువల్లనే ఆయన్ను బదిలీచేసి అంతర్గతంగా ఆయనపై విచారణచేస్తున్నారు. అలాగే ఈకేసులో ఇతర అధికారుల పాత్రనుసైతం పరిశీలిస్తున్నట్లు సిబిఐ వెల్లడించింది. ఈనెల 24వ తేదీ జరిగిన విచారణల్లో పోలీస్ సూపరింటెండెంట్ మోఇహిత్‌గుప్తా నేతృత్వంలో దాడులు జరిగాయి. ఈకేసును ఇపుడు ఆయనే దర్యాప్తు అధికారిగా నియమితులయ్యారు. 2018 ఏప్రిల్‌లోనే ఏజెన్సీ ప్రాథమికవిచారణజరిపింది. వీడియోకాన్‌గ్రూప్ కంపెనీలకు రుణాలివ్వడంలో ఐసిఐసిఐబ్యాంకు ఎండి సిఇఒ చందాకొచ్చర్ పాత్రపైనే ఎక్కువ దర్యాప్తుజరిగింది. ఈ ఏడాది జనవరి 22వ తేదీ ఏజెన్సీ ఈ నివేదికను ఎఫ్ఐఆర్‌గా నమోదుచేసింది. ఎఫ్ఐఆర్‌లో చందాకొచ్చర్ ఆమె భర్త దీపక్‌కొచ్చర్, వీడియోకాన్‌గ్రూప్ హెడ్ వేణుగోపాల్‌ధూత్ ఇతరులను నిందితులుగా పేర్కొంది. నిబందనలు ఉల్లంఘించి వీరంతా రుణాలు మంజూరుచేసారని వెల్లడించింది మొత్తం 1730 కోట్ల బ్యాంకు ధనం దుర్వినియోగంచేసారన్న ఆరోపణలున్నాయి. కొచ్చర్‌కంపెనీ నూపవర్ రెన్యువబుల్స్, వీడియోకాన్ ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్, వీడియోకాన్ ఇండస్ట్రీస్, సుప్రీం ఎనర్జీ లిమిటెడ్‌కు ఐసిఐసిఐబ్యాంకు రుణాలుమంజూరుచేసిన సంగతి తెలిసిందే. వీటిపై ఎఫ్ఐఆర్‌దాఖలుచేయడాన్ని ఇపుడు కొత్తకోణం ఎదురయింది. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ బ్యాంకింగ్ దర్యాప్తుల్లో సిబిఐ అనవసర చొరవచూపించి మరింత పెద్దదిచేస్తున్నట్లుగా ఉందని, విచారణ గుత్తాధిపత్యంతో వృత్తినైపుణ్యం కూడా లోపిస్తోందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. ఇపుడు తాజాగా ఈ అధికారిని బదిలీచేయడంవల్ల దర్యాప్తు పారదర్శకతను శంకించేపరిస్థితి తలెత్తుతోంది.



విపక్షాల్లో ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌కు జై కొట్టిన ప్రజలు

- సార్వత్రిక ఎన్నికల వేళ...సర్వేల సందడి
- మమతాబెనర్జీ వైపు 8శాతం మంది మొగ్గు



న్యూఢిల్లీ, జనవరి 26 : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ సర్వేల సందడి మొదలైంది.సర్వేల ఫలితాలు కొన్ని రాజకీయపక్షాలకు ఆనందాన్ని కలిగిస్తుంటే...మరికొన్ని పక్షాలను నిరుత్సాహానికి గురిచేస్తున్నాయి. ముఖ్యంగా జాతీయ మీడియా ఛానెళ్ల ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. అనేక అంశాలు పరిగణనలోకి తీసుకుని వారు ప్రజల ముందుకు వెళ్లడం జరిగింది. ఈ క్రమంలోనే దేశ ప్రధానిపై ఆసక్తికర విషయం మొదలైంది. ఎన్నికల వేళ ప్రతి చిన్న అంశం ఆసక్తిని కలిగిస్తోంది. సర్వేల సందడి ప్రారంభమైన నేపథ్యంలో చాలామంది ఈ సర్వేల ఫలితాలపైనే చర్చించుకుంటున్నారు. తాజాగా విపక్షాల నుంచి తదుపరి దేశ ప్రధానిగా ఎవరుంటే బాగుంటుందన్న చర్చ మొదలైంది. ఇందులో భాగంగానే ప్రముఖ జాతీయ ఛానెల్ ఇండియా టుడే-కార్వే ఇన్‌సైట్స్‌తో కలిసి మూడ్ ఆఫ్ ది నేషన్ పేరుతో దేశ తదుపరి ప్రధానిపై ప్రజలను అడిగింది. దీంతో బిజెపికి షాక్ ఇచ్చేలా ప్రజల సమాధానం ఉంది.

రాహుల్ గాంధీకి జైకొట్టిన ప్రజలు :
విపక్షాల నుంచి దేశ తదుపరి ప్రధానిగా ఎవరిని ఎన్నుకుంటారో అనే ఛాయిస్ భారతీయులకు ఇస్తే వారు ఎవరి వైపు మొగ్గుచూపుతారని సర్వే నిర్వహించగా...విపక్షాల నుంచి తదుపరి దేశ ప్రధానిగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అయితే బాగుంటుందని సర్వేలో పాల్గొన్న 52శాతం మంది ప్రజలు తెలిపారు. నరేంద్ర మోడీ కంటే రాహుల్ నాయకత్వమే బాగుంటుందని వారు తమ అభిప్రాయాన్ని తెలిపారు. మరో 46శాతం మంది ప్రధానిగా నరేంద్ర మోడీ అయితేనే బాగుంటుందని అన్నారు. రాహుల్ గాంధీతో పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నేత చిదంబరం పేర్లను కూడా సర్వే సంస్థ ఆప్షన్స్‌లో ఉంచింది. రాహుల్ గాంధీకి ఎక్కువ మార్కులు పడగా ఆ తర్వాత ప్రధానమంత్రిగా మమతా బెనర్జీకి మార్కులు పడ్డాయి. అయితే రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ పాపులారిటీల మధ్య 44శాతం వ్యత్యాసం ఉంది.

8శాతం మంది మాత్రమే మమత బెనర్జీ వైపు మొగ్గు...
ఇదిలా ఉంటే కేవలం 8శాతం మంది మాత్రమే ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యామ్నాయంగా మమత బెనర్జీవైపు మొగ్గారు. ఇక బిఎస్‌పి అధినేతి మాయావతి, అఖిలేశ్ యాదవ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌లు ప్రధాని రేసుకు సరిపోరని ప్రజలు అభిప్రాయపడ్డారు. నాలుగు శాతం మంది మాత్రమే అరవింద్ కేజ్రీవాల్‌కు ఓటు వేయగా...మాయావతికి 3శాతం, అఖిలేశ్‌కు 5శాతం మంది మద్దతు తెలిపారు.

హామీలు నిలబెట్టుకోని మోడీ :
ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారని ఎక్కువమంది అభిప్రాయపడ్డారు. కేంద్రంలో తాను అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి రోజు వస్తాయని గత ఎన్నికల్లో మోడీ హామీ ఇచ్చిరు. అయితే ఈవాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో ఆయన విఫలమయ్యారని 63శాతంమంది అభిప్రాయపడ్డారు. మోడీ పాలనలో తమకు మంచి రోజులు వచ్చాయని కేవలం 33శాతం మంది మాత్రమే పేర్కొన్నారు. ఆర్థిక నిర్వహణలో కాంగ్రెస్ పాలనతో పోల్చుకుంటే మోడీ ప్రభుత్వమే నయమని ఇండియా టుడే-కార్వే సంస్థ సంయుక్తంగా మూడ్ ఆఫ్ ది నేషన్ (ఎంవోటిఎన్)పేరుతో నిర్వహించిన సర్వేలో దాదాపు సగం శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. మోడీ ప్రారంభించిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన (ఉచిత గ్యాస్ కనెక్షన్), స్వచ్ఛ భారత్ అభియాన్ (మరుగుదొడ్డి నిర్మాణం) పథకాలు ప్రజల్లో బలమైన ముద్ర వేశాయని సర్వేలో వెల్లడైంది. అయితే నోట్ల రద్దు నిర్ణయంపై మొదట్లో సానుకూలత వ్యక్తమైనా తర్వాత వ్యతిరేకత పెరిగింది. చిన్న పరిశ్రమలు దెబ్బతినడంతో ఉపాధి తగ్గిపోవడం, రైతులు భారీగా నష్టపోవడంతో గత రెండేళ్లలో మోడీ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగినట్లు సర్వేలో తేలింది. మోడీ హామీ ఇచ్చినట్లుగా తమకు మంచి రోజులు వస్తాయని 2017లో 45శాతం మంది విశ్వాసం వ్యక్తం చేయగా...ఇప్పుడు 33శాతానికి పడిపోవడం గమనార్హం. ఇప్పటికిప్పుడు లోక్‌సభకు ఎన్నికలు జరిగితే ఎన్‌డిఏ కూటమి 99 సీట్లు కోల్పోతుందని సర్వే అంచనా వేసింది. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని తేల్చింది.



బోరుబావి నుంచి సురక్షితంగా బయటపడ్డ చిన్నారి



భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలి జిల్లా కెర్వార్‌లో ఆదివారం ఉదయం రెండేళ్ల చిన్నారి తేజ్‌ప్రతాప్‌సింగ్...70అడుగుల లోతైన బోరుబావిలో పడిపోయిన విషయం తెలిసిందే. ఆ బాలుడిని సహాయక బృందాలు సురక్షితంగా బయిటకు తీశాయని ఆ జిల్లా కలెక్టర్ అనురాగ్ చౌదరీ మీడియాకు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం...ఆదివారం ఉదయం 8గం.లకు తేజ్ ప్రతాప్...తమ గ్రామంలో బోరుబావి ఉన్న ప్రాంతంలో ఆడుకుంటూ ఒక్కసారిగా అందులో పడిపోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా అధికారులు, సహాయక సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకుని, బోరుబావి పక్కన దానికి సమాంతరంగా మరో రంధ్రాన్ని తవ్వి ఆ చిన్నారిని సురక్షితంగా బయిటకు తీశారు. తేజ్ శరీరంపై చిన్నపాటి గాయం కూడా కాలేదు. ఆబోరుబావిని అనుమతులు లేకుండా తవ్వారు. దాని యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అనురాగ్ చౌదరీ చెప్పారు.

రైటప్: (యోగి ఆదిత్యనాథ్.జెపిజి)

అయోధ్య కేసు మాకిస్తే 24గంటల్లో తేల్చేస్తాం

లక్నో, జనవరి 26 : అయోధ్య రామ్ మందిరం కేసు మాకు అప్పగించండి...కేవలం 24 గంటల్లో తేల్చేస్తాం...25వ గంట కూడా తీసుకోమని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు వీలైనంత త్వరగా ఈకేసుకు ముగింపు పలకాలని కోరారు. అనవసరంగా తీర్పు ఆలస్యం చేస్తే వ్యవస్థలు ప్రజల నమ్మకాన్ని కోల్పోతాయని పేర్కొన్నారు. కోర్టు త్వరలోనే తీర్పు చెబుతుందని నమ్ముతున్నానని వెల్లడించారు. అలా చేయలేకపోతే కేసును మాకు అప్పగిస్తే...24గంటల్లో తేల్చేస్తామని స్పష్టం చేశారు. కోట్ల మంది ప్రజల సంతృప్తి కోసం తీర్పును త్వరగా ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రామ్ మందిర్ కేసు పరిష్కారం కాకూడదని భావిస్తోందని విమర్శించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి గతం కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకుంటుందని యోగి ధీమా వ్యక్తం చేశారు.





Career
విద్య-ఉపాధి-వికాసం

సైబర్ సెక్యూరిటీలో సరికొత్త అవకాశాలు



సైబర్ దాడులు పెరుగుతున్న కొద్దీ వ్యక్తిగత సమాచారం, విలువైన డేటాను సురక్షితంగా కాపాడుకోవడం తప్పనిసరిగా మారుతోంది. సాఫ్ట్‌వేర్ ఉపయోగించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధారిత అన్‌లైన్ కార్యక్రలాపాల భద్రతను పర్యవేక్షించడమే సైబర్ సెక్యురిటీ, దీనికి సంబంధించిన విధానాలతో కంప్యూటర్లు నెట్‌వర్క్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్స్ విలువైన డేటాలు హ్యాకింగ్‌కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

ప్రస్తుతం ఆన్‌లైన్ విధానంలో కార్యక్రలాపాలు నిర్వహించే చిన్నస్థాయి ప్రైవేటు సంస్థల నుంచి బహుళజాతి సంస్థల వరకు.. సైబర్ నిపుణుల పై ఆధారపడక తప్పని పరిస్థితి. దీంతో సైబర్ నిపుణులకు డిమాండ్ పెరగడంతోపాటు ఆకర్షణీయ వేతనాలు లభిస్తున్నాయి.

దేశంలో డేటాసెక్యూరిటీ, నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్టక్చర్ సెక్యూరిటి రెగ్యులేషన్ అండ్ కంప్లియన్స్‌కి సంబంధించిన సమస్యలు పెరుగుతున్నాయి. ఫలితంగా దేశ వ్యాప్తంగా డేటాసెక్యూరిటీ సొల్యూషన్స్ సర్వీసులకు డిమాండ్ పెరుగుతోంది. కన్సల్టెన్సీ సంస్థలు, బ్యాంకులు ప్రభుత్వాలు రిటైల్ బీఎఫ్ఎస్ఐ, ఐటీ కంపెనీలను సైబర్ సెక్యూరిటీ నిపుణుల కొరత వేధిస్తోంది. ప్రధానంగా బ్యాంకులు పేమెంట్ గేట్‌వేలు ఈ-కామర్స్ సంస్థలో సైబర్ సెక్యూరిటీ నిపుణులు అవసరం చాలా ఎక్కువగా ఉంది. భారత సైబర్ సెక్యూరిటీ మార్కెట్ ఏటా 19 శాతం మేర వృద్ధి నమోదు చేస్తోంది.

సైబర్ సెక్యూరిటీ నిపుణులు-విధులు

వాస్తవానికి సైబర్ సెక్యూరిటీ నిపుణులు రకరకాల బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఎథికల్ హ్యాకర్‌గా మారి సంస్థ డిజిటల్ ఇంటర్ ఫేస్, ఐటి నెట్‌వర్క్‌లో ప్రవేశించి. భద్రతపరమైన లోపాలను గుర్తించి వాటిని అధిగమించే మార్గాలు సిద్ధం చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా సంస్థ సైబర్ సెక్యూరిటీ విధానాన్ని రూపొందించాల్సిన బాధ్యత కూడా సైబర్ సెక్యూరిటీ ఎక్స్‌పర్ట్‌దే ఫైర్‌వాల్ లాంటి సెక్యూరిటీ ప్రొడక్ట్స్ నిర్వహణ, సైబర్ మోసం జరగకుండా నిరోధించడం, సైబర్ దాడులు జరిగినప్పుడు నష్టనివారణ ఇలాంటి ఎన్నో కీలక బాధ్యతలను సైబర్ సెక్యూరిటీ నిపుణులు సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది.

జాబ్ ప్రొఫైల్స్

సైబర్ సెక్యూరిటీ రంగంలో ఇన్ఫర్మేషన్ రిస్క్ అడిటర్స్, ఫైర్‌వాల్ అండ్ సెక్యూరిటీ డివైస్ డెవలప్‌మెంట్ ప్రొఫెషనల్స్ సెక్యూరిటీ అనలిస్ట్‌లు ఇంట్రూషన్ డిటెక్షన్ స్పషలిస్ట్‌లు, కంప్యూటర్ సెక్యూరిటీ ఇన్సిడెంట్ రెస్పాండర్స్, క్రిప్టలజిస్ట్‌లు, వల్నరబిలిటీ అసెసర్స్, లీడ్ సెక్యూరిటీ ఆర్కిటెక్స్ చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ మేనేజర్స్ సైబర్ సెక్యూరిటీ కన్సల్టెంట్, డిజిటల్ ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్స్ ఎస్ఓసీ ఇంజనీర్, ఎథికల్ హ్యాకర్ థ్రెట్ మేనేజ్ మెంట్ స్పెషలిస్ట్‌లు, మాల్వేర్ అనలిస్ట్ లు, థ్రెట్ అనాలసిస్ మేనేజర్ వంటి పలు జాబ్ ప్రొఫైల్స్ ఉన్నాయి.

అర్హతలు

సైబర్ సెక్యూరిటీ నిపుణుడిగా మారేందుకు ఏదైనా డిగ్రీతో పాటు సంబంధిత ఐటీ నైపుణ్యాలుండాలి. కొన్ని కంపెనిలు మాత్రం సీఎస్ఇ (కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్) నేప థ్యం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తున్నాయి అయితే జాబ్ మార్కెట్‌లో హాట్‌కేక్‌లుగా నిలుస్తు న్న పలు ఐటీ సర్టిఫికేషన్లు పూర్తిచేయడం ద్వారా సైబర్ సెక్యూకిటీ రంగంలో కెరీర్ అవకాశాలు మెరుగుపరచుకోవచ్చు.

పిజి స్పెషలైజేషన్

సైబర్ సెక్యూరిటీ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీకి సంబంధించి బ్యాచిలర్ డి గ్రి స్థాయిలో పూర్తిస్థాయి కోర్సులు అందుబాటులో లేవు, కాగా పీజీ స్థాయిలో మాత్రం ఎంటెక్ ఎంసీఏలతో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

వేతనం

నైపుణ్యాలు కలిగిన వారికి రూ.10లక్షల వార్షిక వేతనాన్ని కంపెనీలు ఆఫర్ చేస్తున్నాయి. సెక్యూరిటీ విభాగంలో ప్రారంభంలో నెలకు 25 వేలకు పైగా అందుకునే అవకాశం ఉంది.

సర్టిఫికేషన్లు తప్పనిసరి

సైబర్ సెక్యూరిటీ రంగంలో కెరిర్‌లో స్థిరపడాలనుకునేవారికి పలు సర్టిఫికేషన్లు అందుబాటులో ఉన్నాయి. సంప్రదాయ గ్రాడ్యుయేట్ల నుంచి ఐటి ప్రొఫెషనల్స్ వరకు ఎవరైనా వీటిని పూర్తి చేయుచ్చు.

సిస్కో..ఎంట్రీ అసోసియేట్ ప్రొఫెషనల్ స్థాయిల్లో మూడేళ్ల కాలానికి ఎక్స్‌పెర్ట, స్పెషలిస్ట్ స్థాయిల్లో ఐదేళ్ల కాలానికి సర్టిఫికేషన్స్ అందిస్తోంది. దీంతోపాటు ఐదేళ్ళ కాలానికి సిస్కో సర్టిఫికేషన్‌ను అందిస్తోంది. **వెబ్‌సైట్** : www.clsco.com

ఇసి కౌన్సిల్ అడ్వాన్స్‌డ్, కోర్ ఫండమెంటల్స్ మేనేజ్‌మెంట్, సెక్యూరిటీ అవేర్‌నెస్ , స్పెషలిస్ట్ కేటగిరీల్లో పలు సైబర్ సెక్యూరిటీ కోర్సులను అందిస్తోంది.

వెబ్‌సైట్ : www.eccguncil.orgc

డేటా సెక్యూరిటీ కౌన్సిల్ పలు సైబర్ సేక్యూరిటీ సర్టిఫికేషన్లు అందిస్తోంది.

వెబ్‌సైట్ : www.dsci.in

విభాగాలు

సైబర్ సెక్యూరిటీ సంబంధించి ఐటి సెక్యూరిటీ డేటాసెక్యూరిటీ. ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ అండ్ సెక్యూరిటీ మానిటరింగ్, అప్లికేషన్ సెక్యూరిటీ కీలక విభాగాలుగా ఉంటాయి. సంస్థలు ప్రొడక్స్ ప్రాజెక్టులకు సంబంధించిన కీలక సమాచార భద్రత, మార్పిడిలో ఈ విభాగాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి, ఎంఎన్‌సీ కంపెనీల నుంచి స్కేల్-3ఆన్‌లైన్ ఆధారిత సంస్థల వరకు ఆయా సంస్థల ఆర్థిక వ్యవహారాల భద్రతా పర్యవేక్షణకు (మానిటరింగ్) సైబర్ సెక్యూరిటీ అత్యవసరం దీంతో ఈ విభాగాల్లో సర్టిఫికేషన్లు చేసిన వారికి జాబ్ మార్కెట్లో మంచి అవకాశాలు లభిస్తున్నాయి.

ఐటీ సెక్యూరిటీ

సైబర్ సెక్యూరిటీలో ఇది కీలక విభాగంగా ఉంది. ఐటీ సెక్యూరిటీ నిపుణులు ఆన్‌లైన్ మోసాలను అరికట్టడం, సెక్యూర్డ్ అప్లికేషన్ల రూపకల్పన తదితర విధులు నిర్వర్తిస్తారు.

డేటా సెక్యూరిటీ డేటాకు సంబంధించి పటిష్ట నిర్వహణ నైపుణ్యాలను అందించే విభాగం డేటా సెక్యూర్డ్ అప్లికేషన్ల రూపకల్పన తదితర విధులు నిర్వర్తిస్తారు.

డేటా సెక్యూరిటీ

డేటాకు సంబంధించి పటిష్ట నిర్వహణ నైపుణ్యాలను అందించే విభాగం డేటా సెక్యూరిటీ, ఆన్‌లైన్ సేవల్లో డేటామేనేమె ంట్‌కు అధిక ప్రాధాన్యం ఉంటుంది. ఆన్‌లైన్ సేవలు అందించే సంస్థలు తుది వినియోగదా రుల వివరాలు, ప్రొడక్ట్స్ సర్వీసుల వివరాలను ఎప్పటి కప్పుడు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ సమయంలో చిన్న పొరపాటు జరిగినా వైబ్ సైట్ హ్యాకింగ్‌కి గురయ్యే ప్రమాదం ఉంది. అదే గనుక జరిగితే వివరాలు క్షణాల్లో హ్యాకర్లకు చేతికి చేరతాయి.

సైబర్ సెక్యూరిటీ రంగం

గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ మార్కెట్ 2025 నాటికి 200 బిలియన్ డాలిర్లకు చేరనుందని అంచనా ,ఇందులో సైబర్ రంగం వాటా 120 బిలియన్ డాలర్లు .భారత్‌లో 2019 నాటికి 60 లక్షల మంది సైబర్ సెక్యూరిటీ నిపుణులు అవసరమని అంచనా. ప్రపంచవ్యాప్తంగా 2025 నాటికి 5కోట్ల మంది సైబర్ సెక్యూరిటీ నిపుణుల అవసరం ఉంటుందని అంచనా.

కోర్సులను అందిస్తున్న కొన్ని ఇన్‌స్టిట్యూట్‌లు

జేఎన్‌టీయూ-హైదరాబాద్ **వెబ్‌సైట్:** www.jntuh.ac.inఐఐఐటీ -అలహాబాద్ **వెబ్‌సైట్:** www.clls.iiita.ac.inసీడాక్ **వెబ్‌సైట్:** www.cdac.inఎస్ఆర్ఎం యూనివర్సిటీ**వెబ్‌సైట్:** www.srmuniv.ac.in

అమిటి యూనివర్సిటీ ,ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ.


సర్టిఫికేషన్లు

సైబర్ సెక్యూరిఒటీ కెరీర్ పరంగా బ్లాక్‌చైన్ టెక్నాలజీ చక్కటి ఉద్యోగ అవకాశాలను అందిస్తోంది. స్కాడా అనే సైబర్ సెక్యూరిటీ సర్టిఫికేషను పూర్తిచేయడం ద్వారా ఎయిర్‌పోర్ట్ లు అణువిద్యుత్ జల విద్యుత్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని భద్రపరిచే కార్యకలాపాల్లో ఉద్యోగ సొంతం చేసుకోవచ్చు. సైబర్ సెక్యూరిటీలో వివిధ స్పెషలైజేషన్ల ద్వారా ఫోరెన్సిక్, నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ ,ఆర్మీ నేవీ తదితర ప్రభుత్వ విభాగాల్లో కొలువులు అందుకోవచ్చు .



ప్రాక్టికల్‌గా ఆలోచించండి

మీకు ఉన్న గొప్పస్థితి అంటే దేన్ని చూసి అంటారు. మీకు అత్యంత విలువైన ఆస్థి మీరే. అంటే మీ మెదడు. నిజానికి మనిషి పక్షిలా ఎగరలేడు. లేడిల దూకలేడు. చేపలా ఈదలేడు. కోతిలా కొండలు ఎక్కలేడు. గద్దకున్న పదునైన కన్ను అడవి పిల్లికున్న పదునైన దంతాలు లేవు. నిజానికి మనిషిశారీరకంగానిస్సహాయుడు. తననితాను కాపాడుకోలేనివాడు. అలాంటి మనిషికి ప్రకృతి ఒకే ఒక అద్భుతమైన వరం ఇచ్చింది. అదే ఆలోచించే శక్తి. ఈ శక్తిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలంటే మీరు ఖచ్చితంగా ఆలోచించాలి. అంతేకాని గాలిలో తేలిపోతూ అవాస్తవమైన ఊహాగానాలతో నిర్ణయాలు తీసుకునేవారు ఎప్పుడూ విజయం సాధించలేరు. ఆయన సైంటిస్ట్. చదివింది బిఎస్సే. అయినా పెహెచ్‌డి చేసినవారు సైతం ఫ్యాక్టరీలో ఆయన దగ్గరకు సలహాల కోసం వచ్చేవారు. ఆయన ఆరోగ్యం బాగాలేక ఎప్పుడూ మంచం మీదే ఉండేవారు. ఒకసారి ఈ రచయిత తనకు వచ్చిన ఒక చెక్కుని ఆయనకు చూపించాడు సగర్వంగా చాలా కాలం తర్వాత రాదనుకున్న డబ్బు వచ్చిందన్న ఆనందంతో మురిసిపోయాడు. కాని ఆ సైంటిస్ట్ ఆ చెక్కు ఇచ్చిన వ్యక్తి పూర్వాపరాలు ఆలోచించి, ఆ చెక్కు బౌన్స్ అవుతుందని ఖచ్చితంగా చెప్పడు. ఇంట్లో కూర్చొని అలా చెప్పడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని రోజూ బయటతిరిగే తమకంటే ఆయనకు ఎక్కువ తెలుసా అని ఆ రచయిత అనుకున్నాడు. కాని నిజంగానే ఆచెక్కు బౌన్స్ అయింది. ఇప్పటికీ ఆ చెక్కు తాలూకు డబ్బు ఈ రచయితకి అందలేదు. అది ఖచ్చితంగా ఆలోచించడమంటే. ఇది ఇలాగే జరుగుతుందని చెప్పడానికి మనకు మాయలు, మంత్రాలు అవసరం లేదు. లాజిక్‌గా మెదడుతో ఆలోచించడం తప్పు! ఇంతకూ పైన చెప్పిన సైంటిస్ట్ ఎవరో కాదు ఈ రచయిత తండ్రే. నిర్థిష్టంగా ఆలోచించే వాడు ఎప్పుడూ రెండు చర్యలు తీసుకుంటారు. ఒకటికల్పనల నుండి నిజాలను విడదీస్తాడు. రెండు అలా విడదీసిన నిజాలను రెండు విధాలుగా విభజిస్తాడు. ముఖ్యమైనవి, అప్రధానమైనవి. ముఖ్యమైన విషయాలను తన గమ్య సాధనలో ఉపయోగిస్తాడు. మిగిలిన వాటిని వదిలేస్తాడు. ఖచ్చితంగా లేదా నిర్థిష్టంగా ఆలోచించే వాడు ఎప్పుడూ పుకార్లు అభూతకల్పనలు వెదజల్లేవారిని పట్టించుకోరు. అతడికి తెలుసు సరైన నిజాలు లేకుండా ఏ విషయాన్ని నమ్మకూడదని. అందుకే మనం విజయం సాధించాలంటే ప్రాక్టికాలిటీ అవసరం. అవతలి వ్యక్తి మన దగ్గరకు ఎందుకు వచ్చాడో, ఏపనిమీద వచ్చాడో, ఏ నిర్ణ యం తీసుకోవాలో లాజికల్‌గా ఆలోచించే అమ లు జరిపేవాడే విజయానికి అత్యంత చేరువలో ఉంటాడు.రచయిత తనకు వచ్చిన ఒక చెక్కుని ఆయనకు చూపించాడు సగర్వంగా చాలాకాలం తర్వాత రాదనుకున్న డబ్బు వచ్చిందన్న ఆనందం తో మురిసిపోయాడు. కాని ఆ సైంటిస్ట్ ఆ చెక్కు ఇచ్చిన వ్యక్తి పూర్వాపరాలు ఆలోచించి, ఆ చెక్కు బౌన్స్ అవుతుందని ఖచ్చితంగా చెప్పాడు. ఇంట్లో కూర్చొని అలా చెప్పడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని రోజూ బయటతిరిగే తమకంటే ఆయనకు ఎక్కువ తెలుసా అని ఆ రచయిత అనుకున్నాడు. కాని నిజంగానే ఆ చెక్కు బౌన్స్ అయింది. ఇప్పటికీ ఆ చెక్కు తాలూకు డబ్బు ఈ రచయితకి అందలేదు. అది ఖచ్చితంగా ఆలోచించడమంటే. ఇది ఇలాగే జరుగుతుందని చెప్పడానికి మనకు మాయలు, మంత్రాలు అవసరం లేదు. లాజిక్‌గా మెదడుతో ఆలోచించడం తప్పు! ఇంతకూ పైన చెప్పిన సైంటిస్ట్ ఎవరోకాదు ఈ రచయిత తండ్రే. నిర్థిష్టంగా ఆలోచించేవాడు ఎప్పుడూ రెండు చర్యలు తీసుకుంటారు. ఒకటికల్పనల నుండి నిజాలను విడదీస్తాడు. రెండు అలా విడదీసిన నిజాలను రెండు విధాలుగా విభజిస్తాడు. ము ఖ్యమైనవి, అప్రధానమైనవి. ముఖ్యమైన విష యాలను తన గమ్య సాధనలో ఉపయోగిస్తా డు. మిగిలిన వాటిని వదిలేస్తాడు. ఖచ్చితంగా లేదా నిర్థిష్టంగా ఆలోచించే వాడు ఎప్పుడూ పుకా ర్లు అభూతకల్పనలు వెదజల్లే వారిని పట్టించు కోరు. అతడికి తెలుసు సరైన నిజాలు లేకుండా ఏ విషయాన్ని నమ్మకూడదని. అందుకే మనం విజయం సాధించాలంటే ప్రాక్టికాలిటీ అవసరం. అవతలి వ్యక్తి మన దగ్గరకు ఎందుకు వచ్చాడో, ఏపనిమీద వచ్చాడో, ఏ నిర్ణయం తీసుకోవాలో లాజికల్‌గా ఆలోచించే అమలు జరిపేవాడే విజయానికి అత్యంత చేరువలో ఉంటాడు.



పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

ఎన్ఐటిఐఇలో ప్రవేశాలు

ముంబైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ --2019కిగాను ఫెలో ప్రోగ్రాముల్లో ప్రవేశాలకు దరఖాస్తులను కోరుతుంది.



బ్రాంచులు: ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ అండ్‌మ్యాను ఫ్యాక్చరింగ్‌సిస్టమ్స్, ఆపరేషన్స్ అండ్ సప్లైచైన్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్‌మేనేజ్‌మెంట్, అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ ఎకనామిక్స్ అండ్ స్ట్రాటజీ తదితర విభాగాలు. అర్హత: ఇంజినీరింగ్, టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, ఇతర సబ్జెక్టుల్లో 60%మార్కులతో పిజి ఉత్తీర్ణులై ఉండాలి. చివరి ఏడాదిచదువుతున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వారు సెప్టెంబర్ 30, నాటికి పిజి పూర్తిచేయాలి. **ఎంపికవిధానం** : రాతపరీక్ష, నైపుణ్య పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో,

ఫీజువివరాలు: రూ.1000/- ఎస్సి, ఎస్టి, పిడబ్ల్యూడిలకు రూ.500/-

దరఖాస్తు ఆఖరుతేదీ: ఏప్రిల్1, **వెబ్‌సైట్:** www.nitie.ac.in

ఇంటర్వ్యూల్లో సూక్ష్మాలు తెలియకనే వైఫల్యాలు

ఉద్యోగ దరఖాస్తుకు మొదటి మెట్టురెజ్యూమ్. అభ్యర్థిపై మొదటి అభి ప్రాయాన్ని కలిగించేది ఇదే. అందుకే దానిని తయారు చేసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ప్రతీ సంస్థ అభ్యర్థిలో ఉద్యోగానికి సంబంధించిన అర్హతలతోపాటు కొని న్ నైపుణ్యాలను చూస్తుంటుంది. అవి ఆ వ్యక్తిలో లేనప్పుడు తిరస్కరిస్తుంది. అన్ని ఉద్యోగాలకు ఒకే రెజ్యూమ్‌ను పంపడం సరైందికాదు. ఎందుకంటే మనం అప్లై చేస్తున్న సంస్థకు కావలసిన అర్హతలేంటి అది వేటిని ఎక్కువగా అడుగుంతుంది అన్న దాని ఆధారంగా రెజ్యూమ్‌ను, కవర్ లెటర్‌ను తయారు చేసుకోవాలి. వీటితోపాటు వారు అడిగిన నైపుణ్యాలు సరిగా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి. అంతేకాని అన్నింటికీ ఒకేదానిని వాడకూడదు. రెజ్యూమ్‌లో మీరు సాధించిన విజయాలను కూడా చేర్చాలి. అలాగని వాటిని పెద్దగా వివరించి చెప ్పకూడదు. క్లుప్తంగా అర్థమయ్యేటట్లురాయాలి. రెజ్యూమ్‌లో తప్పులు దొర్లకుండా చూసుకోవాలి. రెజ్యూమ్‌లో ఎప్పుడు నిజాలే ఉండాలి. ఆతరువాత రాతపరీక్ష, గ్రూప్‌డిస్కషన్, టెక్నికల్ ఇంటర్వ్యూలు ఉంటాయి. ఇవన్నీ దాటినా చివరిగా ఉండేది హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ. దీనిలో చాలా మంది ఫెయిల్ అవుతుంటారు దీనికిగలకారణాలు ఏంటో తెలుసుకుందాం. చాలామంది ఎంతసేపూ అడిగే ప్రశ్నలు, చదవాల్సన అంశాలపైనే దృష్టపెడతారు. వేసుకునే దుస్తులు, రూపురేఖలకు అంతప్రాధాన్యమివ్వరు. నిజానికి అభ్యర్థిపై ఏర్పడే మొదటి అభిప్రాయం వీటిపైనే ఉంటుంది. క్యాజువల్స్‌లోనో, ఫంక్షన్‌కు వెళ్లినట్లో హాజరైతే అభ్యర్థికి ఉద్యోగంల పట్ల ఆసక్తి లేదనే అభి ప్రాయం అధికారులకు కలుగుతుంది. అందుకే హుందాగా కనబడేలా ఉండాలి. అభ్యర్థి ఉద్యోగం, సంస్థ, పనిశ్రమపై అవగాహన పెంచుకోవడానికి సమయం కేటాయించలేదని తెలిసిపోతుంది. ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక సమాచారమంతా అరచేతిలోకి వచ్చింది. కాబట్టి సంస్థపూర్తి వివరాలను సులభంగానే



తెలుసుకోవచ్చు. లేదాసంస్థలో పనిచేసే ఉద్యోగులు, స్నేహితులు, నిపుణుల సహాయం తీసుకుంటే మంచిది. ఇన్ని అవకాశాలు ఉన్నప్పటికి అభ్యర్థి సరైన సమాచారం సేకరించలేదంటే అభ్యర్థికి ఈ ఉద్యోగంపై శ్రద్ధ లేదనే అభిప్రాయం కలుగుతుంది. హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలో భాగంగా సంస్థపై సందేహాలేమైనా ఉన్నాయా అని ప్రశ ్నిస్తే ఏమీ లేవనే సమాధానం వస్తే మీరేమీ ప్రిపేర్ కాలేదనే అర్థం చేసుకునే ప్రమాదముంది. అందుకే దానికి సంబంధించిన ప్రశ్నలనేమైనా ముందే సిద్ధం చేసి ఉంచుకోవాలి. ఇంటర్వ్యూలో ప్రశ ్నలు అడిగినప్పుడు మన రెజ్యూమ్‌లో ఉంటే వాటిని ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం సరైందికాదు. దీనిద్వారా మీ నైపుణ్యాలే అనిఒప్పించలేరు. కాబట్టి ఉన్న విషయాలనే కాస్త వివరంగా చెప్పేప్రయత్నం చేయాలి. చాలామంది చిన్నవిషయాలను చెప్పడానికి సంకోచిస్తుంటారు. నిజానికి వాటి ఆధారంగా అభ్యర్థి నాయకత్వ లక్షణాలు, బృందంతో పనిచేయగల నైపుణ్యాలను అధికారులు అంచనా వేస్తారు. మీరు వాటిని చెప్పడానికి ఇబ్బంది పడితే మీకు ఆ నైపుణ్యాలు లేకపోయినా రెజ్యూమ్‌లో చేర్చారనే అభిప్రాయానికి అధికారులు వచ్చే అవకాశముంది. కెరియర్ పై స్పష్టమైన అవగాహన ఉన ్నవారిని ఎంచుకోవడానికి సంస్థలు ఆసక్తి చూపుతాయి. ఎందుకంటే వారు వాటిని సాధించే క్రమంలో సంస్థ అభివృద్ధికి తోడ్పడుతారనే అభిప్రాయం అధికారుల్లో ఉంటుంది. సాధారణంగా ఇంటర్వ్యూ సమయంలో అయిదేళ్లలో మిమ్మల్ని మీరు ఎక్కడ చూడాలనుకుంటున్నారు? అన్న ప్రశ్న ఇందుకు సంబంధించిందే. సమాధానం ఇవ్వాలన్నట్లుగా కాకుండా మనస్ఫూర్తిగా మీరేం చేయాలనుకుంటున్నారో ఆలోచించుకుని సమాధానం ఇవ్వాలి. అసాధ్యం అన్న అభిప్రాయం కలిగేలా కూడా ఉండకూడదు. అభ్యర్థి ఉద్యోగాన్ని పొందడానికి ఎంతవరకు ఉత్సాహం చూపుతున్నాడన్నదాన్ని హెచ్‌ఆర్ అధికారులు చూస్తారు. అది పని విషయంలో మీరు చూపే ఆసక్తి, లక్ష్యాలను బట్టి అంచనా వేస్తారు. అలాకాకుండా తప ్పనిసరిగా ఎలాగైనా ఈ ఉద్యోగాన్ని సొంతం చేసుకోవాలన్న ధోరణో, అవసరమన్న ఉద్ధేశమో కనబరచడం మంచిదికాదు. ఏ సంస్థ అయినాదీర్ఘకాలం తమతో నడిచేవారినే ఎంచుకోవానుకుంటుంది. అవసరం కోసం వస్తున్నారని అనిపిస్తే తీరా అది తీరాక వేరేదానికి వెళ్లిపోతారు అనే భావన కలుగుతుంది.

కిలోమీటర్ల క్యూలైన్లకు కుదింపు ఏదీ?



తిరుమలలో భక్తుల అవస్థలు

తిరుమల,జనవరి27ప్రభాతవార్తప్రతినిధి: శేషాచల కొండల్లో సప్తగిరుల్లో కొలువైన సాక్షాత్తు శ్రీమహా విష్ణువు రూపమైన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులు ఆనంద నిలయం చేరుకోవడానికి కిలోమీటర్లు..కిలోమీటర్లు దూరం నడిచి అవస్థలు పడుతున్నారు. తిరుమలకు చేరుకున్న సామాన్యభక్తులు ఏరోజు ఎక్కడ నుంచి క్యూలైన్లలోనికి ప్రవేశించి ఎక్కడ ఆలయానికి అనుబంధంగా వున్న వైకుంఠం క్యూకాంప్లెక్స్-2,వైకుంఠం కాంప్లెక్స్ 1లోనికి చేరుకుంటారనేది భక్తులకు అర్ధంకాని గందరగోళంగా మారింది. కొండపై చాంతాండంత పొడవునా బారులుతీరి విస్తరించిన క్యూలైన్లు రోజురోజుకూ దూరం పెరుగుతుందేకానీ ఆ లైన్లు దగ్గరవుతున్న దాఖలాలు మాత్రం కనిపించడంలేదు. సాధారణ రోజుల్లోనే సామాన్యభక్తులకు కిలోమీటర్లు దూరం నుంచి వచ్చి క్యూలైన్లలోంచి ప్రవేశించి వైకుంఠం క్యూకాంప్లెక్స్ లోనికి చేరుకోవాల్సి వస్తుంటే ఇక ఏదేని ప్రముఖ పర్వదినాల్లో... వారాంతపు రోజుల్లో, రద్దీరోజుల్లో,వెరసి వేసవిసెలవుల్లో సామాన్యభక్తులకు నిజంగా కలియుగవైకుంఠం కళ్లముందే కనిపిస్తుందంటే అతిశయోక్తిలేదు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవు తున్నకొద్దీ క్యూలైన్లుకూడా మరింత దూరం విస్తరిస్తున్నాయి. భక్తులకు క్యూలైన్లు దూరం తగ్గించి వీలైనంతవరకు దగ్గరగా క్యూలైన్లు మార్పుచేయాలని 2014లోనే అప్పటి టిటిడి ఇవో డాక్టర్ దొండపాటి సాంబ శివరావు తిరుమలంతటా సుడిగాలి పర్యటనచేసి భక్తుల బాధలను గమనించారు. సర్వదర్శనం క్యూలైన్లును కుదించే ప్రణాళికల్లో 2015లోనే వైకుంఠం 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు నిండితే భక్తుల లైన్లు నారాయణగిరి ఉద్యానవనాలు, ఆలయ మాఢవీధులు, రింగురోడ్డువరకు బయటకు రాకూడదని అప్పట్లోనే ఇంజనీరింగ్,వైకుంఠం కాంప్లెక్స్ అధికారులకు ఆదేశాలిచ్చారు.అందుకు తగ్గట్లు పనితీరును కూడా రూపొందించుకున్నారు. అంతేగాక భక్తులు క్యూకాంప్లెక్స్ లోనికి ప్రవేశించే మార్గాలను మార్పుచేసేదిశగా కార్యాచరణ అమలుకు వ్యూహం రచించారు. 300రూపాయల క్యూలైన్లు ఎస్ఎంసి నుంచి ఆరంభమయ్యేది. ఈ లైన్లును ఏటిసి నుంచి తీసుకురాగలిగారు. ఇంకా మిగిలిన క్యూలైన్లు కుదింపుకూడా ఆయన చూపిన చొరవ కార్యాచరణకు నోచుకునేలోపు ఇవోగా డాక్టర్ సాంబశివరావు బదిలీ అయ్యారు. దీంతో తిరుమలలో క్యూలైన్ల కుదింపుమాట కాగితాలకే పరిమితమైపోయింది.

క్యూలైన్లు కుదింపెన్నటికో!?: తిరుమలలో నిజంగా సామాన్యభక్తులు శ్రీవారి దర్శనానికి ప్రవేశించే క్యూలైన్లు కిలోమీటర్లుదూరం పెరిగిపోయాయి. రోజురోజుకూ భక్తుల సంఖ్య పెరిగితే ఎక్కడ నుంచి సర్వదర్శనం క్యూలైన్లు ప్రారంభవుతాయనేది భక్తులకే తెలియని అయోమయం,గందరగోళం నెలకొంటోంది. ఈ దూరంలైన్లను కుదించి దగ్గరచేసేదెన్నటికీ వీలవుతుందనేది టిటిడి అధికారులు తలపట్టుకుంటున్నారు. టిటిడిలో ఎంతో అనుభవం,నైపుణ్యం వున్న సీనియర్ అధికారులు, అనుభవం వున్న ఇంజనీరింగ్ అధికారులు వున్నారు. భక్తుల సంఖ్య ఒకలక్షకుదాటిందంటే కనీసం వసతి సౌకర్యం కల్పించడం కూడా క్లిష్టమైపోతోంది. ఏడుకొండలవాని దర్శనానికి ఇప్పటికీ 18 నుంచి 20గంటలు సమయం వేచివుండాల్సిన పరిస్థితి వస్తోంది. నారాయణగిరి ఉద్యానవనాల్లోని క్యూలైన్లలోంచి సర్వదర్శనం భక్తులు ప్రదక్షణలు చేసుకుంటూ వైకుంఠం-2కి చేరుకోవాల్సి వస్తోంది. టిటిడి అధికారులు సామాన్యభక్తులకు స్వామివారి దర్శనం మరింత సులువుగా చేయాలని, సంతృప్తికరంగా చేయించాలని తపన పడుతున్నా అది కార్యాచరణలో మాత్రం వీలుకావడంలేదనేది అధికారులు అంగీకరిస్తున్న వాస్తవం . భక్తుల రద్దీ తక్కువగా వుంటే భక్తులను వైకుంఠం-2లోనికి నేరుగా అనుమతించేస్తున్నారు.

అయితే తిరుమలలో వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్ నారాయణగిరి ఉద్యానవనం సమీపంలో ఎస్వీ మ్యూజియం వద్ద వుంది. ఈ వైకుంఠం-2క్యూకాంప్లెక్స్ కు చేరుకోవడానికి సర్వదర్శనం భక్తులు నేటికీ తిరుమలలో సప్తగిరిసత్రాల సమీపంలోని లేపాక్షి సర్కిల్ వద్దనుంచి గానీ లేకుంటే ఏటిసి వద్దనుంచిక్యూలైన్లు మొదలువుతోంది. అక్కడ నుంచి సుమారు ఐదారుకిలోమీటర్లు దూరం భక్తులు క్యూలైన్లలోనే వైకుంఠం 2 కు చేరుకుని కంపార్టుమెంట్లలోనికి వస్తుండటం నిజంగా దేవుడు కనిపిస్తున్నాడు. ఇంకా వారాంతపురోజుల్లో రద్దీ పెరిగితే ఈ క్యూలైన్ ప్రవేశం పాతఅన్నదానం కాంప్లెక్స్ వరకు చేరుకుంటున్న రోజులు వున్నాయి.

హైకోర్టు విభజన రాజ్యాంగ విరుద్ధం

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్



హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: హైకోర్టు విభజన రాజ్యంగ విరుద్ధమని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఢిల్లీలో జాతీయ మీడియాతో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఏర్పాటు చేస్తున్న విధానం రాజ్యాంగ విరద్ధంగా జరుగుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రకారం హైకోర్టు ఏర్పాటుపై పార్లమెంటు నిర్ణయం తీసుకుంటుం దన్నారు. అక్కడ నుండి వచ్చిన సిఫార్సులకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కానీ ఇక్కడ పార్లమెంటును పక్కనపెట్టి రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడం, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే అవుతుందని విమర్శించారు. దేశంలోని ప్రతీ రాజ్యాంగ వ్యవస్థ ఈవిధంగానే తయారైందని, ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుందన్న నమ్మకం తనకు లేదని ఆయన తేల్చిచెప్పారు. కాగా తెలం గాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు రెండు హైకోర్టులను ఏర్పాటు చేసుకోవాలంటూ కేంద్రప్రభుత్వం డిసెంబర్ ఆఖరి వారంలో ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాత్కా లికంగా హైకోర్టును ఏర్పాటు చేసుకుంది. ఇది జనవరి 1వ తేదీ నుండి పనిచేయడం ప్రారం భించింది. ఉన్నపళంగా హైకోర్టు విభజన ఏమిటంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విమర్శలు చేసినా కేంద్రప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. దీంతో హైకోర్టును తాత్కాలిక భవనాల్లో నిర్వహించేలా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. త్వరలోనే నూతన భవనంలోకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును మార్చనుండగా, దీనికి సంబంధించి భవనాలు సిద్ధమయ్యాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా ఈ నూతన భవనంలో హైకోర్టు ప్రారంభం కానుంది.

‘దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి’

నందిగామ,జనవరి27, ప్రభాతవార్త: దళిత క్రైస్తవులను బిసి-సి జాబితా నుంచి తొలిగించి, ఎస్సీ జాబితాల్లో చేర్చాలని భారతీయ క్రైస్తవ బోర్డు(ఐసిబి) జాతీయ అధ్యక్షుడు డాక్టరు గురివింద పల్లిల వరప్రసాదరావు కోరారు.ఈ విషయంలో దళిత క్రైస్తవులను అండగా నిలవటానికి,శాసనసభలో తీర్మానానికి సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ప్రకటించారన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ విషయమయి తీర్మానం చేసి,చట్ట బద్ధత కోసం పార్లమెంటుకు పంపాలన్నారు.ఆదివారం నందిగామ సియోను మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాలకు పైగా ఎస్సీలకు మతస్వేచ్ఛలేకుండా పాలకవర్గాలు వ్యవహరిస్తున్నాయన్నారు.వారిని బిసి-సిలుగా గుర్తిస్తూ ఎటువంటి సౌకర్యాలు లేకుండా అడ్డుకుం టున్నారన్నారు.గతంలో ప్రభుత్వాలు దళిత క్రైస్తవులను ఎస్సీలుగా చేస్తామని మోసగించాయ న్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకు భిన్నంగా చట్టసభలో తీర్మానానికి సిద్ధపడెందుకు సముఖతను వ్యక్తం చేసారని,వెంటనే నిర్ణయాన్ని కార్యచరణలో పెట్టాలన్నారు. క్రైస్తవమైనార్టీలకు ఎస్సీలకు కల్పించే సదుపాయాలు ఇవ్వాలన్నారు.

సామర్థ్యం కొరవడుతున్న చెరువులు

నందిగామ,జనవరి27,ప్రభాతవార్త: నందిగామ డివిజన్‌లో సాగునీటి ప్రయోజనాలకు ఉద్దేశించిన ఊర చెరువులు అభివృద్ధికి నోచుకోవటం లేదు. ఈ చెరువుల్లో రబ్బరు కాడ, గుర్రపు డెక్క పెరిగి పోవటంతో, నీరు చెరువు అనుసంధాన తూముల ద్వారా ఆయకట్టుకు చేరటం కష్ట సాధ్యంగా మారింది. అనేక చెరువులు కట్టల సామర్థ్యం కొరవడటంతో, తరచూ తెగి సమీప పొలాలను ముంచుతున్నాయి. ఈ పరిస్థితిలో మార్పు కోసం రైతాంగం దశాబ్దాలుగా చేస్తున్న పదే,పదే విజ్ఞప్తులు చేసినా, విన్పించుకనే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు. డివిజన్ పరిధిలో చిన్న, చితక చెరువులతో కలిపి 42 వున్నాయి. వీటిలో పరిటాల, కంచికచర్ల, నవాబుపేట, కంచల, గౌరవరం, చెరువుకొమ్ముపాలెం, కొణకంచి, పెనుగంచిప్రోలు, సోమవరం తదితర చెరువులపై ఆధారపడి వందలాది ఎకరాలు సాగవుతున్నాయి. కంచల గ్రామంలో ఒకనాడు సుమారు 800 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించిన చెరువు కొంత మేరకు ఆక్రమణకు గురయ్యింది. ఈ చెరువు సుదీర్ఘ కాలంగా మరమ్మతులకు నోచుకోవటం లేదు. తూములు, కాల్వలు సామర్థ్యం కొరవడి పనికిరాకుండా పోయాయి. ప్రస్తుతం చెరువు కింద 350 ఎకరాలు మాత్రమే సాగవుతోంది. చెరువులో కంప చెట్లు పెరిగి అధ్వానంగా మారింది.

ఆర్థిక ఇబ్బందులతో బావిలో దూకి..

యువదంపతుల ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న భార్యాభర్తలు, రామచంద్రరాజు, రేణుక (ఫైల్)

పాడేరు (విశాఖపట్నం) జనవరి 27,ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులు కారణంగా గత నెల రోజులుగా భార్యా భర్తల మధ్య ఘర్షణ మొదలై చివరికి జీవితంపై విరక్తి చెంది యువ దంపతులు బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే.. హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ ఇరుకువలస గ్రామానికి చెందిన కొర్రా రామచంద్రరాజు(25) ఇదే మండలం గడికించుమండ గ్రామానికి చెందిన బాకూరు రేణుక(23) గత సంవత్సరం వివాహం చేసుకున్నారు. వివాహం అయినా వీరిద్దరు వేర్వేరుగా సొంత గ్రామాల్లో ఉంటున్నారు. భర్త కొర్రా రామ చంద్రరాజు భర్యా రేణుక విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో బిఇడి వ్యిధ్యభ్యాసం చేస్తుంది. భర్త రామచంద్రరాజు ఉద్యోగం లేకపోవడంతో ఉపాధి నిమిత్తం జీపు కొనుగోలు చేసుకుని దానిపై వచ్చిన ఆధాయంతో జీవనం సాగిస్తామని భార్య తల్లి అత్త ప్రభావతిని అల్లుడు అభ్యర్ధించారు. దీంతో అత్త ప్రభావతి ఫైనార్సర్ వద్ద ఒక 1లక్షా 50 వేల రూపాయలు తీసుకొని జీపు కొనుగోలు చేయడానికి అల్లుడు రామచంద్రరాజుకు కుతురు సమక్షంలో ఇచ్చింది. ఆ డుబ్బులు తీసుకున్న అల్లుడుజీపును కొనుగోలు చేయలేదు. అల్లుడు రామచంద్రరాజు జీపును కొనుగోలు చేయలేదు. అప్పటి నుంచి వీరిమధ్య మనస్పర్ధలు మొదలయ్యాయి. దీంతో ఈ డబ్బుల వ్యవహారంపై గత నెల రోజులుగా భార్యాభర్తలు మధ్య గొడవలు పడుతూ వస్తూ ఉన్నారు. డబ్బులు కోసం భర్త రామచంర్రాజును భార్య రేణుక అలాగే అత్త ప్రభావతి అడగటం వారి మధ్య గొడవలు రావడం జరుగుతున్నాయి. అంతేకాకుండా ఐదు రోజుల క్రితం భార్య రేణుక, అత్త ప్రభావతి హుకుంపేట పోలీస్ స్టేషన్‌లో అల్లుడు పై అత్త భార్య కూడా ఫిర్యదు చేయగా ఎస్ఐ సర్ది చెప్పి ఇరువురిని పంపినట్టు తెలిసింది. ఇదిలా ఉండగా ఇరుకవలస గ్రామంలో ఉన్న భర్త కొర్రా రామచంద్రరాజు వద్దకు భార్య బాకూరు రేణుక శనివారం వెళ్లింది. భార్యభర్తలిద్దరూ శనివారం రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో గడికించు మండ గ్రామానికి వచ్చారు.ఇంట్లోకి వచ్చిన భార్యభర్తలిద్దరూ డబ్బుల కోసం గొడవ పడుతునే ఉన్నారు.వీరిద్దరి గొడవ రోజు ఉన్నదే కదా అంటూ రేణుక తల్లి పట్టించుకోకుండా ఉంది.భార్యభర్తలు రామచంద్రరాజు,రేణుక గొడవ పడుతూ ఇంట్లో నుంచి బయటకు వచ్చేశారు. బయటకు వెళ్లిన కూతురు రేణుక, అల్లుడు రామచంద్రరాజు ఇంటికి రాకపోవడంతో కూతురు. అల్లుడు కోసం రాత్రి పూట గ్రామంలో వెతకడం ప్రారంభించింది.గ్రామంలో ఉన్న బావి వద్దకు ప్రభావతి వెళ్లగా అక్కడ చున్నీ, సెల్‌ఫోన్ కనిపించాయి. కూతురు అల్లుడుకనిపించకపోవడంతో గ్రామస్తులకు సమాచారం ఇచ్చింది. బావిలో కూతురు రేణుక, అల్లుడు మృతదేహాలు కనిపించాయి. భార్యభర్తల మృతదేహాలు బావితో ఉన్నాయని రెవెన్యూ అధికారులు హుకుంపేట పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయగా ఎస్ఐ నాగకార్తిక్ సంఘటనా ప్రదేశానికి ఆదివారం ఉదయం చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాలను బయటకు తీశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నాగకార్మిక్ స్థానిక విలేకరులకు తెలియజేశారు. భార్యభర్తలు ఆత్మహత్యలపై కేసు నమోదు చేసి పోస్టు మార్టంకు ఆస్పత్రికి తరలించారు.పెళ్లి జరిగి ఏడాది అయి భవిష్యత్ కోసం బిఇడి చదువుతున్న కూతురు అలాగే అల్లుడు ఆత్మహత్యచేసుకొని మృతి చెందటంతో గడికించువమండ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. కూతురు,అల్లుడు మృతదేహాలను చూసి ప్రభావతి అలాగే గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

రాజధాని భూముల్లో రియల్ దందా

సార్వత్రిక ఎన్నికలలోగా ప్లాట్లు అందేనా ?

వెలగపూడి,సచివాలయం,జనవరి 27,ప్రభాతవార్త: రాజధాని ప్రాంతంలోని నేలపాడు లో రైతులకు కేటాయించిన లేఅవుట్లలో మొలిచిన పిచ్చిమొక్కలు హ్యాపినెస్ట్‌పేరుతో ప్రభుత్వం విడుదల చేసిన బ్రోచర్.రాజధాని కోసం భూములిచ్చిన రైతులను అడుగడుగునా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్రప్రభుత్వం వారిచ్చిన భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. మూడున్నరేళ్ల క్రితం భూములు తీసుకునేటప్పుడు రైతులకిచ్చిన హామీలను గాలికి వదిలేసి ఇప్పుడు వారి భూముల్లోనే అపార్ట్‌మెంట్లు నిర్మించి అమ్ముకోడం ఏంటనే ప్రశ్నలకు సర్కారు నుంచి సమాధానం కరువైంది. తమకిచ్చిన ప్లాట్ల లేఅవుట్లలో పిచ్చిమొక్కలు మొలిపించి వాటిని బీళ్ళుగా మార్చినప్రభుత్వం,వాటి పక్కనే అపార్ట్‌మెంట్లు నిర్మించి వేరేవాళ్ళకి విక్రయించడం ఎంత వరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. రాజధాని ప్రాంతంలో హ్యాపీనెస్ట్ పేరుతో సీఆర్డీఏ 14.46ఎకరాల్లో 12అపార్టుమెంట్లు నిర్మిస్తామని ప్రకటించి ప్లాట్ల అమ్మకాలకు శ్రీకారం చుట్టింది. పరిపాలనా నగరం సమీపంలో 19అంతస్తుల్లో నిర్మించే ఈ అపార్టమెంట్లలో మొత్తం 1200ప్లాట్లు విక్రయించాలని నిర్ణయించి తొలిదశలో గతవారం ఆన్‌లైన్‌లో 300ప్లాట్లను అమ్మేసింది. మలిదశలో మరికొన్నింటిని ఆన్‌లైన్‌లో అమ్మకానికి ఏర్పాట్లు చేస్తుంది.వీటి నిర్మాణాన్ని నెలరోజుల్లో చేపడతామని సీఆర్డీఏ కమిషనర్ ప్రకటించారు. 1225చ.అ. నుంచి 1750చఅ వరకు రకరకాల కేటగిరిల్లో డబుల్, త్రిబుల్ బెడ్‌రూం ప్లాట్లను చఅ రూ.3492కు విక్రయిస్తోంది.ఈ అమ్మకాలు, బుకింగ్‌లు, సమాచారం కోసం ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కంపెనీల తరహాలోపత్రికలు,టివీల్లో ప్రకటనలు ఇవ్వడంతో పాటు బ్రోచర్లు ముద్రించింది. 1200ప్లాట్లు అంటున్నా డిమాండ్‌ను బట్టి వీటిని పెంచుకుంటూ వెళ్లాలని సాక్షాత్తు సీఎం చంద్రబాబు సూచించడం గమనార్హం.



అభివృద్ధికి నోచుకోని రైతుల ప్లాట్లు

మూడేళ్లలో రైతులకిస్తామన్న ప్లాట్లేవి?: వాస్తవానికి భూములిచ్చిన రైతులకు మూడేళ్ళలో అభివృద్ధి చేసిన ప్లాట్లు తిరిగి ఇస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. కానీ,రైతులు భూములిచ్చి మూడున్నరేళ్ళయినా వాటిని అభివృద్ధి చేసే పనులే ఇంకా మొదలుకాలేదు. అలాగే,29గ్రామాల్లో రైతుల వాటాగా ఇవ్వాల్సిన ప్లాట్ల లేఅవుట్లను 13జోన్లుగా విభజించి వాటిలో సకల సౌకర్యాలు కల్పిస్తామని సీఆర్డీఏ ప్రకటించింది.ఆ పనులూ మొదలు కాలేదు.దీంతో లేఅవుట్లన్నీ బీళ్లుగా మారాయి.

రైతుల చేతికి ఇంకా ప్లాట్లే రాలేదు: కాగా, మ్యాపులు,కాగితాల్లోనే రైతుల ప్లాట్లను చూపిస్తున్న సీఆర్డీఏ ఇప్పటివరకు రైతుల చేతికి భౌతికంగా అప్పగించలేదు.అందరికి వారి వాటా ప్రకారం ప్లాట్లు ఇచ్చేసినట్లు మాత్రం ఘనంగా ప్రచారం చేసుకుంటోంది.దీంతో ప్రభుత్వంపై అనుమానంతో ఇప్పటివరకు 80శాతం మంది తమ భూములను సీఆర్డీఏకు రిజిస్టర్ చేయలేదు.దీనిపైనా వివాదం కొనసాగుతోంది.ఈ నేపధ్యంలో సీఆర్డీఏ నేరుగా అపార్టుమెంట్లు నిర్మించి ప్లాట్లు అమ్ముతుండడంతో పిచ్చిమొక్కలు మొలిచిన తమ ప్లాట్లు ఎవరు కొంటారని కొన్నారేటు ఎలా వస్తుందని రైతులు వాపోతున్నారు.

లోక్‌సభ ఎన్నికలకు ప్రకాష్‌రాజ్ ప్రచారం షురూ!



బెంగళూరు, జనవరి 27: దక్షిణాది చలనచిత్రరంగంలో విలక్షణ నటుడుగా పేరొందిన ప్రకాష్‌రాజ్ రాజకీయ అరంగేట్రంలో భాగంగా సెంట్రల్ బెంగళూరు నియోజకవర్గంలో తన ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శివాజినగర్‌లోని దర్గాలో ప్రార్ధనలు నిర్వహించడం ద్వారా తన ప్రచారాన్ని ప్రారంబించారు. ప్రకాష్‌రాజ్ బెంగలూరు సెంట్రల్ నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. శివాజినగర్ ప్రాంతంలోని ఇరుకురోడ్లలో సైతం పాదయాత్రనిర్వహించి ఓటర్లకు అభివాదం తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రకాష్ రాజ్ అందరికీ తెలిసిన వ్యక్తి. ప్రకాష్‌రాజ్ తమిళ,తెలుగు,మళయాలం రంగాలకు సుపరిచితుడు. సింగంకావిలన్ అని హిందీలో పేరుతెచ్చుకున్నారు. అయితే కన్నడిగులకు మాత్రం ఆయన ప్రకాష్‌రాజ్‌గానే సుపరిచితుడు. రాత్రిపొద్దుపోయేంతవరకూ ఆయన ప్రచారం సాగింది. ఇతర ఎన్నికల ర్యాలీలకు భిన్నంగా తన ర్యాలీని నిర్వహించారు. ప్రజలమేనిఫెస్టోను కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇది సాధారణ ఎన్నికకాదని, రాజకీయ నాయకులు అందరూ పాల్గొనేప్రతిష్టాత్మక ఎన్నికలని పేర్కొన్నారు. ఇప్పటివరకూ ఏరాజకీయ నాయకుడు నడవని ప్రాంతాల్లో తాను పాల్గొన్నానని, వయసులవారీగా కూడా ఇక్కడిపౌరుల జీవనశైలి అదేవిధంగా ఉందని, మేనిఫెస్టోకు మూలవనరులు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. తానిచ్చిన హామీలను నెరవేర్చేందుకే కట్టుబడి ఉన్నానని ప్రకాష్‌రాజ్ వెల్లడించారు. శివాజీనగర్‌వాసుల్లో అత్యధికులు ఈసారి ప్రకాష్‌రాజ్‌రావడమే మేలని పేర్కొన్నారు. అందరి రాజకీయనాయకులుగా కాకుండా ప్రకాష్‌రాజ్ స్వతంత్ర అభ్యర్ధిగా నిలిచారని అదే మేలు అని ఎంతోప్రయోజనం కలుగుతుందని అన్నారు.

వైద్యంకోసం మూగజీవాల ఘోష

అరకొర సిబ్బందే గతి, అందుబాటులో లేని వైద్యులు

మృత్యువాత పడుతున్న పశువులు, అలంకార ప్రాయంగా వైద్య కేంద్రాలు

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: పాడి రైతుల పాలిట పశు వైద్యం శాపంగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సరైన వైద్యం అందక మూగజీవాలు ఘోషిస్తున్నాయి. రెండు రాష్ట్రాల్లోనూ పశు వైద్య కేంద్రాల్లో డాక్టర్లు, కాంపౌండర్లు, సిబ్బందితోపాటు, మందుల కొరత పట్టిపీడిస్తోంది. ఇక సంచార వైద్య శాలలు కూడా పశువుల యజమానులకు అందుబాటులో ఉండడం లేదనే విమర్శలు సైతం చోటు చేసుకుంటున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్యం కుంటుపడింది. పశువులకు సకాలంలో వైద్యం అందడం లేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 60 లక్షలకు పైగా కుటుంబాలు పాడి ప్రధాన ఆదాయ వనరుగా జీవిస్తున్నాయి. పంట తరువాత పాలపై వచ్చే ఆదాయంతోనే కాలాన్ని నెట్టుకొస్తున్నాయి. పాడి మీదే ఆధారపడిన రైతులకు పశు పోషణ తలకు మించిన భారంగా పరిణమించింది. జబ్బుపడిన పశువులను ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించడం రైతులకు ముఖ్యంగా పేద, సన్న, చిన్నకారు రైతులకు ఆర్థికంగా కష్టతరమవుతోంది. పశువులకు వైద్యం అందించేవారు లేక ఖరీదైన పాడి గేదెల్ని కోల్పోతున్న సంఘటనలు సర్వసాధారణమైంది. వైరస్, హానికర బాక్టీరియాతో మృత్యువాత పడుతున్న లేగ దూడలకు లెక్కలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 20 వెటర్నటీ పాలిటెక్నిక్‌లు, మూడు సూపర్ స్పెషాలిటీ వెటర్నరీ ఆసుపత్రులు, 278 వెటర్నరీ ఆసుపత్రులు, 2,202 వెటర్నరీ డిస్పెన్సరీలు, 50 మొబైల్ వెటర్నరీ క్లినిక్‌లు, 3,110 రూరల్ లైవ్ స్టాక్ యూనిట్లు పనిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో చిన్నా పెద్దా కలిపి 2,200 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో 200 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, 400 వెటర్నరీ అసిస్టెంట్లు, 1,500 సబార్డినేట్లు, 100 డ్రైవర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫలితంగాపాడి రైతుల అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాల్సిన శాఖ చతికిలపడింది. రాష్ట్రంలోనే గొర్రెల పెంపకంలో మొదటి స్థానంలో ఉన్న అనంతపురం జిల్లాలో 20 మంది డాక్టర్ల కొరత ఉన్నట్లు అధికారవర్గాలు అంగీకరిస్తున్నాయి. కాగా పాడి పశువులు మృత్యువాతకు పశు వైద్యులు, సిబ్బంది కొరతే ప్రధాన కారణంగా పలువురు చెబుతున్నారు. రెండు మూడు మండలాలకు ఒకే ఒక్క వైద్యుడు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తుండడంతో గ్రామాల్లో అందుబాటులో లేక మూగ జీవాలు మృత్యువాత పడుతూ పశు వైద్యం గాలిలో దీపంగా మారింది. వైద్యులతోపాటు, సహాయకులు కూడా లేక ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. ప్రస్తుతం ఉన్న వారిలో ఏ ఒక్కరు బదిలీ అయినా, పదోన్నతి పొందినా, పదవీ విరమణ చేసినా ఇక వారి స్థానంలో నియామకాలు ను చేపట్టడం లేదు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, సూర్యాపేట్, నల్లగొండ తదితర జిల్లాల్లో పశు వైద్య శాలల్లో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీలను భర్తీ చేయకపోవడంతో పలు ప్రాంతాల్లో కాంపౌండర్లే తెలిసీ తెలియని వైద్యం అందిస్తున్నారు. నామ మాత్రపు సిబ్బందితో కొనసాగుతున్న తీరు పశువుల పెంపకందార్లను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. కోట్లాది రూపాయలతో నిర్మించిన పశు వైద్య కేంద్రాలు అలంకార ప్రాయంగా మిగిలాయి. గ్రామాల్లో పశు వైద్య కేంద్రాలు అందుబాటులో ఉన్నా సరైన చికిత్సలు అందకపోవడంతో నోరు లేని జీవాల ఆరోగ్యం గాలిలో దీపంగా మారింది. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నా జీవాలకు మాత్రం వైద్యం అందడం లేదు. పశు వైద్యులు జీవాలకు వైద్య సేవలు అందించాల్సి ఉండగా అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం పంపిణీ చేసిన సర్కారు గొర్రెలకు వాతావరణం పడకపోవడతో వ్యాధులకు గురవుతున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో సర్కారు గొర్రెలు వ్యాధులతో చనిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో పశువులు, గేదెలు, మేకలు, కోళ్ల తదితర జీవాలకు నాటు వైద్యంతోనే సరిపుచ్చుకుంటున్నారు. కాగా గ్రామాల్లో రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్యం అందించాల్సిన పలువురు డాక్టర్లు, సిబ్బంది జిల్లా కేంద్రాల్లో నివాసం ఉంటూ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన జీవాలకు స్థానిక వాతావరణం పడట్లేదు. సకాలంలో వైద్యం అందకపోవడంతో సూర్యాపేట్ జిల్లా తిరుమలగిరి, మఠంపల్లి తదితర మండలాల్లో పలువురు లబ్దిదారులకు ఇచ్చిన గొర్రెలు చనిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా పశువులు, గొర్రెలు, మేకలు తదితర జీవాలు కళ్ల ముందే అనారోగ్యం సోకి అకాల మరణం పొందుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 108 పశు వైద్య శాలలు ఉన్నా, వాటిలో పనిచేసే సిబ్బంది మూడు వంతులకు పైగానే లేకపోవడంతో పశువులకు వైద్యం అందడం లేదు. ఈ జిల్లాలో మొత్తం 152 మంది సిబ్బంది పనిచేయాల్సి ఉండగా కేవలం 58 మంది మాత్రమే పనిస్తున్నట్లు సంబంధిత అధికారులే అంగీకరిస్తున్నారు. దీంతో పశువులకు వైద్యం గాలిల్లో దీపంలా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా తెలంగాణలో 100 మొబైల్ ఆసుపత్రులను ఏర్పాటు చేసి వాటికి టోల్ ఫ్రీ నెంబర్ 1962తో సౌకర్యం కల్పించినా అవి కూడా రైతులకు అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెంబర్‌కు ఫోన్ చేసినా ఎవరు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పశు వైద్యంపై దృష్టిసారించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్న టిడిపి: ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ,జనవరి27,ప్రభాతవార్త: కార్మిక సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య తెలిపారు.అసంఘటిత కార్మికుల,వారి కుటుంబాల సంక్షేమాన్ని గుర్తుపెట్టుకునే ప్రభుత్వం చంద్రన్న బీమా పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.ఆసరా కార్యక్రమం ద్వారా వృత్తిపనివారి ఆదుకుంటుందన్నారు.విజయవాడలో జరిగే ఎలక్ట్రికల్ యూనియన్ మహాసభకు నందిగామ నుంచి తరలివెళ్ళుతున్న భారీ ర్యాలీని ఆదివారం నందిగామలో సౌమ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాలకు ప్రాధాన్యత నిస్తామన్నారు. టిఎన్‌టియు గౌరవాధ్యక్షుడు,ఎపిఎంసీసీఎ ఉపాధ్యక్షుడు చిరుమామిళ్ళ శ్రీనివాసరావు(బుజ్జి) మాటాడుతూ విద్యుత్తు కార్మికుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు చిరుమామిళ్ళ చైతన్యకుమార్(చిన్ని),నాయకులు ఇంటిమాల ఆనంద్,తాడపనేని కొండ,టిడిపి పట్టణాధ్యక్షుడు కొండూరు వెంకట రమణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కంచికచర్లలో... కంచికచర్లలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.గొట్టెముక్కల గ్రామంలో రూ.1,46కోట్లుతో ప్రభుత్వం నిర్మిస్తున్న డొంకదారులు,సిసి రోడ్లు నిర్మాణ పనులను ప్రారంభించారు.రూ.65 లక్షలతొ మంచినీటి పంపు లైనుల విస్తరణ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు.చెవిటి కల్లు,కంచికచర్లలో సుమారు రూ.4.50కోట్లు నిర్మిస్తున్న అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న టిడిపి నాయకుడు బండ్ల కోటేశ్వరరావును పరామర్శించారు.

జన్మభూమిని మరిచిన వాడు మనిషే కాదు!

- తల్లి రుణం తీర్చుకున్న భువనేశ్వరి
- డ్వాక్రా గ్రూపులు నా మానస పుత్రిక
- భువనేశ్వరి దత్తత గ్రామం కొమరవోలులో సింఎం

గుడివాడ, జనవరి 27 ప్రభాతవార్త: మనిషికి కన్న తల్లి జన్మనిస్తే ఆ మనిషికి జన్మ భూమి అన్నీ ఇస్తుందనీ, జన్మభూమిని మరిచిపోయిన వ్యక్తి అసలు మనిషే కాదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కృష్ణా జిల్లా, పామర్రు మండలం ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి దత్తత గ్రామమైన కొమరవోలు గ్రామంలో రూ.10 కోట్లతో చేపట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలను చంద్రబాబు ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్ దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ పుట్టిన గ్రామాన్ని, ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి ప్రతి ఒక్కరూ నడుంబిగించి జన్మభూమి రుణం తీర్చుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామరావు సతీమణి బసవతారకం ఈ గ్రామంలో జన్మించడం గ్రామ అదృష్టమని, అమె సహకారంతోనే ఎన్టీఆర్ యుగపురుషుడుగా చరిత్రకు ఎక్కారన్నారు. నారా భువనేశ్వరి తన తల్లి గ్రామమైన కొమరవోలును దత్తత తీసుకుని అభివృద్ధి పరచడంలో విజయం సాధించిందన్నారు. కన్నతల్లి రుణం తీర్చుకోవడంలో తన భార్య భువనేశ్వరి సమర్ధతకు కొమరవోలు గ్రామ అభివృద్ధే నిదర్శనమని కొనియాడారు. రాష్ట్రంలో కొమరవోలు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిపేందుకు కృషి చేసిన భువనేశ్వరి, గ్రామస్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో కొమరవోలు ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని, దీనిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర ప్రజలు తమతమ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కొందరు అభివృద్ధి కేవలం నిమ్మకూరు, కొమరవోలులో జరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రాష్ట్రమంతా తిరిగి చూస్తే ప్రతి గ్రామంలో అభివృద్ధి ఏ స్థాయిలో జరిగిందో తెలుసుందన్నారు. 2019-25 కాలానికి గ్రామ ప్రణాళికలను తయారు చేసుకుని అమలు చేయాలని కోరారు. కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించవచ్చనీ, ఆదాయ పెంపునకు రాష్ట్ర ప్రజలు ముందుకు రావాలని సూచించారు. మనిషి శారీరక శ్రమతో పాటు బుర్రకుకూడా పని చెబితే ఎక్కువ కాలం జీవిస్తాడన్నారు. రాష్ట్ర విభజన తరువాత తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రజలు అవకాశం కల్పించారన్నారు. రాజధాని నిర్మాణానికి ఇచ్చిన పిలుపు మేరకు రైతులు స్వచ్ఛందంగా సహకరించి 34 వేల ఎకరాలను ఇచ్చారని గుర్తు చేశారు. అదే రీతిలో రాజధాని నిర్మాణం శరవేగంగా సాగుతోందన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందుతాయన్నారు. గ్రామీణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. తన మానసపుత్రిక డ్వాక్రా గ్రూపులనీ, ప్రతి డ్వాక్రా మహిళకు పసుపు-కుంకుమ ద్వారా రూ.10వేలు ఆర్థిక సహాయం అందించ నున్నామన్నారు. అన్ని జిల్లాల్లో కృష్ణా జిల్లాకు ప్రాముఖ్యత ఉందని, పోర్టు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. అమరావతి నిర్మాణానికి విరాళాలు ఇచ్చి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాలో బంగారం పండుతోందన్నారు. పామర్రులో ఐటిఐ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అమరావతి రాజధాని నిర్మాణానికి కొమరవోలు గ్రామానికి చెందిన కాట్రగడ్డ రమేష్ రూ.10 లక్షలు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు పొట్లూరి కృష్ణాబాబు రూ. 1,01,116లు, సింగవరపు అమర్‌నాథ్ రూ.1,01,116లు, జమీగోల్వేపల్లి గ్రామస్తులు రూ. 1,01,1116లు, వల్లూరి రాజామణి రూ.25 వేలు చంద్రబాబుకు అందజేశారు. అనంతరం గ్రామ రైతులు చంద్రబాబును గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, ఇరిగేషన్‌శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, అప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన, మడ చైర్మన్ బూరగడ్డ వేదవ్యాస్, జడ్పీ చైర్మన్ గద్దె అనురాధ, ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్, జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి), మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ మునిసిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పొట్లూరి కృష్ణబాబు, జెడ్పీటీసీలు, పొట్లూరి శశి, మూల్పూరి హరీష, మాజీ ఐఆర్ఎస్ అధికారి ఉప్పులేటి దేవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి

తిరుమలలో భారీగా పెరిగిన భక్తులు

- స్వామివారి దర్శనానికి 24 గంటలు

తిరుమల, జనవరి 27 ప్రభాతవార్తప్రతినిధి: వరుసగా రెండు రోజులు సెలవులు రావడం, వారాంతం కావడంతో తిరుమలలో ఆదివారం భక్తులరద్దీ విపరీతంగా వుంది. ఆదివారం సర్వదర్శనం కోసం భక్తులు బారులుతీరారు. నారాయణగిరి ఉద్యానవనంలో క్యూలైన్లలో భక్తులు నిండిపోయి లేపాక్షివరకు భక్తుల లైన్లు చేరాయి. తిరుమలకు చేరుకున్న భక్తులకు నిజంగా క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్యూలైన్లో భక్తులు నారాయణగిరి ఉద్యానవనాల్లోని లైన్లలో ప్రవేశిస్తే మధ్యాహ్నం 3 గంటలకు వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్‌కు చేరుకునే పరిస్థితి వచ్చింది. టోకెన్లులేని భక్తులను లేపాక్షి సర్కిల్‌వద్దనుంచి క్యూలైన్లలోనికి అనుమతినిస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి వైకుంఠం-2లో 35 కంపార్టుమెంట్లలో నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు 24గంటలు నిరీక్షిస్తున్నారు. గదులు దొరకని భక్తులు చలిలో వణుకుతూ పార్కుల్లో, రోడ్లపక్కన నిద్రిస్తున్నారు. కొండపై భక్తులు కిటకిటలాడుతున్నారు. తిరుమలలోవున్న భక్తులకు వైకుంఠం, నారాయణగిరి ఉద్యానవనాల్లో క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు, టీ,మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 55 వేల మంది మహాలఘు దర్శనం చేసుకున్నారు.

హైదరాబాదులో రేపు దక్షిణాది రీజియన్ సమావేశం


రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ చైర్మన్ గురునాథరావు

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: జాతీయ కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈనెల 29వ తేదీ మంగళవారం గాంధీభవన్‌లో సదరన్ రీజియన్ కిసాన్ ఖేత్ మజ్దూర్ సెల్ విస్తృతస్థాయి సమావేశం జాతీయ కాంగ్రెస్ చైర్మన్ నానా పటోల్ అధ్యక్షతన జరగనుందని ఆంధ్రప్రదేశ్ కిసాన్ సెల్ అధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు జెట్టి గురునాథరావు ఆదివారం విలేకరులకు తెలిపారు. సౌత్ కిసాన్ రీజియన్‌లోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల కిసాన్ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లాల కార్యవర్గాలు 1100 మందికి పైగా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల నుండి ఈ సమ్మేళనంలో 200 మందికి పైగా ప్రతినిధులకుపైగా పాల్గొంటారని తెలిపారు. ఆరోజు జరిగే సమావేశంలో ప్రధానంగా యూపీఏ గవర్నమెంటు వలన ఇటు వ్యవసాయం, అటు రైతులకు కలిగిన ప్రయోజనాలు, ఎన్డీఏ గవర్నమెంటులో రైతులు ఎదుర్కొన్న నష్టాలు,కష్టాల గురించి చర్చించడం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం, పంటల గిట్టుబాటు ధరలు తదితర అంశాల గురించి చర్చించి, ఎన్నికల ప్రణాళికా అంశాలను జాతీయ కాంగ్రెస్‌కు ప్రతిపాదనలు అందిస్తారని తెలిపారు. అదే విధంగా సౌత్ ఇండియాలో ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా చర్చ జరుగు తుందన్నారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే సమావేశం సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. రాష్ట్రాల్లో కిసాన్‌సెల్ బలోపేతం గురించి కూడా సమావేశంలో చర్చిస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు గురునాథరావు తెలిపారు.

దాతృత్వాన్ని చాటుకున్న విద్యార్థిని

- అమరావతికి రూ.2 లక్షలు, పోలవరానికి ఎకరం పొలం

ప్రభాతవార్త-గుడివాడ : కృష్ణాజిల్లా, పామర్రు మండలంలోని కొమరవోలు గ్రామంలో ఆదివారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో ఒక విద్యార్థిని తన దాతృత్వాన్ని చాటుకుంది. అమరావతికి రెండు లక్షల రూపాయలతో పాటు పోలవరం పూర్తి కాగానే ఒక ఎకరం పొలం దానంగా ఇస్తానని ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. వివరాల్లోకి వెళితే, ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి దత్తత తీసుకున్న కొమరవోలు గ్రామంలో 10 కోట్ల రూపాయలతో జరిగిన అభివృద్ధి పనులను చంద్రబాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగిస్తుండగా, ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి అనే విద్యార్థిని వేదికపైకి వచ్చి చంద్రబాబు పాలనను ప్రశంసించింది. చంద్రబాబు పాలన తనకునచ్చిందని చెబుతూ అమరావతికి 2 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించింది. అంతేగాక పోలవరం పూర్తికాగానే ఒక ఎకరం భూమిని దానంగా ఇస్తానని తెలిపింది. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రిగా పాలన చేయాలంటూ స్థానికంగా ఉన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి, వెంకటేశ్వరస్వామి ప్రతిమ ఉన్న బంగారు ఉంగరాన్ని చంద్రబాబుకు బహుమతిగా ఇచ్చింది. చంద్రబాబు మళ్లీ సిఎంగా ప్రమాణ స్వీకారం చేసే సభకు తాను కూడా హాజరవుతానని వైష్ణవి తెలిపింది. దీనికి చంద్రబాబు స్పందిస్తూ, వైష్ణవికి ఉన్న మూడు ఎకరాల భూమిలో ఒక ఎకరం భూమిని పోలవరం ప్రాజెక్టుకు ఇవ్వడం ముదావహమన్నారు. వైష్ణవిని ఆదర్శంగా తీసుకుని రాజధాని అభివృద్ధికి సహకరించాలని కోరారు. వైష్ణవి కోరికమేరకు తాను మళ్లీచేసే ప్రమాణ స్వీకారానికి ఆమెను తప్పక పిలుస్తానని హామీ ఇచ్చారు.


విద్యార్థిని వైష్ణవిని సత్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆకట్టుకున్న విద్యార్థి ప్రసంగం, రూ.2 లక్షల ప్రోత్సాహకం : ఇలా వుండగా కొమరవోలు బహిరంగ సభలో పామర్రు గురుకుల పాఠశాలకు చెందిన మేకల శశికుమార్ అనే 6వ తరగతి విద్యార్థి చంద్రబాబు పాలనపై అనర్గళంగా ప్రసంగించాడు. దీనికి ముగ్ధుడైన చంద్రబాబు విద్యార్థి శశికుమార్‌ను కుటుంబ విషయాలను అడిగితెలుసుకున్నారు. తన తండ్రి మరణించాడనీ, తల్లి మాత్రమే ఉందనీ, తాను ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతున్నాననీ, కలెక్టర్ కావడమే తన లక్ష్యమని శశికుమార్ తెలిపాడు. దీనికి స్పందించిన చంద్రబాబు విద్యార్థి శశికుమార్ విద్య నిమిత్తం రూ 2 లక్షలను డిపాజిట్ చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంను ఆదేశించారు.

కన్యాకుమారిలో శ్రీవారి ఆలయ మహాకుంభాభిషేకం

- కన్యాకుమారిలో శ్రీవేంకటేశ్వరుని దర్శనం

తిరుమల, జనవరి27 ప్రభాతవార్త ప్రతినిధి: తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి వివేకానందపురంలో టిటిడి నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శాస్త్రోక్తంగా మహాకుంభాభిషేకం జరిగింది. ఉదయం 7.30 గంటల నుంచి 9గంటల మధ్య కుంభ లగ్నంలో మహాకుంభాభిషేకం, విగ్రహప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఇవో అనిల్ కుమార్ సింఘాల్, తిరుపతి జెఇవో పోలా భాస్కర్, సివిఎస్‌వో గోపీనాధజెట్టీ పాల్గొన్నారు. అనంతరం ఇవో సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ 22.50కోట్ల రూపాయల వ్యయంతో కన్యాకుమారిలో శ్రీవారి ఆలయం నిర్మాణం చేపట్టామని, ఇందుకు సహకరించిన తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆలయంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. హర్యానా రాష్ట్రం కురుక్షేత్రంలో 34.60 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గత ఏడాది జూలై 1వతేదీ నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తున్నామని తెలిపారు. ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ద్వారా తమిళనాడులోని పలు ప్రాంతాల్లో ఆళ్వార్లు, ఆచార్య పురుషుల ధార్మిక సందేశాలను సదస్సులు,పుస్తకాల ద్వారా ప్రచారంచేస్తున్నామని, వయసుల వారీగా నెలకు 6 వేల రూపాయలు, 5 వేలు, 4 వేల రూపాయలు ఫెన్షన్ అందిస్తున్నామని ఇవో సింఘాల్ పేర్కొన్నారు. టిటిడిలో శ్రీవారి సేవలో తమిళనాడు రాష్ట్రంనుంచి 1.77 లక్షల మంది సేవకులు ఇప్పటివరకు సేవలందించారని చెప్పారు. చెన్నైలోని టి.నగర్ జిఎన్ శెట్టివీధిలో 5.75 కోట్ల రూపాయలతో శ్రీపద్మావతి అమ్మవారి ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఇవో సింఘాల్ వెల్లడించారు, ఇప్పటికే హైదరాబాద్, కన్యాకుమారి, కురుక్షేత్రలో ఆలయాల నిర్మాణాలు పూర్తయ్యాయని, ఇదే క్రమంలో చెన్నైలో శ్రీవారి ఆలయనిర్మాణానికి స్థలం ఇవ్వాలని అక్కడి ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. తమిళనాడు వేలూరులోని శ్రీవేంకటేశ్వర హయ్యర్ సెకండరీ స్కూల్‌లో 1,050 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఈ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో శ్రీవారి ఆలయనిర్మాణానికి 7.5 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. కోల్‌కతాలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించేందుకు ఆ రాష్ట్రప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని, దేశవ్యాప్తంగా వున్న ప్రముఖ పుణ్య క్షేత్రాలు, యాత్రా స్థలాలు,10లక్షల జనాభా వున్న నగరాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఇవో ఎకె సింఘాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జెఇవో పోలా భాస్కర్, సివిఎస్‌వో గోపీనాధజెట్టీ, టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు పెద్దిరెడ్డి, రుద్రరాజు పద్మరాజు, ప్రత్యేక ఆహ్వానితులు చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షుడు శ్రీకృష్ణ, ఎస్ఇ శ్రీరాములు, విఎస్‌వోలు అశోక్‌కుమార్‌గౌడ్, ప్రబాకర్, టిటిడిఎ ఆర్‌వో డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.


కన్యాకుమారి టిటిడి ఆలయంలో ఆదివారం మహాసంప్రోక్షణ

కొమరవోలులో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన చంద్రబాబు

పెదపారుపూడి, జనవరి 27 ప్రభాతవార్త : కృష్ణాజిల్లా, పామర్రు మండలంలోని కొమరవోలు గ్రామాన్ని ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి దత్తత తీసుకున్న నేపథ్యంలో ఆదివారం గ్రామంలో రూ.10 కోట్లతో పలు అభివృద్ధి పనులను చంద్రబాబు ప్రారంభించారు. ఉదయం 10.30 గంటలకు కొమరవోలు గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీకాప్టర్ ద్వారా హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి దేవినేని ఉమా, ఎంపీ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన, జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తదితరులు స్వాగతం పలికారు. అక్కడ నుండి గ్రామం లోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. రూ. 10 కోట్ల రూపాయలతో గ్రామంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫైలాన్‌ను కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. రూ.15 లక్షలతో నిర్మించిన మహిళా సాధికార భవనాన్ని చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న గ్రామ మహిళ సింగవరపు కృష్ణకుమారితో ముఖ్యమంత్రి సంభాషించారు. ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి ఎలావుంది? ఇంకేమిచేస్తే బాగుంటుందని ప్రశ్నించారు. దీనికి స్పందించిన కృష్ణకుమారి మాట్లాడుతూ గోదావరి జలాలు పట్టిసీమ ద్వారా కృష్ణాజిల్లాకు తీసుకురావడంవల్ల దిగుబడి పెరిగిందని చెప్పారు. అభివృద్ధిలో భాగంగా అమరావతికి తమవంతు చేయూతగా 1,01,116 రూపాయల చెక్కును ముఖ్యమంత్రికి అందచేసింది. అలాగే ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో భాగంగా నిర్మించిన 54 గృహాలు, సిసి రోడ్డును ప్రారంభించారు.

అనంతరం రాజస్థానీ నిర్మాణ శైలిని పోలిన వివిధ ప్రభుత్వ శాఖలు ప్రగతిపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. పశు సంవర్ధకశాఖ పెంపుడు జంతువుల ప్రదర్శనతో పాటు వ్యవసాయశాఖ, మత్స్య శాఖ, విద్యాశాఖ, బాలకార్మిక శాఖ, ప్రణాళిక అభివృద్ధి, జిల్లా పరిషత్, రెవెన్యూ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం ఆలయ అధికారులు చంద్రబాబు దంపతులకు శేషవస్త్రాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందించారు. కొమరవోలు గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న పొట్లూరి కృష్ణబాబును చంద్రబాబు సన్మానించారు.


చంద్రబాబు దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

ఎన్నికల వేళ చంద్రబాబు జిమ్మిక్కులు

ఎన్నికలకు ముందు మాత్రమే చంద్రబాబుకు బిసిలు గుర్తుకొస్తారు: వైఎస్సార్సీ అధికార ప్రతినిధి కొలను పార్థసారథి

విజయవాడ సిటి, జనవరి 27, ప్రభాతవార్త : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోనే చంద్రబాబు నాయుడుకు బిసిలు గుర్తుకొస్తారని వైసిపి అధికార ప్రతినిధి కొలను పార్థసారథి ఆరోపించారు. ఆదివారం విజయవాడ వైసిపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో జయహో బిసి కార్యక్రమం నిర్వహిస్తున్న చంద్రబాబు నాయుడుకు తమ కులవృత్తులు చేసుకోలేక దుర్భర జీవితం గడుపుతున్న బిసిలపై ఎటువంటి ప్రేమలేదని వ్యాఖ్యానించారు. బిసి లను జన్మభూమి కమిటీ సభ్యుల వద్దబానిసలుగా మార్చిన చంద్ర బాబు ఇప్పుడు జయహో బిసి నిర్వహిస్తు మోసగిస్తున్నారన్నారు. మత్య కారులు, చేనేతలు, పద్మశాలీలు ఇలా ప్రతిఒక్కరు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తుంటే వారికి టిడిపి ప్రభుత్వం ఏసాయం చేసిందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బిసి రైతులు రుణమాఫీ జరగక బ్యాంక్‌ల చుట్టూ తిరుగుతూ ఆత్మహత్యల బాటపట్టడం తెలుగుదేశం ప్రభుత్వం ఘనత అంటూ ఆయన ధ్వజమెత్తారు. బలహీన వర్గాలకు చెందిన ప్రతికులానికి చంద్రబాబు పాలనలో తీవ్రఅన్యాయం జరిగిందని ఆరోపించారు. ఇంకా ఏమొహం పెట్టుకుని వారి మద్దతు కోరుతున్నా వని చంద్రబాబు నాయుడును కడిగిపారేశారు. డ్వాక్రా మహిళలు సభకు రాకపోతే బెదిరించే దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆయన ఆరోపించారు. బిసిలను మోసగించడమే పనిగా మరోసారి రాజమండ్రి బిసి సభను చంద్రబాబు నిర్వహిస్తున్నారని విమర్శించారు. బిసి సబ్‌ప్లాన్‌కి ఎంత ఖర్చుచేశారని చంద్రబాబును నిలదీశారు. సిగ్గులే కుండా ప్రచారం చేసుకోవడం దారుణమంటూ విమర్శల వర్షం కురిపించారు. జగన్ సిఎం అయితే బిసిల సంక్షేమం సాధ్యపడుతుం దన్నారు. ఇన్నాళ్ళు చంద్రబాబు చేస్తున్న మాయల్లో పడవద్దని బిసి సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ఫిబ్రవరి 13న ఢిల్లీలో చంద్రబాబు దీక్ష

- ముహుర్తం ఖరారు
- పార్లమెంట్ బడ్జెట్‌సమావేశాల చివరిరోజున దీక్షకు సిద్ధం

విజయవాడ సిటి, జనవరి 27, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ ఫి బ్రవరి 13న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశరాజధాని ఢిల్లీలో దీక్ష చేపట్టడానికి ముహుర్తం ఖరారైంది. ఫిబ్రవరి 13న దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. ఈ దీక్ష ద్వారా రాష్ట్రానికి జరిగిన అన్యాయం, కేంద్రంలో బిజెపి, ప్రధాని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వేధింపుల అంశాన్ని జాతీయ స్థాయిలో మోదీకి వ్యతిరేకంగా అన్ని పక్షాలను కూడగట్టి ఫ్రంట్ ఏర్పాటు చేసే దిశగా ఇప్పటికే పావులు కదుపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ఢిల్లీలో దీక్షకు పూనుకోవడంతో జాతీయస్థాయిలో బిజెపిని వ్యతిరేకిస్తున్న అన్ని పక్షాల నేతలు దీక్షకు మద్దతుగా సంఘీభావం తెలిపే అవకాశాలు మెండుగా వున్నాయి. ప్రత్యేక హోదా అంశాన్ని జాతీయస్థాయిలో ఫోకస్ చేసేందుకు చంద్రబాబు నాయుడు ప్రణాళిక రూపొందించారు. పార్లమెంట్ బడ్జెట్‌సమావేశాల్లో ప్రత్యేక హోదా అంశాని న్ని తెరపైకి తెచ్చి, హోదా ఇవ్వకుంటే ఓట్‌ఆన్‌అకౌంట్ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులకు దిశానిర్దేశం చేసిన చంద్రబాబు ప్రత్యేక హోదా అంశంపై సీరియస్‌గా పార్లమెంట్లో తమ గళం వినిపించాలని సూచించారు. పార్లమెంట్ సభ్యులతో జరిగిన సమావేశంలో పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ప్రత్యేక హోదాపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత విధానాలపై నిరసనగా దీక్ష చేపట్టాని సిఎం నిర్ణయించగా దీనికి చంద్రబాబు నాయుడు నాయకత్వం వహించాలని కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, పార్లమెంట్ సభ్యులు సూచించారు. దీనిద్వారా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిన అంశం జాతీయస్థాయిలో ఫోకస్ అవుతుందని పలువురు చంద్రబాబు కు సూచించారు. ఈ మేరకు ఫిబ్రవరి 13న ఢిల్లీలో చంద్రబాబు నాయుడు దీక్ష చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ప్రత్యేక హోదా అంశంపై తెలుగుదేశం పార్టీ ఎంపిలు పార్లమెంట్లో సుదీర్ఘంగా పోరాటం చేస్తూ వస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తానే స్వయంగా దీనిపై ఢిల్లీలో దీక్ష చేయాలని నిర్ణయించడం జాతీయ స్థాయి అంశంగా మారింది. ఇప్పటివరకు చంద్రబాబు నాయుడు ధర్మ పోరాట దీక్షలు రాష్ట్రంలో నిర్వహిస్తున్నారు. కానీ కేంద్ర స్థాయిలో ఆయన ఎటువంటి దీక్షలు చేపట్టలేదు. తొలిసారిగా జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసేవిధంగా ఈ దీక్ష చేపడుతున్నారు. దీనికి సంబంధించి తెలుగుదేశం పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 31నుండి ఫిబ్రవరి 13 వరకు పార్లమెంట్ బడ్జెట్‌సమావేశాలు జరగనున్నాయి. అయితే ఈ సమావేశాల్లోనే ఏపికి ప్రత్యేక హోదాను కేంద్రం ప్రకటించాలని, లేకుండా సమావేశాల చివరిరోజైన 13వ తేదీన దీక్ష చేపట్టాలని సిఎంచంద్రబాబు నిర్ణయించినట్లు సమాచారం.

"దుర్గం" తెలుగుదేశం పార్టీలో టిక్కెట్ల కోసం పోటా పోటీ

- టిక్కెట్ నాకేనంటున్న ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి
- కాదు, మా కూటమిలోని వారికేనంటున్న వ్యతిరేకవర్గం

కళ్యాణదుర్గం, జనవరి 27 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా పేరున్న కళ్యాణదుర్గం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని విధంగా టిక్కెట్ల కోసం పోరాటం పోటా పోటీగా సాగుతోంది. సార్వత్రిక ఎన్నికలు మరో మూడు మాసాల్లో జరుగుతున్న నేపథ్యంలో టిక్కెట్ల కోసం ఎమ్మెల్యే అనుకూల, వ్యతిరేక వర్గాల్లో చర్చోపచర్చలు ఊపందుకోవడంతో పాటు ప్రయత్నాలు కూడా ముమ్మరంగా సాగుతూండటంతో కార్యకర్తలు, నాయకుల్లో తీవ్ర గందరగోళం నెలకొంటోంది. స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే హనుంతరాయచౌదరి టిడిపి టిక్కెట్టు నాకేనంటూ విస్పష్ట ప్రకటనలు చేస్తుంటే, ఎమ్మెల్యేకే కాదు అ కుటుంబంలోనే ఎవరికి టిక్కెట్టు రాదని వ్యతిరేకవర్గం చేస్తున్న విస్తృత ప్రచారం సంచలంగా మారుతోంది. ఎమ్మెల్యే హనుమంత రాయచౌదరికి వ్యతిరేకంగా అయనకు అత్యంత సన్నిహితుడుగా, బంధువుగా ఉన్న మాజీ మార్కెట్ చైర్మన్ మోరేపల్లి మల్లికార్జున ఎమ్మెల్యేతో పాటు అయన కుమారుడు మారుతిచౌదరి వ్యవహారశైలిని వ్యతిరేకించి తిరుగుబాటు బావుటా ఎగురవేసారు. ఈయనకు తోడుగా అదే భావజాలంతో ఉన్న కంబదూరు జడ్‌పిటిసి జడ్‌పిటిసి రామ్మోహన్‌చౌదరి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఎంఎల్‌సి పయ్యావుల కేశవ్‌కు అత్యంత సన్నిహితుడు అంకంపల్లి ఉమామహేశ్వరనాయుడు, టిడిపిలో బిసి వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు గోళ్ల బాదన్న కుమారుడు గోళ్ల రమేష్ కూడా వ్యతిరేక వర్గంలో చేరారు. అంతేకాకుండా కళ్యాణదుర్గం మండల కన్వీనర్ డిష్ మురళి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడగట్ట నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ వై.పి.రమేష్, తెలుగుయువత నాయకులు మాదిరెడ్డిపల్లి శ్రీనివాసులు, కంబదూరు మండలంలోని మాజీ ఎంపిపి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ,బ్రహ్మసముద్రం మండలం ఎంపిపి భర్త వన్నూర్‌స్వామి తదితరులు వ్యతిరేకవర్గంకు మద్దతు పలుకుతూ కూటమిగా ఏర్పడి ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి అభ్యర్థిత్వాన్ని బాహాటంగా వ్యతిరేకిస్తున్నారు. వీరే కాకుండా ఇంకా వివిధ మండలాల్లో అంతర్గతంగా అండదండలు అందించే వివిధ స్థాయి నాయకులు కూడా మెండుగానే ఉన్నట్లు తెలుస్తోంది. దీనికితోడు అనంతపురం లోకసభ సభ్యుడుగా పోటీ చేసేందుకు సిద్దపడుతున్న ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి తనయుడు జె.సి.పవన్‌కుమార్‌రెడ్డి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పర్యటించిన పలు సందర్భాల్లో ఎమ్మెల్యే వ్యతిరేక వర్గంతోనే కలసి ప్రచారాలు నిర్వహించడంకూడా చర్చనీయాంశం అవుతోంది. ఎంపిగా గెలవాలంటే కొంతమంది సిట్టింగులకు మార్చాలని జె.సి సూచిస్తున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో కళ్యాణదుర్గంలో కూడా ఎమ్మెల్యే వ్యతిరేక వర్గాన్ని ప్రోత్సహిస్తుండటంతో వారికి జె.సి అండదండలు ఉన్నట్లు కూడా నియోజకవర్గంలో ప్రచారం సాగుతోంది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనంతపురం పర్యటనకు వచ్చిన సందర్భంలో నిర్వహించిన నియోజకవర్గాల సమీక్ష కోసం ముందస్తుగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వాల్మీకి పెడరేషన్ చైర్మన్ బి.టి.నాయుడు అధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేసి, ఇచ్చిన నివేదిక అనంతరం ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షలో కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుమారుడు మారుతి చౌదరి రాజకీయ జోక్యాన్ని ప్రస్తావిస్తూ కాంట్రాక్టులు, వ్యాపారాలు చేసుకోవాలని సూచించడంతో పాటు ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి మెతకవైఖరిని సున్నితంగా మందలించిన సంగతి పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పనితీరుపైనా సిఎం సమీక్షలో అసంతృప్తిని వ్యక్తం చేసారని, ఈ సారి ఎమ్మెల్యేగా కొత్తవారికి అవకాశం కల్పిస్తారన్న అభిప్రాయాలు ప్రచారంలోకి వచ్చాయి. అప్పటి నుండి ఎమ్మెల్యే వ్యతిరేకవర్గ కూటమి టిక్కెట్టు కోసం వివిద రూపాల్లో ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. కూటమిగా ఏర్పడిన మోరేపల్లి మల్లికార్జున, కంబదూరు రామ్మోహన్‌చౌదరి, ఉమామహేశ్వర నాయుడు, గోళ్ల రమేష్‌ల బృందం మార్కెట్ కమిటీ చైర్మన్ దొడగట్ట నారాయణ,కంబదూరు లక్ష్మీనారాయణ తదితరులతో కలసి మూడు రోజుల క్రితం కర్నూలులోని కళ్యాణదుర్గం ఇన్‌చార్జి. బి.టి.నాయుడుకు కలుసుకుని, మోరేపల్లి మల్లికార్జునకు టిక్కెట్టు ఇవ్వాలని అలావీలుకాని పరిస్థితుల్లో తమలోనే ఒకరికి టిక్కెట్టు ఇవ్వాలని అందరు సమిష్టిగా పనిచేసి పార్టీని గెలిపించుకుంటామని అభ్యర్థించినట్లు అ వర్గాలు తెలిపాయి. అలాగే ఒక వేళ బి.సిలకు అవకాశం కల్పిస్తే హత్యకు గురైన సీనియర్ తెలుగుదేశం నాయకుడు గోళ్ల బాదన్న తనయుడు ఎం.టెక్ చదువుకున్న ఉన్నత విద్యావంతుడు అయిన గోళ్ల రమేష్‌కు అవకాశమిస్తే అందరి సహకారంతో విజయం సాధిస్తామని కూడా విన్నవించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ వాల్మీకి ఉద్యోగుల సంఘం నాయకుడుగా ఉన్న డి.ఎన్.మూర్తి జిల్లాలోని టిడిపి నాయకుల పరిచయంతో టిక్కెట్టు కోసం అధిష్ఠానం వద్ద ప్రయత్నిస్తున్నటు కూడా హల్‌చల్ జరుగుతోంది. జిల్లాలో సిఎం ఎక్కడ పర్యటించినా పోలీసుగా తనకున్న పలుకుబడితో ముఖ్యమంత్రిని కలుసుకుంటూ తానుకూడా అభ్యర్థి రేసులో ఉన్నానని ప్రచారం చేసుకుంటున్నారు. ఇలా ఉంటే ఎన్నడూలేని విధంగా ఇటీవల ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత, పేరున్న కాంట్రాక్టర్ సురేంద్ర తన స్వగ్రామం అమిదాలలో ఈనెల 29న జరిగే జాతర పేరుతో వివిధ వర్గాల టిడిపి నాయకులను అహ్వానించడం ప్రత్యేకత చాటుకుంటోంది. అయన కూడా కళ్యాణదుర్గం నుండి రానున్న ఎన్నికల్లో పోటీలో ఉంటారా..? అన్న చర్చలు సాగుతున్నాయి.

భక్తుల బాధల్ని పట్టించుకునే దిక్కెవరు?

శ్రీకాళహస్తిలో పెరిగిన రద్దీ



శ్రీకాళహస్తి, జనవరి 27 ప్రభాతవార్త: చిత్తూరుజిల్లాలోని ఆలయాలకు ఒక్కసారిగా భక్తుల తాకిడి తాకింది. గత 15రోజులుగా భక్తుల తాకిడి లేక వెలవెల బోయిన ఆలయం ఆదివారం భోళాశంకరుని సేవకు భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. ఎటు చూసినా భక్త జనసందడే. శనివారం నుంచి వరుస సెలవులకారణంగా భక్తులు తరలి వచ్చారు. శనివారం రాత్రి నుంచే శ్రీకాళహస్తి పట్టణంలో అతిథి గృహాలు, ప్రైవేటు లాడ్జిలు నిండాయి. సాయంత్రంత రాహుకాల సమయంలో పూజలు చేయించుకొనుటకు ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. అయితే వచ్చిన భక్తుల మనోభావాలకు ఇబ్బంది లేకుండా ఇఓ శ్రీరామరామస్వామి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ తన సిబ్బందిని అప్రమత్తం చేశారు. అయినా దళారుల పని వారిదన్నట్లు మారింది. శ్రీఘ్రదర్శనం అంటూ భక్తుల్ని బురిడి కొట్టించారు. సాధారణంగా వచ్చిన భక్తులకు దేవస్థానంలో వాలినంత బస సదుపాయాల్లేదు. దాంతో లాడ్జిల్లో బస చేయటం అనివాయితి అయ్యింది. ఆదివారం భక్త జనులు తండోపతండాలుగా శ్రీకాళహస్తికి వస్తారని అంచనాలతోనే ఏర్పాట్లు చేపట్టారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. రిపబ్లిక్‌డేకు సెలవులు కావటంతో ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవటంతో భక్తులు సత్వరంగా దర్శనం పూజలు చేయించుకొని తరలివెళ్లారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంతో పాటు పరిసర దేవాలయాలకు కూడా రద్దీ ఏర్పడింది. ఈ నేపధ్యంలో తమిళనాడు, కర్నాటక సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ వైభవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. ఇక్కడ ఇఓ శ్రీరామరామస్వామి భక్తుల సుదర్శనం కోసం ఎన్నో సంస్కరణల్ని చేపట్టారు. కానీ ఆచరణలో ఎన్నో లోసుగులు చోటు చేసుకుంటున్నాయి. కార్యాలయ సిబ్బందిని పర్యవేక్షకులు నియమించినా భక్తుల తిప్పలు, పాట్లు యథాతథంగానే ఉన్నాయనే విమర్శలు ఉన్నాయి. రేణిగుంటాకు నుంచి వచ్చిన ఆయనకు సంవత్సరంగా ఈ ప్రాంతాలు, ఆలయానికి సంబంధించి అవగాహన ఉండటంతో భక్తులకు సుదర్శనం, స్థానికులకు ప్రత్యేక దర్శన సమ యాలు, విఐపిలకు బ్రేక్ దర్శనం సమర్థవంతుగా నిర్వహించే సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. సుదర్శనంతో పాటు ఆలయానికి ఆదాయ మార్గాల్ని కూడా పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకున్నారు. చక్కటి క్యూలైన్లతో పాటు అభిషేకాల భక్తులకు సుదర్శనంతో సాటు సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించుటకు ప్రణాళిక రూపొందించి అమలు చేశారు.

మళ్ళీ దళారుల హవా ప్రారంభం: ఆలయాధికారులు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బంది కల్గకుండా సుదర్శనం, సత్వర దర్శనం అని సంస్కరణలు అమలు చేస్తుంటే ఏళ్ళ తరబడి ఇక్కడి ఆలయానికి వచ్చే భక్తుల మీద ఆధారపడి జీవిస్తున్న వారు తమ పద్ధతుల్ని మానుకోవటం లేదు. దళారీ అవతారాల్ని మానటం లేదు. ఆలయంలో భక్తులను మభ్యపెట్టడం ప్రారంభమైంది. సుదర్శనం అంటూ మళ్ళీ తమ హవా కొనసాగిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ ఉన్నా ఎవరికి వారు అన్నట్లు మారుతోంది.. కొందరు నిత్యం దళారీల్ని తిప్పుతుంటారు. అలాంటి వారు ఎవరన్నది సెక్యూరిటికి, హోం గార్డులకు ఎస్‌పిఎఫ్ దళాలకు తెలియనిది కాదు అయినా చూసి, చూడనట్లు వ్యవహరిస్తున్నారు.



ఢిల్లీకి పయనమైన ఉత్తరాంధ్ర చర్చా వేదిక ప్రతినిధులు

రైల్వే జోన్ ఇవ్వని బిజెపిని తరిమికొట్టండి

విశాఖలో ప్రారంభమైన ఉత్తరాంధ్ర చర్చా వేదిక రైల్ యాత్ర

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త: విభజన హామీలను ఇవ్వకుండా ఏపీ ప్రజలను మోసం చేసిన భారతీయ జనతాపార్టీని తరిమికొట్టాలని ఉత్తరాంధ్ర చర్చా వేదిక ప్రతినిధులు 'జనఘోష' పేరిట విశాఖ రైల్వేస్టేషన్‌లో ఆదివారం హోరెత్తించారు. ఏపీకి ప్రత్యేక హోదాను కేటాయించడంతో పాటు విభజన చట్టం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉత్తరాంధ్ర చర్చా వేదిక ఆధ్వర్యంలో రైల్ యాత్రను చేపట్టారు. ఇందులో భాగంగా విశాఖ రైల్వే స్టేషన్ నుంచి ఆదివారం ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఆందోళనకారులు ఢిల్లీకి పయనమయ్యారు. ముఖ్యంగా విశాఖకు రైల్వేజోన్ ఇస్తామని నిన్న.. మొన్నటి వరకూ డ్రామాలాడిన భారతీయ జనతా పార్టీ ఎంపీ కంభంపాటి హరిబాబు ఆ పార్టీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజులు ప్రస్తుతం నోరు మెదపకపోవడం హాస్యాస్పదమని ఉత్తరా ంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ, విశాఖ రైల్వేజోన్ సాధన సమితి కన్వీనర్, సీపీఐ ఏపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తిలు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అల్లిపురంలోని సీపీఐ కార్యాలయం నుంచి రైల్వేస్టేషన్ వరకూ ర్యాలీగా వెళ్లిన నేతలు, కార్యకర్తలు, అభిమానులు రైల్వేస్టేషన్‌లోని ఎనిమిదవ నెంబర్ ప్లాట్‌ఫారంపై భైఠాయించారు. భారతీయ జనతాపార్టీ విభజన హామీలను తుంగలో తొక్కి ఏపీకి ఆపారమైన దగా చేసిందని, ఇటువంటి పార్టీని బంగాళాఖాతంలో కలపాల్సిందేనని వారు నినాదాలు చేశారు. ఆఖరి బడ్జెట్‌లోనైనా విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ ప్రకటన వుంటోందని భావిస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో బీజేపీ ఏపీ ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకొని తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ నెల 29, 30, 31 తేదీల్లో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహిస్తున్న పోరాటానికి తాము బాసటగా నిలుస్తామని సీపీఐ నేతలు స్పష్టంచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, జనప్రియ వేణు, కాంగ్రెస్ నాయకులు ఇడదాసరి సుధాకర్, వామపక్ష నేతలు జెవి ప్రభాకర్, జెడి నాయుడు, ఏ విమల, రాజాన దొరబాబు, ఎం.రాజబాబు, ఆర్ శ్రీను, ఎస్‌కె రెహమాన్, కె.లక్ష్మణరావు, జి.రాంబాబు, బి.ప్రశాంత్, సిహెచ్ గురుమూర్తి, వై.త్రినాథ్, జి.రవిశంకర్, జనసేన నేత గుంటూరు నర్సింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలను పాటించండి: ఆర్టీఓ డిఎస్ఎన్‌మూర్తి

వీరులపాడు, జనవరి27, ప్రభాతవార్త: లారీ యాజమానులు, చోదకులు ట్రాఫిక్ నిబంధనలు, రవాణా శాఖ ఆదేశాలను పాటించాలని ఆర్టీవో డిఎస్ఎన్‌మూర్తి అన్నారు. వీరులపాడులో జరిగిన లారీ యాజమానుల సంఘం సర్వసభ్యసమావేశంలో ఆయన ప్రసంగించారు. ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి వుండటంతో పాటుగా లారీలకు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు అందుబాటులో ఉండాలన్నారు. ఎంవీఐ ఎస్ సురేష్ నాయక్, లారీ యాజమానుల సంఘం నాయకులు పెదమళ్ల భద్రయ్య, కొఠారు రవి, వేమా సురేష, గోపిశెట్టి వరప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి

తిరుపతి, జనవరి 27 ప్రభాతవార్త: ప్రత్యేక హోదా కోరుతూ ఫిబ్రవరి 1 రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు చలసాని శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో బీజేపీ నాయకులు ఆంధ్రాకు ప్రత్యేక హోదా ఇస్తామని మాయ మాటలు చెప్పడం జరిగిందన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీకి బదులు ఫ్యాకేజీ తీసుకోమన్నారన్నారు. దీంతో కూడా ఏపీకి న్యాయం జరగలేదన్నారు. అధిక నిధులు ఇచ్చి ఆంధ్రాకు మొండి చేయి చూపించడం జరిగిందని తెలిపారు. ఆఖరకు తెలంగాణలోని తొమ్మిది జిల్లాలో కరువు ప్రాంతాలుగా నిధులు ఇచ్చారన్నారు. ఏపీలోని రాయలసీమకు ఒక పైసా కూడా ఇవ్వక పోవడం దారుణమన్నారు. ఏపీలోని కొన్ని పార్టీలు ప్రత్యేక హోదా కోసం తూ.తూ మంత్రంగా పోరాటాలు చేసి భంగపడ్డాయని తెలిపారు. దీనిని పురస్కరించుకుని ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న ప్రత్యేక హోదాపై రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

జయహో బిసి సభ నిర్వహించడానికి చంద్రబాబు అనర్హుడు

పోతిన ధ్వజం



మాట్లాడుతున్న పోతిన వెంకట మహేష్

విజయవాడ సిటి, జనవరి 27, ప్రభాతవార్త: ఎన్నికల్లో బిసిలకిచ్చిన వాగ్దానాలను విస్మరించి మళ్లీ ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జయహో బిసి సభ నిర్వహించడానికి చంద్రబాబు అనర్హుడని జనసేన పార్టీ జాయింట్ కోఆర్డినేటర్ పోతినవెంకట మహేష్ ధ్వజమెత్తారు. ఆదివారం విజయవాడలో ఆయన తన జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిసి సబ్‌ప్లాన్ కు చట్టబద్దత కల్పించి ఏటా పదివేలకోట్లు అంటే ఐదు సంవత్సరాలికి 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు ఆమేరకు నిధులెక్కడ ఖర్చు చేశారో చెప్పాలని నిలదీశారు. 2014 ఎన్నికల్లో బిసిలకు 120 హామీలిచ్చి కనీసం పదిశాతం కూడా హామీలు అమలు చేయలేని టిడిపి పార్టీ జయహో బిసి కాదు వంచన బిసి సభ పెట్టాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సబ్సిడి రుణాల మంజూరులో బ్యాంకు గ్యారెంటి నిబంధన ఎత్తేయాలని డిమాండ్ చేస్తే అదనంగా బ్యాంక్ సబ్సిడీ నిబంధన పెట్టి బిసిల స్వయం వ్యాపారాలను ఈ ప్రభుత్వ హయాంలో దెబ్బకొట్టడం వాస్తవం కాదా అని సూటి ప్రశ్న సంధించారు. చేతివృత్తుల వారికి ఆధునిక పనిముట్లు ఇవ్వకుండా కాలం చెల్లిన నాసిరకం పనిముట్లు ఇస్తూ బిసిలను ఓట్లు వేసే యంత్రాలుగా జెండాలు మోసే కూలీలుగా టిడిపి వాడుకుంటోందని ఆరోపించారు. బిసి యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చిన చంద్రబాబు ఒక సెంట్ భూమి ఇవ్వని చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో బిసి యువత తగురీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ఎంబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఇంతవరకు అత్యంత వెనుకబడిన కులాలకు గుర్తింపు కార్డులు గాని బడ్జెట్‌తో నిధులు కేటాయింపు కాని చేయని టిడిపి ప్రభుత్వం బిసిల ద్రోహి అన్నారు. పూలే విగ్రహాన్ని, బిసి భవన్‌ను రాజధానిలో ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని కూడా గాలికి వదిలేసిన చంద్రబాబు ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బిసిలు తగురీతిలో బుద్ధిచెప ్పడానికి సిద్ధంగా వున్నారన్నారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు బిసి వ్యతిరేకి అని రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తామన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకటేష్, కొరదల శ్రీను, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు నెమలా సంజీవరావు, శ్రీవైష్ణవసంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు తిరునగరి మురళికృష్ణ, రజకసంఘం నాయకులు రాజు, గౌడ సంఘం నేతలు కరుణకుమార్ గౌడ్, యాదవ సంఘం నేతలు కోలా పోతురాజు, పంచకర్ల రామకృష్ణ, తూర్పుకాపు సంఘ నాయకులు దుర్గాప్రసాద్, నగరాల సంఘం నాయకులు తమ్మిన రఘు, మైనార్టి నేతలు అమీర్‌భాష, మిరహుస్సేన్‌లు పాల్గొన్నారు.

భావితరాలకు భవితమే బైబిల్ మిషన్ సేవలు

- అమరావతితో అట్టహాసంగా మహోత్సవాలు ప్రారంభం

- అకాల వర్షంతో సభలకు ఆటంకం.. వెనుదిరిగిన భక్తులు



బైబిల్ మిషన్ మహాసభల్లో ప్రసంగిస్తున్న రెవరెండ్ ఎన్.సత్యానందం, రెవ.జె.శామ్యూల్‌కిరణ్

పెదకాకాని (గుంటూరుజిల్లా), జనవరి 27 ప్రభాతవార్త: భావితరాలకు భవితవ్యాన్ని అందించడమే లక్ష్యంగా బైబిల్‌మిషన్ సేవలు కొనసాగుతున్నాయని ఉపాధ్యక్షుడు, సభల కన్వీనర్ రెవరెండ్ డాక్టర్ జె.శామ్యేల్‌కిరణ్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో కన్నుల పండవగా బైబిల్ మిషన్ మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. దేశ, విదేశాలనుంచి పెద్దఎత్తున విశ్వాసులు వేడుకల్లో పాల్గొని ఆధ్యాత్మిక సంతోషాన్ని పొందేందుకు తరలివచ్చారు. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో సభల ప్రాంగణం సందడిగా మారింది. తెల్లవారుజాము 4 గంటలకు బైబిల్ మిషన్ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ ఎన్.సత్యానందం తొలి ప్రార్థనలతో లాంఛనంగా వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్త్రీల సభల సంగీత బృందం దేవుని భక్తి గీతాలు ఆలపించి భక్తుల్లో ఆధ్యాత్మిక శోభను కల్పించారు. అనంతరం సభల కన్వీనర్ రెవరెండ్ శామ్యేల్ కిరణ్ మాట్లాడుతూ బైబిల్‌మిషన్ సభల నిర్వహణకు గల కారణాలను వివరించారు. ఆహ్వాన సందేశంతో ఆయనప్రసంగించిన వాక్యపరిచర్య భక్తులను విశేషంగా ఆకర్షించింది. మూడురోజులపాటు మహోత్సవాల్లో పాల్గొనడం ద్వారా భక్తులకు ఏడాదిపాటు ఫల భరితమైన దీవెనలు దేవుడు అందిస్తారన్నారు. ప్రకృతి ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ సమిష్టి ప్రార్థనల ఫలితంగా ఆటంకాలు లేకుండా ఉత్సవాలను ఏసుక్రీస్తు నడిపిస్తున్నారన్న ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా వాక్యపరిచర్యలు కొనసాగాయి. ఆధ్యాత్మిక ఆహ్లాద పండుగకు రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించడం అభినందనీయమన్నారు. జాయింట్ సెక్రటరీ రెవ.పి.జాన్‌దేవాస్ సభల ప్రారంగణానికి మరనాత నామస్మరణ చేశారు. బైబిల్ మిషన్ కార్యదర్శి రెవ.డాక్టర్ ఏసురత్నం, రెవ.ఎన్.ఆనంద్‌సుధాకర్, రెవ.సీహెచ్ దేవదాస్, రెవ.ఎన్.జోసెఫ్ శామ్యేల్, రెవ.పి.ప్రవీణ్ ఒనేసిం, రెవ.పి.ఇమ్మానుయేలు దేవదాస్ ప్రసంగించారు. తొలిరోజున 8 లక్షల మంది భక్తులు మహోత్సవాలకు హాజరైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. తెలుగురాష్ట్రాలతోపాటు ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమబెంగాల్, ఢిల్లీ, ముంబయి తదితర రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది భక్తులు తరలివచ్చారు. ఏకకాలంలో భక్తులందరికీ భోజన వడ్డన కార్యక్రమం కొనసాగించారు. సభల్లో స్త్రీల సభల కన్వీనర్ డాక్టర్ జె.ప్రమీలసెల్వరాజ్, రీనాశామ్యేల్, స్టెల్లా, స్వర్ణకుమారిల బృందం క్రైస్తవ భక్తి గీతాలను ఆలపించి అలరించారు. వీరు పాడిన దేవుని భక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సోమవారం తెల్లవారుజాము నుంచి ధ్యానంతోపాటు ఉదయకాల ప్రార్థనలు, వాక్యపరిచయలను సభల కన్వీనర్ రెవ.డాక్టర్ జె.శామ్యేల్‌కిరణ్‌తోపాటు గవర్నింగ్‌బాడీ సభ్యులు పాల్పంచుకోనున్నారు.

అకాల వర్షంతో అవస్థలు.. వెనుదిరిగిన భక్తులు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఆదివారం ప్రారంభమైన బైమిల్‌మిషన్ మహాసభలకు ప్రతికూల వాతావరణం ఆటంకం కల్పించింది. లక్షలాది మంది భక్తులు సభల ప్రాంగణానికి చేరుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం నుంచి వాతావరణంలో మార్పులతో అకాల వర్షం పడింది. దీంతో నిర్వాహకులు ఏర్పాటు చేసిన తాత్కాలిక పందిళ్లలో భక్తులు కూర్చునేందుకు వీలులేకపోవడంతో అవస్థలు పడ్డారు. నిర్వాహకులు కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి వీలులేకుండా పోవడంతో భక్తులు వెనుతిరిగారు. కాగా ఈ సభలు జాతీయ రహదారికి సమీపంలో ఉండటంతో వారంతా రోడ్డుపైకి చేరుకున్నారు. దీంతో గంటలతరబడి ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. చివరకు నిర్వాహకులు సభల వేదికను పెదకాకాని స్వస్థిశాలకు మార్పు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో కొద్దిమంది భక్తులు కాకాని స్వస్థిశాలవైపు ప్రయాణం కావడంతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. పోలీసులు, వాలంటీర్లు ట్రాఫిక్ చక్కదిద్దేందుకు ప్రయత్నాలు చేశారు.

రహస్య జిఓలతో చంద్రబాబు పరిపాలన

మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎద్దేవా



బూత్ కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ధర్మాన

జి.కొండూరు, జనవరి27 (ప్రభాతవార్త): రహస్య జివోలతో చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నట్లు వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎద్దేవా చేసారు. గొల్లపూడి గ్రామంలో మైలవరం నియోజకవర్గస్థాయి బూత్ కన్వీనర్ల శిక్షణా తరగతులు ఆదివారం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాజ్యాంగానికి విరుద్ధంగా సుమారు 2వేల రహస్య జివోలతో అప్రజాస్వామిక పాలన ధర్మాన పేర్కొన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త వసంత వెంకట కృష్ణప్రసాద్ అధ్యక్షలత జరిగిన సమావేశంలో ధర్మాన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో దొడ్డిదారిన రహస్య జివోలను సృష్టిస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. గవర్నర్‌కు కూడా ఈ రహస్య జివోల సంగతి తెలియదన్నారు. ప్రభుత్వ మోసపూరిత హామీలు, తప్పుడు విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళేందుకు బూత్ కన్వీనర్లు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోని దుర్మార్గ తెదెపా పాలనపై సమరశంఖం పూరించాలని ధర్మాన పిలుపునిచ్చారు. ప్రతి బూత్ కన్వీనర్ తమ పరిధిలోని ఓటర్ల జాబితాపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మరో 90 రోజులు బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, నాయకులు కష్టపడితే రాష్ట్రంలో వైయస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని, తద్వారా రాజన్న రాజ్యం సాధించవచ్చన్నారు.

మూడా! ఐదా?

≫ మేరకు అదే స్థాయిలో పావులు కదుపుతున్నారు. తాజాగా పసుపు కుంకుమ పేరుతో మహిళలకు ఇస్తున్న పదివేల రూపాయలు, సెల్‌ఫోన్ ఎన్నికల ముందు చేస్తున్న కార్యక్రమం కావడంతో ఈ పథకం ఎంతవరకు టిడిపికి మేలు చేస్తుందో చూడాలి. రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో జరిగిన ఎట్ హోం కార్యక్రమంలో మరో నేత పవన్ కళ్యాణ్ తో పార్టీ అధ్యక్షుడు కెసిఆర్, వర్కింగ్ ప్రసిడెంట్ కె.తారక రామారావు కూడా మంతనాలు జరపడం చర్చనీయాంశమవుతున్నది. దీనికితోడు కెటిఆర్ గతంలో జగన్‌తో సమావేశమైన విషయం కూడా ఎపి రాజకీయాల్లో పెనుదుమారమే రేపింది. ఎన్నికల సమయంలో ఈ అంశాన్ని టిడిపి అధికంగానే ఉపయోగిం చుకుంటుందని ఇప్పటికే రుజువు అయింది. టిడిపి నేతలు ఆయా సందర్భాల్లో కెసిఆర్-జగన్ మైత్రి అంటూ ప్రచారం సాగిస్తూ, రాష్ట్ర విభజనకు కారకులైన, ఆంధ్రులను ఇష్టానుసారం తూలనా డుతున్న కెసిఆర్ అంటూ విమర్శలు పెంచుతు న్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ఆరోపణలు మరింతగా పెరిగే అవకాశాలున్నాయి. అయితే ఫెడరల్ ఫ్రంట్‌లో భాగస్వామిగా జగన్ పార్టీని కలుపుకొని వెళ్ళే ఎదుకే తమ సమావేశమని టిఆర్ఎస్ చెబుతున్నందున జగన్ కూడా ఇదే విషయంతో ఎపిలో ఈ మీటింగ్‌ను సమర్థించుకునే అవకాశాలు న్నాయి. జాతీయ స్థాయిలో కొత్త ఫ్రంట్‌కు ప్రాధాన్యత వస్తే ఎపికి ప్రత్యేక హోదా దీని ద్వారా సాధించుకోవచ్చని జగన్ పార్టీ నేతలు విశ్వసిస్తున్నారు. ఇదే విషయాన్ని ఎన్నికల ప్రచారంలోనే ప్రస్తావించి, టిడిపి విమర్శలను తిప్పికొట్టేందుకు వినియోగించుకోనున్నారు. ఎపి ఎన్నికల్లో ఈ రెండు పార్టీలే నువ్వా-నేనా అన్న స్థాయిలో ఎన్నికల బరిలో నిలబడినప్పటికీ, పవన్ పార్టీ కూడా వామపక్షాలతో సయోధ్య కుదుర్చుకొని తమపోటీ కూడా కీలకమనే విధంగా పావులు కదుపుతున్నారు.

ఇప్పటికే పవన్ పలు సందర్భాల్లో వామపక్ష నేతలతో సంప్రదింపులు జరిపారు. ఎన్నికల వ్యూహంలో ఆరితేరిన నేతగా పేరున్న చంద్రబాబు నాయుడు తిరిగి విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠం దక్కించుకునేందుకు సరికొత్త ఎత్తులు వేస్తున్నారని, ఈ మేరకు తెలంగాణలో జరిగినట్లుగానే ముందుగానే ఎంఎల్ఏ అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నా యని అంటున్నారు. కొత్త ఎత్తుగడగా గెలవడం కష్టమని భావించిన సిట్టింగ్ ఎంఎల్ఏలకు టికెట్లు నిరాకరిస్తారని, ఈ మేరకు తన సర్వే ఫలితాలను వారికి వివరించి, విజయం సాధించిన తర్వాత కార్పొరేషన్ ఛైర్మన్, లేదా ఇతర పదవులతో సర్దుబాటు చేస్తామని ముందు గానే వారిని సంతృప్తిపర్చే చర్యలు కూడా తీసుకుం టారని అంటున్నారు. ఈ ఎన్నికలు అత్యంత కీలకం అయినందున ఏ అవకాశాలను వదులు కోకుండా చంద్రబాబు చర్యలు ప్రారంభించారని భావిస్తున్నారు. పైగా సరికొత్త సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలతో ప్రచారం సాగిస్తున్నారు. బిజెపితో కయ్యం కూడా తనకు కలిసి వస్తుందని చంద్రబాబు నిర్ణయించుకొని, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నేతృత్వంలో యుపిఎను బలోపేతం చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఢిల్లీకి వెళ్లి ఆయా పార్టీల నేతలతో చర్చించడంతోపాటు జాతీయ నేతలతో విడివిడిగా చర్చలు కూడా జరిపారు. జాతీయ నేతలు కూడా ఎపికి వచ్చి చంద్రబాబుకు మద్దతుగా ప్రచారం సాగించే అవకాశాలున్నాయి. ఇది కూడా ఆయనకు నైతిక బలం చేకూర్చుతుందని అంటున్నారు. అయితే ప్రభుత్వ వ్యతిరేకత, వాగ్దానాల భంగం వంటి అంశాలు తనకు ఉపకరిస్తాయని, ప్రజలు చంద్రబాబు పట్ల వ్యతిరేకంగా ఉన్నారనేది జగన్ పార్టీ నేతల అభిప్రాయంగా ఉంది. ఈ అంశాలే తమను గెలిపించి, జగన్‌ను ముఖ్యమంత్రిని చేస్తాయని విశ్వసిస్తున్నారు.

బిజెపి-కాంగ్రెస్‌ల పరిస్థితి ఏమిటి

ఆంధ్రప్రదేశ్‌లో 2019 ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమటనే విషయంపై ప్రత్యేక చర్చ జరుగుతున్నది. తెలంగాణలో కాంగ్రెస్-టిడిపి పొత్తు వల్ల ప్రయోజనం కలుగునందున ఎపిలోనూ వాటి మధ్య సయోధ్య వద్దని భావించి, విడివిడిగానే పోటీకి సిద్ధమయ్యారు. చంద్రబాబు అభిష్టాన్ని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీకూడా అంగీకరించారు. అయితే పొత్తులు లేకుంటే ఈ దఫా కూడా ఎపిలోకాంగ్రెస్‌కు కష్టకాలమని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇక బిజెపి కూడా ఈఎన్నికల్లో స్వంతంగా పోటీకి దిగి, తమ బలం పెంచుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నది. మూడు ప్రాంతీయ పార్టీలు పోటీపడుతున్న ఎపి ఎన్నికల్లో జాతీయ పార్టీలు అయిన బిజెపి, కాంగ్రెస్ సత్వరమే అసెంబ్లీలో గెలుపొంది, ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన బలాన్ని సాధించుకోవడం అంత సులువుకాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

కాగా పవన్ కళ్యాణ్ ఆవేశపరమైన నిర్ణయాలు కాకుండా ఆచుతూచి వ్యవహరిస్తే ఎపిలో కీలక శక్తిగా మారే అవకాశాలున్నాయని ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాని పరిస్థితి ఏర్పడితే జనసేన నిర్ణాయక పాత్ర వహించే అవకాశాలను రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అయితే బహుపార్టీల పోటీ వల్ల ఓట్ల చీలక పెరిగడం వల్ల లాభించే పార్టీకి అధిక సీట్లు రావడం తథ్యమని అది ఏ పార్టీకి అనుకూలంగా మారుతుందో రాబోయే రోజుల్లో జరిగిన పరిణామాలే ఫలితాలను నిర్ణయించనున్నాయి.

కందుల పాదయాత్రకు ఉప్పెనలా పల్లె ప్రజలు

పాదయాత్రకు మార్కాపురం పట్టణ వైశ్యుల సంఘీభావం

మార్కాపురం, జనవరి 27, ప్రభాతవార్త: మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాద యాత్రకు పల్లె ప్రజలు ఉప్పెనలా తరలివస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా పెద్ద ఎత్తున ఎదురేగి స్వాగ తిస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు. మార్కా పురం మండలం గజ్జలకొండలో కందుల పాద యాత్రకు ప్రజలు పోట్టెత్తారు. మహిళలు, యువ కులు కహదారికి ఇరువైపుల పూల జల్లులు కురిపిస్తూ ముంచెత్తారు. పాదయాత్రకు నాయకులు, కార్యకర్త లు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి కందులను ఆశీర్వదిస్తూ రెట్టింపు ఉత్సాహాన్నిస్తున్నారు. రహదారి వెంబడి కూలీలును, రైతులను కలుసుకుంటూ స్థితిగతులను అడిగి తెలుసుకుంటూ కందుల ముందుకు సాగుతున్నారు. సిఎం చంద్రబాబు జిందాబాద్, కందుల నారా యణరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలతో గజ్జలకొండ మార్మోగింది. టిడిపి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి ప్రజలు అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. రెట్టింపు ఫించన్‌తో అవ్వ, తాతల జీవనోపాధికి ఇబ్బంది లేదని, సిఎం చంద్రబాబునాయుడు ఇంటికి పెద్ద కొడుకుగా అండగా నిలుస్తున్నాడని టిడిపి ప్రభుత్వాన్ని ఆదరించాలంటూ ప్రజలకు అభివానం చేస్తూ సాగుతున్నారు. అన్ని వర్గాల నుంచి కందుల పాద యాత్రకు అనుహ్యస్పందన లభిస్తుంది. మార్కాపురం పట్టణ ఆర్యవైశ్యులు గజ్జలకొండలో కందులను కలిసి పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. మున్సిపల్ ఛైర్మన్ వక్కలగడ్డ రాధికామల్లికార్జున్ నేతృత్వంలో భారీ స్థాయిలో ఆర్యవైశ్యులు రెండు కిలోమీటర్లు పాదయాత్రలో పాల్గొన్నారు. గజ్జలకొండలో మాజీ కన్వీనర్ నారు వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ప్రజలనుద్దేశించి మాజీ ఎమ్మెల్యే కందుల మాట్లాడారు. పశ్చిమ ప్రాంత వరప్రసాదిని వెలిగొండ ప్రాజెక్టు తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. 2019 మే నాటికి వెలిగొండ సొరంగ నిర్మాణాలను పూర్తి సాగునీరు ఇచ్చి పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం తథ్యమన్నారు. వెలిగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించి సిఎం చంద్రబాబు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేసి నీరివ్వాలన్న సంకల్పంతో నిత్యం గుత్తేదారుల తో, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షలు నిర్వహిసు ్తన్నారన్నారు. నియోజకవర్గంలో నెలకొనే మంచినీటి సమస్యను శాశ్వతంగా పారద్రోలేందుకు రాష్ట్ర ప్రభుత ్వం రూ 265కోట్లు మంజూరు చేసిందని, ఆ నిధులతో త్వరలోనే పనులు చేపట్టి నిర్ణీత వ్యవధిలోపు పూర్తి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. నాలుగేళ్ళు కరువుతో అల్లాడి పోతున్న రైతన్నలను ఆదుకునేందుకు సుమారు రూ 120కోట్ల మేరకు పంట నష్ట పరిహారం ఇప్పిం చానని, ఈ ఏడాది కూడా మరో 50కోట్లు మంజూరు కానున్నాయన్నారు, కైతు రథం పథకం క్రింద సబ్సిడీపై ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులో సరఫరా చేయడంతో పాటు రైతు రుణ మాఫీతో చేసి ఆదుకున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన టిడిపిని ఆదరించి తిరిగి అధికారంలోకి తీసుకురావడం ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. నాలుగున్న రేళ్ళ టిడిపి హయాంలోని నియోజకవర్గాన్ని అని ్న విధాలుగా అభివృద్ధి పనులతో ఆదర్శంగా తీర్చి దిద్దానని, ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, తారు రోడ్లు వేసి రహదారి వ్యవస్థను అభివృద్ధి చేయడం జరిగిందనా ్నరు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. ఆర్థిక లోటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని సిఎం చంద్రబాబు ప్రగతి పథంలోకి తీసుకువెళ్తున్నారన్నారు. చంద్రన్న భీమా, చంద్రన్న పెళ్ళికానుక, ఎన్టీఆర్ భరోసా, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద వర్గాల అభ్యున్నతికి టిడిపి ఎనలేని కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన పింఛన్లను ఐదు రెట్లు పెంచడంతోపాటు ఇటీవల సిఎం చంద్రబాబు ఆ పెన్షన్ రెట్టింపు చేసి అవ్వ, తాత, వితంతవు, దివ్యాంగులను ఆదుకునే పెద్ద కొడుకుగా నిలిచార న్నారు. రైతు దుస్థితిపై తీవ్రంగా పరిగణిస్తున్న ప్రభుత్వం రానున్న బడ్జెట్‌కు రైతు సంక్షేమంకోసం కొత్త పథకానికి శ్రీకారం చుట్టేందుకు సిఎం చంద్రబాబు సన్నాహాలు చేస్తున్నారన్నారు. మంచినీటి సమస్యను అధిగమించేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి దాహార్తి తీర్చి ఆదుకోవడం జరు గుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నందున టిడిపిని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆదరించి మళ్ళీ అధికారంలోకి తీసుకు రావాలని అభ్యర్థించారు. గజ్జలకొండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. అడుగడున పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ కందులను ఆశీర్వదించి సాగనంపుతు న్నారు. యాదవ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ బిసిల అభ్యున్నతికి టిడిపితోనే సాధ్యమని, యాదవ సామాజిక వర్గానికి సిఎం చంద్రబాబు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్‌ను చేస్తే, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి యాదవ సామాజిక వర్గానికి చెందిన కాకర్ల శ్రీనివాసుల యాదవ్‌కు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని కట్టబెట్టి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారన్నారు. టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు వక్కలగడ్డ మల్లికార్జునరావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దారని, గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ప్రజా మన్ననలు పొందుతున్నారన్నారు.



గజ్జలకొండలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

రానున్న ఎన్నికలో నిరంతరం కష్టపడే కందుల నారాయణరెడ్డి గెలి పించేందుకు టిడిపిని ఆదరించాలన్నారు. మార్కా పురం, పొదిలి మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీని వాసుల యాదవ్, చప్పిడి రామలింగయ్య, మండల కన్వీనర్లు గొలమారి నాసర్‌రెడ్డి, జాన్, ఎంపిపి ఏసుదాసు, జిల్లా బిసి నాయకులు కంచెర్ల కాశయ్య, టిడిపి నాయకులు నాసర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి రామిరెడ్డి, కందుల సుబ్బారెడ్డి, సిబిఎన్ ఆర్మీ టీమ్ లీడర్ బండారు బాబు, షాధీఖాన కమిటీ ఛైర్మన్ మయూరి కాశిం, తదితరులు పాల్గొన్నారు.



పులి అవయవాల అవశేషాలను పరిశీలిస్తున్న అటవీ అధికారులు

పెద్దపులి హంతకుల అరెస్టు

మంచిర్యాల, జనవరి 27, ప్రభాతవార్త: మంచిర్యాల జిల్లా మందమ ర్రి పట్టణంలో రామన్‌కాలనీలో లభ్యమైన పులిచర్మం కేసు చిక్కుముడి వీడింది. ఇందులో మంచిర్యాల జిల్లా శివ్వారం గ్రామానికి చెందిన దండవేణి సాయిలు అనే వ్యక్తి పులిని హతమార్చినట్లు తేలిందని అటవీ అధికారులు వెల్లడించారు. ఈమేరకు అతడికి సహకరించిన ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు మంచిర్యాల ఫారెస్ట్ డివిజినల్ ఆఫీసర్ జెవి రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం...పెద్దపులి కేసులో శుక్రవారం దండవేణి సాయిలును అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పులిని హతమార్చిన ప్రాంతమైన శివ్వారంలో అవయవాలను, నమూనాలను సేకరించారు. పులి హత్యకేసులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వన్యప్రాణుల హతమార్చేందుకు విద్యుత్ తీగలను అమర్చగా ఆ తీగలకు పెద్దపులి తగిలి మరణించిందని వారు తెలిపారు. ఇందులో శివ్వారం గ్రామానికి చెందిన తోకల బుచ్చిరాజం, తోకల మల్లయ్య పాత్ర కూడా ఉందని సాయిలు చెప్పినట్లు వెల్లడించారు. ఈ మేరకు పెద్దపులి చర్మం వలిచిన ప్రదేశం, కరెంటు తీగలు అమర్చిన స్థలం, పులి కాళ్లను పడేసిన స్థలంతో పాటు పులి గోర్లను దాచిన స్థలాన్ని కూడా నిందితుడు దంతవేణి సాయిలు శుక్రవారం చూపించాడన్నారు. మందమర్రి రామన్‌కాలనీకి చెందిన అయిలవేణి అంజయ్య పులి చర్మాన్ని విక్రయించేందుకు మంచిర్యాలకు చెందిన నర్సింగోజుల రవీందర్, పెద్దపల్లి జిల్లాకు చెందిన మేకల నర్సయ్య, మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన బిచుపల్లి కొమురయ్య, గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన పూర్ణ, మందమర్రి రామన్‌కాలనీకి చెందిన అయిలవేణి సాగర్ సహకారం తీసుకున్నట్లు తెలిపారు. కాగా ఇందులో మేకల నర్సయ్య, బీచుపల్లి కొమురయ్య, నర్సింగోజుల రవీందర్, దండవేణి సాయిలును ఆదివారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పరారీలో ఉన్నవారిని త్వరలోనే పట్టుకుంటామని ఎఫ్‌డిఓ జెవి రావు తెలిపారు.

ఖైదీల ములాఖత్‌లపై ఆంక్షల ఎత్తివేత

ఫోన్ సంభాషణలపై కూడా పరిమితి తొలగింపు

సైదాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: ఖైదీలకు తెలంగాణా జైళ్ల శాఖ తీపి కబురు అందించింది. ఖైదీల ములాఖత్‌లపై ఇప్పటి వరకు ఉన్న పరిమితిని ఎత్తివేస్తున్నట్లు జైళ్ల శాఖ డిజి వి.కె.సింగ్ ప్రకటించారు. ఇప్పటి వరకు వారంలో రెండు సార్లు మాత్రమే ఖైదీలకు ములాఖత్ ఉంది. అయితే ఈ ఆంక్షలను తొలగిసు_్తన్నట్లు డిజి ప్రకటించడంతో ఖైదీలు ఎన్నిసార్లయినా తమ కుటుంబ సభ్యలను ములాఖత్‌లో కలుసుకోవడానికి అవకాశ ం ఏర్పడిం ది. జైళ్లలో ఉండే ఖైదీలు తమ కుటుంబ సభ్యలకు దూరంగా ఉండడం వల్ల మానసికంగా వారు ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిజి వి.కె.సింగ్ తెలిపారు. అదేవిధంగా జైళ్ల నుంచి ఖైదీలు తమ కుటుంబ సభ్యలతో ఫోన్‌లో మాట్లాడడంపై కూడా ఇప ్పటి వరకు ఉన్న ఆంక్షలు తొలగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఖైదీల క్యాంటీన్ ఖర్చుల పరిమితిని కూడా రూ.2,500 నుంచి రూ.10వేలకు పెంచాలనే ప్రతిపాదన ఉన్నట్లు డిజి తెలిపారు.

పార్టీతో కలిసి పనిచేసే అంశంపైనే చర్చించాం

- జగన్‌తో చర్చలు జరపడంపై దగ్గుబాటి
- రైతు రుణమాఫీకి డబ్బుల్లేవుగానీ.. మహిళలకు పోస్ట్‌డేటెడ్ చెక్కులా?

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: వైఎస్సార్సీ పార్టీతో కలిసి పనిచేయడానికి తన కుమారుడు హితేష్ నిర్ణయించారని దగ్గుపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. అందుకోసమే వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ మోహ న్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. ఆదివారం లోటస్ పాండ్‌లోని జగన్ నివాసంలో భేటి అయన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీతో కలిసి పనిచేసే అంశంపై మాత్రమే చర్చించామని, ఎప్పుడు చేరేది త్వరలోనే వెల్లడించనున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా పరుచూరు టికెట్ గురించి చర్చించారా? అన్న ప్రశ్నకు పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. తన సతీమణి పురందేశ్వరీ రాజకీయాల్లో ఉంటే బిజెపిలోనే కొనసాగుతారని తెలిపారు. లేకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటారన్నారు. అది ఆమె వ్యక్తిగత అంశం అన్నారు. ఏపిలో ప్రభుత్వ పనితీరు గాడి తప్పిందని విమర్శించారు. డబ్బుల్లేవంటూ దీక్షల పేరుతో కోట్లాది రూపాయలను ఖర్చు చేయడం సరికాదన్నారు. రాజకీయాల్ల బిడ్డల అభిప్రాయం ప్రకారమే ఉండాలని ఏమీ లేదని, బిజెపిలోని పెద్ద కూడా, రాజకీయాల్లోనే కొనసాగాలని పురందేశ్వరీ సూచించారు. వైఎస్ జగన్ మీడియా ఇంటర్వ్యూలు, సుదీర్ఘ పాదయాత్రను గమనిస్తున్నానన్నారు. ఒక పార్టీ నడపటం ఎంత కష్టమో నాకు తెలియదన్నారు. ఇన్ని సంవత్సరాలు ఒక వ్యక్తిగా ఎన్నో కష్టాలు ఓర్చి, పార్టీని నడుపుతున్న తీరు నాకున్న అనుభవంతో ఎంతో కష్టమైన పని అన్నారు. జగన్ కష్టానికి దేవుడు ఫలితాన్ని చూపిస్తారని భావిస్తున్నానన్నారు. వైఎస్ జగన్ ప్రవర్తన గురించి ఎన్నో పుకార్లు సృష్టించారన్నారు. ఆయనతో మాటా ్లడాక అవన్నీ ఒక పథకం ప్రకారం ప్రత్యర్థులు చేస్తున్నవేనని దగ్గుపాటి తెలిపారు. డబ్బులు లేవని అంటూనే లక్షల అకౌంట్లలో డబ్బులు తెస్తున్నారని, ఇంత వరకు రైతు మాఫికి 4,5 విడతల డబ్బులు ఇవ్వలేదు, కానీ పోస్ట్ డేటెడ్ చెక్కుల ద్వారా డ్వాక్రా సంఘాల మహిలలకు డబ్బులు ఇస్తామంటున్నారు. పార్టీలో చేరేది ఎప్పుడు అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ మా శ్రేయోభిలాషులు, హితులు అందరితో మాట్లాడాలని దగ్గుబాటి తెలిపారు. వైసిపితో పనిచేస్తున్నామనే సంకేతం ఇవ్వాలనే వచ్చామని దగ్గుబాటి వెంకటేశ్వరరావు తెలిపారు.

ధనార్జనే ధ్యేయంగా కల్తీ కల్లు తయారీ

సొసైటీల నుండి కాంట్రాక్టర్ల చేతిలోకి కల్లు దుకాణాలు

'మామూళ్లు'గా తీసుకుంటున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: కల్తీ కల్లు ఏరులై పారుతోంది. కల్లు ప్రియుల అలవాటునే అసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు మరింత రెచ్చిపోతున్నారు. స్వచ్ఛమైన కల్లుకు బదులు వివిధ రకాల ప్రాణాంతకర మత్తు పదార్థాలను కలుపుతూ కల్లు వ్యాపారులు కృత్రిమ కల్లును తయారు చేస్తూ వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అల్పజోలం, డైజోపామ్ వంటి మత్తు రసాయన పదార్థాలను ఇటీవల ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతుల పేరిట వ్యాపారులు తమ రాజకీయ పలుకుబడితో కల్తీ కల్లు విక్రయాలు సాగిస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ అటువైపుగా చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

నగరంలో ఈత, తాటి చెట్లు లేవు. ఇతర జిల్లాల్లో సొసైటీలకు కేటాయించిన ఈత, తాటి చెట్ల నుంచి గీసిన కల్లును నగరానికి తీసుకొచ్చి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. అయితే కొన్ని దుకాణాల నిర్వహకులు మత్తు పదార్థాలతో కల్తీ చేస్తూ విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కల్తీ వ్యాపారులు కొంతకాలం పాటు తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ సాగుతోంది. ఏడాది క్రితం ప్రభుత్వ ఆదేశాలతో కల్తీ కల్లు తయారీపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేశారు. కల్తీ కల్లులో ప్రధానంగా వాడే మత్తు పదార్థాల సరఫరాపై నిఘా పెట్టి దాడులు నిర్వహించారు. అప్పట్లో కల్తీ కల్లులో కలిపే మత్తు మందులను సరఫరా చేసే వారిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకొని పెద్ద మొత్తంలోనే ముడి సరుకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో కొద్ది రోజుల పాటు కల్తీ కల్లు వ్యాపారం తగ్గింది. ఇటీవల ఈ మధ్యే వ్యాపారం మరింత పెరిగింది.

పగలంతా పనిచేసి ఆలసిన కష్టజీవులు అలసటను అధిగమించేందుకు కల్లు తాగుతుంటారు. దీనిని అధనుగా భావిస్తున్న పలువురు కల్లు వ్యాపారులు మత్తు పదార్థాలతో కృత్రిమ కల్లును తయారు చేస్తూ ప్రజలకు అంటగడుతున్నారు. కొందరు కల్తీ కల్లుకు బానిసలవుతున్నారు. అలవాటు పడిన వారు మానసికంగా, శారీరకంగా కుంగి పోతున్నారు. కొన్ని సందర్భాల్లో మత్తులో ఏం చేస్తున్నారో తెలియక పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు. ఈ కల్తీ కల్లు దొరకని సమయంలో మానసికంగా కుంగిపోతూ ఎందరో ఆసుపత్రుల పాలైన సంఘటనలు అనేకం జరిగాయి. అయినా కల్తు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువవుతోంది. జనాన్ని మత్తులో చిత్తు చేసేందుకు కల్లులో అల్ప్రాజోలం, డైజోఫామ్, క్లోరో హైడ్రెడ్ లాంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలను వ్యాపారులు ఉపయోగిస్తూ కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. గతంలో కల్తీ కల్లు తయారీలో వ్యాపారులు డైజోఫామ్, క్లోరో హైడ్రెడ్ లాంటి మత్తు పదర్థాలను ఉపయోగించేవారు. నగరంలో 40సొసైటీ కింద 104 దుకాణాలు నిర్వహిస్తున్నారు. అయితే సొసైటీల కింద నడవాల్సిన దుకాణాలపై కొందరు బడా కాంట్రాక్టర్లు కల్లు దుకాణాలపై కన్నేసి వాటిని కైవసం చేసుకున్నారు.

కల్లు దుకాణాలపై మాఫియా పెత్తనం

నగరంలో ఉన్న కల్లు దుకాణాలు వృత్తిదారుల సొసైటీలుగా ఏర్పాటు చేసుకుని నిర్వహించేవారు. ఇటీవల కాలంలో కాంట్రాక్టులు వీటిపై కన్నేసి భారీగా లాభాలు ఘటించేందుకు ఎత్తులు వేసి సొసైటీ సభ్యులను మభ్యపెట్టి తమకు దుకాణాలు అప్పగిస్తే నెలవారీగా నగదు ముట్టజెప్పుతామని హామీ లిస్తూ కల్తీ కల్లు విచ్చలవిడిగా తయారు చేస్తూ కోట్ల రూపాయలు దండు కుంటున్నారు.నిజమైన లబ్దిదారులకు చెందకుండా తామే గీత కార్మికులమే తరహాలో చెల్లిమణి అవుతూ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. కొందరు స్దానిక సొసైటీ సభ్యులు కాసుల కక్కుర్తి పడి ఇతర సభ్యలకు ద్రోహం చేస్తునా ్నరని మండిపడుతున్నారు.కల్తీ కల్లు లేకుండా చెట్ల నుంచి తెచ్చిన కల్లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని,ఇతర రసాయన పదార్దాలు మిక్స్ చేయవద్దని పలుమార్లు హెచ్చరించిన వారు అదే దారిలో వెళ్తూ అమాయకుల ఆరోగ్యాన్ని హరింపచేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. ప్రజలకు మత్తు అలవాటు చేసి,తాగేవాడిదే తప్పునట్లుగా మాట్లాడుతూ కల్లు దుకాణాలు నిర్వీర్య ్యం చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.తాజాగా నగరంలో రాంనగర్, బహదూర్‌పురాలో కల్తీ కల్లు అమ్ముతున్నారనే ఆరో పణలపై అధికారులు మూసివేశారని,అదే తరహాలో మిగతా కల్తీ కలిపే దుకాణాలను కూడ బంద్ చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రియాంకకు బైపోలార్ డిజార్డర్

బిజెపి ఎంపి సుబ్రహ్మణ్యస్వామి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 27: ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న ప్రియాంక గాంధీకి ఓ వ్యాధి ఉందని బిజెపి నాయకుడు ఎంపి సుబ్రహ్మణ్యస్వామి ఆరోపించారు. తన



తన ట్విట్టర్ ఖాతా ద్వారా ప్రియాంక బైపోలార్ డిజార్డర్ అనే సమస్యతో బాధపడుతున్నారని, అది ఆమె హింసాత్మక క్యారెక్టర్‌ను తెలియ జేస్తోందని అన్నారు ఈ వ్యాధి ఉన్నవారు ప్రజా జీవితంలో పనిచేయ లేరన్నారు. సంతోషం మరీ క్కువైతే తీవ్ర భావోద్వేగానికి లోను కావడం, బాధగా ఉన్నపుడు తీవ్రంగా కుంగిపోవడం వంటివి చేస్తారన్నారు. ఆమె ప్రజలను కొడతారని పేర్కొన్నారు. అంతకుముందు బీహార్‌మంత్రి వినోద్ నారాయణ్‌ఝా మాట్లాడుతూ ప్రియాంక గాంధీ ముకం అందంగా ఉన్నంత మాత్రాన రాజకీయాల్లో ఆమెరాణించలేరని వ్యాఖ్యానించారు.మరో బిజెపి నేత సుశీల్‌మోడీ ఆమె ఓ కళంకిత వ్యక్తికి భార్య అని అన్నారు. బూకబ్జా కేసుల్లో దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు వాద్రాను విచారించాయని గుర్తుచేసారు. కాగాప్రియాంకగాంధీని తూర్పు ఉత్తరప్రదేశ్‌ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆమె వచ్చేనెల 4వ తేదీ బాధ్యతలుచేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ప్రియాంకగాంధీపైన బిజెపినేతలు విమర్శలు పదేపదే గుప్పిస్తుండటంతో రాహుల్ ఒకదశలో పూర్తి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. కాగా కుంభ్‌మేళాలో మౌని అమావాస్య వచ్చేనెల 4వ తేదీన సోదరుడు రాహుల్‌తోకలిసి పవిత్రస్నానం ఆచరిస్తారు. అది వీలుకానిపక్షంలోమూడవ షహిస్నాన్‌గా పిలిచే బసంతపంచమి రోజున పుణ్యస్నానం ఆచరించి అదేరోజు పార్టీ ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించే ఛాన్స్ కనిపిస్తున్నది. గతంలో కూడా 2001లో సోనియాగాంధీ కుంభమేళాకు వచ్చారు. అప్పటినుంచి వారి కుటుంబానికి కుంభమేళాకకు ఎవరూ హాజరుకాలేదు. తాజాగాప్రియాంకగాంధీ అంశం ఎలాంటి మలుపులుతిరుగుతుందో చూడాలి. బాధ్యతలు స్వీకరించాక ప్రియాక రాష్ట్రాల్లోపర్యటించేటట్లు ప్రణాలిక వేస్తున్నారు. బహిరంగసభలతో ఆకట్టుకునేలాచేస్తున్నారు.

దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్



హైటెక్స్ కన్వెన్షన్‌లో ఎన్టీఆర్ బయోగ్రఫీ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతి రాజు, ఎన్టీఆర్ కుమారుడు రామకృష్ణ

కేంద్ర మాజీమంత్రి అశోక్‌గజపతిరాజు

మాదాపూర్, జనవరి 27, ప్రభాతవార్త: దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి నందమూరి తారకరామారావు అని, తెలుగు భాష సంస్కృతి ఉన్నంతకాలం ఎన్‌టిఆర్ పేరు చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని పార్లమెంటు సభ్యుడు, మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు అభిప్రాయపడ్డారు. దివంగత నందమూరి తారకరామారావుపై రిటైర్డు ఐఆర్‌ఎస్ అధికారి కె.చంద్రహాస్, రిటైర్డు ఐఎఎస్ అధికారి డాక్టర్ కె.లక్ష్మినారాయణలు కలిసి ఆంగ్ల భాషలో రచించిన 'ఎన్‌టిఆర్ ఆటో బయోగ్రఫీ' పుస్తకాన్ని ఆయన ముఖ్య అతిధిగా హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ వంటి మహోన్నత వ్యక్తులు అరుదుగా ఉంటారని, ఆయన సినిమారంగంతోపాటు రాజకీయరంగంలో సైతం ఎంతగానో రాణించారన్నారు. తమలాంటివారికి ఎన్‌టిఆర్ స్ఫూర్తిదాయకమని, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఎన్‌టిఆర్ అందరికీ ఆదర్శంగా తన జీవితాన్ని కొనసాగించారన్నారు. ఎన్‌టిఆర్ అడుగుపెట్టిన ప్రతి రంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్నారని, ఆయన జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాల్సి వుంటుందన్నారు. ఎన్‌టిఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జీవిత చరిత్రను మొదటిసారి ఆంగ్లభాషలో అందుబాటులోకి తీసుకురావడం హర్షనీయమన్నారు. ఎన్‌టిఆర్ జీవితంలోని విశేషాలను తెలుగువారితోపాటు ప్రపంచవ్యాప్తంగా అందరికీ అందుబాటులోకి తీసుకురావడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. ఎన్‌టిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన పేరును ఇనుమడింపజేసేందుకు పాటుపడతామని పేర్కొన్నారు. రచయితలిద్దరు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ వంటి మహోన్నత వ్యక్తిత్వం గల వారు చాలా అరుదుగా ఉంటరాని, తాను అనుకున్న సాధించేవరకు విశ్రమించని యోధుడుగా ఎన్‌టిఆర్ చరిత్రలో మిగిలిపోతారన్నారు. ఎన్‌టిఆర్‌మీద ఉన్న అభిమానానికి గుర్తుగా తాము ఆయన జీవిత చరిత్రను ఆంగ్లంలో రాశామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ నేత నారాయణ, మాజీ డిజిపి దొర తదితరులు పాల్గొన్నారు.

ఏదీ ఉక్కుపాదం!

పెట్రోల్ బంకుల్లో తూతూమంత్రంగా తనిఖీలు

మీటర్ మోసాలతో వినియోగదారులను ముంచుతున్న నిర్వాహకులు

తనిఖీలు జరిగినా..కేసుల నమోదు కాకపోవడంతో పలు విమర్శలు

సమాచారాన్ని ముందస్తుగా చేరవేస్తున్నట్లు సిబ్బందిపై అనుమానాలు



హైదరాబాద్,జనవరి 27,ప్రభాతవార్త: వాహనాలు పెరిగాయి..పెట్రో ఉత్పత్తుల వాడకమూ పెరిగింది. ప్రస్తుతం ధనిక పేద అనే తేడా లేకుండా పెట్రోల్, డీజిల్, ప్రతి ఒక్కరికీ నిత్యావసరాలుగా మారాయి.ప్రతి ఒక్కరూ ఏదోఒక వాహనం వినియోగిస్తూనే ఉనా ్నరు. వాటితో పాటు రవాణాకోసం నగర వ్యాప్తంగా అనేక రకాల వాహనాలు తిరుగతాయి. దీంతో ఇంధన వినియోగం రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతుంది. ఈక్రమంలో వినియోగదారుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న కొందరు పెట్రోల్ బంక్ డీలర్లు, బంకుల యజమానులు అక్రమాలకు పాల్పడుతూ వినియోగ దారులను మోసం చేస్తున్నారు. తూనికలు కొలతల అధికారుల లెక్కల ప్రకారం హైదరాబాద్,రంగారెడ్డి పరిధిలో 500లకు పైగా పెట్రోల్ బంకులు ఉంటే అందులో హైదరాబాద్‌లో 178కాగా, రంగారెడ్డి పరిధిలో దాదాపు 330వరకు ఉంటాయి. ట్యాంపరింగ్ చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారన్న ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తుండటంతో ఇటీవలఉన్నతాధికారులు ఆదేశాలతో తూనికలు కొలతల అధికారులు ముమ్మర దాడులు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో 8పెట్రోల బంకుల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు 5లీటర్ల పెట్రోల్‌కు 25ఎంఎల్ తక్కువగా ఉన్నట్లు గుర్తించి మూడు బంకులపై కేసులు నమోదు చేశారు. అదే రోజు హైదరాబాద్ పరిధిలోని 10పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి కేసు నమోదు కాలేదు. దీంతో పలువురు వినియోగదారులు కేసులు నమోదు కాకపోడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ బంకుల నిర్వాహకుల సమాచారాన్ని ముందుగా చేరవేదయం వల్లే ఎలాంటి కేసులు నమోదు కాలేదని అరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు దాడులకు బయలుదేరేముందు నిర్వాహకులకు సమాచారాన్ని చేరవేయడంగానీ, క్రింది స్థాయి సిబ్బంది ద్వారా కానీ సమాచారం వెల్లడంతో బంక్‌ల నిర్వాహకులు మీటర్లను సెట్ చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.

బంకుల్లో కనిపించని కొలమానాలు..

హైదరాబాద్ పరిధిలోని పెట్రోల్‌బంకుల్లో సగానికిపైగా అసౌకర్యాల మధ్య నడుస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా బంకుల్లో కొలమానాలు లేని పరిస్థితి కనిపిస్తుంది.పెట్రోల్ డీజిల్ పోయించుకునేటప్పుడు వినియోగదారుడికి కల్తీ జరిగినట్లు అనుమానం వచ్చినా, తక్కువ కొట్టినట్లు అనిపించినా చెక్ చేసుకునేందుకు ప్రతి బంకులోనూ నిర్వాహకులు పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి. నిబంధనల ప్రకారం ఫిల్టర్ టెస్ట్ పేపర్‌ను ,డెన్సిటీ హైడ్రోమీటర్, 5లీటర్ల కొలమానం ప్రతి బంకులో అందుబాటులో ఉంచాలి. ఏవినియోగదారుడు అడిగినా నిర్వాహకులు తప్పనిసరిగా వీటిని అందజేయాలి. కానీ ఎక్కడా ఆయా పరికరాలు అందుబాటులో ఉండని పరిస్థితి ఉంది. ఒకవేళ ఎవరైనా వినియోగదారుడు తప్పనిసరిగా కావాలని అడిగితే నీకు ఇష్టమైతే పోయించుకో లేకుంటే లదు అంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారని వాపోతున్నారు.

వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

బంకుల్లో వెళ్లినప్పుడు వినియోగదారులు ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా గమనించాలి. వాహనాల్లో పెట్రోల్ పోయించుకునే ముందు తప్పనిసరిగా ఎన్సార్‌పై జీరో అయిందో లేదో చూసుకోవాలి. పెట్రోల్ యంత్రంపై తూనికలు,కొలతలు శాఖ ముద్రను గమనించాలి. పెట్రోల్‌లో వైట్ పెట్రోల్,నాఫ్తా,కిరోసిన్ కలిపే అవకాశం ఉంది. అనుమానం వస్తే వెంటనే పెట్రోల్ పేపర్‌ను తీసుకుని పరిశీలించాలి. పెట్రోల్,డీజిల్‌పై అనుమానం వసే_ డెన్సిటీ హైడ్రోమీటర్ ఇవ్వకుంటే తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేయాలి. ఎలక్ట్రానిక్ మిషన్‌లో టాంపరింగ్ అయ్యే అవకాశం ఉన్నందున అనుమానం వస్తే తప్పనిసరిగా కొలమానం అడిగి తీసుకొని కొలవాలి.

పదిలోనే పబ్‌వైపు పరుగులు



విద్యార్థి దశలోనే మద్యానికి బానిసలు

పబ్‌లకు వెళ్లే వారిలో మైనర్లే ఎక్కువ


తల్లిదండ్రులు మేల్కొనకపోతే పెనుప్రమాదమే

హైదరాబాద్,జనవరి 27,ప్రభాతవార్త: మద్యం మత్తులో బాల్యం చితికిపోతుంది.. కేవలం యువకులు, ఆపైబడిన వయసున్న వారే మద్యానికి బానిసలయ్యారనే పరిస్థితులు నేడు మారిపోయాయి. మందు తాగడం ఓ హాబీగా తయారైంది. ఇద్దరుకలిస్తే సిగరెట్..నలుగురు కలిస్తే మందు అన్నట్లు ఉంది ప్రస్తుత పరిస్థితి. అయితే ఈవ్యసనమనే జాడ్యం పాఠశాలవిద్యార్థులకు కూడా అంటుకోవడమే ప్రస్తుతం నగరాన్ని వణికింపజేస్తున్న పరిణామం.విదేశీ అలవాట్లను ఒకరిని చూసి మరోకరు నేరు ్చకుంటున్నారు. పాశ్చాత్త దేశాల సంప్రదాయాలు చాలా వరకు మనదేశ యువతను పెడదారి పట్టిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

విద్యార్థిదశలోనే పబ్‌ల వెంట: చక్కగా చదువుకోవాల్సిన వయస్సులో కాక్‌టెయిల్ రుచి చూస్తూ పబ్‌ల వెంట తిరుగుతున్నారు మైనర్లు. ఈసంస్కృతి నగరాల్లో విపరీతంగా పెరిగిపోయింది.తల్లిదండ్రులు తమ పనుల్లో బిజీగా ఉండటం, పిల్లలు అడిగినంతా పాకెట్‌మనీ ఇవ్వడం, వారుఎప్పుడు ఇంటికి వస్తున్నారో..ఎక్కడికి వెళ్తున్నారో తెలుసుకునే పరిస్థితుల్లో తల్లిదండ్రులు లేకపోడంతో ఈపరిస్థితి నెలకొంటుంది. మంగళవారం నగరంలో ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపినప్పుడు ఓపబ్‌లో సగానికిపైగా మైనర్లు అక్కడి నుండి పారిపోయారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా ముంబై, బెంగళూర్,హైదరాబాద్ సిటీల్లో బాలుడి చేతిలో బీరుబాటిళ్ళు కామన్ అయిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. బీరు బాటిళ్ళు పట్టుకునే టీనేజర్ల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేసోంది. ఇక న్యూఇయర్, బర్త్‌డే పార్టీలు వస్తే చాలు ఆరోజు డబుల్ ధమాఖానే అంటున్నారు టీనేజర్లు. మరింత ఆందోళన కలిగించే ఆంశం ఏమిటంటే ..అబ్బాయిలే కాదు అమ్మాయిలు కూడా మద్యం సేవించడం. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యు హెచ్‌ఓ) లెక్కల ప్రకారం దేశంలో 15ఏళ్ల వయస్సు70శాతం మంది బాలబాలికలు ఇప్పటికే లిక్కర్ టేస్ట్ చూశారని చెబుతుంది. గడిచిన 20సంవత్సరాల్లో ఇండియాలో మద్యం వినియోగం 55శాతం పెరిగిందని తెలిపింది. లిక్కర్ టేస్ట్ చూసే వయస్సు కూడా తగ్గిందని పారిస్‌కు చెందిన ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ నివేదిక స్పష్టం చేస్తోంది. హైదరాబాద్‌తో పాటు బెంగళూర్,చెన్నై,ముంబై,గోవా,ఛండీఘర్,ఢిల్లీలలో 14ఏళ్ల దాటిన చిన్నారులు ఆల్కహాల్ రుచి సూస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎక్కువగా బాలురు ఉన్నారని తెలిపారు. ఈపిల్లలు ఎప్పుడెప్పుడు మందు కొట్టేది కూడా తెలియజేశారు. చిరాగ్గా ఉన్నప్పుడు, అప్‌సెట్ అయినప్పుడు మందు కొడతారని 52శాతం టీనేషర్లు ఓపెన్‌గానే చెప్పేసు_న్నట్లు నివేదికలో వెల్లడించారు. 2శాతం మందయితే ఏపనిలేక బోర్ కొట్టినప్పుడు తాగుతున్నట్లు నివేదికలో వెల్లడైంది. అన్నింటికంటే డేంజర్ విషయం ఏంటంటే కేవలం కిక్‌కోసమే 47శాతం టీనేజర్లు మందు కొడుతున్నట్లు సమాచారం.డబ్బులు ఎలా అని అడిగితే పాకెట్‌మనీ అని చెబుతున్నారు. ఒక న్యూఇయర్, బర్త్‌డే పార్టీకే ఒకో ్క టీనేజర్ రూ.2వేల నుండి 10వేల రూపాయల ఖర్చు చేస్తున్నట్లు సర్వేలో స్పష్టం అయ్యింది. చిన్న వయస్సులో మద్యం తాగటం వల్ల మెదడు పనితీరు,అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని డాక్టర్లు చెబుతూన్నారు.

తల్లిదండ్రుల నిర్లక్ష్యమే పిల్లలకు శాపం...

మద్యానికి బానిసయ్యే బానిసయ్యే వారిలో ఇంటికి దూరంగా..ఒంటరిగా ఉంటూ దూర ప్రాంతాల్లో చదువుకునేవారు కొందరైతే...తల్లిదండ్రుల వద్ద ఉండి కూడా పెడదారి పడుతున్నవారు మరి కొందరు.. పాశ్చాత్య దేశాల్లో చదువుకొని భిన్న సంస్కృతుల్లో పెరుగుతుండటంతో యువతుల్లో సైతం మద్యపానం, ధూమపానం పట్ల గతంలో ఉన్న కట్టుబాట్లు సడలుతున్నాయి. విదేశాలు ఇతర రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది యువతీ, యువకులు తెలుగురాష్ట్రాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. లక్షలాది మంది తెలుగు యువతీయువకులు మద్రాస్,బెంగళూర్,ముంబాయి, పూణే వంటి నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంటికి దూరంగా ఉంటూ హాస్టళ్లలో ఉంటున్నారు. అమ్మానాన్నలకు, ఇరుగుపొరుగు వారికి ఎవరికీ తెలుస్తుందేమోనన్న భయం లేకపోవడంతో వాటికి ఆకర్షితులైన కొంత మంది అమ్మాయిలుకూడా వాటిని రుచి చూస్తున్నారు. మరికొందరు వీకెండ్ పార్టీలకు వెళ్లినప్పుడు స్నేహితుల ఒత్తిడి మేరకు మద్యానికి అలవాటు పడుతున్నారు. తల్లిదండ్రులకు దూరంగా ఉండటం దిగులు, పనివత్తిడి నుండి ఉపశమనం పొందటానికే మద్యపానానికి అలవాటు పడుతున్నట్లు మానసిక వైద్య నిపుణులు తెలుపుతున్నారు.



సరికొత్త చరిత్ర సృష్టించిన జకోవిచ్

ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విభాగంలో ఫైనల్‌కు ఏడోసారి

మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విభాగంలో సెర్బియి స్టార్ నొవాక్ జొకోవిచ్ సరికొత్త రికార్డు సృష్టించాడు. ఫైనల్లో మరోసారి చెలరేగిపోయాడు. జకోవిచ్ మరోసారి క్రీడా ప్రపంచానికి తన సత్త ఏంటో గుర్తు చేశాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విభాగంలో ఏడోసారి ఫైనల్లోకి ప్రవేశించిన...ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న జకోవిచ్...ఫైనల్లో ప్రపంచ నంబర్ 2 నాదల్‌పై గెలుపొందాడు. ఏకంగా ఏడోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిచి సరికొత్త అధ్యాయాన్ని లిఃంచాడు. మెల్‌బోర్న్ వేదికగా ఆదివారం జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో జొకోవిచ్ 6-3, 6-2, 6-3తేడాతో మాజీ ఛాంపియన్ ప్రపంచ రెండో ర్యాంకర్ రఫెల్ నాదల్‌ను మట్టికరిపించి టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. సెర్బియా స్టార్ దూకుడు ముందు నాదల్ తేలిపోయాడు. వరుసగా మూడు సెట్లను సునాయాసంగా కైవసం చేసుకోవడంతో నాదల్‌కు ఓటమి తప్పలేదు. దీంతో రాయ్ ఎమర్సన్, ఫెదరర్ (ఆరుసార్లు విజేతలుగా నిలవడం)లపేరిట ఉన్న రికార్డును చెరిపేశాడు. గతంలో ఆరుసార్లు ఫైనల్ చేరిన జొకోవిచ్ (2008, 2011, 2012, 2013, 2015, 2016)ఆరుసారు ఛాంపియన్‌గా నిలిచాడు. తాజాగా ఏడో టైటిల్ కైవసం చేసుకున్నాడు. మ్యాచ్ ఆరంభం నుంచి ఏ దశలోనూ నాదల్‌కు అవకాశమివ్వని జకోవిచ్ పూర్తి ఆధిపత్యం కనబర్చాడు.దీంతో ఆస్ట్రేలియా ఓపెన్‌ను అత్యధికంగా ఏడు సార్లు సాధించిన తొలి క్రీడాకారుడిగా చరిత్ర పుటల్లో చేరాడు. ఈవిజయంతో జకోవిచ్ ఖాతాలో 15వ గ్రాండ్ స్లామ్ టైటిల్ చేరింది. దీంతో గ్రాండ్‌స్లామ్ టైటిళ్లలో పీట్ సంప్రాస్ (14)ను నొవాక్ అధిగమించాడు. 15 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లతో జకోవిచ్ మూడో స్థానంలో ఉన్నాడు. 17 గ్రాండ్ స్లామ్ టైటిళ్లతో నాదల్ రెండో స్థానంలో...20 టైటిళ్లతో మొదటి స్థానంలో ఫెదరర్ కొనసాగుతున్నాడు. అత్యధిక గ్రాండ్‌స్లామ్స్ గెలిచిన రికార్డుల్లోనూ జకోవిచ్ నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి ఎగబాకాడు.

జొకోవిచ్ జైత్రయాత్ర సాగిందిలా : ఆస్ట్రేలియన్ ఓపెన్ రెండో రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన జోవిల్‌ఫ్రెడ్ సోంగాపై 6-3, 7-5, 6-4తేడాతో విజయం సాధించి మూడో రౌండ్‌లోకి అడుగుపెట్టాడు. మూడో రౌండ్‌లో జకోవిచ్ కెనడా క్రీడాకారుడు 25వ సీడ్ షపవలోవ్‌పై 6-4, 6-4, 4-6, 6-0పై గెలుపొంది ప్రీకా ్వర్టర్స్‌లోకి ప్రవేశించాడు. ప్రీక్వార్టర్‌లో నొవాక్ జకోవిచ్ 15వ సీడ్ రష్యా క్రీడాకారుడు మెద్వెదెవ్‌పై 6-4,6-7(5/7),6-2,6-3తో విజయం సాధించి క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టాటడు. క్వార్టర్స్‌లో జొకోవిచ్ జపాన్‌కు చెందిన ఎనిమిదో సీడ్ కీ నిషికోరిపై 6-1,4-1తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరాడు. సెమీఫైనల్లో జొకోవిచ్ 6-0, 6-2, 6-2తో 28వ సీడ్ ఫ్రాన్స్ క్రీడాకారుడు లుకాస్ పుయిపై విజయం సాధించి ఏడోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లోకి ప్రవేశించిన జకోవిచ్ ఫైనల్లో నాదల్‌పై 6-3, 6-2, 6-3తో విజయం సాధించి ఏడోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను కైవసం చేసుకొని రికార్డు సృష్టించాడు.



ఇండోనేసియా మాస్టర్స్ సైనాదే..

గాయం వల్ల కరోలినా ఔట్
ఈ ఏడాది తొలి టైటిల్ గెలిచిన సైనా నెహ్వాల్

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి : ఇండోనేషియా మాస్టర్స్ ఛాంపియన్ టోర్నీ విజేతగా భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, తెలుగు తేజం ఎనిమిదో సీడ్ సైనా నెహ్వాల్ నిలిచింది. ఈ టోర్నీ ప్రారంభం నుంచి అదరగొట్టిన సైనా ఫైనల్స్‌లో స్పెయిన్ క్రీడాకారిణి ఐదో సీడ్ కరోలినా మారిన్‌తో తలపడింది. గేమ్ ముగియకుండానే టైటిల్‌ను ఖాతాలో వేసుకుంది. ఆట ప్రారంభం నుంచి దూకుడు ప్రదర్శించిన కరోలినా...సైనాపై ఆధిపత్యం ప్రదర్శించింది. ఓ దశలో 7-2తో ఆధిక్యంలో ఉన్న సమయంలో కరోలినా కాలికి గాయం అవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యింది. ప్రాథమిక చికిత్స అనంతరం మ్యాచ్ తిరిగి ప్రారంభించినా కరోలినా మరో రెండు పాయింట్లు సాధించిన అనంతరం మరోసారి గాయం తిరగి ప్రారంభించిన కరోలినా మరో రెండు పాయింట్లు సాధించిన అనంతరం మరోసారి గాయం తిరగబెట్టడంతో ఫైనల్ పోరు నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. 10-4తో ముందంజలో ఉన్నప్పటికీ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగింది.దీంతో టోర్నీలో నిర్వాహకులు సైనా నెహ్వాల్‌ను విజేతగా ప్రకటించారు. దీంతో టోర్నీ నిర్వాహకులు సైనా నెహ్వాల్‌ను విజేతగా ప్రకటించారు. ఇండోనేషియా మాస్టర్స్ ఛాంపియన్‌ను సైనా గెలుచుకుంది. కొన్ని రోజుల క్రితం జరిగిన మలేషియా మాస్టర్స్ సెమీస్‌లో మారిన్ చేతిలో సైనా పరాజయం పాలైంది. గతేడాది కూడా ఇండోనేషియా మాస్టర్స్ ఫైనల్ చేరిన సైనా తుది పోరులో ఓటమి చవిచూసింది. ఈఏడాది ఇండోనేషియా మాస్టర్స్ చేజిక్కించుకోవడం సైనాకిదే తొలిసారి. ఈ ఏడాది తొలి టైటిల్‌ను సైనా తన ఖాతాలో వేసుకుంది.

సైనా నెహ్వాల్ జైత్రయాత్ర సాగిందిల : ఇండోనేషియా మాస్టర్స్ వరల్డ్ సూపర్-500 టోర్నీలో తొలిరౌండ్‌లో సైనా నెహ్వాల్ 7-21, 21-16, 21-11 తేడాతో ఇండోనేషియా క్రీడాకారిణి దినార్ ద్యా ఆస్టిన్‌పై గెలుపొంది రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. ప్రీక్వార్టర్స్‌లో సైనా...ఇండోనేషియా క్రీడాకారిణి ఫిత్రియానిపై 21-17, 21-15తేడాతో విజయం సాధించి క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. క్వార్టర్ ఫైనల్స్‌లో థాయ్‌లాండ్‌కి చెందిన పోర్న్‌పావీపై సైనా 21-7, 21-18తేడాతో అలవోక విజయాన్ని సాధించి సెమీఫైనల్లోకి ప్రవేశించింది. సెమీఫైనల్లో సైనా ఏడో ర్యాంకర్ చైనా క్రీడాకిరిణి బింగ్‌జియానోపై 18-21, 21-12, 21-18తేడాతో విజయం సాధించి తొలిసారి ఇండోనేషియా ఛాంపియన్స్ టోర్నీ ఫైనల్లో ్లకి అడుగుపెట్టింది. ఫైనల్లో సైనా నెహ్వాల్ కరోలినా మారిన్‌పై విజయం సాధించి టైటిల్ కైవసం చేసుకుంది.

ఇంగ్లాండ్‌పై
తొలి టెస్టులో విండీస్ భారీ గెలుపు

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి : వెస్టిండీస్ జట్టు సొంతగడ్డపై అద్భుత ప్రదర్శనతో అభిమానుల్ని మురిపించింది. బార్బడోస్ స్టేడియంలో తాజాగా ముగిసిన తొలి టెస్టు మ్యాచ్‌లో కెప్టెన్ జేసన్ హోల్డర్ (229బంతులోట్ల 23ఫోర్లు, 8సిక్స్‌లతో 202నాటౌట్)మెరుపు డబుల్ సెంచరీ, షేన్ డార్విచ్ (224బంతల్లో 11ఫోర్లు, ఒక సిక్సర్‌తో 116 నాటౌట్) అజేయ శతకం బాదడంతో ఇంగ్లాండ్‌పై 381 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. బుధవారం ఆరంభమైన ఈ టెస్టు మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు 289 పరుగులకి ఆలౌటవగా...అనంతరం కీమర్ రోచ్ (5/17)ధాటికి ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 77పరుగులకే కుప్పకూలిపోయింది. దీంతో...212 పరుగుల ఆధిక్యాన్ని అందుకున్న వెస్టిండీస్ జట్టు...హోల్డర్, డార్విచ్ మెరుపులు మెరిపించడంతో రెండో ఇన్నింగ్స్‌ని 415/6తో డిక్లేర్ చేసింది. దీంతో...628పరుగుల భారీ లక్ష్యం ఇంగ్లాండ్ ముందు నిలిచింది. ఛేదనలో ఇంగ్లాండ్ ఓపెనర్ రోయ్ బర్న్ (133బంతుల్లో 15ఫోర్లతో 84) ఒంటరి పోరాటం చేసినా... అతనికి జట్టులో ఎవరూ సహకారం అందించలేకపోయారు. కెప్టెన్ జో రూట్ (22), బెన్‌స్టోక్స్ (34), జోస్ బట్లర్ (26), మొయిన్ అలీ (0)తక్కువ సో ్కరుకే ఔటవడంతో...ఆ జట్టు 80.4 ఓవర్లలో 246 పరుగులకే రెండో ఇన్నింగ్స్‌లో కుప్పకూలిపోయింది. రెండో టెస్టు మ్యాచ్ గురువారం నుంచి ప్రారంభం కానుంది.



టీమిండియాతో జాగ్రత్త...



మౌంట్ మాంగనుయ్ : న్యూజిలాండ్ పర్యటనలో భారత జట్టు వరుస విజయాలతో దూసుకుపోతుంది. నేపియర్ వన్డేలోనూ, శనివారం జరిగిన రెండో వన్డేలోనూ కోహ్లీసేన విజయం సాధించింది. అయితే వీటిని దృష్టిలో ఉంచుకుని టీమిండియాపై న్యూజిలాండ్ పోలీసులు సామాజిక మాధ్యమాల్లో ఫన్నీ పోస్టు పెట్టారు. దీంతో ఇది వైరల్ అవుతోంది. టీమిండియా సారథి కోహ్లీ ప్రవర్తన సరిగా లేదంటూ ఆసీస్ మాజీ ఆటగాళ్లు, మీడియా సైతం ఆసీస్ పర్యటనలో టీమిండియాను నిందించిన విషయం తెలిసిందే. అయితే న్యూజిలాండ్ ఆటగాళ్లు మాత్రం క్రీడా స్ఫూర్తిని నిలబెట్టుకుంటున్నారు. ఆస్ట్రేలియాకు, న్యూజిలాండ్‌కు ఉన్న తేడా అదేనని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. న్యూజిలాండ్ ప్రజలకు పోలీసులు ఒక హెచ్చరిక ఇవ్వాలనుకుంటున్నారు. మన దేశానికి పర్యటన నిమిత్తం ఒక ప్రమాదకరమైన జట్టు వచ్చింది. అమాయకులైన న్యూజిలాండ్ జట్టు మీద ఆ జట్టు నేపియర్‌లోనూ, మౌంట్‌మాంగనుయ్‌లోనూ దాడి చేసింది. మీరు క్రికెట్ బంతిగానీ, బ్యాట్‌గానీ బయిటకు తీసుకెళ్లాలనుకుంటుంటే అదనపు జాగ్రత్తలు తీసుకోండి. లేకపోతే వారు మీ మీద కూడా దాడి చేస్తారని టీమిండియా ఆటగాళ్ల ఫోటోను షేర్ చేశారు. పోలీసులు పెట్టిన ఫన్నీ పోస్ట్ వైరల్ అవుతోంది.

సచిన్ పేరిట ఉన్న 29ఏళ్ల రికార్డ్ బ్రేక్

న్యూఢిల్లీ : భారత దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ 29ఏళ్ల క్రితం నెలకొల్పిన అరుదైన రికార్డుని నేపాల్ కుర్రాడు తాజాగా బ్రేక్ చేశాడు. దుబాయ్ వేదికగా యూఏఈతో జరిగిన వన్డే మ్యాచ్‌లో 16ఏళ్ల రోహిత్ ఫౌడెల్ 58బంతుల్లో 55 పరుగులు చేసి...అంతర్జాతీయ క్రికెట్‌లో అర్ధశతకం సాధించిన అత్యంత పిన్నవయస్కుడిగా రికార్డుల్లో నిలిచాడు. 1989,నవంబర్ 24న పాకిస్తాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో 16 ఏళ్ల213రోజుల వయసులో సచిన్ టెండూల్కర్ కెరీర్‌లో తొలి అర్ధశతకాన్ని నమోదు చేశాడు. ఆ తర్వాత ఇన్నాళ్లకి 16ఏళ్ల 146 రోజుల వయసున్న నేపాల్ యువ క్రికెటర్ రోహిత్ ఆ రికార్డుని బ్రేక్ చేశాడు.

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి : దక్షిణాఫ్రియా నయా ఆల్‌రౌండర్ ఆండిలే ఫెహ్లుక్వాయోపై జాతి వివక్ష వ్యాఖ్యలు చేసిన పాకిస్తాన్ కెప్టెన్ సర ్ఫరాజ్ అహ్మద్‌పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)ఆదివారం క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. దక్షిణాఫ్రికాతో గత మంగళవారం జరిగిన రెండో వన్డేలో ఆండిలే ఫెహ్లుక్వాయో బ్యాటింగ్ చేస్తుండగా...వికెట్ల వెనుక సహనం కోల్పోయిన సర్ఫరాజ్ అహ్మద్ అతనిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు.ఏయ్ నల్లోడా...ఈరోజు మీ అమ్మ ఎక్కడ కూర్చుంది...? నీకు ఏం కావాలని ఆమెను ప్రార్థించమన్నావ్...? అంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడు. ఈ మాటలు స్టంప్ మైక్‌లో స్పష్టంగా రికార్డయ్యాయి. ఆ వ్యాఖ్యలపై విమర్శలు చెలరేగడంతో మ్యాచ్ తర్వాత బహిరంగ క్షమాపణలు చెప్పిన సర్ఫరాజ్ అహ్మద్...స్వయంగా ఫెహ్లుక్వాయోని కలిసి సారీ చెప్పాడు. కానీ...అతడి మాటల్ని సీరియస్‌గా తీసుకున్న ఐసిసి...నాలుగు మ్యాచ్‌ల సస్పెన్షన్ విధిస్తూ నిర్ణయం తీసుకుంది. దక్షిణాఫ్రికాతో జొహెనెస్‌బర్గ్ వేదికగా ఆదివారం నాలుగో వన్డే ప్రారంభం ముందు వరకు పాక్ కెప్టెన్ సస్పెన్షన్ విషయాన్ని ఐసిసితో పాటు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి)గోప్యంగా ఉంచాయి. అయితే....మ్యాచ్ టాస్ కోసం సర్ఫరాజ్ స్థానంలో షోయబ్ మాలిక్ రావడంతో...ఒక్కసారిగా విషయం వెలుగులోకి వచ్చింది. నాలుగు మ్యాచ్‌ల వేటు కారణంగా...దక్షిణాఫ్రికాతో 4,5వ వన్డేతో పాటు తొలి రెండు టీ20 మ్యాచ్‌లకి సర్ఫరాజ్ దూరం కానున్నాడు. అతని స్థానంలో వికెట్ కీపర్‌గా మహ్మద్ రిజ్వానాని తుది జట్టులోకి తీసుకున్నారు.

పాక్ కెప్టెన్ సర్ఫరాజ్‌పై 4మ్యాచ్‌ల సస్పెన్షన్





ఒంగోలులో కూచ్‌బెహార్ ట్రోఫీకి ఆతిథ్యం

ఆంధ్రా-విదర్భ మధ్య క్వార్టర్ ఫైనల్ మ్యాచ్

ఒంగోలు : దేశవాళీ క్రికెట్‌లో ప్రత్యేక స్థానం ఉన్న కూచ్ బెహర్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఒంగోలులోని శర్మ క్రికెట్ స్టేడియంలో నిర్వహించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. దేశవాళీ క్రికెట్‌లో రంజీ ట్రోఫీ తర్వాత కూచ్‌బెహర్ ట్రోఫీకి అంతటి ప్రాధాన్యం ఉంది. అండర్-19విభాగంలో నిర్వహించే ఈ ట్రోఫీలో లీగ్ మ్యాచ్‌లు ముగియడంతో నాలుగు క్వార్టర్ ఫైనల్స్‌కు సంబంధించి వేదికలను బిసిసిఐ ఖరారు చేసింది. ఇందులో భాగంగా ఒంగోలు శర్మ కళాశాలకు చెందిన క్రికెట్ మైదానంలో ఒక క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించేందుకు పచ్చజెండా ఊపింది. ఈనెల 28 నుంచి 31వరకు జరగనున్న ఆంధ్రా-విదర్భ మ్యాచ్‌ను ఒంగోలు శర్మ క్రికెట్ మైదానంలో నిర్వహించాలని నిర్ణయించింది. మారుమూల ప్రాంతాల్లో క్రికెట్‌కు ప్రాచుర్యం కల్పించేందుకు సాధారణ మైదానాలను సైతం బిసిసిఐ కొన్ని మ్యాచ్‌లు కేటాయిస్తుంది. నాకౌట్ మ్యాచ్‌లకు మాత్రం పిచ్ తీరు, మైదానంలో సదుపాయాలు, స్థానిక క్రికెట్ సంఘం నిర్వహణ తీరును పరిగణనలోకి తీసుకుని అవకాశాలు ఇస్తోంది. ఆ పరీక్షలన్నీ నెగ్గి శర్మ కళాశాల క్రికెట్ మైదానం కూచ్ బెహర్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ నిర్వహణకు ఆతిథ్యం సాధించింది. అద్భుతమైన అవుట్ ఫీల్డ్, ఎసి డ్రెస్సింగ్ రూమ్, ఎలక్ట్రికల్ స్కోర్‌బోర్డ్, ఆటగాళ్ల సేదతీరేందుకు ఐస్‌బాత్‌లాంటి సౌకర్యాలు ఇక్కడున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటికి మధ్య చక్కని పోరు సాగేలా ఉండే పిచ్ శర్మ కళాశాల క్రికెట్ మైదానానికి ఉన్న మరో ప్రత్యేకత. టీమిండియా నయా సంచలనం పృథ్వీషాను బిసిసిఐ సెలెక్ట్ చేసింది ఒంగోలు శర్మ కళాశాల మైదానంలో ఆడిన ఆంధ్రా-ముంబయి రంజీ మ్యాచ్ తర్వాతే. అదే మ్యాచ్‌లో ఆంధ్రా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన హనుమ విహారి సైతం ఇటీవల భారత టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో రంజీ నాకౌట్ మ్యాచ్‌లు నిర్వహించే స్థాయికి ఈ మైదానం ఎదుగుతుందని క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.